అనుదినం... జనస్వరం

www.navatelangana.com

# నవతెలంగాణ

సోమవారం 29-1-2024

సమగ్ర తెలుగు దినపత్రిక

సంపుటి : 10 సంచిక : 28 | Published from Hyderabad,Rangareddy, Khammam, Karimnagar | 14 పేజీలు వెల : 6.50

## నవ కేరళ నిర్మాణానికి కేంద్రం అడ్డంకులు

- రుణ పరిమితిని తగ్గించింది
- పన్నుల్లో వాటానూ కుదించింది : కేరళ సీఎం పినరయి ఆరోపణ



**తిరువనంతపురం :** నవ కేరళ నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నిస్తుంటే అందుకు కేంద్ర విధానాలు అవరోధంగా ఉన్నాయని కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ విమర్శించారు. పన్ను ఆదాయం, ఉత్పత్తి విషయాలలో రాష్ట్రం మంచి ఫలితాలు సాధించినప్పటికీ కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల కారణంగా ఆర్థిక ...3లో

# మరింత బలపడతాం



## మేం నిరాశపడటంలేదు.. ఇలా జరుగుతుందని మాకు ముందే తెలుసు

- ఐక్యత కోసమే ఎక్కడా మాట్లాడలేదు
- ఆయనొక అయారాం గయారాం
- ఊసరవెల్లితో పోటీపడుతున్నారు : నితీశ్ నిష్క్రమణపై ఇండియా ఫోరమ్ నేతలు

**న్యూఢిల్లీ :** బీహార్ ముఖ్యమంత్రి నితీష్‌కుమార్ బీజేపీ పంచకు చేరడంతో తాము మరింత బలోపేతమయ్యామని ఇండియా ఫోరమ్ నేతలు అంటున్నారు. ఒక దశలో ఇండియా ఫోరమ్ కన్వీనర్ పదవికి కూడా నితిష్ పేరు వినిపించిన సంగతి తెలిసిందే. తాజా పరిణామాల అనంతరం మీడియాతో మాట్లాడిన పలువురు ఇండియా ఫోరమ్ నేతలు అధికారం కోసం దేశ వ్యాప్తంగా బీజేపీ చేస్తున్న కుట్రలను ఈ వ్యవహారంతో ప్రజానీకం స్పష్టంగా అర్థం చేసుకుంటారన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. నితీష్ బీజేపీ వద్దకే చేరుతారన్న సమాచారం తమ వద్ద ముందే ఉందని, అందువల్ల ఈ పరిణామం తమను ఏమాత్రం ఆశ్చర్యపరచలేదని కూడా ఇండియా కూటమి నేతలు చెబుతున్నారు. ఎఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఈ తరహా వ్యాఖ్య చేయడం గమనార్హం. ఆదివారం ఉదయం వరకు నితీష్‌కుమార్ మంత్రివర్గంలో డిప్యూటీ సిఎంగా బాధ్యతలు నిర్వహించిన ఆర్‌జెడి నేత తేజస్వీ యాదవ్ మాట్లాడుతూ 'ఈ పరిణామంతో మేం నిరాశ చెందడం లేదు.' అని చెప్పారు. 'మాకు ఆయన మీద కోపం లేదు. మేం కూటమి ధర్మాన్ని పాటిస్తూనే వచ్చాం. ఆయన బీజేపీ వద్దకు వెళ్లారు. మేం ప్రజల వద్దకు వెళ్తాం. ఒకటి మాత్రం ఖచ్చితంగా చెప్పగలను. 2024 ఎన్నికలతో జేడీయూ కథ ముగుస్తుంది.' అని అన్నారు. 'ఒకరకంగా ఈ పరిణామం ఇండియా ఫోరమ్‌ను మరింత బలోపేతం చేసింది. దీనికి దోహదం చేసిన బీజేపీకి నేను ధన్యవాదాలు చెబుతున్నా.' అని చెప్పారు. నితీష్ కుమార్ నిష్క్రమిస్తారన్న సమాచారం తమకు ముందే ఉందని ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే చెప్పారు. ఇటువంటి అయారాం, గయారాంలను దేశం చాలా మందిని చూసిందని పేర్కొన్నారు. 'లాలూజీ, తేజస్వీ ఈ విషయాన్ని మాకు చాలా ముందుగానే చెప్పారు. ఇండియా ఫోరమ్‌ను ఐక్యంగా ఉంచాల్సిన బాధ్యత మాపై ఉంది. అందుకే, ఈ విషయం గురించి మేం ఎక్కడా మాట్లాడలేదు. మాతో ఉండదల్చుకుంటే ఉంటాడు. వెళ్లిపోవాలనుకుంటే వెళ్లిపోతాడనుకున్నాం. ఇప్పుడు అదే జరిగింది.' అని ఆయన చెప్పారు. కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి జై. రామ్ రమేష్ "ఊసరవెల్లితో నితిష్ పోటీపడుతున్నారు" అని వ్యాఖ్యానించారు. శివసేన (ఉద్ధవ్‌థాక్రే) నేత సంజయ్ రౌత్ నితీష్‌ను 'పల్టురామ్'అంటూ గతంలో అమిత్‌షా చేసిన వ్యాఖ్యను గుర్తుచేశారు. రాముడు, రామరాజ్యం గురించి బీజేపీ నేతలు ఒకవైపు మాట్లాడుతూ మరోవైపు పల్టురామ్‌లతో చేతులుకలుపుతున్నారని ఆయన వ్యాఖ్యానించారు. డీఎంకే నేత ఎలన్‌గోవన్ ఇండియా ఫోరమ్‌ను చూసి బీజేపీ భయపడుతోందనడానికి నితీష్ ఉదంతమే నిదర్శనమని వ్యాఖ్యానించారు.




### కక్కిన కూడు తినేందుకే నితీష్‌కుమార్ ఎన్డీఏలోకి..

- ఇండియా కూటమిని బలహీనంచేసి గెలవాలనే బీజేపీ కుట్ర : సీపీఐ జాతీయ కార్యదర్శి కె నారాయణ

వివరాలు 3లో

### చెత్త తిరిగి చెత్తబుట్టనే చేరింది

ఆర్‌జేడీ నేత లల్లూ ప్రసాద్ యాదవ్ కూతురు రోహిణి ఆచార్య ఒక ట్వీట్‌లో 'చెత్త తిరిగి చెత్తబుట్టనే చేరింది. కంపుగొడుతున్న చెత్తను పొందినందుకు చెత్తబుట్టకు అభినందనలు' అని పేర్కొన్నారు. ఈ ట్వీట్‌లో ఆమె చెత్తబుట్ట పేరునుగానీ, బీజేపీని గానీ ప్రస్తావించలేదు. అయితే, ఆ తరువాత చేసిన మరో ట్వీట్‌లో గతంలో నితీష్‌కుమార్‌గురించి లాలు చేసిన ట్వీట్‌ను ఆమె రీ ట్వీట్ చేశారు. ఆ ట్వీట్‌లో 'పాము కుబుసం విడిచినట్టు ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి నితిష్ పార్టీ మారుతారు.' అని పేర్కొన్నారు.

# తొమ్మిదోసారి నితీష్ ప్రమాణం

బీజేపీతో జట్టు కట్టి బీహార్‌లో ప్రభుత్వ ఏర్పాటు

- కమల దళానికి రెండు ఉప ముఖ్యమంత్రి పదవులు
- నితీష్ వైఖరిపై మండిపడిన కాంగ్రెస్, ఆర్జేడీ



**పాట్నా :** బీహార్‌లో గత కొద్ది రోజులుగా కొనసాగుతున్న రాజకీయ హైడ్రామాకు తెర పడింది. లోక్‌సభ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ప్రతిపక్ష ఇండియా కూటమికి గుడ్‌బై చెప్పిన ముఖ్యమంత్రి, జేడీయూ అధినేత నితీష్ కుమార్ మరోసారి ఎన్డీఏ గూటికి చేరారు. 18 నెలల క్రితం ఏ బీజేపీతో తెగతెంపులు చేసుకొన్నారో ఇప్పుడు అదే పార్టీతో చేతులు కలిపి తొమ్మిదోసారి ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేశారు. సంవత్సరంన్నర క్రితం లాలూ ప్రసాద్ యాదవ్ నేతృత్వం లోని ఆర్జేడీ, కాంగ్రెస్ పార్టీలతో కలిసి మహా ఘట్‌బంధన్‌ను ఏర్పాటు చేసి, రాష్ట్ర పగ్గాలు చేపట్టిన నితీష్ తాజాగా ఆ మైత్రీబంధానికి స్వస్తి చెప్పారు. అవకాశం కోసం ఎదురు చూస్తున్న కమలదళం ఆయనకు మద్దతు అందించింది. అందుకు ప్రతిగా రెండు ఉప ముఖ్యమంత్రి పదవులు పొందింది.

ఆదివారం ఉదయం నుంచి బీహార్‌లో రాజకీయ పరిణామాలు వేగంగా జరిగిపోయాయి. ఉదయం జేడీయూ శాసనసభాపక్ష సమావేశం అనంతరం నితీష్ గవర్నర్ రాజేంద్ర అర్లేకర్‌ను కలిసి రాజీనామా లేఖను అందజేశారు. ఎన్డీఏ ప్రభుత్వ ఏర్పాటుకు అనుమతించాలని కోరారు. తనకు మద్దతు ఇస్తూ ఎమ్మెల్యేలు ఇచ్చిన లేఖలను గవర్నరుకు అందజేశారు. సాయంత్రానికి మళ్లీ రాజ్‌భవన్‌లో ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేశారు. బీజేపీ నేతలు సామ్రాట్ చౌదరి, విజయ్ సిన్హా ఉప ముఖమంత్రులుగా ప్రమాణం చేశారు. నితీష్ క్యాబినెట్‌లో బీజేపీకి చెందిన ముగ్గురు, జేడీయూకు చెందిన ముగ్గురు, జితన్‌రామ్ మంఝీ నేతృత్వంలోని హిందుస్థానీ ఆవామ్ మోర్చా నుండి ఒకరు, ఒక స్వతంత్ర ఎమ్మెల్యే మంత్రులుగా చేరారు. వారి చేత గవర్నర్ ప్రమాణస్వీకారం చేయించారు. ఈ కార్యక్రమానికి బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, స్థానిక బీజేపీ నేతలు, లోక్ జనశక్తి పార్టీ (రాం విలాస్) అధ్యక్షుడు చిరాక్ పాశ్వాన్ హాజరయ్యారు. ఈ కార్యక్రమాన్ని ఆర్జేడీ బహిష్కరించగా కాంగ్రెస్ గైర్హాజరు అయింది.

ఉదయం గవర్నర్‌కు రాజీనామా లేఖను అందజేయడానికి ముందు నితీష్ విలేకరులతో మాట్లాడుతూ మహా కూటమిలోనూ, ఇండియా కూటమిలోనూ తనకు సౌకర్యంగా లేదని వ్యాఖ్యానించారు. అందుకే బీజేపీతో జట్టు కట్టానని చెప్పారు. ప్రమాణ స్వీకారం అనంతరం నితీష్, బీజేపీకి చెందిన ఉప ముఖ్యమంత్రులు మాట్లాడుతూ తామంతా కలిసే ఉంటామని తెలిపారు. కాగా నూతన ప్రభుత్వానికి ప్రధాని నరేంద్ర మోడీ అభినందనలు తెలిపారు. ఈ ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు నిబద్ధతతో సేవలు అందిస్తుందన్న నమ్మకం తనకు ఉన్నదని తెలిపారు.

# రాష్ట్రాల వారీగా సీట్ల పంపకాలపై చర్చలు

### కేరళ గవర్నర్ తీరు రాజ్యాంగ విరుద్ధం : సీపీఐ(ఎం) ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి

- కేరళలో ప్రారంభమైన సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సమావేశాలు



**తిరువనంతపురం :** లోక్‌సభ ఎన్నికలకు సంబంధించి రాష్ట్రాల వారీగా సీట్ల పంపకాలపై చర్చలు జరుగుతున్నాయని సీపీఐ(ఎం) ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి అన్నారు. కేరళ గవర్నర్ ఆరీఫ్ మహమ్మద్ ఖాన్ రాజ్యాంగ విరుద్ధంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. మూడు రోజుల పాటు జరిగే సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సమావేశాలు కేరళ తిరువనంతపురంలోని ఈఎంఎస్ అకాడమీలో ఆదివారం ప్రారంభమయ్యాయి. త్రిపుర మాజీ ముఖ్యమంత్రి మాణిక్ సర్కార్ అధ్యక్షతన జరుగుతున్న ఈ సమావేశాల్లో.. పార్టీ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి రాజకీయ నివేదికను ప్రవేశపెట్టారు. సమావేశాల సందర్భంగా సీతారాం ఏచూరి మీడియాతో మాట్లాడుతూ దేశంలోని రాజకీయ, ఆర్థిక, సామాజిక పరిస్థితులపై కేంద్ర కమిటీ సమావేశంలో చర్చిస్తామని అన్నారు. అలాగే లోక్‌సభ ఎన్నికలు, బీహార్ పరిస్థితులు, ఇండియా ఫోరం గురించి కూడా చర్చిస్తున్నట్టు తెలిపారు. రాష్ట్రాల వారీగా సీట్ల పంపకాలపై చర్చలు జరుగుతున్నాయనీ, పెద్దగా ఇబ్బందులులేమీ ఉండవని భావిస్తున్నట్టు తెలిపారు. కేరళ గవర్నర్ అప్రజాస్వామిక వైఖరి అవలంబిస్తున్నారన్నారని విమర్శించారు. ప్రజల సమస్యలకు సంబంధించిన బిల్లులపై సంతకాలు చేయకుండా నిలుపుదల చేశారని అన్నారు. దీనికి సంబంధించి కోర్టు అఫిడవిట్ కోరగా.. ఒక బిల్లుపై సంతకం చేసి మిగిలిన బిల్లులపై రాష్ట్రపతికి పంపినట్టు తెలిపారు.



## గ్రామ పంచాయితీలకు తక్షణమే ఎన్నికలు నిర్వహించాలి

- ప్రత్యేకాధికారుల పాలన నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి : సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ డిమాండ్

**నవతెలంగాణ బ్యూరో–హైదరాబాద్**

రాష్ట్రంలోని గ్రామపంచాయితీల కాలపరిమితి 2024 జనవరి 31తో పూర్తవుతున్నందున తక్షణమే ఎన్నికలను నిర్వహించాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఈ మేరకు ఆదివారం ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం ఒక ప్రకటన విడుదల చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం పాలక వర్గాలను రద్దు చేసి, ప్రత్యేక అధికారులను నియమించాలని, కలెక్టర్లకు ఆదేశాలిచ్చినట్టు తెలుస్తోందని పేర్కొన్నారు. ప్రజలెన్నుకున్న పాలకవర్గాల స్థానంలో ప్రత్యేక అధికారుల పాలనను సీపీఐ(ఎం) తెలంగాణ రాష్ట్రకమిటీ వ్యతిరేకిస్తున్నదని తెలిపారు. '73వ రాజ్యాంగ సవరణ ప్రకారం గ్రామ పంచాయితీలకు విధిగా ప్రతీ ఐదేండ్లకొకసారి ఎన్నికలు జరిపి, ప్రజల చేత ఎన్నుకోబడిన పాలకవర్గాలను ...13లో

## ఈజ్ ఆఫ్ జస్టిస్ పౌరుల హక్కు

### సుప్రీంకోర్టు వజ్రోత్సవంలో ప్రధాని మోడీ



- న్యాయవ్యవస్థ స్వతంత్రతకు ప్రస్తుత రాజ్యాంగ భద్రతలు సరిపోవు : సీజేఐ డివై చంద్రచూడ్
- ప్రతి ఒక్కరూ ఆత్మ పరిశీలన చేసుకోవాలని పిలుపు

**నవతెలంగాణ–న్యూఢిల్లీ బ్యూరో**

సులభతరమైన న్యాయం (ఈజ్ ఆఫ్ జస్టిస్) ప్రతి పౌరుడి హక్కు అనీ, దీనికి సుప్రీంకోర్టు ప్రధాన మార్గంగా వ్యవహరిస్తుందని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అన్నారు. పాత చట్టాల నుంచి కొత్త పాలనకు ఇబ్బందులు లేకుండా ఉండాలనీ, భాగస్వాములందరి కోసం సామర్థ్యాన్ని ...3లో

## మేనేజ్‌మెంట్ కోటాలో రేవంత్ సీఎం అయ్యాడు!

### 24ఏండ్లు పనిచేసిన కారుకు సర్వీసింగ్ అవసరం పడదా

- బీఆర్‌ఎస్ సిరిసిల్ల నియోజకవర్గ మీటింగ్‌లో కేటీఆర్ వ్యాఖ్యలు
- అవినీతి జరిగితే ఎంక్వైయిరీ చేసి చర్యలు తీసుకోవాలని సవాల్
- ఒకరిద్దరు పోయినా పర్వాలేదు.. కొత్తవారిని తయారుచేసుకుందాం
- ఐదేండ్లు ప్రజలపక్షాన ఉండి పోరాడుతాం



**నవతెలంగాణ – సిరిసిల్ల**

తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ అప్పటి ఇన్‌చార్జి మాణిక్‌రావు ఠాగూర్‌కు రూ.50 కోట్లు ఇచ్చి మేనేజ్‌మెంట్ కోటాలో రేవంత్‌రెడ్డి తెలంగాణ ముఖ్యమంత్రి అయ్యాడని, మూడు ...13లో

## భారత్ జోడో న్యాయ్ యాత్ర పున్ణప్రారంభం



**కోల్‌కతా :** రెండు రోజుల విరామం తరువాత భారత్ జోడో న్యాయ్‌యాత్ర ఆదివారం పున్ణప్రారంభమయింది. పశ్చిమ బెంగాల్‌లోని జల్పయిగురి వద్ద యాత్రను రాహుల్‌గాంధీ ఆదివారం పున్ణప్రారంభించారు. తరువాత ఇక్కడ నుంచి సిలిగురికి యాత్ర చేరుకుంది. సిలిగురి వద్ద బహిరంగ సభను నిర్వహించారు. ఈ సభలో రాహుల్ గాంధీ మాట్లాడుతూ 'విద్వేషానికి వ్యతిరేకంగా ఐక్యంగా నిలబడ్డం పశ్చిమ బెంగాల్‌లోని ప్రతి ఒక్కరి బాధ్యత. అందరూ ఐక్యంగా నిలబడాలి. దేశానికి బెంగాల్ మార్గం చూపాలి' అని తెలిపారు. కాగా, గణతంత్ర దినోత్సవం సందర్భంగా రెండు రోజుల పాటు భారత్ జోడో న్యాయ్ యాత్రకు విరామం ఇచ్చారు. మణిపూర్, నాగాలాండ్, అస్సాం, అరుణాచల్ ప్రదేశ్, మేఘాలయ, పశ్చిమ బెంగాల్‌లోని కూచ్ బెహర్‌ల్లో 12 రోజుల పాటు నిర్విరామంగా సాగిన యాత్రకు ఈ నెల 25 మధ్యాహ్నం నుంచి విరామం ప్రకటించిన సంగతి తెలిసిందే.

# మాట తప్పిన మోడీ..కేడీ

- కుటుంబం చీలినా రాష్ట్ర హక్కుల కోసం నిలబడతాను
- 30 వేల ఉద్యోగాలు ఖాళీ ఉన్నా ఎందుకు భర్తీ చేయలేదు : షర్మిల

**తిరుపతి :** అయోధ్య రామమందిరం ప్రారంభంతో దేశంలో భక్తి చాటుతున్న మోడీ.. తిరుపతి దేవస్థానంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇస్తామని ఇచ్చిన మాటను తప్పి కేడీ అయ్యారని పీసీసీ అధ్యక్షులు షర్మిల విమర్శించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రెండూ రాష్ట్రానికి అన్యాయం చేశాయని విమర్శించారు. ఉమ్మడి చిత్తూరు, తిరుపతి జిల్లా కార్యకర్తల సమావేశంలో ఆమె మాట్లాడారు. బీజేపీ అంటే 'బాబు, జగన్, పవన్' అని ఎద్దేవా చేశారు. మతం పేరుతో ప్రజల మధ్య చీలికలు తెచ్చి లబ్ధిపొందాలని చూస్తున్న బీజేపీకి మద్దతుగా నిలుస్తున్నా ఈ పార్టీలకు వచ్చే ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని కోరారు. కాంగ్రెస్ హయాంలో వచ్చిన జాతీయ ఉపాధి హామీ చట్టాన్ని బీజేపీ నిర్వీర్యం చేస్తోందని విమర్శించారు. రాష్ట్ర పరిరక్షణ కోసం ఎంతటి త్యాగానికైనా సిద్ధమని అన్నారు. తనపైనా వ్యక్తిగత దాడి చేస్తున్నారని, కుటుంబం రెండుగా చీలినా రాష్ట్ర ప్రజల హక్కుల కోసం నిలబడతానని హామీ ఇచ్చారు. నూతనంగా ఏర్పడిన ఏపీకి అమరావతి రాజధాని అని కంప్యూటర్ స్క్రీన్‌పై చూపిన వ్యక్తి ఒకరైతే, ఒకటి కాదు మూడు రాజధానులు కావాలని చెప్పి నేడు రాష్ట్రానికి రాజధాని లేకుండా చేసిన వ్యక్తి మరొకరని విమర్శించారు. రాష్ట్ర ప్రగతి కోసం ముందుండి పోరాడుతానని హామీ ఇచ్చారు. రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగాలు 30 వేలు ఖాళీలుంటే ఒక్కటీ భర్తీ చేయలేదని, ప్రతి ఏటా జనవరి ఒకటిన జాబ్ క్యాలెండర్ అని ప్రకటించారని అది ఏమైందని ప్రశ్నించారు. ఇన్‌పుట్ సబ్సిడీ, పంటల బీమా రాకపోవడంతోనే అనంతపురం జిల్లాలో 20 లక్షల ఎకరాల్లో సాగయ్యే వేరుశనగ గణనీయంగా పడిపోయిందన్నారు.

# మన్‌కీ బాత్‌లో 'అయోధ్య' ప్రస్తావన

**న్యూఢిల్లీ :** అయోధ్యలో ఇటీవల జరిగిన రామ మందిర ప్రారంభోత్స అంశాన్ని ప్రధాని నరేంద్ర మోడీ ఆదివారం మన్ కీ బాత్‌లో ప్రస్తావించారు. మందిరం దేశ ప్రజలను ఎలా ఐక్యం చేసిందనే విషయాన్ని ఆయన ప్రముఖంగా తెలిపారు. శ్రీరాముడి పాలన మన రాజ్యాంగ నిర్మాతలకు స్ఫూర్తిగా నిలిచిందని గుర్తుచేశారు. సుదీర్ఘ చర్చలతో రూపొందించబడిన భారత రాజ్యాంగంలోని మూడవ అధ్యాయంలో, భారత పౌరుల ప్రాథమిక హక్కులను వివరించడం జరిగిందని, ఈ క్రమంలో మన రాజ్యాంగ నిర్మాతలు శ్రీరాముడు, సీత, లక్ష్మణులను వర్ణిస్తూ ఆయా చిత్రాలను అధ్యాయ ప్రారంభంలో ఉంచడం ఆసక్తికరమని అన్నారు. అయోధ్యలో రాముడి విగ్రహానికి ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమం దేశం పౌరులను ఏకం చేసిందని చెప్పారు. దేశ ప్రజల మనోభావాలు ఒకేలా ఉన్నాయని, ప్రతి ఒక్కరి హృదయంలో రాముడు ఉన్నాడని చాటిచెప్పారని పేర్కొన్నారు.రామాలయం ప్రారంభోత్సవం సందర్భంగా దేశవ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లోని ప్రజలు రామ భజనలు చేశారని, 22న సాయంత్రం దేశమంతటా రామ్ జ్యోతి వెలిగించి దీపావళి జరుపుకున్నారని గుర్తుచేశారు. రామమందిరంతో పాటు రిపబ్లిక్ డే పరేడ్, ఖేలో ఇండియా యూత్ గేమ్స్, పద్మా అవార్డులు వంటి అంశాలను కూడా మోడీ తన మన్ కీ బాత్ కార్యక్రమంలో ప్రస్తావించారు.

# వెంకటస్వామికి తుది వీడ్కోలు

## కెల్లంపల్లిలో ముసిగిన అంత్యక్రియలు



**మద్దిపూడి (ప్రకాశం జిల్లా) :** సీపీఐ(ఎం) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు తండ్రి వంకాయలపాటి వెంకటస్వామి అంత్యక్రియలు ఆయన స్వగ్రామమైన ప్రకాశం జిల్లా కెల్లంపల్లిలో ఆదివారం ఉదయం జరిగాయి. హైదరాబాద్‌లో వెంకటస్వామి మృతి చెందడంతో ఆయన భౌతికకాయాన్ని స్వగ్రామానికి తీసుకొచ్చారు. సీపీఐ(ఎం) ఏపీ రాష్ట్ర నాయకులు వై.వెంకటేశ్వరరావు, సిహెచ్.బాబూరావు, డి.రమాదేవి, కె.సుబ్బరావమ్మ, ఆంధ్ర మాల్యాద్రి, జె.జయరాం, ప్రజాశక్తి ఎడిటర్ తులసీదాస్ తదితరులు భౌతికకాయాన్ని సందర్శించి నివాళు లర్పించారు. అనంతరం అంతిమయాత్ర సాగింది. గ్రామ స్మశాన వాటికలో అంత్యక్రియలు నిర్వహించారు.

**నాన్నకు ఆత్మాభిమానం, ఆత్మవిశ్వాసం ఎక్కువ : వి శ్రీనివాసరావు**

సంతాప సభలో వి.శ్రీనివాసరావు మాట్లాడుతూ తన తండ్రి ఎంతో ఆత్మవిశ్వాసం, ఆత్మాభిమానంతో ఉండేవారంటూ గుర్తు చేసుకున్నారు. ముసలితనంలో ఉన్నా కర్ర ఊతంతో నడవడానికి నిరాకరించేవారని తెలిపారు. స్త్రీలను గౌరవించేవారని, ఆడపిల్లల పట్ల ఎంతో ఆప్యాయంగా ఉండేవారని గుర్తు చేశారు. చివరి వరకూ తన కాళ్లపైనే తనపని తాను చేసుకోవాలనే పట్టుదలతో ఉండేవాడని తెలిపారు.

## ఈతకెళ్లి ముగ్గురు విద్యార్థుల మృతి

**విజయవాడ అర్బన్ :** సరదా కోసం ఈతకు వెళ్లిన ముగ్గురు విద్యార్థులు మృతి చెందిన సంఘటన కృష్ణా జిల్లాలో ఆదివారం చోటుచేసుకుంది. విజయవాడ పటమటకు చెందిన నడుపల్లి నాగసాయి కార్తికేయ (13), కత్తి ప్రశాంత్ (13), గగన్, కానూరు సనత్‌నగర్‌కు చెందిన ఎస్‌కె షారూక్ కలిసి యనమలకుదురులో ఓ శుభకార్యానికి వెళ్లారు. అక్కడి అందరూ కలిసి ఈత కోసమని మధ్యాహ్నం రెండు గంటల సమయంలో కృష్ణా నదిలోకి వెళ్లారు. షారూక్ ఒడ్డునే కూర్చోగా.. మిగిలిన ముగ్గురు నదిలోకి దిగారు. ఈత కొడుతుండగా వారు ఒక్కసారిగా గల్లంతయ్యారు. సమాచారం తెలుసుకున్న పోలీసులు వెంటనే రెస్క్యూ టీమ్ ద్వారా విద్యార్థుల కోసం నదిలో గాలించారు. రాత్రి ఏడు గంటల సమయంలో విద్యార్థుల మృతదేహాలు లభ్యమయ్యాయి. గుంటూరు జిల్లా తాడేపల్లి పోలీసులు కేసు దర్యాప్తు చేసున్నారు.

# కరాచీలో ఎన్నికల ఘర్షణ

- 25 మంది పీటీఐ కార్యకర్తల అరెస్టు

**కరాచీ:** పాకిస్తాన్ పార్లమెంటు ఎన్నికలకు మరో పది రోజులు మాత్రమే వ్యవధి ఉండడంతో రాజకీయాలు వేడెక్కుతున్నాయి. జైలులో నిర్బంధించిన ఇమ్రాన్‌ఖాన్‌కు చెందిన పాకిస్తానీ తెహ్రిక్ ఇస్లామిక్ పార్టీ (పీటీఐ) ఎన్నికల ర్యాలీని అడ్డుకోవడానికి పోలీసులు యత్నించడంతో ఘర్షణ చెలరేగింది. ఈ సందర్భంగా 25 మంది పిటిఐ కార్యకర్తలను పోలీసులు అరెస్టు చేశారు. రెడ్ జోన్‌లో ఎన్నికల ర్యాలీకి అనుమతి లేదని పోలీసులు చెబుతుండగా, ఎన్నికల ప్రచారం చేసుకునే రాజ్యాంగ హక్కును పోలీసులు అడ్డుకుంటున్నారని పిటిఐ కార్యకర్తలు పేర్కొన్నారు. మిలిటరీ ఈ ఎన్నికలను తొత్తడం చేసేందుకే పీటీఐ నేతను జైలులో నిర్బంధించిందని, ఇప్పుడు ప్రచారాన్ని కూడా జరుపుకోనివ్వడం లేదని వారు ఆరోపిస్తున్నారు. పీటీఐ నేత హమ్మద్ అజార్ తండ్రిని ఆదివారం లాహెూర్‌లో అరెస్టు చేశారని వారు తెలిపారు. మాజీ ప్రధాని నవాజ్ షరీఫ్‌తో మిలిటరీ కుమ్మక్కయిందని, అందుకే ఆయనను ఏదో ఒక విధంగా ప్రధానిని చేసేందుకు అది కుట్రపన్నుతోందని పీటీఐ పార్టీ ఆరోపించింది. జైలులో ఉన్న పార్టీ వ్యవస్థాపకుడు ఇమ్రాన్ ఖాన్ పిలుపు మేరకే వారు ఈ ఎన్నికల ర్యాలీని నిర్వహించడానికి పూనుకున్నారు.

## వైసీపీలో పెరుగుతున్న అసంతృప్తి

**అమరావతి :** సార్వత్రిక ఎన్నికలకు 'సిద్ధం' అని సమరశంఖం పూరించిన వైసీపీ అభ్యర్థుల విషయంలో సరైన కసరత్తు చేసినట్టు కనిపించడం లేదు. పోటీ చేసే స్థానాల మార్పుపై పలువురు నేతలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్న నేపథ్యంలో ఇప్పటికే ప్రకటించిన జాబితాలకు కూడా సవరణలు చేయాలని వైసీపీ కసరత్తు చేస్తుండటం చర్చనీయాశమవుతోంది. కర్నూలు పార్లమెంట్ అభ్యర్థిగా ప్రకటించిన కార్మికశాఖ మంత్రి గుమ్మనూరు జయరామ్ పోటీకి ససేమిరా అంటూ పార్టీని వీడేందుకు సన్నహాలు చేసుకుంటున్న ఘటన కళ్లముందు వుండగానే తిరుపతి పార్లమెంట్ అభ్యర్థిగా ప్రకటించిన సత్యవేడు సిట్టింగ్ ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. తనను సత్యవేడు అసెంబ్లీ నుండి పోటీ చేయకుండా మంత్రి పెద్దిరెడ్డి, ఆయన కుమారుడు మిథున్‌రెడ్డి కుట్ర పన్నారని, పార్టీలో బీసీలకు, ఎస్సీలకు గౌరవం లేదంటూ ప్రకటన చేశారు. వైసిపి అధిష్టానం తీరుతో కోనేటి ఆదిమూలం టీడీపీ టచ్‌లోకి పోయినట్లు చెబుతున్నారు. అలాగే ఒంగోలు, నర్సారావుపేట పార్లమెంట్ అభ్యర్థుల ఎంపిక వైసిపికి సవాల్‌గా మారింది. నర్సారావుపేట నుండి పోటీ చేసేందుకు అవకాశం కల్పిస్తారనే ఆశతో ప్రముఖ క్రికెటర్ అంబటి రాయుడు పార్టీలో చేరిన పది రోజులకే పార్టీని వీడిన సంగతి తెలిసిందే. సిట్టింగ్ ఎంపి తను వుండగా మరొకరి పేరు పరిశీలించడంతో కినుక వహించిన ఎంపి లావు శ్రీకృష్ణదేవరాయులు వైసిపికి, ఎంపి పదవికి గుడ్‌బై చెప్పేశారు. అంబటి జనసేన పంచన చేరారు. మచిలీపట్నం ఎంపి బాలశౌరి కూడా వైసిపికి గుడ్‌బై చెప్పేశారు.

# కక్కిన కూడు తినేందుకే నితీష్‌కుమార్ ఎన్డీఏలోకి..

## ఇండియా కూటమిని బలహీనంచేసి గెలవాలనే బీజేపీ కుట్ర

- వచ్చేనెల 2నుంచి 4వరకు హైదరాబాద్‌లో సీపీఐ జాతీయ సమావేశాలు :విలేకర్ల సమావేశంలో సీపీఐ జాతీయ కార్యదర్శి కె నారాయణ



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

ఇండియా కూటమిలో కీలక పాత్ర పోషించిన బీహార సీఎం నితిష్ కుమార్ 'కక్కిన కూడు తినేందుకే' తిరిగి ఎన్‌డీఏ కూటమిలోకి వెళ్తున్నారని సీపీఐ జాతీయ కార్యదర్శి కె నారాయణ విమర్శించారు. ఆదివారం హైదరాబాద్‌లోని మఖ్ధూంభవన్‌లో సీపీఐ జాతీయ కమిటీ సభ్యులు పల్లా వెంకట్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పశ్యపద్మ, ఈ.టి. నర్సింహతో కలిసి విలేకర్ల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో రాజకీయాలు వేగంగా మారుతున్నాయని చెప్పారు. ఈ నేపథ్యంలో సీపీఐ జాతీయ కమిటీ సమావేశాలు వచ్చే నెల 2నుంచి 4వరకు హైదరాబాద్‌లో జరగనున్నాయని తెలిపారు. ఈ సమావేశాల్లో దేశ రాజకీయ పరిణామాలపై చర్చిస్తామన్నారు. ఓటమి భయంతోనే కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం 'ఇండియా కూటమి'ని బలహీనపర్చేందుకు కుట్రలు చేస్తున్నదని విమర్శించారు. మోడీ ప్రభుత్వం పదేండ్ల కాలంలో ఏం సాధించిందని ప్రశ్నించారు. ప్రభుత్వ రంగాన్నంతా సర్వనాశనం చేసిందనీ, కార్పొరేట్ సంస్థలకు కట్టబెట్టిందని విమర్శించారు. తాము చేసిన అభివృద్ధి ఏమీ లేదుకాబట్టే..రామున్ని ఎన్నికల ప్రచారంలోకి తీసుకొచ్చి గెలవాలనుకుంటున్నారని ఎద్దేవా చేశారు.
లోక్ సభ ఎన్నికల నోటిఫికేషన్ ముందే అయోధ్య రామలయాన్ని ప్రారంభించేందుకు మోడీ ప్రభుత్వం ప్రణాళిక రూపొందించుకున్నదని చెప్పారు. ఆలయం పూర్తికాకపోయినా ప్రారంభించారని విమర్శించారు. కేజ్రీవాల్‌తో పాటు జార్కండ్ సీఎంకు కూడా నోటీసులు జారీ చేశారనీ, ఒక్కో ఎంఎల్‌ఏకు రూ.25 కోట్లు ఇచ్చేందుకు బీజేపీ సిద్ధమవుతున్నదని తెలిపారు.దర్యాప్తు సంస్థలను తమ రాజకీయ ప్రయోజనాలకోసం వాడుకుంటున్నారని విమర్శించారు. వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో రాష్ట్రంలో ఐదు పార్లమెంట్ స్థానాల్లో ఒక చోట పోటీచేయాలని భావిస్తున్నట్టు తెలిపారు. వీటిలో ఏదో ఒకటి సీపీఐకి కేటాయించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ విశాల దక్పథంతో ఉండాలని సూచించారు. దేశ వ్యాప్తంగా ఉన్న చిన్న, పెద్ద రాజకీయా పార్టీలను కలుపుకుని ముందుకు సాగాలన్నారు.


బీఆర్ఎస్ ప్రభుత్వంలో అన్యాయం జరిగినవారికి న్యాయం చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వానికి సూచించారు. బీఆర్ఎస్ నేతలు అసంబద్ధంగా మాట్లాడుతున్నారన్నారు. ప్రభుత్వం పడిపోతుందనే శాపనార్థాలు కుళ్లుబుద్ధితో చేసేవని కొట్టిపడేశారు.

# నవ కేరళ నిర్మాణానికి కేంద్రం అడ్డంకులు

(మొదటి పేజీ తరువాయి)

సంక్షోభం ఏర్పడిందని ఆయన తెలిపారు. ఈ సంక్షోభం రాష్ట్ర ప్రభుత్వ చేతులు కట్టేసిందని చెప్పారు. తప్పుడు విధానాలను వ్యతిరేకించి ప్రజల పక్షాల నిలవాల్సిన ప్రతిపక్షం రాష్ట్ర ప్రభుత్వంపై దాడి చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు.

పినరయి విలేకరులతో మాట్లాడుతూ పదిహేనవ ఆర్థిక సంఘం సిఫార్సుల ప్రకారం కేరళ తన రాబడిలో 3% వరకూ బేషరతుగా రుణం పొందవచ్చునని, విద్యుత్ రంగంలో సంస్కరణలు అమలు చేసిన పక్షంలో మరో 0.5% పొందవచ్చునని వివరించారు. అయితే కేంద్ర ప్రభుత్వం 2021-22 నుండి కేరళ రుణ పరిమితిని తగ్గించిందని, స్వతంత్ర సంస్థలు తీసుకున్న రుణాలను కూడా రాష్ట్ర రుణ పరిమితితో కలిపేసిందని ఆరోపించారు. ఫలితంగా 2023-24 ఆర్థిక సంవత్సరంలో కేరళ మొత్తం రుణ పరిమితి రూ.6,000 కోట్లు తగ్గిపోయిందని అన్నారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 280 ప్రకారం ఏర్పడిన ఆర్థిక సంఘం సిఫార్సులను కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ తోసిపుచ్చిందని విమర్శించారు.



'నిర్దిష్ట ప్రయోజనాల కోసం ఏర్పాటు చేసిన కేరళ మౌలిక సదుపాయాల పెట్టుబడి నిధి బోర్డు (కేఐఐఎఫ్‌బీ) వంటి సంస్థలు తీసుకున్న రుణాన్ని రాష్ట్ర రుణంలో కలపాలని పదిహేనవ ఆర్థిక సంఘం చెప్పలేదు. 2017 ఆగస్టుకు ముందున్న పద్ధతిలోనే రాజ్యాంగంలోని 293 (3), 293 (4) అధికరణల ప్రకారం పబ్లిక్ అకౌంట్, ప్రభుత్వ రంగ సంస్థల రుణాలను రాష్ట్ర ప్రభుత్వ రుణ పరిమితి నిర్ధారణ నుండి మినహాయించాలి. అయితే కేంద్ర ఆర్థిక శాఖ ఓ కార్యనిర్వాహక ఆదేశం ద్వారా తప్పుడు వైఖరిని అవలంబించింది. నిర్దిష్ట ప్రయోజనాల కోసం ఏర్పాటు చేసిన సంస్థలు సొంతంగా తీసుకున్న రుణాలను కూడా రాష్ట్ర ప్రభుత్వ రుణంలో భాగంగా మార్చేసింది' అని పినరయి వివరించారు. తద్వారా రాష్ట్ర రుణ పరిమితిని కేంద్రం కుదించిందని ఆరోపించారు.

జాతీయ రహదారి-66 అభివృద్ధి కోసం భూసేకరణ నిమిత్తం కేంద్రం 25% సొమ్ము కోరిందని, ఇందుకోసం కేఐఐఎఫ్‌బీ ద్వారా 5,854 కోట్లు సమీకరించామని, అయితే ఈ సొమ్మును రాష్ట్ర ప్రభుత్వ రుణ హక్కుల నుండి కేంద్రం మినహాయించిందని పినరయి చెప్పారు. పన్ను వనరుల్లో రాష్ట్రాలకు పంపిణీ చేయాల్సిన వాటాను కేంద్రం తగ్గించిందని అంటూ 14వ ఆర్థిక సంఘం కాలంలో 42%గా ఉన్న ఈ వాటా 15వ ఆర్థిక సంఘం కాలంలో 41%కి తగ్గిపోయిందని తెలిపారు.

దీనికి తోడు కేంద్ర ఆదాయంలో మూడో వంతును సెస్సు, సర్‌ఛార్జికి బదిలీ చేశారని, అయితే వీటిని రాష్ట్రాలతో పంచుకోవాల్సిన అవసరం లేదని అన్నారు. పన్ను పంపిణీకి 2011 జనాభా లెక్కలను బీజేపీ ప్రభుత్వం ప్రామాణికంగా తీసుకున్నదని, ఫలితంగా రాష్ట్ర పన్ను ఆదాయం తగ్గిందని పినరయి చెప్పారు.

# తెలంగాణ ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధిగా మల్లు రవి బాధ్యతల స్వీకరణ

నవతెలంగాణ -న్యూఢిల్లీ బ్యూరో



ఢిల్లీలో తెలంగాణ ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధిగా కాంగ్రెస్ నేత మల్లు రవి బాధ్యతలు స్వీకరించారు. ఆదివారం నాడి కృడ తెలంగాణ భవన్‌లోని గురజాడ కాన్ఫరెన్స్ హాల్‌లో జరిగిన కార్యక్రమంలో కార్యకర్తలు, అభిమానుల కోలాహలం మధ్య బాధ్యతలు స్వీకరించారు. తెలంగాణ భవన్ రెసిడెంట్ కమిషనర్ గౌరవ్ ఉప్పల్ సమక్షంలో జరిగిన ఈ కార్యక్రమానికి వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి, జడ్చర్ల ఎమ్మెల్యే జె. అనిరుద్ రెడ్డి, అచ్చంపేట ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ, ఎమ్మెల్సీ కూచుకుల్ల దామోదర్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మధు యాష్కీ గౌడ్ తదితరులు మల్లు రవిని అభినందించారు. కార్యక్రమానికి ముందు డప్పు కళాకారుల వాయిద్యాలు, నృత్యాలతో మల్లు రవికి అభిమానులు ఘన స్వాగతం పలికారు .కార్యక్రమం అనంతరం మల్లు రవి మీడియాతో మాట్లాడుతూ తనను ప్రత్యేక ప్రతినిధిగా నియమించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పెద్దలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతున్నానని అన్నారు. గతంలో రాజశేఖర్ రెడ్డి హయాంలో నాలుగేండ్ల ప్రత్యేక ప్రతినిధిగా పనిచేసిన అనుభవం తనకు ఉందనీ, ఆ అనుభవంతో కేంద్ర ప్రభుత్వంలోనూ మంత్రులు, అధికారులతో మాట్లాడి తెలంగాణ రాష్ట్రానికి సంబంధించిన పెండింగ్ అంశాల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. రాష్ట్రానికి సంబంధించిన పాలమూరు - రంగారెడ్డి ఎత్తిపోతల పథకంతో పాటు అనేక నీటి పారుదల ప్రాజెక్టులు, ఆర్థిక, రక్షణ శాఖకు చెందిన అనేక అంశాలు పెండింగ్‌లో ఉన్నందున ప్రత్యేక ప్రతినిధిగా అనుభవజ్ఞుడైన తనకు బాధ్యతలు ఇచ్చారని ఆయన తెలిపారు. తనకు ఉద్యోగం వచ్చినట్టు అనుకోవడం లేదని, తెలంగాణ ప్రజలకు, కాంగ్రెస్ కార్యకర్తలకు దక్కిన గుర్తింపుగా భావిస్తున్నానని ఆయన చెప్పారు.


అంతేకాకుండా తెలంగాణ రాష్ట్రానికి సైనిక్ స్కూల్, కంటోన్మెంట్ ఏరియాలో రక్షణ శాఖ భూములు వంటి అనేక అంశాలు కేంద్రం వద్ద పెండింగ్‌లో ఉన్నాయని, వాటిని పరిష్కరించే దిశలో భాగంగానే ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్కలు ప్రధాన మంత్రి ని కలిసి 15 అంశాలతో విజ్ఞాపనలు అందజేశారని తెలిపారు. ఫెడరల్ స్ఫూర్తితో రాష్ట్రాల అభివృద్ధికి కేంద్రం సహకరించాలని కోరుతున్నామన్నారు. అదే విధంగా రాష్ట్ర సమస్యల పరిష్కారం కోసం మీడియా కూడా తమకు సహక రించాలని, వారి దృష్టికి వచ్చిన అంశాలను తమకు తెలపాలని కోరారు. సాధ్య మైనంత ఎక్కువ సమయం అధికారులు, మీడియాకు అందుబాటులో ఉంటా నన్నారు.

# ఈజ్ ఆఫ్ జస్టిస్ పౌరుల హక్కు

(మొదటి పేజీ తరువాయి)

పెంపొందించడంలో నిమగ్నమవ్వాలని సుప్రీంకోర్టును కోరారు. సుప్రీంకోర్టు వజ్రోత్సవాలను ప్రధాని మోడీ ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రధాని మోడీ డిజిటల్ సుప్రీంకోర్టు నివేదికలు (డీజీ ఎస్‌సీఆర్), డిజిటల్ కోర్టులు 2.0, సుప్రీంకోర్టు కొత్త వెబ్‌సైట్ అనే మూడు సాంకేతిక కార్యక్రమాలను ప్రారంభించారు.

ప్రధాని మోడీ మాట్లాడుతూ కాలం చెల్లిన వలస నేర చట్టాలను రద్దు చేయడంలోనూ, భారతీయ నాగరిక్ సురక్షా సంహిత, భారతీయ న్యాయ సంహిత, భారతీయ సాక్ష్యా అధీనియం వంటి కొత్త చట్టాలను ప్రవేశపెట్టడంలో ప్రభుత్వం చొరవ తీసుకుందన్నారు. ఈ ముఖ్యమైన మార్పులతో దేశంలోని చట్టపరమైన, పోలీసింగ్, పరిశోధనాత్మక వ్యవస్థలు కొత్త శకంలోకి ప్రవేశించాయని చెప్పారు. ఇది ప్రస్తుత పరిస్థితి, ఉత్తమ అవసరాలకు అనుగుణంగా చట్టాల ఆధునీకరణకు ప్రభుత్వంతో నిరంతరం ప్రయత్నిస్తుందని తెలిపారు.



పురోగతులను ఊహించే ఈ-కోర్టుల మిషన్ ప్రాజెక్ట్ రెండో దశ కంటే మూడో దశ నిధుల కేటాయింపు నాలుగు రెట్లు పెరిగిందని ఆయన తెలిపారు. సుప్రీంకోర్టు భవన సముదాయం విస్తరణకు రూ.800 కోట్లకు గతవారం

> 'నేటి ఆర్థిక విధానాలు రేపటి చురుకైన దేశానికి ఆధారం కానున్నాయి. ఈ రోజు నిర్దేశించబడుతున్న చట్టాలు దేశ ఉజ్వల భవిష్యత్తును బలోపేతం చేస్తాయి. పాత చట్టాల నుంచి కొత్త చట్టాలకు అతుకులు లేకుండా ఉండాలి. ఇది అత్యవసరం' అన్నారు. దీన్ని సులభతరం చేయడానికి ప్రభుత్వ అధికారులకు శిక్షణ, సామర్థ్యాన్ని పెంపొందించే కార్యక్రమాలను ప్రారంభిస్తున్నట్టు మోడీ తెలిపారు. రాజ్యాంగ నిర్మాతలు స్వేచ్ఛ, సమానత్వం, న్యాయం వంటి సూత్రాలతో స్వతంత్ర దేశం గురించి కలలు కన్నారని అన్నారు. దృఢమైన న్యాయ వ్యవస్థను 'వికసిత్ భారత్' (అభివృద్ధి చెందిన భారతదేశం) మూలస్తంభమన్నారు. నమ్మకమైన, చట్టపరమైన ఫ్రేమ్‌వర్క్‌ను రూపొందించడానికి తమ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని మోడీ చెప్పారు. 42 కేంద్ర చట్టాలలోని 183 నిబంధనలను నేరరహితం చేయాలని ప్రతిపాదిస్తున్న జన్ విశ్వాస్ చట్టం పెండింగ్ కేసుల సంఖ్యను తగ్గిస్తుందని, న్యాయవ్యవస్థ నుంచి అనవసరమైన ఒత్తిడిని తగ్గించవచ్చని పేర్కొన్నారు.
>
> **విలువలు, ఆధునికత కలయికతో చట్టాలు**

### కోర్టుల్లో మౌలిక సదుపాయాల మెరుగుదలకు కట్టుబడి ఉన్నాం

కోర్టుల్లో మౌలిక సదుపాయాలను మెరుగుపరచడానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని మోడీ అన్నారు. కోర్టు రికార్డుల డిజిటలైజేషన్, అనేక ఇతర సాంకేతిక ఆమోదం తెలిపిన విషయాన్ని మోడీ గుర్తు చేశారు. 2014 నుంచి కోర్టుల మౌలిక సదుపాయాలను మెరుగుపరచడానికి తమ ప్రభుత్వం రూ.7,000 కోట్లకు పైగా ఖర్చు చేసిందన్నారు. రాబోయే 25 ఏండ్లలో దేశ భవిష్యత్తును రూపొందించడంలో సుప్రీంకోర్టు ముఖ్యమైన పాత్ర పోషిస్తుందన్నారు. అత్యున్నత న్యాయస్థానం మొదటి మహిళా న్యాయమూర్తి అయిన ఎం ఫాతిమా బివికి మరణానంతరం పద్మభూషణ్ ప్రదానం చేయడం గర్వకారణమని చెప్పారు.

ప్రతి ఒక్కరూ ఆత్మ పరిశీలన చేసుకోవాలని సీజేఐ చంద్రచూడ్ పిలుపునిచ్చారు. న్యాయస్థానాల లోపల, వెలుపల రాజ్యాంగాన్ని సమర్థించే నిబద్ధతను పునరుద్ధరించాలని కోరారు. కేసుల బ్యాక్‌లాగ్, కాలం చెల్లిన విధానాలు, వాయిదాల సంస్కృతితో సహా న్యాయవ్యవస్థను ప్రభావితం చేసే నిర్మాణాత్మక సమస్యలను పరిష్కరించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. రాజ్యాంగాన్ని, చట్టాన్ని సమర్థించే ప్రధాన విధులను అత్యున్నత న్యాయస్థానం మరచిపోదని చెప్పారు. లింగం, అంగ వైకల్యం, జాతి, కులం, లైంగికతపై సామాజిక పరిస్థితుల వైఖరులను తెలుసుకోవడానికి న్యాయమూర్తులందరికీ అవగాహన కల్పించే ప్రయత్నాలు జరుగుతున్నాయని అన్నారు.

### న్యాయం చేయాలనే కోరికే న్యాయమూర్తులు, న్యాయవాదులను కలుపుతుంది

"ఆలోచనల విశ్లేషణను స్వీకరించే సామర్థ్యమే మన బహు స్వభావ బలం. మన కోర్టులోని విశ్లేషణ వైవిధ్యాన్ని ఒకచోట చేరుస్తుంది. అదే న్యాయస్థానం నిజమైన సామాజిక ధర్మం, సామాజిక మనస్సాక్షి. న్యాయస్థానం ఒక ఆత్మగా ఉద్భవించింది. ఇది మన ప్రజలకు న్యాయం జరగాలనే మా కోరికలో న్యాయమూర్తులు, న్యాయవాదులను కలుపుతుంది' అన్నారు. 'కేసుల పెండింగ్‌తో కోర్టు అపారమైన ఇబ్బందులను ఎదుర్కొంటుంది. ప్రస్తుతం, మొత్తం 65,915 నమోదైన కేసులు సుప్రీం కోర్టులో పెండింగ్‌లో ఉన్నాయి. నిర్ణయం తీసుకునే విధానంలో సమూలమైన మార్పు ఉండాలి. ప్రతి వ్యక్తి కేసులో న్యాయం జరగాలనేదే మా కోరిక" అన్నారు. వాదనల నిడివిని అరికట్టేందుకు సంస్కరణలు అవసరమని, సుదీర్ఘ వాదనలు న్యాయపరమైన ఫలితాల్లో అంతులేని జాప్యానికి దారి తీస్తాయని అన్నారు. అత్యున్నత న్యాయస్థానం విచారించే అంశాల ఎంపికకు పున్ణపరిశీలన అవసరమని ఆయన నొక్కి చెప్పారు. ఈ ఒత్తిడి సమస్యలను పరిష్కరించడానికి కఠినమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. సుప్రీంకోర్టు రూపొందించిన గొప్ప న్యాయశాస్త్రం, ఈ నిర్ణయాలను రూపొందించే న్యాయమూర్తుల నైపుణ్యం పనిగా పరిగణించబడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సుప్రీంకోర్టు న్యాయమూర్తులు, సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తులు జస్టిస్ ఎకె సిక్రి, జస్టిస్ సంజయ్ కిషన్ కౌల్, జస్టిస్ అజయ్ రస్తోగి, అన్ని హైకోర్టుల ప్రధాన న్యాయమూర్తులు, సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా, అటార్నీ జనరల్ ఆర్ వెంకటరమణి, సుప్రీంకోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఆదిష్ సి అగర్వాలా పాల్గొన్నారు.

> **ఆత్మ పరిశీలన చేసుకోవాలి**
>
> న్యాయవ్యవస్థ స్వతంత్రతను కాపాడుకోవడానికి ప్రస్తుత రాజ్యాంగ భద్రతలు సరిపోవని సీజేఐ డివై చంద్రచూడ్ స్పష్టంచేశారు. స్వతంత్ర న్యాయవ్యవస్థ అంటే ఎగ్జిక్యూటివ్, లెజిస్లేటివ్ శాఖల నుంచి ఇన్సులేట్ చేయబడినది. అదే సమయంలో పక్షపాతం లేని న్యాయమూర్తులు కూడా ఉంటారని అన్నారు. స్వతంత్ర న్యాయవ్యవస్థ కోసం రాజ్యాంగం నిర్ణీత పదవీ విరమణ వయస్సు, న్యాయమూర్తుల నియామకం తరువాత వారి జీతం మార్పు నిషేధం వంటి అనేక సంస్థాగత రక్షణలను పొందుపరిచింది. అయితే, స్వతంత్ర న్యాయవ్యవస్థను నిర్ధారించడానికి ఈ రాజ్యాంగ రక్షణలు సరిపోవు' అని ఆయన పేర్కొన్నారు.
>
> సీజేఐ డివై చంద్రచూడ్

# ఆలయాల అభివృద్ధికి కృషి

### రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా



నవతెలంగాణ - జోగిపేట

ఆలయాల అభివృద్ధికి కృషి చేస్తానని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. ఆదివారం సంగారెడ్డి జిల్లా మండల కేంద్రమైన అందోల్‌లో శ్రీ గోదారంగనాథస్వామి కల్యాణ మహోత్సవం సందర్భంగా మంత్రి దామోదర రాజనర్సింహ పట్టు వస్త్రాలు సమర్పించారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కల్యాణ మహోత్సవంలో టెంకాయ వేలంపాటలో రూ.10,116కు ఆయన దక్కించుకున్నారు. శ్రీ రంగనాథ స్వామి జాతర నూతన రథం కోసం రూ.15 లక్షల విరాళం ప్రకటించి, ముందుగా రూ.2 లక్షలు అందజేశారు. జోగిపేట శ్రీ మల్లికార్జునస్వామి సట్టి ఉత్సవాలకు ఆయన హాజరయ్యారు. శ్రీ మల్లికార్జున స్వామికి పూజలు నిర్వహించారు. దేవాలయాల కమిటీ నిర్వాహకులు ఆయనను శాలువాలతో ఘనంగా సన్మానించారు. శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయ పునర్నిర్మాణం కోసం రూ.2 కోట్ల ప్రతిపాదనలను కమిటీ తరపున ఆయనకు వినతి పత్రం సమర్పించారు. దేవాలయ నిర్మాణానికి రూ.50 లక్షలు, ప్రహరీకి రూ.కోటి, కమ్యూనిటీ హాల్‌కు రూ.50 లక్షలు వినతిపత్రంలో పొందుపరిచారు. వీటిపై మంత్రి సానుకూలంగా స్పందించారు. అందోల్‌లోని శ్రీ భూనీల సమేత శ్రీ రంగనాథ స్వామి, జోగిపేటలోని శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయాల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. మల్లికార్జున స్వామి దేవాలయం వద్ద జోగిపేట సంఘం ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ మఠం బిక్షపతి, మార్క్ఫెడ్ రాష్ట్ర డైరెక్టర్ జగన్మోహన్ రెడ్డి, జోగిపేట మాజీ సర్పంచ్ కృష్ణారెడ్డి, కార్పొరేటర్ పుష్ప నగేష్ యాదవ్, జడ్పీటీసీ మీనాక్షి సాయికుమార్, మాజీ మార్కెట్ చైర్మన్ నాగభూషణం మల్లికార్జున స్వామి దేవాలయానికి వచ్చి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో ఆర్‌డీవో పాండు, తహశీల్దార్ అంటోని, కమిషనర్ తిరుపతయ్య, డీఎస్పీ రమేష్, మున్సిపల్ కౌన్సిలర్ లు ఎస్.సురేందర్‌గౌడ్,ఆకుల చిట్టిబాబు, రంగ సురేష్, పి.రేఖా ప్రవీణ్, డి.శంకర్, కె. నాగరాజ్ దుర్గేష్, చందర్, మాజీ కౌన్సిలర్ ప్రదీప్ గౌడ్, తోట్ల మమత రామకృష్ణ, మాజీ ఎంపీటీసీలు డీజీ.వెంకటేశం, గుమాస్తా సంఘం అధ్యక్షుడు డాకూరి శంకరయ్య, ప్రధాన కార్యదర్శి మహేష్ యాదవ్, కోశాధికారి నర్సింహులు, నాయకులు డీ. శ్రీనివాస్, కష్ణ, రవి, రాములు, చిట్యాల మధు, రాజశేఖర్, చోటుఖాన్, గోహేర్ అలీ, సిహెచ్. శివకుమార్, పాల్గొన్నారు.

# జ్ఞానవాపిని హిందువులకు అప్పగించండి : వీహెచ్‌పీ

**వారణాసి :** జ్ఞానవాపి మసీదు ప్రాంగణంలో ఓ హిందూ దేవాలయం ఉన్నదంటూ భారత పురావస్తు శాఖ (ఏఎస్‌ఐ) నివేదిక ఇచ్చిన నేపథ్యంలో వీహెచ్‌పీ దూకుడు పెంచింది. ఆ మసీదును హిందువులకు అప్పగించాలని డిమాండ్ చేసింది. మసీదును వేరే చోటికి తరలించాలని, ఆ స్థలాన్ని కాశీ విశ్వనాథ కమిటీ లేదా హిందూ సమాజానికి అప్పగించాలని వీహెచ్‌పీ కార్యనిర్వాహక అధ్యక్షుడు, సీనియర్ న్యాయవాది అలోక్ కుమార్ సూచించారు. 'వాజుఖానాగా పిలుస్తున్న శివలింగానికి మసీదు స్వభావమే లేదు. అక్కడి శాసనాల్లో హిందూ పేర్లు కన్పించాయి. అక్కడ దేవాలయం ఉన్నదని చెప్పడానికి ఇవే ఆధారం' అని ఆయన అన్నారు. 1991వ సంవత్సరపు ప్రార్థనా స్థలాల చట్టం ప్రకారం దీనిని హిందూ దేవాలయంగా ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు.

# నీటి మీద రాతలే...!

## దిక్కూ మొక్కూ లేని ప్రధాని గ్యారంటీలు

- కాలగర్భంలో కలసిపోతున్న పథకాలు
- ఆత్మస్తుతి...పరనిందతో కాలక్షేపం

**న్యూఢిల్లీ :** దేశంలోని రెండున్నర లక్షల పంచాయతీల ను చుట్టివచ్చేలా బీజేపీ 'వికసిత్ భారత్ సంకల్ప యాత్ర'ను చేపట్టిన విషయం తెలిసిందే. ఈ యాత్ర కోసం ప్రత్యేకంగా తీర్చిదిద్దిన పదిహేను వందల వాహనాలను ఉపయోగించారు. జీపీఎస్, డ్రోన్లు వంటి అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి మోడీ ప్రసంగాలతో, ఆయనను కొనియాడుతూ ఆలపించిన గీతాలతో హోరెత్తించారు. ఈ యాత్ర కోసం ప్రభుత్వ అధికారులను వినియోగించారు. అయితే ప్రభుత్వ నిధులతో చేపట్టిన ఈ యాత్ర పేరును మోడీ స్వయంగా 'మోడీ కీ గ్యారంటీ వెహికల్'గా మార్చేశారు. అనేక ప్రాంతాల్లో ప్రజలు వాహనాలను ఆపేసి వాహనాలపై భారత్ ప్రభుత్వం అని కాకుండా మోడీ ప్రభుత్వం అని ఎందుకు రాశారంటూ నిలదీశారు.


అహ్మద్‌నగర్, నాసిక్, సతారా, జల్నా, పర్భనీ, ఆకోలా, హింగోలీ, నాందేడ్, రత్నగిరి, బుల్ధానా వంటి చోట్ల ప్రజలు నిరసనలు వ్యక్తం చేశారు. వాహనాల మీద బీజేపీ ఎన్నికల గుర్తు కమలం కన్పించడంపై కొందరు అభ్యంతరం చెప్పారు. నిరసన దృశ్యాలను వీడియో కూడా తీశారు. రాజధాని ఢిల్లీలో గ్యారంటీ వాహనాన్ని పలు చోట్ల అడ్డుకొని నిరసన తెలిపారు. మోడీ ప్రచారం కోసం ప్రభుత్వ సొమ్మును ఖర్చు చేయడమేమిటని ప్రశ్నించారు.

### హామీల స్కోరు 142

గత పది సంవత్సరాల కాలంలో మోడీ ఎన్ని పథకాలు ప్రకటించారో ఎవరికీ తెలియదు. సీనియర్ పాత్రికేయుడు పి.రామన్ లెక్క ప్రకారం మోడీ ఇచ్చిన హామీలు అక్షరాలా 142. 2015, 2016 సంవత్సరాల్లో ప్రకటించిన పథకాల్లో 40 పథకాల లోగోలకు ఆమోదం లభించింది. కనీసం 20 పథకాల పేర్లకు ముందు పీఎం అని జోడించారు. పీఎం కిసాన్, పీఎం ఆవాస్ యోజన ఇందుకు ఉదాహరణ. మోడీకి ఇష్టమైన పదం 'అమృత్' పేరిట కొన్ని పథకాలు ప్రారంభమయ్యాయి. అమృత్ కాల్, అమృత్ భారత్ రైళ్లు వంటివన్న మాట.

### మదింపు, సమీక్షలు ఏవి?

అయితే మోడీ పథకాల అమలును మదింపు చేసిన వారెవ్వరూ లేరు. దానికి సంబంధించిన గణాంకాలు కూడా అందుబాటులో లేవు. దీనిపై ప్రధాన మీడియాలో సైతం వార్తలు రావడం లేదు. మోడీ గ్యారంటీలపై ఏ నాడూ సమీక్ష జరిగిన పాపాన పోలేదు. ఉదాహరణకు గంగానది శుద్ధినే తీసుకుందాం. 2014లో నమామి గంగ పేరిట ప్రారంభమైన ఈ ప్రాజెక్టులో భాగంగా రూ.20,000 కోట్ల వ్యయంతో చేపట్టిన మురుగనీటి శుద్ధి ప్లాంటు పనుల్లో 2021 నాటికి కేవలం 20% మాత్రమే పూర్తయ్యాయి.



కొత్తగా వంద స్మార్ట్ సిటీల ఏర్పాటు అనేది 2015లో మోడీ ఇచ్చిన మరో గ్యారంటీ. ఈ ప్రాజెక్టులో నాలుగు లక్షల కోట్ల రూపాయల కాంట్రాక్టులు దక్కించుకునేందుకు అమెరికా, ఫ్రాన్స్, చైనా వంటి 14 దేశాలు పోటీ పడ్డాయి. ఈ ప్రాజెక్టుకు రుణాలు అందించేందుకు ప్రపంచబ్యాంక్, ఏడీబీ, యూఎన్‌ఏఐడీ వంటి సంస్థలు ముందుకు వచ్చాయి. అయితే ఏమైందో ఏమో కానీ అంతా గప్‌చుప్... ప్రస్తుతం ఉన్న నగరాలనే చిన్న చిన్న ముక్కలుగా విభజించి ఆధునీకరించే పనితో సరిపెట్టారు.

### ఈ గ్యారంటీలు ఏమయ్యాయి?

ప్రతి భారతీయుడి ఖాతాలో రూ.15 లక్షలు జమ చేస్తానన్న మోడీ హామీ కూడా అమలు కు నోచుకోలేదు. ఆయన హామీపై బీజేపీ నేతలు పరస్పర విరుద్ధ ప్రకటనలు కూడా చేశారు. కొందరు కేంద్ర మంత్రులు దానిని తేలిగ్గా తీసుకున్నారు . మోడీ మాటలు నమ్మిన ప్రజా నీకం మాత్రం బ్యాంకుల్లో ఖాతాలు తెరిచేందుకు క్యూ కట్టారు. ఇలా చెప్పుకుంటూ పోతే మోడీ ఇచ్చిన అనేక హామీలు నీటి మూటలేనని తేలిపోయింది. ముంబయి-అహ్మదాబాద్ మధ్య బులెట్ రైలు ప్రాజెక్టును 2014 సెప్టెంబరులో ప్రకటించారు కానీ దానిని పూర్తి చేయాల్సిన గడువును పెంచుకుంటూ పోతున్నారు. ప్రాజెక్ట్ వ్యయం మాత్రం రూ.1.08 లక్షల కోట్ల నుండి రూ.2 లక్షల కోట్లకు పెరిగింది. రైతుల ఆదాయాన్ని 2022 నాటికి రెట్టింపు చేస్తానని ఇచ్చిన గ్యారంటీకి కూడా అతీగతీ లేదు. ఏడాదికి కోటి ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు కానీ తొమ్మిది సంవత్సరాలు అధికారంలో ఉండి కూడా దానిని నెరవేర్చలేదు. సరికదా దేశంలో ఉద్యోగ సంక్షోభం మరింత తీవ్రమైంది. 2022 చివరి నాటికి అంతరిక్షంలోకి మనిషిని పంపుతామని 2018లో ఎర్రకోట సాక్షిగా ప్రధాని ప్రకటించారు. దేశం 2024వ సంవత్సరంలోకి ప్రవేశించినా ఎవరూ ఆ ఊసే ఎత్తడం లేదు. దేశంలోని అన్ని గ్రామాలనూ విద్యుత్ వెలుగులతో నింపుతామని 2018 ఏప్రిల్‌లో మోడీ గ్యారంటీ ఇచ్చారు. ఫోర్బ్స్ తాజా నివేదిక ప్రకారం దేశంలో ఇప్పటికీ 3.1 కోట్ల కుటుంబాలు చీకట్లో మగ్గుతున్నాయి.

### వీటిదీ అదే దారి

ఆధార్ అనుసంధానం కారణంగా గ్రామీణ ఉపాధి పథకం తీవ్ర సంక్షోభంలో పడిపోయింది. నమోదు చేసుకున్న కార్మికుల్లో 34.8% మంది, క్రియాశీలక కార్మికుల్లో 12% మంది ఉపాధి కోల్పోయారు. 2022 ఏప్రిల్ నుండి 7.6 కోట్ల జాబ్ కార్డుల్ని తొలగించారు. పీఎం కిసాన్ పథకంలో రెండు నుండి నాలుగు లక్షల మంది లబ్దిదారుల బ్యాంక్ ఖాతాలు ఆధార్‌తో అనుసంధానం కాలేదు. మోడీ ఇచ్చిన మరో గారంటీ 'నల్లా నుండి నీరు'. 2022 అక్టోబరులో నిర్వహించిన ఓ సర్వే ప్రకారం 13 వేల గ్రామాల్లో 5,298 గ్రామాలకు మాత్రమే రక్షిత మంచినీరు లభిస్తోంది. 62% కుటుంబాలకు మాత్రమే నీటి కనెక్షన్లు ఉన్నాయి.

ఉజ్వల యోజన లబ్దిదారులకు ప్రతి సిలిండరుపై రూ.200 సబ్సిడీ అందజేస్తున్నామని ప్రభుత్వం గొప్పలు చెప్పుకుంటోంది. అయితే 2022-23లో లబ్దిదారుల్లో చాలా మంది ఒక్క సిలిండర్ కూడా తీసుకోలేదు. కొందరు ఒక్క సిలిండర్‌తో సరిపుచ్చారు. ఆర్‌టీఐ కింద ఇచ్చిన సమాచారం ప్రకారం ఈ పథకంలో 9.58 కోట్ల కుటుంబాలు లబ్ది పొందుతుండగా 1.8 కోట్ల కుటుంబాలు ఒక్క సిలిండర్ కూడా తీసుకోలేదు. 1.51 కోట్ల కుటుంబాలు మాత్రం ఒకే ఒక సిలిండర్ తీసుకున్నాయి. ఆయుష్మాన్ భారత్ పథకంలో జరుగుతున్న అక్రమాలను గురించి ఎంత తక్కువ చెప్పుకుంటే అంత మంచిది. చనిపోయిన రోగుల పేరిట పెద్ద ఎత్తున చెల్లింపులు జరిగాయని కాగ్ సైతం నిర్ధారించింది. యువతలో ఎన్నో ఆశలు రేపిన స్కిల్ ఇండియా పథకం కూడా నీరుకారిపోతోంది.

కోర్సుల ఎంపిక సరిగా లేకపోవడం, కాలం చెల్లిన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించడం, తప్పుడు సమాచారం ఇవ్వడం వంటి కారణాలతో ఈ పథకం ఆశించిన లక్ష్యాలను చేరడంలో విఫలమైంది. పీఎం గ్రామ్ సడక్ యోజన, సౌర ఇంధన కార్యక్రమానిది కూడా అదే దారి. పేదల ఆవాసాలపై సౌర ఫలకాలు ఏర్పాటు చేస్తామని ప్రధాని గొప్పగా ప్రకటించారు. కాలగర్భంలో కలిసిపోయే పథకాల్లో దీనిని కూడా చేర్చేందుకు ఎన్ని సంవత్సరాలు పడుతుందో?

> ఏదేమైనా ఈ కార్యక్రమం యావత్తూ మోడీకి ప్రాచుర్యం కల్పించేందుకు దోహదపడింది. కేంద్రీకృత అధికారలీలా విన్యాసాల అనివార్యతను చాటిచెప్పింది. మోడీ గతంలో అనేక సందర్భాల్లో స్వీయ పొగడ్తలతో ప్రజలను మెప్పించే ప్రయత్నం చేశారు. అన్ని ఇతర పార్టీలు తప్పుడు హామీలు ఇస్తున్నందున ప్రజలు మోడీ గ్యారంటీలను విశ్వసిస్తున్నారని చెప్పుకొచ్చారు. తన కఠోర శ్రమను, అంకితభావాన్ని, పట్టుదలను ఈ గ్యారంటీ ప్రతిబింబిస్తోందని అన్నారు. ఆశ సన్నగిల్లినప్పుడు మోడీ కీ గ్యారంటీ మొదలవుతుందని తెలిపారు. తాను మాత్రమే హామీని అమలు చేస్తానని ఈ గ్యారంటీ అర్థమని కూడా ఉద్ఘాటించారు. మోడీ గ్యారంటీ సూపర్ హిట్ అయిందని వారణాసిలో చెప్పారు. త్రిస్సూర్‌లో జరిగిన ఓ ర్యాలీలో 19 నిమిషాల పాటు ప్రసంగించిన మోడీ 18 సార్లు మోడీ గ్యారంటీ అనే పదాన్ని ఉపయోగించారు. ఇలా మోడీ అనేక సందర్భాలలో ఆత్మస్తుతి, పరనిందతో కాలక్షేపం చేశారు.
>
> **తనను తాను పొగుడుకుంటూ.**

## ఒక రోజు ఇలా

కాలం ఒక దారం
దానికి గుచ్చిన పువ్వులే నా కవితలు.
ఆ దారానికి కొసలు లేవు
ఎక్కడ మొదలైందో
ఎక్కడ ముగుస్తుందో అనూహ్యం.
సుదీర్ఘమైన దండలో
ఎన్ని రకాల పూలో
కొన్నింటికి ముళ్లు కూడా.
కాలం గాలి కాదు
అది సకల జీవుల ఊపిరి
వర్షం నీరు కాదు
అనాది అనాది కన్నీరు.
వేదన నా జీవితంలో భాగం
ధిక్కారం నా ఏకైక రసం
ఇది పునరావృత గీతం కాదు
ఎప్పటికీ వాడువని నేపథ్య సంగీతం
పింగాణి కెటిల్ లోంచి
జారే కాఫీ ధార
ప్రస్తుతానికిదే
నా నయాగరా



– డా. ఎన్. గోపి

## గ్రహణ కాలం సూర్యుడు



వాడు
కడుపు మాడుతున్నా
కలలకు రంగులు అద్ది
మానం కాపాడు వస్త్రం
ఆ మూల మీది ముసలి తాత
చెప్పులు కుట్టి పాదాలకు పరువు తొడిగినట్టు
బికినీలు సిగ్గుపడు ఆరు గజాల నేత
వాడు దేశ గౌరవం
గర్వంగా తలెత్తుకొని నిలబడు జెండా వాడు
వాడు ఏ శిలలో ఏ శిల్పం ఉన్నదో కనిపెట్టే
శిల్పి చాతుర్యం
ఏ పోగు ఎటు తిప్పితే
ఏ బొమ్మ దిగుతుందో
మంత్రం తెలిసిన విద్య
ఆమె రాట్నమయ్యి చేయి కలిపిన
ఏడు రంగుల నేతబొమ్మ
నిత్యం శిశిరం అనుభవిస్తూ
వసంతం పంచిపెట్టు సంబరం
దు:ఖం దాచుకుని
నవ్వులు పంచుకునే సంతోషం
తాజ్ మహల్ కట్టినా
సొంత ఇల్లు లేని తాపీ మేస్త్రీ లాగే
ఎంత బట్ట నేసినా వొంటిని దాచుకోవడం చేతకాని
నష్ట జాతకం
వాడిపోయే పూల నవ్వులకు తేనె పూసినట్టు
బొబ్బలెక్కిన అరికాళ్ళకు వెన్న రాసినట్టు
కళకు కలలు ముడేసి
ఎప్పుడో తప్పిపోయిన బ్రతుకు మూట
ఎంత వెతుకుతున్నా
కడుపునిండు ఆశలు
బజారు మీది దళారి పాలు
వాడు ముల్లు పదును అంచు మీద నిలబడి
నవ్వులు పూయించువాడు
కన్నీళ్ళు తోడుకుని
పన్నీటి కాలువలు తవ్వుతున్న వాడు
ఆకలి కూనిరాగం ఎత్తుకున్నట్టు
మగ్గం గొంతు సవరించుకుని
కోకిల పిలుస్తున్నట్టు
పాల కొరకు పిల్లాడు ఏడుస్తున్నట్టు
ఒంటిమిది జీర్ణవస్త్రం
నేతపాట ఆలపించే పాటగాడు
వాడు ఫ్యాషన్ వేదికపై అగుపడని పాత్రధారి
అందరికీ అయిన వాడే అయినా
సెల్లు టవర్ల నడుమఆగమయిన పిట్ట వాడు
మరమగ్గాల దాడిలో
కాలు రెక్కలు విరిగిపోయిన క్షతగాత్రుడు
దు:ఖపు నీడ, కన్నీటి చార
ఏ ఆనవాలు దొరకని
చిరునవ్వుల రారాజు
వాడు మగ్గం మీది సీతాకోకచిలుకలు
దేశ దేశాలకు ఎగరేసే ఇంద్రజాలం
బట్ట కేడ్చినా పొట్ట కేడ్చినా
బ్రతుకు పూల తోటలో
నేత పోగుల కలల సాగుకు
అంకితమయిన వాడు
వాడు దేశానికి ఎంత చిన్న చూపు అయినా
వస్త్ర ప్రపంచానికి ఉదయించిన సూర్యుడు
గ్రహణం తాత్కాలికం.

– గజ్జెల రామకృష్ణ, 8977412795

# తెలుగు వెలుగుల వేమన్న

వేమన పద్యాలు వందల సంవత్సరాల వరకు గ్రంథస్తం కాకుండా కేవలం సామాన్యుల నోటి మీదనే నిలిచి ఉన్నాయి. 1816లో భారతదేశం వచ్చిన చార్లెస్ ఫిలిప్ బ్రౌన్ వేమన సాహిత్యం మీద 18 ఏళ్లపాటు పరిశోధన చేసి కొన్ని వందల పద్యాలను సేకరించాడు. అంతేకాదు బ్రౌన్ దొర తెలుగు సాహిత్యానికి విశేష సేవ చేసిన ఆంగ్లేయుడు. తొలి తెలుగు శబ్ద కోశాన్ని ఈయనే పరిష్కరించి ప్రచురించాడు. అదే బ్రౌన్ డిక్షనరీగా పేరొందిన నిఘంటువు. ఈయన వేమన పద్యాలను సేకరించడమే కాదు, వాటిలోని గొప్పతనాన్ని గ్రహించి, వాటన్నింటినీ లాటిన్, ఆంగ్ల భాషలలోకి అనువదించాడు కూడా. తెలుగువారు సిపి బ్రౌన్ కు ఎంతో రుణపడి ఉంటారు. విలియం హోవర్డ్ కాంబెల్ (1910), జి. యు. పోప్, సి. ఇ. గోవర్ వంటి ఆంగ్ల సాహితీవేత్తలు వేమనను లోక కవిగా కీర్తించారు. తెలుగువారిలో వేమన కీర్తి అజరామరం చేయటానికి కృషి చేసిన వారు కట్టమంచి రామలింగారెడ్డి. రాష్ట్రంలో పలుచోట్ల వేమన జయంతి ఉత్సవాలు నిర్వహించటానికి రామలింగారెడ్డి కృషి ఎంతో ఉన్నది. 1839లో తొలిసారిగా బ్రౌన్ ద్వారా వేమన పద్యాలు పుస్తక రూపంలో వెలుగులోకి వచ్చాయి.

వేమన కాలం గురించి, ఆయన జీవితం గురించి, సిపి బ్రౌన్, వంగూరి సుబ్బారావు, వావిళ్ళ వెంకటేశ్వర శాస్త్రి, బండారు తమ్మయ్య, ఆరుద్ర, రాళ్లపల్లి అనంతకృష్ణశర్మ, వేమూరి విశ్వనాథ శర్మ, కొమర్రాజు వెంకట లక్ష్మణరావు, పంచాగ్నుల ఆదినారాయణ శాస్త్రి, కట్టమంచి రామలింగారెడ్డి, త్రిపురనేని వెంకటేశ్వరరావు, ఆచార్య ఎన్.గోపి పరిశోధనలు చేశారు. సుమారు 1652-1730 మధ్యకాలంలో వేమన జీవించి ఉండవచ్చునని అభిప్రాయ పడతారు.

కులమత బేధాలను నిరసించిన వేమన కులం గురించి పరిశోధకులు ఒక అభిప్రాయానికి రాలేకపోయారు. సి.పి.బ్రౌన్ వేమన జంగం (శైవ సంస్కర్తల కులం) కులానికి చెందిన వాడని, వేమన రెడ్డి కులానికి, కాపు కులానికి చెందినవాడు అని కూడా మరికొందరు భావించారు. ఆయన పద్యాలను బట్టి కొందరు భావించినా కాపు, రెడ్డి అనే కులాలు దత్త మండలాలలో పర్యాయపదాలుగా వాడబడుతున్నాయి. కావున ఏ కులమని నిర్ధారించలేకపోయినా పద్యాలలో కనిపించే వ్యవసాయ పరిజ్ఞానం వలన ఆయన రైతు కుటుంబానికి చెందిన వాడిగా నిర్ధారించవచ్చు అని అంటారు మరి కొందరు. వేమన ఏ కులం వాడు అన్నది అప్రస్తుతం. ఆయన ఒక నిండైన మనిషి. ఆయన లోకానికి అందించిన అపూర్వ సాహిత్యం ఒక సత్యనిఘంటువు.

వేమన పద్యాలలో వాడిన ప్రాంతాన్ని సూచించే పదాలు (పచ్చ, దుడ్డుట, బిత్తలి లాంటివి) రాయలసీమ ప్రాంతంలో మాత్రమే వాడుకలో ఉన్నందున ఆయన రాయలసీమ వాడు అని చెప్పవచ్చు.

పరిశోధనలు కొనసాగిన క్రమంలో వేమన వాడిన మక్కా, అల్లా, మహమ్మద్, గులాము, బిక్కలు, జింజిరీలు వంటి పరిష్యా పదాలు వాడకం వల్ల ఇతడు 17వ శతాబ్దం వాడని, రాయలసీమ ప్రాంతానికి చెందిన వాడని తేలిందని అంటారు.


ప్రాపంచిక జీవితంలో ఎంతో మోసం, కపటం, నాటకం, డంబం గ్రహించిన వేమన, వాటిని రూపుమాపటానికి సన్యాసులు చూపించే పరిష్కారాలు వట్టి బూటకం అని, ఆ సన్యాసుల బతుకులలో కూడా అవే లక్షణాలు ఉన్నాయని తెలుసుకున్నాడు. వారి మోసాన్ని ఎలుగెత్తి చాటాడు. వేమన పద్యాలు లోకనీతులు. సామాజిక చైతన్యం వేమన పద్యాల లక్షణం. వేమన సృజించని అంశం లేదు. పట్టించుకోని పార్శ్వం లేదు. సమాజంలోని అన్ని సమస్యలు భిన్న కోణాల్లో దర్శించి ఆ దర్శన వైశిష్ట్యాన్ని వేమన తన పద్యాలలో ప్రదర్శించాడు. కుటుంబ వ్యవస్థలోని లోటుపాట్లు, మతం పేరిట జరుగుతున్న దోపిడీలు, విగ్రహారాధనను నిరసించటం, కుహనా గురువులు, దొంగ సన్యాసులు... ఒకటేమిటి కనిపించిన ప్రతి సామాజిక అవకతవకల మీద వేమన్న కలం ఝులిపించాడు. సమాజానికి పట్టిన చీడపీడను, బూజును దులిపివేశాడు. పద్యాలన్నీ ఆటవెలదిలోనే చెప్పాడు. ఎంతో లోతైన భావాన్ని కూడా సరళమైన భాషలో, చక్కటి ఉదాహరణలతో హృదయానికి హత్తుకునేలా చెప్పాడు వేమన. మొదటి రెండు పాదాల్లో నీతిని ప్రతిపాదించి మూడోపాదంలో దానికి తగిన సామ్యం చూపిస్తాడు. ఉదాహరణకు

**"అల్పుడెపుడు పలుకు నాడంబరముగాను/ సజ్జనుండు పలుకు చల్లగాను/ కంచు మ్రోగునట్లు కనకంబు మ్రోగునా/ విశ్వదాభిరామ వినురవేమ".**

కొన్ని పద్యాలలో ముందే సామ్యం చెప్పి, తరువాత నీతిని చెబుతాడు. **"అనగ అనగ రాగ మతిశయించునుండు/ తినగ తినగ వేము తియ్యనుండు/ సాధనమున పనులు సమకూరు ధరలోన"**

వేమన గొప్ప గొప్ప ప్రబంధాలను, పురాణాలను రాజులను కీర్తిస్తూ సంస్కృతంలో కవిత్వాన్ని రాయలేదు. అతి సామాన్య ప్రజానీకానికి సులభమైన తెలుగులో చాటు పద్యాలలోని తత్వాన్ని, సమాజంలో ఉన్న మురికిని వదలగొట్టటానికి ప్రయత్నం చేశాడు. సామాన్య ప్రజలకు అర్థమయ్యే ఉదాహరణలు తీసుకోవడం, హాస్యస్ఫూరకతను జోడించడం, సమకాలీన అంశాల ప్రస్తావన, వాటిలో ఎత్తిపొడుపులు ఉండటం, సమాజంలో కరుడుగట్టి ఉన్న సాంప్రదాయాల పట్ల నిరసన ధ్వనించడం వేమన పద్యాలలోని ప్రత్యేకత.

> మితిమీరిన విగ్రహారాధన, అవివేకంతో కూడిన సంప్రదాయాలు, పాటింపవీలులేని, కొన్ని వర్గాలకే పరిమితమైన విజ్ఞానం వంటివి వేమనకు నచ్చలేదు. దేవాలయాల ముసుగులో జరిగిన దారుణాలు, వ్యాపారాల వంటి చీకటి దృశ్యాలను నాటి సమాజంలో ఆయన చూశాడు. స్త్రీలను పురుషాధిక్యతతో దేవదాసీలుగా చిత్రించటం వెనుక స్వార్థపరుల కుట్రలను గ్రహించాడు.



మితిమీరిన విగ్రహారాధన, అవివేకంతో కూడిన సంప్రదాయాలు, పాటింపవీలులేని, కొన్ని వర్గాలకే పరిమితమైన విజ్ఞానం వంటివి వేమనకు నచ్చలేదు. వేదం చదివామని చెప్పే వారిలో వివేకం శూన్యం అని వేమనకు తెలుసు. దేవాలయాల ముసుగులో జరిగిన దారుణాలు, వ్యాపారాల వంటి చీకటి దృశ్యాలను నాటి సమాజంలో ఆయన చూశాడు. స్త్రీలను పురుషాధిక్యతతో దేవదాసీలుగా చిత్రించటం వెనుక స్వార్థపరుల కుట్రలను గ్రహించాడు. వేశ్యల వెనుకబడి విత్తం (సొమ్ము) పోగొట్టుకుని వెర్రివారైన విటుల జీవితాలు, వారి కుటుంబాల్లోని విషాదం ఇలాంటివన్నీ ఆయన గ్రహింపు కొచ్చిన అంశాలు. ఒక వైపు స్త్రీ ఔన్నత్యం గురించి ఘోషిస్తూ, మరోవైపు ఆమెను భోగ వస్తువుగా పరిగణించిన చౌకబారుతనాన్ని, విషాదాన్ని, ఆ శాస్త్రాలలో ఆనాటి సమాజపు సహజరీతిగా చలామణి కావటానికి గర్హించాడు.

దేవుడంటే ఎవరు? ఎక్కడున్నాడు? కనిపించని దేవుని గురించి గొప్పగా కీర్తించి, కళ్ళ ముందు కనిపించే మనిషిని జాతి, కుల, మత, వివక్షలతో, ఆర్థిక అసమానతలతో వేధించే మనుషులను వేమన దూషించాడు, ద్వేషించాడు. తన హేతువాద భావాల తూటాల వర్షం కురిపించాడు. అసలు దేవుడు ఎక్కడున్నాడు అని నిలదీశాడు. **"దేవుడనగ వేరే దేశమందున్నాడే/ దేవుడనగ తనదు దేహమందు/ వాహనంబు లైదు వడి తోలుచున్నాడు"**. మనిషిని నడిపించే జీవచైతన్యమే దేవుడు. పాడి, పంట, రైతు, తల్లి, తండ్రి, మానవత్వం ఇవే దైవ స్వరూపాలుగా వేమన సిద్ధాంతీకరించాడు.

వేమన భాష స్వచ్ఛమైనది. వాడి గలది. శైలి సరళం. ఆయన చేసే పోలికలు సహజంగా, సరికొత్తగా గంభీరంగా మేరు తీగల్లాగా ఉంటాయి. ఇతరుల సొమ్మును ఆశించే లక్షణం 'వెన్నదొంగ' లోనూ కనిపిస్తుంది అంటూ వ్యంగ్యాస్త్రాలు విసురుతాడు. **"పాల కడలి పైన పవళించిన స్వామి/ గొల్ల ఇండ్లపాలు కోరనేల?/ఎదుటివారి సొమ్ము ఎల్లవారికి తీపి"**

బంగారు లేడి ఉండదని తెలియని రాముడు దేవుడు ఎలా గయ్యాడు? అంటూ ప్రశ్నిస్తాడు వేమన. **"కనక మృగము భువిని కద్దు లేదనుకుండ/ తరుణి విడిచి పోయే దాశరథియు/ తెలివి లేని వాడు దేవుడేట్లయేరా?"** అలానే కుల వివక్షత లోని డొల్లతనం గురించి **"మాలవానినంటి మరి నీట మునిగితే/ కాటికేగునప్పుడు కాల్చు మాల/ అప్పుడంటినంటు ఇప్పుడెందేగెనో?"** అంటూ సామాజిక రుగ్మత అయిన కుల వివక్షతను చీల్చి చెండాడాడు. మనిషిని మనిషిగా చూడాలే కానీ కులంపేరుతో దూరం చేయకూడదు అనే నగ్న సత్యాన్ని సమాజానికి చెప్పి అప్రమత్తం చేశాడు. వేమన మానవతా ధర్మం గురించి చెప్తూ **"చంపదగిన యట్టి శత్రువు తన చేత/ చిక్కెనేని కీడు సేయరాదు/ పొసగ మేలు చేసి పొమ్మంటే చాలు"** అంటూ మానవత్వాన్ని చాటుతాడు.


వేమన ఆంధ్రులలో సాటి లేని వ్యక్తి. తనకు తెలిసిన వాటిని నిర్భయంగా ప్రపంచమునకు బోధించు ధైర్యం, దానికి సాధనమైన మంచి పదును గల చురకత్తి వంటి కవితా శక్తి వేమన సొంతం. తాము సత్యమని నమ్మినప్పటికి కూడా ఇతరుల మనసు నొచ్చుకుంటుందేమోనని చెప్పకుండా తప్పించుకు తిరుగు 'ధన్యులు' కవులు ఆంధ్రులలోఎందరో ఉన్నారు.

వేమన పద్యాలు తెలుగు సాహిత్య వనంలో విరబూసిన రత్నాల హారాలు. ఆయన చెప్పిన ప్రతి విషయం ఒక సత్య నిఘంటువే. పండిత లోకానికి పరిమితమైన వేదాంతాన్ని అతి సామాన్య మానవునికి కూడా అందుబాటులో ఉండేట్లు స్వచ్ఛమైన అచ్చమైన తేనె లాంటి తేట తెలుగు పద్యాలలో వివరించిన మహానుభావుడు వేమన.

**"వేయి విధము లమర వేమన పద్యంబు/ లర్థ మిచ్చు వాని సరసి చూడ/ చూడ జూడ గలుగు చోద్యమౌ జ్ఞానంబు/ విశ్వదాభిరామ వినురవేమ"**.

పామరులకు కూడా అర్థమయ్యే భాషలో పద్యాలు చెప్పి ప్రజల్ని మెప్పించిన కవి వేమన. అంధ విశ్వాసాలను తూర్పార పెట్టిన విశ్వమానవుడు వేమన.

– పి.బీ.చారి,
9704934614



## చలి మంటలు

పుష్యమి ఇంట్లో చందమామ ఆగమనం
చలి మంటలతో జనం ఆగం..
ఒంట్లో నలతతో ఊపిరి ఆడక
రగ్గు దుప్పటిలో మనిషి జీవనం అయోమయం
ఉత్తరం దక్షిణం మీద యుద్ధం చేస్తుందేమో..
హిమాగిరులు శంఖారావం పూరించాయో..
పడమటి సంధ్య కాలాన్ని అడ్డుకుంటుందేమో!
రుతురాగాల తిరోగమనం
ప్రకృతి విధ్వంసంకి బహుమతి కాబోలు
పర్యావరణ పరిరక్షణ గాలికొదిలి
కాలుష్యం కోరలో చిక్కిన అభివృద్ధి ఫలాలు
మనిషికి ఊరటం ఇవ్వడం లేదేమో!
పగ బట్టినట్లు కాలం కూడా రాజకీయ క్రీడ
నేర్చుకుందేమో?
నేను అనే అహంభావానికి
గుణపాఠం చెప్పడానికి
ఎన్నెన్నో చిత్ర విచిత్రాలు చేస్తున్న..
స్వార్థం మనిషిని విడవలేక
అధ: పాతాళనికి తొక్కేస్తున్నా ఇంకా
మారని ఈ మనిషికి ఇప్పుడన్నా
ఈ హేమంతం చిగురుల చిలిపి తనపు సహవాసం
ఓదార్పు నిస్తుందని..
భోగిమంటల అగ్నిహోత్రం చలి పులి నుండి రక్షణ
కల్పిస్తుందని..
కుల మతాలకతీతంగా మానవ సమాజం
పునర్నిర్మాణన్నికి
జాతి గొప్ప విశిష్టతను చాటడానికి
మకర సంక్రాంతి పండుగ అలంబాన కావాలి
ప్రతి ఎద లోగిలిలో ఆనందం
గాలి పటాలయి ఎగరాలి
పచ్చని పాడి పంటలతో భూమి
పొద్దు పొడుపు పువ్వులే నవ్వలే.!
ఇంటింటా రంగుల హరివిల్లు
రేపటి సమైక్య భావనకు నాంది పలకాలి..
మనిషి మనస్సులో నాటుకున్న
కుళ్ళు కుతంత్రాలు మాయమై
ప్రేమ సుధలు కురియాలి.!
నిత్య వసంత రాగమై మురిసి పోవాలి.!!

– రవీందర్ కొండా, 9848408612

# వికలాంగుల వేదనను చాటి చెప్పిన కవిత్వం

కందుకూరి భాస్కర్,
9441557188



మనిషి జీవితానికి శారీరక, మానసిక అంగవైకల్యం తీరనిలోటు. అలాంటి వారి జీవన విధానం ఎంత దుర్భరంగా ఉంటుందో అనుభవిస్తే గాని అర్థం కాదు. వాటన్నిటినీ తట్టుకొని కొంతమంది అత్యున్నత ప్రతిభ ప్రదర్శిస్తున్నారు. పదిహేనేండ్ల వయస్సులోనే తీవ్రమైన జ్వరంతో శక్తి క్షీణించి, రెండు కాళ్ళు పనిచేయక అచేతనుడయ్యాడు రాసమొళ్ళ చంద్రయ్య. కుటుంబ పోషణ కొరకు చదువుకు దూరమయ్యి చిన్నప్పుడే కులవృత్తి చేపట్టారు. ఉన్నత చదువులు చదవకపోయినా తన దగ్గర ఉన్న మిత్రులు, పిల్లలు, పత్రికలు, హితైషులు, దూరదర్శన్, చరవాణి వంటి సహాయంతో సమాజాన్ని చదివి సాహిత్యంలో రాణిస్తున్న నాగర్ కర్నూల్ జిల్లా, అప్పాయి పల్లికి చెందిన కవి ఆయన.




ఈ కవి స్వయంగా అంధుడు కావడం వల్ల తాను పడిన ఆవేదనను, ఆర్తిని కవితా రూపంలో మలిచి, 'దివ్యాంగుల మణిపూసలు' పేరుతో వెలువరించారు. వడిచర్ల సత్యం సృష్టించిన మణిపూసల ప్రక్రియలో వచ్చిన ఈ రచన తొలి దివ్యాంగుల పుస్తకం కావడం విశేషం. మూడు వందలకు పైగా మణిపూసలను కేవలం దివ్యాంగులు అనే ఒకే ఒక వస్తువును స్వీకరించి, రాయడమనేది కవికున్న ప్రతిభకు నిదర్శనం. చూపు లేని కొందరు వివిధ రూపాల్లో తమ మేధో సంపత్తిని చూపెడుతున్నారు. వారి హక్కులను కాపాడుకోవడం కొరకు పోరాటం చేస్తున్నారు. ఆ మార్గంలో రాసమొళ్ళ చంద్రయ్య దివ్యాంగుల అస్తిత్వం కోసం కవితా మార్గం ఎంచుకున్నారు. సమాజంలో అవిటి వారిని చిన్నచూపు చూడటం తగదంటూ వారి జీవిత వ్యథలను చెప్పిన తీరు హృద్యంగా ఉంది. ఇందులో వారి సాధక బాధకాలను వివరించే ప్రయత్నం చేశారు. సమాజంలో వికలాంగుల పట్ల ఉన్న వివక్షతను తన కలంతో తీవ్రంగా ఖండించి, వారి జీవితాల్లో చైతన్యపు వెలుగులు నింపడానికి తన వంతు కృషి చేశారు. ఈ గ్రంథంలోని కొన్ని మణిపూసలు పరిశీలిద్దాం!

**'భయంకరపు వ్యాధి వున్న/ తన దేహము కదలకున్న/ స్టీఫెన్ హాకి భయపడక/ చేసె పరిశోధనలన్న!'**. అన్ని అవయవాలు చచ్చు పడిపోయిన స్టీఫెన్ హాకింగ్ ఏమాత్రం నిరాశ చెందకుండా తన వైకల్యాన్ని లెక్కచేయకుండా మానవాళికి గొప్ప పరిశోధనలు అందించాడని, అతడి జీవితాన్ని వికలాంగులు ఆదర్శంగా తీసుకుని బాధ పడకుండా ముందుకు సాగాలన్నారు. ఇలా ప్రముఖ వికలాంగుల పేర్లను ప్రస్తావిస్తూ వారు సాధించిన విజయాల గురించి తన మణిపూసల్లో ఎంతో చక్కగా వివరించారు.

**'కనబడే వికలం కన్న/ మదిలో వైకల్యమున్న/ మహాప్రమాదకరము/ దీన్ని ఎరిగి మసలుమన్న!'** ఈర్ష్య, అసూయ ద్వేషాలు, కుళ్లుబుద్ధి వున్న వాళ్లకు చెంప పెట్టు లాంటిది ఈ కవిత. మంచి మనసు లేని వాడే అసలైన వికలాంగుడనే వాస్తవాన్ని తెలియజేస్తున్నాడు. కనబడే వైకల్యం కన్నా మన మనసులో కనబడని మనోవైకల్యం మహా ప్రమాదం అంటూ హెచ్చరిస్తున్నాడీ కవి.

**'మూగవాళ్ళ రోదన/ చెప్పలేని భావన/ శ్రమించి పనిచేసిన/ కడుపునిండ వేదన!'**. ఇలా ఎందరో మాటలు రాని మూగవాళ్ళ అంతరాత్మను, జీవన స్థితిగతులను, బతుకు దెరువును, ఆవేదనలను వర్ణించారు.

**'తల్లికి తండ్రికి సేవలు/ చేయలేని మా రాతలు/ కన్నీళ్ల తోడ వారే/ చేస్తారు మాకు సేవలు!'**. తల్లిదండ్రులకు సేవలు చేయాల్సిన స్థితిలో నేను వారితో సేవలు చేయించుకుంటున్నానని కవి వేదనాభరితమైన హృదయంతో అల్లిన ఈ కవితని చదివితే ఎవరికైనా కనీళ్ళు వస్తాయి.

**'పాటపాడి మెప్పిస్తం/ ఆటలాడి ఒప్పిస్తం/ ప్రేక్షకుల నుల్లాసంగ/ ఉంచుదేను మా లక్ష్యం!'**. కొంత మంది పొట్టకూటి కోసం శారీరక లోపం ఉన్నప్పటికీ పాటలు పాడుతూ ఇతరుల సంతోషం కొరకు పాటుపడుతున్నారంటారు. మరికొందరు కుంచెతో చిత్రాలు వేస్తారు, డ్రైవింగ్ చేస్తారు, బట్టలు కుడతారు, నృత్యం వంటి అనేక పనులు చేస్తూ దేశాభివృద్ధిలో భాగమవుతున్నారు. శ్రామికులుగా, కళాకారులుగా, రచయితలుగా, డాక్టర్లుగా, శాస్త్రవేత్తలుగా, ఇంజనీర్లుగా ఎంతో నైపుణ్యం కనబరుస్తున్నారు. అయినా సమాజంలో చాలా మందికి వికలాంగులంటే చిన్న చూపే. వారికి కావాల్సింది జాలి కాదని, వారిలో దాగివున్న తెలివితేటల్ని వెలికి తీసేందుకు ఆదరణ, ఆచరణ కావాలని కోరుతున్నారు.

**'మా తనువు వంపు దేహము/ మా హృదయం పూలవనము/ చెరగిపోని మానవత/ మాకున్నది ప్రేమ గుణము!'**. వికలాంగుల పట్ల సమాజం చూస్తున్న తీరును, చూడవలసిన తీరును స్వయంగా తన హృదయ స్పందనతో రాసిన కవిత్వం ఇది. సరళమైన పదాలతో అక్షరమే ఆయుధంగా చేసుకుని వారి మనోవేదనను ప్రపంచానికి తెలియజేసి, వారి ఆత్మగౌరవాన్ని చాటారు. ఇందులో కొన్ని మణిపూసలతో దివ్యాంగుల బాధలు కళ్ళకు కట్టినట్టుగా చెప్పారు. అవి పాఠకులకు కంటతడి పెట్టిస్తాయి అనడంలో ఎలాంటి సందేహం లేదని చెప్పవచ్చు.

## సాహితీ వార్తలు

### 'లోయ చివరి రహస్యం' ఆవిష్కరణ

బోధి ఫౌండేషన్, తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సంయుక్త ఆధ్వర్యంలో భగవంతం కథా సంపుటి 'లోయ చివరి రహస్యం' ఆవిష్కరణ సభ ఫిబ్రవరి 3వ తేదీ సాయంత్రం 6 గంటలకు హైదరాబాద్, రవీంద్రభారతి కాన్ఫరెన్స్ హాల్‌లో జరుగుతుంది. ఈ సభకు డా॥కె.శ్రీనివాస్, డా॥ఎస్.రఘు, కిల్లాడ సత్యనారాయణ, వి.హర్షవర్ధన్, సిద్ధార్థ, నండూరి రాజగోపాల్, ఇండ్ల చంద్రశేఖర్ హాజరవుతారు.

### 'లోపలి ముసురు' పుస్తక ఆవిష్కరణ

దక్కన్ సాహిత్య సభ ఆధ్వర్యంలో భాషా సాంస్కృతిక శాఖ, తెలంగాణ ప్రభుత్వం సౌజన్యంతో అరుణ నారదభట్ల కవిత్వం 'లోపలి ముసురు' పుస్తక ఆవిష్కరణ సభ ఫిబ్రవరి 4వ తేదీ సాయంత్రం 6.15 నిమిషాలకు హైదరాబాద్ రవీంద్రభారతి మినీహాల్లో జరుగుతుంది. ఈ సభలో డా॥ఎన్.గోపి, డా॥ఏనుగు నరసింహారెడ్డి, డా॥మామిడి హరికృష్ణ, డా॥యాకూబ్, డా॥ఎస్.రఘు, మెర్సీ మార్గరెట్ పాల్గొంటారు.

### ఎలనాగకు ఉకియోటో అవార్డు

ఎలనాగ రచించిన ఆంగ్ల కవితల సంపుటి, Dazzlers కు, ఉకియోటో అనే గ్లోబల్ ప్రచురణ సంస్థ Poet of the Year 2023 అవార్డును ప్రకటించింది. 2024 జనవరి 12, 13, 14 తేదీలలో కలకత్తాలో జరిగిన Kolkata Literary Carnival (కలకత్తా సాహిత్య సమారోహం) లో 13 వ తేదీన ఎలనాగ ఈ పురస్కారాన్ని స్వీకరించారు. ఉకియోటో సంస్థ ఈ అవార్డును ఇవ్వటమే కాకుండా, Dazzlers ను టర్కిష్, ఫ్రెంచ్, జర్మన్, స్పానిష్, రష్యన్, చైనీస్, జపనీస్ భాషలలోకి అనువదింపజేసింది.

### పద్య శతకాలకై ఆహ్వానం

శత శతక సుధానిధి పేరుతో వంద శతకాలను సమీక్షల ద్వారా పరిచయం చేస్తూ ఒక గ్రంథాన్ని వెలువరించాలని భవానీ సాహిత్య వేదిక కరీంనగర్ సంస్థ నిర్ణయించింది. ఈ సందర్భంగా శతకాలు రచించిన కవులు తమ శతకాలను సమీక్షించుటకు ఎలాంటి అభ్యంతరం లేదనే హామీపత్రంతో పాటు మీ శతకాలు రెండు పుస్తకాలను జనవరి 31 లోపు డా.వైరాగ్యం ప్రభాకర్ ఇంటి నెంబర్ 2-102 సీతారాంపూర్ కరీంనగర్, తెలంగాణ 505001 చరవాణి: 9014559059 పంపగలరు.

### ఫిబ్రవరి 4న వర్తన ప్రారంభ సమావేశం

సాహిత్యరంగంలో నవీన ధోరణులు పాదు కొల్పాలన్న లక్ష్యంతో ఏర్పాటయిన వర్తన సాహిత్య సంస్థ ఆధ్వర్యంలో ప్రారంభ సమావేశం ఫిబ్రవరి 4వ తేదీ ఉదయం 10.30 గంటలకు రవీంద్రభారతి సమావేశ మందిరంలో జరుగుతుంది. ఈ సమావేశంలో 'కవిత్వం - శిల్పం' అనే అంశంపై చర్చ వుంటుంది. ఈ సమావేశానికి ఎం.నారాయణ శర్మ, గుడిపాటి ఒద్దిరాజు ప్రవీణ్‌కుమార్ హాజరవుతారు. కవులు, రచయితలు, సాహిత్యాభిమానులు అందరూ ఆహ్వానితులే.

– ఒద్దిరాజు ప్రవీణ్ కుమార్

**పుస్తకాలను చదివితే జ్ఞానం మాత్రమే వస్తుంది. మనుషులను చదివితే లోకజ్ఞానం వస్తుంది. జ్ఞానం లేకపోయినా బతకొచ్చు గానీ లోకజ్ఞానం లేకపోతే బతకడం కష్టం**

## సీఎం రేవంత్‌ను కలిసిన సినీ ప్రముఖులు



**నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్**

సీఎం రేవంత్‌రెడ్డితో సినీ ప్రముఖులు భేటీ అయ్యారు. ఆదివారం హైదరాబాద్‌లోని రేవంత్ నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. తెలుగు ఫిలిం ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రెసిడెంట్ దిల్‌రాజు, తెలుగు ఫిలిం ప్రొడ్యూసర్స్ కౌన్సిల్ ప్రెసిడెంట్ కెఎల్ దామోదర ప్రసాద్, కౌన్సిల్ సెక్రెటరీ వైవీఎస్ చౌదరి, తెలంగాణ స్టేట్ ఫిలిం ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రెసిడెంట్ సునీల్ నారాయణ, సెక్రటరీ కె.అనుపమరెడ్డి, ఎంప్లాయిస్ ఫెడరేషన్ ప్రెసిడెంట్ అనిల్ కుమార్, సెక్రెటరీ టీఎస్ఎన్ దొర, ప్రొడ్యూసర్స్ గిల్డ్ ప్రెసిడెంట్ పీవీ రవి కిషోర్, ట్రెజరర్ బాపినీడు, సుప్రియ తదితరులు కలిశారు.

## మేడిగడ్డపై ప్రభుత్వ ప్రకటన పట్ల హర్షం

- టీపీసీసీ ఉపాధ్యక్షులు నిరంజన్

**నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్**

మేడిగడ్డ బ్యారేజ్ కుంగుబాటుపై, సెంట్రల్ వాటర్ కమిషన్, సెంట్రల్ డ్యాం సేఫ్టీ అథారిటీ, ఇంజనీరింగ్ నిపుణులతో రెండు మూడు రోజుల్లో ఒక కమిటీని వేసి చర్చిస్తామని సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రకటించడం పట్ల కాంగ్రెస్ హర్షం వ్యక్తం చేసింది. ఆదివారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో ఆయన విలేకర్లతో మాట్లాడారు. ఈ యుగంలో జరిగిన అతి పెద్ద దగా, మోసానికి కాళేశ్వరం ప్రాజెక్టు ఒక నిదర్శనమని ఎద్దేవా చేశారు. ఈ దగా, మోసం కేసీఆర్ పర్యవేక్షణలో జరిగిందన్నారు. మేడిగడ్డ బ్యారేజి కుంగుబాటు బయటపడి, మూడు నెలలు దాటినా సంబంధిత ఇంజనీరింగ్ అధికారులు చిత్తశుద్ధి లేకుండా, దాటవేసే విధంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. ఇంజనీరింగ్ అధికారులు ప్రజల ప్రయోజనాలను, రాష్ట్ర ప్రయోజనాలను పక్కన పెట్టి, కాంట్రాక్టర్ల అడుగులకు మడుగు లొత్తుతూ, వారి ప్రయోజనాలను కాపాడుతూ, యావత్ ప్రపంచంలో తెలంగాణను అభాసుపాలు చేసిందన్నారు.

## రేపు 'కీపింగ్ ఆప్ ది గుడ్ ఫైట్' పుస్తకావిష్కరణ

**నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్**

ప్రముఖ మేధావి ప్రబీర్ పురకాయస్తా గ్రంథస్తం చేసిన "కీపింగ్ ఆప్ ది గుడ్ ఫైట్" పుస్తకావిష్కరణ సభ మంగళవారం సాయంత్రం 5 గంటలకు హైదరాబాద్‌లోని బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో జరగనుంది. గ్రంథ రచయిత జేఎన్‌యు విద్యార్థి, ప్రజాస్వామ్యవాది, 1975లో ప్రకటిత ఎమర్జెన్సీని వ్యతిరేకించి సంవత్సర కాలం జైలులో ఉంటూనే, అనంతర కాలంలో రాజ్యాంగ బద్ధమైన హక్కుల కోసం పోరాడిన అనుభవాలను ఇందులో పొందుపరిచారు. తెలంగాణ రాష్ట్ర రాజ్యాంగ హక్కుల పరిరక్షణ వేదిక, పట్నం, ఐలూ ఆధ్వర్యంలో పుస్తకావిష్కరణ కార్యక్రమం జరుగుతుందని పట్నం ప్రధాన కార్యదర్శి డీజీ నర్సింహారావు, ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.పార్థసారధి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పుస్తకాన్ని సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ సుదర్శన్ రెడ్డి ఆవిష్కరించనున్నారు.జాతీయ సమాచార మాజీ కమిషనర్ మాడభూషి శ్రీధర్, ప్రొఫెసర్ జి. హరగోపాల్, ప్రొఫెసర్, డాక్టర్ కె.నాగేశ్వర్, ఆంధ్రజ్యోతి ఎడిటర్ కె.శ్రీనివాస్, స్వతంత్ర జర్నలిస్ట్ తులసి చందు సభలో ఉపన్యసిస్తారు. కార్యక్రమానికి రాష్ట్ర హైకోర్టు సీనియర్ అడ్వకేట్ జి.విద్యాసాగర్ అధ్యక్షత వహిస్తారు. ప్రజాస్వామ్యవాదులు, విద్యావంతులు, కార్మికులు, ఉద్యోగులు, మహిళలు, యువతీ, యువకులు, విద్యార్థులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని వారు విజ్ఞప్తి చేశారు.

## జైళ్ల శాఖలో ముగ్గురు అధికారులకు పదోన్నతులు

**నవతెలంగాణ-ప్రత్యేకప్రతినిధి**

రాష్ట్ర జైళ్ల శాఖలో ముగ్గురు అధికారులకు పదోన్నతులు ఇస్తూ ఆ శాఖ డైరెక్టర్ జనరల్ డాక్టర్ సౌమ్య మిశ్రా ఉత్తర్వులు జారీ చేశారు. చర్లపల్లి జైళ్లో అసిస్టెంట్ జైలర్‌గా ఉన్న వై. వెంకట్‌రెడ్డికి డిప్యూటీ జైలర్‌గా పదోన్నతినిచ్చి ఆయనను నల్గొండ జైలుకు బదిలీ చేశారు. అలాగే, చంచల్‌గూడ సెంట్రల్ ప్రిజన్స్‌లో అసిస్టెంట్ జైలర్‌గా ఉన్న రాజేందర్‌బాబుకు డిప్యూటీ జైలర్‌గా పదోన్నతినిచ్చి అదే విభాగంలో కొనసాగేలా ఆదేశాలిచ్చారు. మహబూబ్‌నగర్ జైళ్లో అసిస్టెంట్ జైలర్‌గా ఉన్న సుధాకర్‌రెడ్డికి డిప్యూటీ జైలర్‌గా పదోన్నతినిచ్చి అక్కడే కొనసాగమని ఉత్తర్వులిచ్చారు. కాగా, జైళ్ల శాఖలోనే చాలా కాలంగా పదోన్నతుల కోసం ఎదురు చూస్తున్న వార్డర్లు, హెడ్ వార్డర్లతో పాటు మరికొందరు అధికారులకు జైళ్ల డీజీ త్వరలోనే పదోన్నతులు ఖరారు చేయనున్నట్టు తెలిసింది.

## బీసీల కులగణనను వెంటనే చేపట్టాలి

- దామాషా ప్రకారం రిజర్వేషన్లు ఉండాలి
- మధ్యప్రదేశ్‌లో పీడిత్ అధికార్ యాత్రను ప్రారంభించిన కల్వకుంట్ల కవిత

**నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్**

రాష్ట్ర సాధన కోసం బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ చేసిన ఉద్యమాలు అందరికీ స్ఫూర్తి దాయకమని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత గుర్తు చేశారు.కేసీఆర్‌ను ఆదర్శంగా తీసుకుని ఓబీసీ హక్కుల కోసం మధ్యప్రదేశ్‌లో పోరాటాన్ని మొదలు పెట్టడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. దామాషా ప్రకారం రిజర్వేషన్లు ఉండాలని అభిప్రాయపడ్డారు. బీసీ కులగణన చేపట్టాలనీ, చట్టసభల్లో మహిళా రిజర్వేషన్లలో ఓబీసీ మహిళలకు కోటా కల్పించాలని డిమాండ్ చేశారు. కేంద్రంలో ఓబీసీల కోసం ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. మధ్యప్రదేశ్‌లోని దతియా జిల్లా కేంద్రం నుంచి ఓబీసీ హక్కుల ఫ్రంట్ వ్యవస్థాపకుడు దామోదర్ సింగ్ యాదవ్ తలపెట్టిన 'పీడిత్ అధికార్ యాత్ర'ను ఆమె ప్రారంభించారు. దతియలో ఓబీసీ ఫ్రంట్ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు ఎమ్మెల్సీ కవితకు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ రాష్ట్రం ఏర్పడిన తర్వాత 10 ఏండ్లు సీఎంగా ఉండి అన్ని వర్గాల ప్రజలకు ఎన్నో మంచి పనులు చేశారని తెలిపారు. ఝాన్సీ రైల్వే స్టేషన్‌ను చూస్తే మధ్య ప్రదేశ్ నుంచి వలసలు ఏవిధంగా ఉన్నాయో అర్థమవు తుందన్నారు.పెద్ద పరిశ్రమలు లేని కారణంగా చదువుకున్న పిల్లలు కూడా దూర ప్రాంతాలకు వెళ్లి పని చేసుకోవాల్సిన పరిస్థితి ఉందన్నారు. ఇటువంటి పరిస్థితులు మధ్యప్రదేశ్‌లో మారాలనిఆకాంక్షించారు. 'కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ వంటి వారు పెద్దపెద్ద మాటలు మాట్లాడుతున్నారు. దేశంలో ఓబీసీ న్యాయమూర్తులు ఎంత మంది ఉన్నారని రాహుల్ గాంధీ అడుగుతున్నారు. ఎవరి తప్పు అది?' అని ప్రశ్నించారు. ఓబీసీ ఫ్రంట్ వ్యవస్థాపకుడు దామోదర్ యాదవ్ మాట్లాడుతూ సంకల్పంతో పనిచేస్తే ఏదైనా సాధించవచ్చనడానికి కేసీఆర్ ఉదాహరణ అని చెప్పారు.

**కాంగ్రెస్ నేతలు సంయమనం కోల్పోయి మాట్లాడుతున్నారు : బీఆర్ఎస్ నేత రావుల శ్రీధర్‌రెడ్డి**

కాంగ్రెస్ నేతలు సంయమనం కోల్పోయి బీఆర్ఎస్ నేతలపై ఇష్టమొచ్చినట్టు మాట్లాడు తున్నారని ఆ పార్టీ నేత రావుల శ్రీధర్‌రెడ్డి చెప్పారు. కేటీఆర్ కాంగ్రెస్ నేతల విమర్శలకు స్పందిస్తే తొందరపడుతున్నారని చెబుతున్న కాంగ్రెస్ నేతలు.... మరి మీరేలా విమర్శలు చేస్తున్నారని ప్రశ్నించారు.ఆదివారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో ఆయన విలేకర్లతో మాట్లాడారు. పాలనా పరంగా అనేక సంస్కరణలు తెచ్చిన నేత కేటీఆర్...టీఎస్ఐపాస్‌తో పారిశ్రామిక రంగాన్ని కొత్త పుంతలు తొక్కించారని గుర్తు చేశారు.

# 'సీట్ల' దందా..!




**కార్పొరేట్ కాలేజీల మాయ**
- మూడు నెలల ముందే అడ్మిషన్లు
- ఇంటర్ కాలేజీల ఇష్టారాజ్యం
- ఇంకా వెలువడని నోటిఫికేషన్

**నవతెలంగాణ-సిటీబ్యూరో**

ఇంటర్‌మీడియట్ ప్రయివేట్ కాలేజీలు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నాయి. ఈ ఏడాది పదో తరగతి పరీక్షలు పూర్తికాక ముందే, వచ్చే విద్యా సంవత్సరానికి సంబంధించి అడ్మిషన్లకు నోటిఫికేషన్ వెలువడకముందే కొన్ని కార్పొరేట్, ప్రయివేటు ఇంటర్ కాలేజీలు అడ్మిషన్లు షురూ చేశాయి. రాయితీల పేరుతో విద్యార్థుల తల్లిదండ్రులను వలవేస్తూ ముందస్తు 'సీట్ల' దందాకు తెరలేపాయి. మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో కొన్ని ఇంటర్ కాలేజీలు జనవరి నెలలోని అడ్మిషన్లు ప్రారంభించాయి. పదోతరగతి పరీక్షలు కూడా పూర్తి కాకమందే పలు కాలేజీల్లో 2024-25 విద్యా సంవత్సరానికి ఇంటర్ ఫస్టియర్ అడ్మిషన్లు ప్రారంభించాయి. ముందుగా అడ్మిషన్లు తీసుకుంటే ఫీజు రాయితీ భారీగా ఉంటుందని, పదో తరగతి ఫలితాల తర్వాత ఈ రాయితీ ఉండదు అని విద్యార్థుల తల్లిదండ్రులను భయబ్రాంతులకు గురి చేస్తున్నాయి. ముందుగా బుక్ చేసుకోకుంటే తర్వాత సీట్లు ఉండవని, ఫీజు తగ్గించడం కుదరదని కాలేజీల యాజమాన్యాలు కృత్రిమ డిమాండ్‌ను సృష్టించి సొమ్ము చేసుకుంటున్నాయి. మంచి కాలేజీల్లో సీట్లు దొరకవేమోనన్న ఆందోళనలో తల్లిదండ్రులు కాలేజీలు చెప్పిన మొత్తం చెల్లించి సీట్లు ఖరారు చేసుకుంటున్నారు. ఈ దందాను అరికట్టాలని ఇంటర్‌బోర్డు అధికారులను విద్యార్థి సంఘాలు డిమాండ్ చేస్తున్నారు.

**ఏప్రిల్ లేదా మేలో అడ్మిషన్ల నోటిఫికేషన్..**

వాస్తవానికి పదోతరగతి పరీక్షలు ముగిసి, ఫలితాలు వెల్లడించిన తర్వాతే ఇంటర్‌బోర్డు ప్రవేశాల నోటిఫికేషన్‌ను జారీ చేస్తుంది. అప్పుడే ఇంటర్ ప్రథమ సంవత్సరంలో ప్రవేశాలు కల్పిస్తారు. ఏప్రిల్ లేదా మే నెలలో నోటిఫికేషన్ వెలువడే అవకాశం ఉంది. కానీ కార్పొరేట్ కాలేజీలు ముందుగానే ప్రవేశాల ప్రక్రియను పూర్తి చేసుకుంటున్నాయి. అడ్వాన్స్ బుకింగ్ పేరిట భారీగా వసూలు చేస్తున్నారు. ఇలా చేయడం నిబంధనలకు విరుద్ధమైనా.. ఇంటర్ విద్యా అధికారుల పర్యవేక్షణా లోపం.. కాలేజీలను అదుపుచేసే పరిస్థితి లేకపోవడంతో ఇలా జరుగుతున్నదని విద్యార్థి సంఘాలు వాపోతున్నాయి.ఉప్పల్‌లోని కొన్ని క్యాంపస్‌లలో బైపీసీ (నీట్)లో అడ్మిషన్లు పూర్తి అయినట్టు ప్రచారాన్ని సృష్టించడం గమనార్హం.

**ఇంటర్ పరీక్షలు ఇలా..**

ఇంటర్ వార్షిక పరీక్షలు ఈ ఏడాది ఫిబ్రవరి 28 నుంచి మార్చి18వ తేదీ వరకు జరగనున్నాయి. ఫిబ్రవరిలో ప్రాక్టికల్ పరీక్షలు జరుగనున్నాయి. పదో తరగతి పరీక్షలు మార్చి 18 నుంచి ఏప్రిల్ 2వ తేదీ వరకు జరుగనున్నాయి.

**నోటిఫికేషన్ తర్వాతనే అడ్మిషన్లు**

**కిషన్, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా**

ఇంటర్‌బోర్డు ప్రవేశాల నోటిఫికేషన్ ఏప్రిల్ లేదా మే నెలలో వెలువడే అవకాశం ఉంది. ఆ తర్వాతనే ఇంటర్ కాలేజీల్లో అడ్మిషన్లు ప్రారంభించాలి. ముందే అడ్మిషన్లు తీసుకోవడం నిబంధనలకు విరుద్ధం. ఫిర్యాదు చేస్తే చర్యలు తీసుకుంటాం. ఇప్పటి వరకు ఒక్క ఫిర్యాదు రాగా.. ఆ కాలేజీతో మాట్లాడాం.

**ముందస్తు అడ్మిషన్లు సరికాదు**

**రాథోడ్ సంతోష్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా**

పదో తరగతి పరీక్షలు జరగకముందే కార్పొరేట్, ప్రయివేటు కాలేజీలు అడ్మిషన్లు ప్రారంభించడం సరికాదు. విద్యార్థుల తల్లిదండ్రులకు ఫోన్ చేసి మరీ మా కాలేజీల్లో చేర్పించండి అంటూ శ్రీచైతన్య, నారాయణ కాలేజీలు ఒత్తిడి తీసుకోవడం సరికాదు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న కాలేజీలపై వెంటనే చర్యలు తీసుకోవాలి. జిల్లా ఇంటర్మీడియట్ అధికారులు ప్రయివేటు కాలేజీల ఆగడాలను అదుపు చేయడంలో పూర్తిగా విఫలమయ్యాయి.

## ఉపాధి కోర్సులపై యూనివర్సిటీలు దృష్టి పెట్టాలి

- ఉన్నత విద్యా మండలి ఛైర్మెన్ ప్రొఫెసర్ లింబాద్రి
- ఉన్నత విద్యలో సమగ్ర మార్పులు రావాలి : ప్రొఫెసర్‌వి.ఎస్.ప్రసాద్




**నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్**

ఉపాధి అందించే కోర్సులపై యూనివర్సిటీలు దృష్టి పెట్టాలని తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మెన్ ప్రొఫెసర్ ఆర్. లింబాద్రి తెలిపారు. ఆదివారం హైదరాబాద్‌లోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వ విద్యాలయంలో సామాజిక శాస్త్ర విభాగం, తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి, ఐసీఎస్ఎస్ఆర్, దక్షిణ భారత దేశ ప్రాంతీయ కేంద్రం ఆధ్వర్యంలో "భారతదేశంలో ఉన్నత విద్య సమస్యలు, నాణ్యత, సమగ్రత కోసం సవాళ్లు" అనే అంశంపై రెండు రోజుల జాతీయ సదస్సును రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మెన్ ప్రొఫెసర్ ఆర్. లింబాద్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ప్రస్తుత పరిస్థితుల్లో ఉన్నత విద్యను అభ్యసించేవారి సంఖ్యలో గణనీయ వృద్ధి ఉందని తెలిపారు. ఇప్పటికీ దేశంలో ఉన్నత విద్యను అభ్యసించే వారి సంఖ్య 28.4 శాతం కాగా రాష్ట్రంలో ఇది 40 శాతంగా నమోదయిందన్నారు. జాతీయ సగటుతో పోలిస్తే తెలంగాణలో ఉన్నత విద్యను అభ్యసించే ఎస్సీ, ఎస్టీ, బీసీ, తరగతుల నమోదు శాతం పెరిగిందన్నారు. ఉన్నత విద్యను అభ్యసించే మహిళల సంఖ్య కూడా బాగా పెరిగిందని వివరించారు. అయితే ప్రతీ ఏడాది డిగ్రీ చదివే విద్యార్థులతో పోలిస్తే 15 శాతానికి మించి నమోదు కావట్లేదని తెలిపారు. ఈ అంశంపై అన్ని విశ్వవిద్యాలయాలు దష్టి సారించాలన్నారు. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయ మాజీ ఉపకులపతి, న్యాక్ మాజీ డైరెక్టర్ ప్రొఫెసర్ వి.ఎస్.ప్రసాద్ మాట్లడుతూ దూర విద్యలో విస్తృత ప్రయోజనాలు, దూర విద్యా వ్యాప్తికి అపారమైన అవకాశాలు ఉన్నప్పటికీ ఉన్నత విద్య వ్యాప్తి ఆ దిశగా వెళ్ళట్లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రోజురోజుకీ పెరుగుతున్న ప్రయివేటీకరణ, మార్కెటీకరణ, సమాజంలో అసమానతలు, పాలకుల్లో చిత్తశుద్ధి లేమి, పక్షపాత ధోరణి వంటివి విద్యా వ్యవస్థను తీవ్ర సంక్షోభంలోకి నెట్టాయన్నారు. విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య కె.సీతారామరావు అధ్యక్షత వహించగా గౌరవ అతిథులుగా విశ్వవిద్యాలయ అకాడమిక్ డైరెక్టర్ ప్రొఫెసర్ ఘంటా చక్రపాణి పాల్గొని ప్రసంగించారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎ.వి.ఆర్.ఎన్.రెడ్డి, సామాజిక శాస్త్రం విభాగ డీన్ ప్రొఫెసర్ వడ్డాణం శ్రీనివాస్, సెమినార్ డైరెక్టర్ బి.శ్రీనివాస్, కో-డైరెక్టర్ పి.వెంకట రమణ, పలు విభాగాల అధిపతులు, డీన్లు, అన్ని విభాగాల అధ్యాపకులు, పరిశోధక విద్యార్థులు పాల్గొన్నారు.

## బిల్డర్లను కాపాడుకుంటాం...ప్రోత్సహిస్తాం

- వారు సంపదకు సృష్టికర్తలు : బిల్డర్ల సమావేశంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క




**నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్**

బిల్డర్లను కాపాడుకుంటామనీ, వారిని ప్రోత్సహిస్తామని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. వారిని కాంట్రాక్టర్లుగా కాకుండా సంపద సృష్టికర్తలుగా చూస్తున్నామని స్పష్టం చేశారు. హైటెక్స్‌లో జరుగుతున్న బిల్డర్స్ కన్వెన్షన్ రెండో రోజు ఆదివారం జరిగిన సాంకేతిక సమావేశంలో ఆయన పాల్గొన్నారు. కన్వెన్షన్ వద్ద ఏర్పాటు చేసిన వివిధ రకాల స్టాళ్లను పరిశీలించి, వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం సమావేశంలో పాల్గొని "బిల్డింగ్ త్రూ టైం, టెక్నికల్ వాల్యూమ్" పుస్తకాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కన్వెన్షన్‌కు హాజరైన ప్రతినిధులను ఉద్దేశించి ఆయన ప్రసంగించారు. దేశ నిర్మాణ రంగంలో తెలుగు రాష్ట్రాల బిల్డర్ల పాత్ర ఎక్కువగా ఉన్నదనీ, దేశ సంపదను సృష్టించడంలో వారు కీలక భూమిక పోషిస్తున్నారని అభినందించారు. వారిని ప్రోత్సహించడం ప్రభుత్వం బాధ్యతగా భావిస్తున్నదని స్పష్టం చేశారు. సంపద సృష్టించే సంస్థలు వచ్చినప్పుడే ప్రజల సంక్షేమ అవసరాలను ప్రభుత్వాలు తీర్చగలవని అన్నారు. అలాంటి సంస్థలను గాయ పరిచే ఆలోచన లేనేలేదని తేల్చిచెప్పారు. నిర్మాణ రంగంలో వచ్చిన అనేక విప్లవాత్మక మార్పులతో ఆ రంగం శరవేగంగా దూసుకు పోతున్నదని వివరించారు.

బ్యాంకు గ్యారంటీ రుణాలు తెచ్చుకుని నిర్మాణ రంగంపై పెట్టుబడి పెట్టిన సంస్థలకు సకాలంలో బిల్లులు రాకుంటే ఇబ్బందులు పడతారని తెలిపారు. గతంలో అలాంటి ఇబ్బందుల కారణంగా ప్రముఖ నిర్మాణ రంగ సంస్థలు కనుమరగయ్యాయని గుర్తుచేశారు. తమ ప్రభుత్వంలో అలాంటి పరిస్థితి పునరావతం కానివ్వమని చెప్పారు. పెట్టుబడులకు హైదరాబాద్ అనువైన ప్రాంతమనీ, దేశంలో ఎవరైనా స్థిరబడి వ్యాపారం చేసుకోవడానికి తెలంగాణ వాతావరణం అనుకూలంగా ఉందని చెప్పారు. బిల్డర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షులు ఎస్.ఎన్ రెడ్డి, బి.శ్రీనయ్య మాట్లాడుతూ గత ప్రభుత్వం పనులు చేసిన కాంట్రాక్టర్లకు నిర్మాణ పనులకు బిల్లులు చెల్లించకుండా ఇబ్బంది పెట్టిందని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో చాలామంది కాంట్రాక్టర్లు ఆర్థిక సమస్యలతో కొట్టు మిట్టాడుతున్నారని తెలిపారు. కాంట్రాక్టర్లకు ప్రభుత్వం నుంచి రావాల్సిన బకాయిలను వీలైనంత త్వరగా ఇప్పించాలని భట్టిని కోరారు. ఇరిగేషన్ ప్రాజెక్టుల్లో నిర్మాణం చేసే కాంట్రాక్టర్లకు కొన్ని పన్నుల నుంచి ఇచ్చే మినహాయింపు, రాయితీలను భవన నిర్మాణం కాంట్రాక్టర్లకు కూడా ఇవ్వాలని ఈ సందర్భంగా వారు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజింగ్ సెక్రెటరీ సచితానంద రెడ్డి, రాష్ట్ర చైర్మెన్ దేవేందర్ రెడ్డి, కో వైస్ చైర్మన్ డీ.వీ.ఎస్ రెడ్డి, నేషనల్ కన్వెన్షన్ చైర్మెన్ ఆర్.రాధాకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## అనుమతి లేని మెడికల్ షాప్ సీజ్

- నకిలీ నడుపుతున్న క్లినిక్ క్లోజ్



**నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్**

హైదరాబాద్‌లో ఫలక్‌నుమా, జంగమ్మెట్‌లో అనుమతి లేకుండా నడుపుతున్న మెడికల్ షాప్‌ను అధికారులు సీజ్ చేశారు. డ్రగ్ కంట్రోల్ అథారిటీ (డీసీఏ) డైరెక్టర్ జనరల్ వీ.బీ.కమలాసన్ రెడ్డి ఒక ప్రకటన విడుదల చేశారు. . ఈ మేరకు ఆదివారం డీసీఏ విశ్వసనీయ సమాచారం ఫలక్ నుమాలో కె.అచ్యుతరెడ్డి దాడి చేసిన డ్రగ్ ఇన్‌స్పెక్టర్లు రూ.1.20 లక్షల విలువైన ఔషధాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ దాడిలో డీసీఏ హైదరాబాద్ అసిస్టెంట్ డైరెక్టర్ టి.రాజమౌళి, చార్మినార్ డ్రగ్ ఇన్‌స్పెక్టర్ బి.లక్ష్మి, మలక్‌పేట్ డ్రగ్ ఇన్‌స్పెక్టర్ జి.అనిల్, మెహిదీపట్నం డ్రగ్ ఇన్‌స్పెక్టర్ కె.అన్వేష్ పాల్గొన్నారు. నమూనాలను పరీక్షల కోసం పంపించారు.చట్టప్రకారం నేరస్తులకు శిక్ష పడేలా చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపారు.

**అర్హత లేకుండా క్లినిక్ నడుపుతున్న డి.శ్రీనివాస్**

విశ్వసనీయ సమాచారంతో మెదక్ జిల్లా, శివంపేట మండలం, కొత్తపేట గ్రామంలో డి.శ్రీనివాస్ నడుపుతున్న క్లినిక్‌పై డీసీఏ అధికారులు దాడి చేసి అనుమతి లేకుండా నిల్వ ఉంచిన రూ.70 వేల విలువైన 41 రకాల ఔషధాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ ఔషధాల్లో యాంటీబయాటిక్స్, స్టెరాయిడ్స్ తదితర ఔషధాలున్నాయి. అనంతరం సిద్ధిపేట అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ జె.రాజు, మెదక్ డ్రగ్ ఇన్‌స్పెక్టర్ రాజా రెడ్డి నమూనాలను పరీక్షలకు పంపించారు.

**పంపిణీదారులకు శిక్ష తప్పదు : కమలాసన్ రెడ్డి**

అర్హత లేని వ్యక్తులకు, అనుమతి లేని దుకాణాలకు ఔషధాలు సరఫరా చేసే హెూల్ సేలర్స్, డీలర్లకు శిక్ష తప్పదని కమలాసన్ రెడ్డి హెచ్చరించారు. ఇలాంటి వారు డ్రగ్ లైసెన్స్ లేకుండా ఔషధాలను నిల్వ ఉంచుతూ, అమ్మకాలు జరుపుతున్నారనీ, వీరికి డ్రగ్స్, కాస్మోటిక్స్ యాక్ట్ ప్రకారం శిక్ష పడుతుందని తెలిపారు. మందులను సరఫరా చేసే ముందు కచ్చితంగా డ్రగ్ లైసెన్స్ ఉన్నవారికే చేయాలని సూచించారు. లైసెన్స్ లేకుండా ఔషధాలను నిల్వ ఉంచితే గరిష్ఠంగా ఐదేండ్ల వరకు జైలు శిక్ష తప్పదని తెలిపారు.

## మాల్దీవుల పార్లమెంట్‌లో ఎంపీల కొట్లాట



**మాలె :** పార్లమెంట్‌లో ఎంపీలు తీవ్రంగా విమర్శలు చేసుకోవటం వింటున్నాం. కానీ చట్టాలు చేయాల్సిన ప్రజాప్రతినిధులు వీధి రౌడీల్లా కొట్టుకోవటం చూశారా? మాల్దీవుల పార్లమెంట్‌లో అధికార పార్టీ ఎంపీలు, ప్రతిపక్ష పార్టీ ఎంపీలు బాహాబాహికి దిగారు. మాల్దీవుల అధ్యక్షుడు మహ్మద్ మొయిజ్జు కేబినెట్‌లోని మంత్రుల సంబంధించి పార్లమెంట్ ఆమోదం కోసం ఆదివారం ఏర్పాటు చేసిన పార్లమెంట్ ప్రత్యేక సమావేశంలో తీవ్రమైన ఘర్షణ చెలరేగింది. దీనికి సంబంధించిన ఓ వీడియో బయటకు వచ్చింది. ప్రస్తుతం మాల్దీవుల ప్రజా ప్రతినిధుల ఘర్షణ వీడియో సోషల్ మీడియా వైరల్‌గా మారింది. అధికారపార్టీ పీపుల్స్ నేషనల్ కాంగ్రెస్, ప్రభుత్వ అనుకూల పార్టీ ప్రొగ్రెసీవ్ పార్టీ ఆఫ్ మాల్దీవ్స్ ఎంపీలకు... ప్రతిపక్ష పార్టీ మాల్దీవీయిన్ డెమోక్రటిక్ పార్టీ ఎంపీల మధ్య గొడవ జరిగింది. అయితే అధ్యక్షుడు మహ్మద్ మొయిజ్జు కేబినెట్‌లో నలుగురు మంత్రుల ఆమోదానికి వ్యతిరేకంగా ప్రతిపక్ష పార్టీ నిరసన తెలియజేశారు.

ఈ క్రమంలోనే పీఎన్‌సీ ఎంపీ షహీమ్.. ఎండీపీ ఎంపీ ఇసా కాలు పట్టుకొని నేలపై పడగొట్టాడు. దీంతో ఇసా... షహీమ్ మెడపై పిడిగుద్దులు గుద్దాడు. సహచర ఎంపీలు వారిగొడవను శాంతింపచేశారు. తీవ్రంగా గాయపడ్డ షహీమ్‌ను అంబులెన్స్‌లో ఆస్పత్రికి తరలించారు.

అధ్యక్షుడు మహ్మద్ మొయిజ్జు మంత్రి వర్గంలోని మంత్రులకు ఆమోదం తెలపకపోవటంతో పాటు స్పీకర్ రాజీనామా చేయాలని ప్రతిపక్షాల డిమాండ్ చేశాయి. మరోవైపు కెబినెట్‌లో మంత్రులకు ఆమోదం తెలపకపోవటం ప్రజా సేవలకు విఘాతం కల్పించడమేనని ప్రతిపక్షాలపై అధికారపార్టీ పీపుల్స్ నేషనల్ పార్టీ మండిపడుతోంది.

## అభ్యర్థులు అందుబాటులో లేకపోతే రిజర్వ్‌డ్ పోస్టులను డిరిజర్వ్ చేయాలి

- యూజీసీ ప్రతిపాదన : వెల్లువెత్తుతున్న విమర్శలు ఇంకా నిర్ణయం తీసుకోలేదన్న కేంద్రం

**న్యూఢిల్లీ :** రిజర్వ్‌డ్ పోస్టులకు తగిన అభ్యర్థులు అందుబాటులో లేకపోతే ఎస్‌సీ, ఎస్‌టీ, ఓబీసీ అభ్యర్థుల కోసం రిజర్వ్ చేసిన పోస్టులను డి రిజర్వ్ చేయాలని యూనివర్శిటీ గ్రాంట్స్ కమిషన్ (యూజీసీ) ప్రతిపాదించింది. 'భారత ప్రభుత్వానికి చెందిన ఉన్నత స్థాయి విద్యాసంస్థల్లో రిజర్వేషన్ విధానం అమలు చేయడం కోసం మార్గదర్శకాలు'పై భాగస్వాముల నుంచి అభిప్రాయాలు కోరగా యుజిసిపై విధంగా ప్రతిపాదించింది.

"ఎస్‌సీ, ఎస్‌టీ, ఓబీసీ అభ్యర్థుల కోసం రిజర్వు చేయబడిన పోస్టులను ఈ అభ్యర్థులు కాకుండా వేరే అభ్యర్థిలతో భర్తీ చేయలేం. అయితే, డీ-రిజర్వేషన్ విధానాన్ని అనుసరించడం ద్వారా రిజర్వ్ చేయబడిన ఖాళీని అన్‌రిజర్వ్‌డ్‌గా ప్రకటించవచ్చు, ఆ తర్వాత దానిని అన్‌రిజర్వ్‌డ్ ఖాళీగా భర్తీ చేయవచ్చు" అని యూజీసీ తన ప్రతిపాదనల్లో తెలిపింది. "డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ సమయంలో రిజర్వ్ చేయబడిన ఖాళీలను డీ-రిజర్వేషన్ చేయడంపై నిషేధం ఉంటుందని, అయితే, అరుదైన-అసాధారణమైన సందర్భాల్లో గ్రూప్ ఎ సర్వీస్‌లోని ఖాళీని ప్రజా ప్రయోజనాల దృష్ట్యా ఖాళీగా ఉంచడానికి అనుమతించబడనప్పుడు, సంబంధిత విశ్వవిద్యాలయం కింది సమాచారాన్ని అందజేస్తూ ఖాళీని డీ-రిజర్వేషన్ కోసం ప్రతిపాదనను సిద్ధం చేయవచ్చు: ప్రతిపాదనల్లో ఖాళీలను పూరించడానికి చేసిన ప్రయత్నాలు, ఖాళీగా ఉండటానికి అనుమతించబడకపోవడానికి కారణాలు, డీ-రిజర్వేషన్ కోసం సమర్థన జతచేయాలి. గ్రూపు సీ, డీ పోస్టుల్లో డీ-రిజర్వేషన్ కోసం ప్రతిపాదనను విశ్వవిద్యాలయం యొక్క కార్యనిర్వాహక మండలికి, మరియు గ్రూప్ ఎ, బి పోస్టుల్లో ప్రతిపాదనను విద్యా మంత్రిత్వ శాఖకు సమర్పించాలి. ఈ ప్రతిపాదనలు స్వీకరించిన తర్వాత ఆమోదం ఇచ్చి సదరు పోస్టును భర్తీ చేయవచ్చు" అని యూజీసీ తన ప్రతిపాదనల్లో తెలిపింది. అలాగే పదోన్నతి విషయంలోనూ ప్రమోషన్‌కు తగిన సంఖ్యలో ఎస్‌సీ, ఎస్‌టీ, ఓబీసీ అభ్యర్థులు అందుబాటులో లేకుంటే, అటువంటి ఖాళీలను డీ-రిజర్వ్ చేసి ఇతర కేటగిరీల అభ్యర్థులతో భర్తీ చేయవచ్చునని తెలిపింది. కొన్ని షరతులతో రిజర్వ్ చేయబడిన ఖాళీలను డీ-రిజర్వేషన్ చేసే అధికారం యూజీసీ, విద్యా మంత్రిత్వ శాఖకు అప్పగించాలని తెలిపింది.

యూజీసీ చేసిన ప్రతిపాదనలపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. దేశవ్యాప్తంగా నిరసనలు ప్రారంభమయ్యాయి. ఈ త్రిపాదనలపై జేఎన్‌యూ స్టూడెంట్స్ యూనియన్ (జేఎన్‌యూఎస్‌యూ) నిరసన ప్రకటించింది. యూజీసీ చైర్మన్ ఎం జగదీష్ కుమార్ దిష్టిబొమ్మను దగ్ధం చేసింది. ఈ విమర్శలపై యూజీసీ ఇంకా స్పందించలేదు. అయితే కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ ఈ అంశంపై ఆదివారం స్పందించింది. యుజిసి ప్రతిపాదనలపై ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని ఒక ప్రకటనలో తెలిపింది.

## ఏడు రోజుల్లో రాష్ట్ర బకాయిలు చెల్లించండి

- లేదంటే నిరసనలకు
- కేంద్రానికి పశ్చిమ బెంగాల్ సీఎం హెచ్చరిక

కోల్‌కతా : పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి, టీఎంసీ అధినేత్రి మమతా బెనర్జీ కేంద్రంలో బీజేపీ నేతృత్వంలోని సర్కారుకు హెచ్చరికలు పంపారు. రాష్ట్రానికి రావాల్సిన బకాయిలను క్లియర్ చేయకపోతే తమ పార్టీ నిరసనలకు దిగుతుందని తెలిపారు. ఇందుకు ఆమె కేంద్రానికి ఏడు రోజుల సమయాన్ని విధించారు. రాజ్‌భవన్‌లో నిర్వహించిన రిపబ్లిక్ డే కార్యక్రమం సందర్భంగా మమత.. కేంద్రానికి ఈ అల్టీమేటం జారీ చేశారు. పశ్చిమ బెంగాల్ ప్రభుత్వ లెక్కల ప్రకారం.. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన కింద రూ. 9330 కోట్లు, ఎంజీఎన్ఆర్ఈజీఏ కింద రూ. 6900 కోట్లు, జాతీయ ఆరోగ్య మిషన్ కింద రూ. 830 కోట్లు, ప్రధాన మంత్రి గ్రామ సడక్ యోజన కింద రూ. 770 కోట్లు, స్వచ్ఛ భారత్ మిషన్ కింద రూ. 350 కోట్లు, మధ్యాహ్న భోజన పథకం కింద రూ. 175 కోట్లు రాష్ట్రానికి కేంద్రం నుంచి రావాల్సి ఉన్నది. కాగా, ఫెడరల్ స్ఫూర్తికి విఘాతం కలిగిస్తూ రాష్ట్రాల పట్ల చిన్న చూపు చూస్తున్న కేంద్ర తీరును అడ్డుకోవాలని కేరళ సీఎం పినరయి విజయన్ ఇప్పటికే పిలుపునిచ్చిన విషయం విదితమే.

## 'ధన్యవాదాలు తేజస్వీ'

- బీహార్ రాజకీయ అనిశ్చితి నేపథ్యంలో ఆర్జేడీ పత్రికా ప్రకటనలురి

పాట్నా : బీహార్‌లో రాజకీయాలు ఆసక్తికరంగా కొనసాగుతున్న తరుణంలో పత్రికల్లో లాలూ ప్రసాద్ యాదవ్ నేతృత్వంలోని ఆర్జేడీ పత్రిక ప్రకటనలు వెలుగు చూశాయి. పలు పత్రికల్లో ఆర్జేడీ యువ నాయకుడు, లాలూ చిన్న కుమారుడు తేజస్వీ యాదవ్‌కు ధన్యవాదాలు తెలుపుతూ పలు వార్త పత్రికల్లో ఆదివారం ఫుల్ పేజ్ యాడ్‌లు కనిపించాయి. 'మహాఘట్‌బంధన్' ప్రభుత్వంలో ఉప ముఖ్యమంత్రిగా ఆయన చేసిన పనులను వివరిస్తూ ఆ యాడ్‌లో రాతలు ఉన్నాయి. ఆర్జేడీ రాష్ట్ర శాఖ, మహాఘట్‌బంధన్ పరివార్ నుంచి ధన్యవాదాలు తెలియజేస్తూ ఈ ప్రకటనలు కనిపించాయి.

## వంతెన లేక... కాలువలో పడి బాలుడు మృతి

నవతెలంగాణ-వెంకటాపురం



ములుగు జిల్లా వెంకటాపురం మండల పరిధి పాలెంవాగు ప్రాజెక్ట్ ప్రధాన కాలవలో పడి బాలుడు మృతిచెందిన సంఘటన ఆదివారం చోటుచేసుకుంది. కుటుంబీకులు, గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం...వెంకటాపురం ఒంటిమామిడి గ్రామానికి చెందిన రామకృష్ణ, రాధ దంపతుల కుమారుడు మనిత్(2) స్నేహితులతో కలిసి ఆడుకోవడానికి వెళ్లాడు. తిరిగి ఇంటికి రాకపోవడంతో బాలుడి తల్లిదండ్రులు బాలుడి ఆచూకీ కోసం గ్రామ సమీపంలోని పాలెం ప్రాజెక్టు ప్రధాన కాలువలో వెతకగా మృతదేహం లభ్యమైంది. కాలువ దాటేక్రమంలో ప్రమాదవశాత్తు నీటిలో పడి వరద ఉధృతికి కొంత దూరం కొట్టుకు వెళ్లి ఉంటాడని భావిస్తున్నారు. బాలుడి మృతితో బాధిత కుటుంబీకుల రోదనలు మిన్నంటాయి. విషయం తెలుసుకున్న ఎస్సై ఆర్ అశోక్ సంఘటన ప్రాంతానికి చేరుకుని వివరాలు సేకరించి కేసు దర్యాప్తు చేస్తున్నారు. సర్పంచ్ కొరస నరసింహ మూర్తిని ఎస్సై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఒంటిమామిడి గ్రామాన్ని రెండుగా చేస్తూ మధ్యలో పాలెం ప్రాజెక్టు ప్రధాన కాలువను ఏర్పాటు చేశారు. అవతల వైపు ఉన్న గిరిజనులు, ఇటు రావాలన్నా ఇటు ఉన్నవారు అటు వెళ్లాలన్నా కాలువపై గిరిజనులు విరిగిపోయిన విద్యుత్ స్తంభాలతో ఏర్పాటు చేసుకున్న తాత్కాలిక వంతెన దాటాల్సిందే. అలా దాటుతున్న క్రమంలో గతంలో సైతం ఒక బాలుడు మతి చెందాడు. ఇటువంటి సంఘటనలు చోటు చేసుకోకుండా ఉండేందుకు పాలెం ప్రాజెక్టుపై వంతెన నిర్మాణాన్ని చేపట్టాలని సర్పంచ్ కొరస నరసింహమూర్తి కోరారు.

## గంగాజలంతో తిరుగు పయనమైన మెస్రం వంశీయులు



నవతెలంగాణ-జన్నారం

గంగాజల తీసుకురావడానికి ఈ నెల 21న కేస్లాపూర్ నుంచి కాలినడకన పయనమైన మెస్రం వంశీయులు ఆదివారం మంచిర్యాల జిల్లా జన్నారం మండలం మురిమడుగు గోదావరి నదికి చేరుకున్నారు. వారికి తుడుందెబ్బ నేతలు మెస్రం రాజకుమార్, మాణిక్యం రాజేశ్వర్లు స్వాగతం పలికారు. గోదావరి సమీపంలో ఉన్న ఆత్తమడుగు నుంచి గంగాజలాన్ని తీసుకుని కేస్లాపూర్‌కు తిరిగివెళ్లారు. గోదావరి తీరంలో ప్రత్యేక పూజలు చేసి, అనంతరం ఆదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లి మండలంలోని ఇంద్రాదేవి ఆలయానికి బయలు దేరారు. ఫిబ్రవరి 8న కేస్లాపూర్‌లోని నాగోబా ఆలయంలో ఇక్కడి నుండి తీసుకువెళ్లిన గంగాజదానికి మహా పూజ చేసి జాతరను ప్రారంభించనున్నారు. మెస్రం వంశం పీఠాధిపతి మెస్రాణ మొకస్రావు పటేల్, మెత్రిం వంశీయులు బిన్ను పటేట్, బాజీరావు, లింగారావు, కకోడ కోసిరావు, హన్మంతరావు, రాదారావు, ధర్మ, కోత్వాల్, తిరుపతి, గణపతి, మనోహర్, నాగోరావు, జంగు, తుకారాం, సీతారాం, సోనేరావు, ఆనందరావు గంగాజల సేకరణలో పాల్గొన్నారు.

## ప్రేమ విఫలం కావడంతో యువతి ఆత్మహత్య


నవతెలంగాణ-రాజేంద్రనగర్



ప్రేమ విఫలమై ఓ సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ ఇంట్లో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకుంది. ఈ ఘటన రంగారెడ్డి జిల్లా అత్తాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆదివారం జరిగింది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం హాఫీ హెూమ్ ఫార్చ్యూన్ అపార్ట్‌మెంట్‌లో ఉంటున్న అతిథి భరద్వాజ్(29) హైదరాబాద్‌లోని ఒక కంపెనీలో ఇంజినీర్‌గా పనిచేస్తోంది. ఆ యువతి ఇటీవల ఒక యువకుడితో ప్రేమలో పడింది. అయితే అతడు మరో యువతితో ప్రేమలో ఉండడాన్ని అతిథి తెలుసుకుని తీవ్ర మనస్తాపానికి గురైంది. ఆదివారం ఉదయం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకుంది. మధ్యాహ్నం తర్వాత వచ్చిన కుటుంబ సభ్యులు ఇంటి తలుపులు తెరిచి చూడగా అప్పటికే చనిపోయి ఉంది. వెంటనే వారు పోలీసులకు సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని స్వాధీనం చేసుకొని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## 7వ అంతస్తు నుంచి పడి ఏసీ టెక్నీషియన్ మృతి

నవతెలంగాణ-రాజేంద్రనగర్



ఏడవ అంతస్తులో ఏసీ రిపేరింగ్ చేస్తుండగా టెక్నీషియన్ ప్రమాదవశాత్తు కింద పడి మృతిచెందిన ఘటన రాజేంద్రనగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఆదివారం జరిగింది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మహ్మద్ సమ్మద్(26)అనే యువకుడు ఆదివారం శివరాంపల్లిలోని కెన్ వర్క్ అపార్ట్‌మెంట్‌లో ఏడవ అంతస్తులో ఏసీ రిపేరింగ్ చేస్తున్నాడు. రిపేరింగ్ చేస్తుండగా ప్రమాదవశాత్తు కాలుజారి కింద పడి పోయాడు. దీంతో ఘటనా స్థలంలోనే మహ్మద్ సమ్మద్ చనిపోయాడు. స్థానికులు ఇచ్చిన సమాచారంతో పోలీసులు మృతదేహాన్ని స్వాధీనం చేసుకొని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆస్పత్రికి తరలిం చారు. కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# రెవెన్యూ వ్యవస్థను పటిష్టం చేస్తాం

- ప్రతి గ్రామానికో రెవెన్యూ ఉద్యోగి
- కొద్ది మంది కోసమే ధరణి పుట్టింది
- రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రెవెన్యూ వ్యవస్థను గ్రామీణ స్థాయి నుంచి పటిష్టం చేయనున్నట్టు రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీవాస్‌రెడ్డి తెలిపారు. డిప్యూటీ కలెక్టర్స్ అసోసియేషన్, తెలంగాణ తహశీల్దార్స్ అసోసియేషన్(టీజీటీఏ) రపొందించిన సంవత్సర డైరీ, క్యాలెండర్‌ను ఆదివారం బంజారాహిల్స్‌లోని మంత్రుల నివాస ప్రాంగణంలో ఆయన ఆవిష్కరించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ ఒకప్పుడు ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉన్న వీఆర్‌వో, వీఆర్ఏ వ్యవస్థలను గత బీఆర్ఎస్ ప్రభుత్వం విచ్ఛిన్నం చేసిందని విమర్శించారు. కొంతమంది చేసిన తప్పులకు అందరిని బలి చేయడం సరికాదన్నారు. తమ ప్రభుత్వం ప్రతి గ్రామంలో రెవెన్యూ శాఖ ఉద్యోగిని తిరిగి నియమించేలా చర్యలు చేపడుతుందని చెప్పారు. ధరణి లొసుగులను అడ్డంపెట్టుకుని కొంతమంది ప్రభుత్వ భూములు మాయం చేశారని విమర్శించారు. ధరణిని ప్రక్షాళన చేసి, భూములను కోల్పోయిన వారికి న్యాయం చేస్తామన్నారు. ఉద్యోగులకు ఒకటో తేదీ నుంచి ఐదో తేదీ వరకు జీతాలు అందేలా చూస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు వి.లచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నిరంకుశ పాలన వల్లనే అధికార మార్పిడి..

- ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం



నవతెలంగాణ - హుజురాబాద్

గత ప్రభుత్వంలో నిరంకుశ పాలన వల్లే ఎన్నికల్లో అధికార మార్పిడి జరిగిందని టీజేఎస్ రాష్ట్ర అధ్యక్షుడు, ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం అన్నారు. ఆదివారం కరీంనగర్ జిల్లా హుజురాబాద్ పట్టణంలోని సిటీ సెంట్రల్ ఫంక్షన్ హాల్‌లో పీవీ జిల్లా సాధన సమితి ఆధ్వర్యంలో 'ప్రజాస్వామిక పాలన.. ఉద్యమకారుల పాత్ర' అనే అంశంపై నిర్వహించిన సదస్సులో ఆయన మాట్లాడారు. జిల్లాల ఏర్పాటులో గత ప్రభుత్వం అస్తవ్యస్త విధానాలు అనుసరించిందన్నారు. దీంతో నేడు ప్రజల మధ్య సమస్యలు ఏర్పడ్డాయని.. అవి ఇప్పటికీ మండుతూనే ఉన్నాయని అన్నారు. జిల్లాల పునర్విభజన అనేది ప్రజల ఆకాంక్ష మేరకు అస్తిత్వాల మనుగడ కోసం ఆత్మగౌరవం కోసం ఏర్పడాలి కానీ గత పాలకులు జిల్లాల ఏర్పాటు సమయంలో ఆకాంక్షలను ప్రజల వినతులను విజ్ఞప్తులను పట్టించుకోలేదని ఆరోపించారు. ఏ రాజకీయ నాయకుడైనా మూలాలు మరిచిపోతే మూలకు పడతామని..

ఆ విషయం కేసీఆర్ తెలుసుకోవాలని సూచించారు. మన ఎదుగుదలకు స్ఫూర్తినిచ్చిన వారి ప్రయోజనాలు మరిచిపోతే గట్టి బుద్ధి చెబుతారని అన్నారు. అధికారాన్ని ప్రజల కోసం ప్రజల అవసరం కోసం వాడాలి గాని వ్యక్తిగత స్వార్థం కోసం కాదని ఆయన అన్నారు. సమావేశంలో హుజురాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జి ప్రణవ్ బాబు, జేఏసీ నాయకులు ఆవునూరు సమ్మయ్య, పివి జిల్లా సాధన సమితి జేఏసీ అధ్యక్షుడు భీమోజు సదానందం, టీజేఎస్ రాష్ట్ర కార్యదర్శి ముక్కెర రాజు, పొడిశెట్టి వెంకట్రాజం, పలకల ఈశ్వర్‌రెడ్డి, వర్ధినేని రవీందర్రావు, రవీందర్‌రెడ్డి, అంతం లింగారెడ్డి మార్త రవీందర్, వేల్పుల ప్రభాకర్, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

**కోదండరామ్‌తో 98డీఎస్సీ క్వాలిఫైడ్ టీచర్లు**

పట్టణానికి వచ్చిన ఎమ్మెల్సీ కోదండరాంను 98డీఎస్సీ క్వాలిఫైడ్ టీచర్లు కలిసారు. తమకు ఉద్యోగాలు ఇచ్చేలా ప్రభుత్వాన్ని కోరాలని విజ్ఞప్తి చేశారు.

# సూర్యాపేటలో ఉద్రిక్తత..

- 45వ వార్డు కౌన్సిలర్ ఇంటి ముందు ధర్నాకు దిగిన అసమ్మతి కౌన్సిలర్లు
- ఇంటిపై చెప్పులు, కోడి గుడ్లతో దాడి
- పోలీసుల ముందే తోపులాట

నవతెలంగాణ-సూర్యాపేట

సూర్యాపేటలో అవిశ్వాసానికి మద్దతు ఇచ్చిన కౌన్సిలర్లు, అవిశ్వాసాన్ని వ్యతిరేకించిన కౌన్సిలర్ల మధ్య జరిగిన ఘర్షణ తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. శనివారం మున్సిపల్ చైర్ పర్సన్ అన్నపూర్ణ, వైస్ చైర్మెన్ పుట్ట కిషోర్‌లపై పెట్టిన అవిశ్వాస తీర్మానం వీగింది. శిబిరంలో ఉన్న 32 మందిలో 45వ వార్డు కౌన్సిలర్ గండూరి పావని కృపాకర్ చివరి క్షణంలో హ్యాండ్ ఇచ్చారు. ఈ క్రమంలో ఆదివారం మధ్యాహ్నం అసమ్మతి కౌన్సిలర్లు మూకుమ్మడిగా పావని నివాసానికి చేరుకున్నారు. నమ్మించి గొంతు కోశావంటూ పావని కపాకర్ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.

అనంతరం ఇంట్లోకి చొరబడి కోడిగుడ్లు, చెప్పులు, మట్టితో దాడి చేశారు. విషయం తెలుసుకున్న డీఎస్పీ నాగేశ్వరరావు, సిఐ రాజశేఖర్ సిబ్బందితో కలిసి ఘటనా స్థలానికి చేరుకున్నారు. ఇదే సమయంలో పావనికి మద్దతుగా చైర్ పర్సన్ అన్నపూర్ణతో పాటు వైస్ చైర్మెన్, కౌన్సిలర్లు, బీఆర్ఎస్ పార్టీకి చెందిన పలువురు నాయకులు అక్కడికి చేరుకున్నారు. వారి రాకతో అసమ్మతి కౌన్సిలర్ల ఆందోళన పెరిగింది. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ నేతలు కూడా అక్కడికి చేరుకోవడంతో ఇరుగ్రూపుల మధ్య తోపులాట జరిగింది.

ఈ సందర్భంగా అసమ్మతిగ్రూపు చైర్మెన్ అభ్యర్థి కొండపల్లి నిఖిల దిలీప్ రెడ్డి తలకు స్వల్ప గాయం కావడంతో ఆస్పత్రికి తరలించారు. ఆమెను మాజీమంత్రి దామోదర్ రెడ్డి పరామర్శించారు. చైర్మెన్ పదవి ఇవ్వనందుకే గైర్హాజరయ్యా: 45వ వార్డు కౌన్సిలర్ గండూరి పావని కపాకర్ చైర్మన్ పదవి ఇవ్వనన్నందుకే తాను అవిశ్వాసానికి గైర్హాజరయ్యానని, అగ్ర వర్ణాలకు కాకుండా బీసీ, బహుజనులకు చైర్మెన్ పదవి ఇవ్వాలని తాను కోరగా వారు వ్యతిరేకించారని ఆరోపించారు. అందుకే అవిశ్వాస్వాసానికి మద్దతు ఇవ్వలేదని అన్నారు. అలాగే తాను ఎవరి దగ్గర ఒక్క రూపాయి కూడా తీసుకోలేదని అన్నారు. త్వరలోనే బీఎస్పీకి రాజీనామా చేసి బీఆర్ఎస్‌లో చేరుతానని తెలిపారు.

# కలవరపెడుతున్న నిరుద్యోగం

- గత ఐదేండ్లలో ఉద్యోగ కల్పనలో కానరాని వృద్ధి
- ఉద్యోగాన్ని హక్కుగా గుర్తిస్తేనే సమస్యకు పరిష్కారం




న్యూఢిల్లీ : దేశంలో నిరుద్యోగ పరిస్థితి అత్యంత దారుణంగా ఉంది. స్వాతంత్ర్యానంతరం పరిస్థితి ఇంతలా దిగజారడం ఇదే ప్రథమం. కోవిడ్ సమయంలో విధించిన లాక్‌డౌన్ కారణంగా లక్షలాది మంది ఉపాధి కోల్పోయారు. వారిలో అనేక మందికి నేటికీ సరైన ఉపాధి లభించలేదు. 2023-24లో స్థూల దేశీయోత్పత్తి (జీడీపీ) 2019-20లో నమోదైన దాని కంటే 18% అధికంగా ఉండవచ్చునని అంచనా వేస్తున్నప్పటికీ గత ఐదు సంవత్సరాల కాలంలో ఉపాధి కల్పనలో ఏ మాత్రం వృద్ధి లేదని 'సెంటర్ ఫర్ మానిటరింగ్ ఇండియన్ ఎకానమీ' అనే సంస్థ తెలిపింది. కోవిడ్ తర్వాత పెద్ద తరహా సంస్థలతో పోలిస్తే చిన్న, మధ్య తరహా సంస్థల్లో ఉపాధి కల్పన చాలా తక్కువగా ఉండడమే దీనికి కారణం.

దేశంలో 2019 నాటికే నిరుద్యోగ సమస్య తీవ్రంగా ఉంది. 1973లో మొదటిసారి చమురు ధరలు పెరిగిన నేపథ్యంలో ద్రవ్యోల్బణ మాంద్యం నెలకొంది. అప్పటి నుండి నమోదైన నిరుద్యోగ రేటు కంటే 2019లోనే అధిక రేటు నమోదైంది. నిరుద్యోగ పరిస్థితి దారుణంగా ఉండటానికి మరో కారణం నయా సరళీకరణ విధానాల కారణంగా అనివార్యంగా ఏర్పడిన పరిస్థితులు. ఆర్థిక వ్యవస్థపై ప్రభుత్వం పెత్తనం చెలాయించడం ప్రారంభించినప్పటి నుండి నయా సరళీకరణ విధానాలు అమలులోకి వచ్చే వరకూ ఉద్యోగాల కల్పనలో వృద్ధి సగానికి సగం తగ్గిపోయింది. అయితే ఈ రెండు కాలాల మధ్య సగటు జీడీపీ వృద్ధి రేటు రెట్టింపు అయిందని ప్రభుత్వ గణాంకాలు చెబుతున్నాయి. అయినప్పటికీ ఉద్యోగాల కల్పన పడిపోవడం గమనార్హం.

నయా సరళీకరణ విధానాలు అమలులోకి వచ్చిన తర్వాత నమోదైన కార్మికుల సగటు వృద్ధి రేటు కంటే ఉద్యోగాల కల్పనలో వృద్ధి తగ్గిపోయింది. వ్యవసాయానికి ప్రభుత్వం మద్దతు ఉపసంహరించుకోవడంతో ఆ రంగం కుదేలైపోయింది. దీంతో వ్యవసాయ రంగంపై ఆధారపడిన అనేక మంది కార్మికులు నగరాలు, పట్టణాలకు వలస పోవాల్సి వచ్చింది. అక్కడ వారంతా ఉద్యోగార్థులుగా మిగిలిపోయారు.

### నిరుద్యోగాన్ని పెంచిన సాంకేతికత

నయా సరళీకరణ విధానాల కారణంగా భారత ఆర్థిక వ్యవస్థలో పెట్టుబడిదారులు ప్రవేశించారు. వారంతా తమ అవసరాల కోసం ఉపాధి అవకాశాలు సృష్టించారు. సాంకేతికతలో సాధించిన అభివృద్ధి కార్మికుల ఉత్పాదకతను పెంచినప్పటికీ ఆ సాంకేతికత కారణంగానే చాలా మంది ఉపాధి కోల్పోయి రోడ్డున పడ్డారు. ఎందుకంటే సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి వంద మంది చేసే పనిని యాభై మందితోనే పూర్తి చేయవచ్చు. నిరుద్యోగం పెరిగిన నేపథ్యంలో వేతనాల్లో పెరుగుదల లేకుండా పోయింది. వేతన బిల్లులు తగ్గిపోవడంతో పెట్టుబడిదారులు లాభాలు మూటకట్టుకున్నారు. వేతనాల్లో అసమానతలు, కార్మికుల వేతన బిల్లుల్లో తగ్గుదల పెట్టుబడిదారులకు లాభాలుగా మారడం వంటి పరిణామాలతో వినియోగం పడిపోయింది. ఎందుకంటే వేతనాలు బాగా ఉన్నప్పుడే వినియోగంపై వ్యయం పెరుగుతుంది. సాంకేతికత కారణంగా ఉత్పత్తి పెరిగినా అది అంతిమంగా నిరుద్యోగాన్ని పెంచింది.

### పెట్టుబడిదారీ వ్యవస్థలో...

పెట్టుబడిదారుల లాభాలు పెరిగితే ఉద్యోగాల కల్పన కూడా పెరుగుతుందని, ఒకవేళ అది తగ్గినా తాత్కాలికమే అవుతుందని కొందరు ఆర్థికవేత్తలు తప్పుడు అంచనాలు వేశారు. అయితే ఇందులో ఏ మాత్రం వాస్తవం లేదు. సాంకేతికత, యాంత్రీకరణ కారణంగా ప్రారంభమయ్యే నిరుద్యోగ సమస్య అనియంత్రిత పెట్టుబడిదారీ వ్యవస్థలో మరింత పెరుగుతుందే తప్ప తగ్గదు. తక్కువ మందితో పని చేయించుకొని ఎక్కువ లాభాలు ఆర్జించేందుకే పెట్టుబడిదారులు ప్రయత్నిస్తారు తప్ప సాంకేతికతను ఆసరాగా చేసుకొని మరింత మందికి ఉద్యోగాలు కల్పించాలని అనుకోరు.

### సోషలిస్టు దేశాల్లో...

సోషలిస్టు వ్యవస్థలో ఇందుకు పూర్తి భిన్నంగా జరుగుతుంది. సాంకేతికత, యాంత్రీకరణ పెరిగితే కార్మికుల పని భారాన్ని తగ్గించే ప్రయత్నం చేస్తారు. వారికి విశ్రాంతి సమయాన్ని పెంచుతారు. వేతనాల్లో కోత ఉండదు. అంటే సాంకేతిక మార్పుల కారణంగా సోషలిస్టు వ్యవస్థలో ఉత్పాదకత రెట్టింపు అవుతుంది. అదే సమయంలో నిరుద్యోగం పెరగదు. పని గంటలు తగ్గవు. వేతనాలూ తగ్గవు. కార్మికుల కొరత ఉన్నప్పటికీ ఆధునిక కాలంలో సోవియట్ యూనియన్, ఒకప్పటి తూర్పు యూరోపియన్ సోషలిస్ట్ దేశాల్లో పూర్తి స్థాయిలో ఉపాధి లభించింది. దీనికి భిన్నంగా పెట్టుబడిదారీ దేశాల్లో నిరుద్యోగం పెద్ద ఎత్తున పెరిగింది.

### హక్కుగా గుర్తిస్తే...

నిరుద్యోగ సమస్యను నిర్మూలించాలంటే ఉపాధి కల్పనను ఓ హక్కుగా గుర్తించాల్సిన అవసరం ఉంది. దేశంలోని నిరుద్యోగులందరికీ ఉపాధి కల్పించినప్పటికీ అందుకయ్యే ఖర్చు జీడీపీలో 3% మించదు. ఉపాధి పెరిగితే ప్రజల కొనుగోలు శక్తి పెరుగుతుంది. ఫలితంగా వస్తూత్పత్తి పెరుగుతుంది. దీనివల్ల ఉద్యోగాల కల్పన పెరుగుతుంది. మరో మాటలో చెప్పాలంటే ఓ వ్యక్తికి వేతనం ఇచ్చారనుకోండి.

అతను దానితో తన అవసరాల కోసం వస్తువులు కొనుగోలు చేస్తాడు. వాటి ఉత్పత్తికి డిమాండ్ ఏర్పడుతుంది. ఇది మరి కొందరికి ఉపాధి చూపుతుంది. ఈ ప్రక్రియలో ప్రభుత్వంపై పడే ఆర్థిక భాగం చాలా స్వల్పం. పైగా ప్రభుత్వానికి పన్నుల రూపంలో ఆదాయం పెరుగుతుంది. అయినప్పటికీ ప్రభుత్వం ఇందుకు పూనుకుంటుందా అన్నది అనుమానమే. ఎందుకంటే ప్రజలకు ఉపాధి హక్కు కల్పించాలంటే పార్లమెంటులో చట్టాన్ని చేయాల్సి ఉంటుంది. ఇందుకు పాలకులు సిద్ధపడతారా అన్నదే ప్రశ్న.

## బీజేపీ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలి

- స్కీం వర్కర్ల శ్రమ దోచుకుంటున్న కేంద్రం : సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భాస్కర్, ఐకేపీ వీఓఏ ఉద్యోగుల సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షురాలు రమ




నవతెలంగాణ-మహబూబాబాద్

ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తూ, సేవలు అందజేస్తున్న స్కీం వర్కర్లకు కనీస వేతనాన్ని 26 వేల రూపాయలుగా కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం నిర్ణయించకుండా వారి శ్రమను దోచుకుంటున్నదని సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్, తెలంగాణ ఐకేపీ వీఓఏ ఉద్యోగుల సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షురాలు ఎస్వీ రమ అన్నారు. ఫిబ్రవరి 16 సమ్మెను జయప్రదం చేసి బీజేపీ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ఆదివారం మానుకోటలో పెరుమాండ్ల జగన్నాథం భవనంలో సీఐటీయూ అనుబంధ తెలంగాణ ఐకేపీ, వీఓఏ ఉద్యోగుల సంఘం సమావేశం వెలిశాల సుధాకర్. అంగన్వాడీ యూనియన్ జిల్లా సమావేశం బి.సంపూర్ణ అధ్యక్షతన జరిగింది. త్యాగాలతో పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను బీజేపీ ప్రభుత్వం దుర్మార్గంగా రద్దుచేసి కార్మికులను కట్టు బానిసలుగా మారుస్తోందని విమర్శించారు. వామపక్షాల కృషి వల్ల వచ్చిన ఉపాధి హామీ చట్టం వలన గ్రామీణ ప్రాంతాల్లో కొద్దో గొప్పో ఉపాధి దొరుకుతుంటే ఈ పథకాన్ని కూడా ఎత్తివేయాలని బీజేపీ ప్రభుత్వం కుట్రలు పన్నుతోందన్నారు. బీజేపీ ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక, రైతాంగ, ప్రజా వ్యతిరేక విధానాలపై అన్ని వర్గాల ప్రజలు మరింత ఐక్యతతో పోరాడాలన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ రాష్ట్ర నాయకులు కాసు మాధవి, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆకుల రాజు, కుంట ఉపేందర్ పాల్గొన్నారు.

## స్టాఫ్ నర్సు ఉద్యోగాల తుది ఫలితాలు విడుదల

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో 7,094 స్టాఫ్ నర్సు ఉద్యోగ ఖాళీల భర్తీ కోసం నిర్వహించిన పరీక్ష తుది ఫలితాలు విడుదలయ్యాయి. కటాఫ్, ఫైనల్ మెరిట్ లిస్ట్, సెలెక్షన్ లిస్ట్‌ను రాష్ట్ర మెడికల్, హెల్త్ సర్వీసెస్ రిక్రూట్ మెంట్ బోర్డు ఆదివారం విడుదల చేసింది. గతేడాది ఆగస్టు 2న కంప్యూటర్ ఆధారిత పరీక్ష నిర్వహించగా దాదాపు 40 వేల మంది అభ్యర్థులు పరీక్ష రాసిన సంగతి తెలిసిందే. నూతనంగా నియమించబడిన స్టాఫ్ నర్సులకు నియామక పత్రాలను ఈ నెల 31న మధ్యాహ్నం 3 గంటలకు హైదరాబాద్ ఎల్.బీ.స్టేడియంలో నిర్వహించే కార్యక్రమంలో అందజేయనున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎ.శాంతికుమారి, వైద్యారోగ్యశాఖ కార్యదర్శి క్రిస్టీనా జెడ్ చొంగ్తూ హాజరు కానున్నారు. ఈ కార్యక్రమంలో అభ్యర్థులకు నియామకపత్రాలను అందజేయనున్నారు. అభ్యర్థులు తమ ఫలితాలను mhsrb.telangana.gov.in వెబ్‌సైట్ లో తెలుసుకోవచ్చు.

**గంగ మౌనికకు మొదటి ర్యాంకు**

తాజా ఫలితాల్లో సూర్యాపేట పట్టణానికి చెందిన గంగ మౌనిక రాష్ట్రంలో మొదటి ర్యాంకు, హైదరాబాద్‌కు చెందిన లూత్ మేరీ మూడో ర్యాంకు సాధించినట్టు నిధ్యా నర్సింగ్ అకాడమీ డైరెక్టర్ కవితా రాథోడ్ తెలిపారు. ఈ మేరకు ఆమె ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. తమ అకాడమీ నుంచి మొదటి, మూడో ర్యాంకుతో పాటు ఫైనల్ మెరిట్ లిస్టులో 3,800 మంది ఎంపిక కావడం పట్ల ఆమె హర్షం వ్యక్తం చేశారు.

## ధాన్యం బస్తాలు కారుపై పడి వ్యక్తి మృతి

- ముగ్గురికి తీవ్ర గాయాలు

నవతెలంగాణ-గీసుగొండ



ధాన్యం బస్తాల లోడుతో వెళ్తున్న లారీలో నుంచి బస్తాలు కారుపై పడగా వ్యక్తి మృతిచెందిన సంఘటన హన్మకొండ జిల్లా గీసుకొండ మండలం మచ్చాపురం అపెక్స్ కాలేజీ వద్ద ఆదివారం చోటుచేసుకుంది. గీసుకొండ ఎస్‌హెచ్‌ఓ కూరవాని రామకృష్ణ కథనం ప్రకారం.... నర్సంపేట మండలం రామవరం గ్రామానికి చెందిన జినుకల నాగరాజు(55) కుటుంబ సభ్యులతో సహా వేములవాడ వెళ్లి కుమార్తె కొడుకు పుట్టు వెంట్రుకలు ఇచ్చి తిరిగి వస్తున్నారు. హన్మకొండలోని వారి కూతురు నివాసంలో అల్లుడు, కుమార్తె, మనువడిని వదిలి తన స్వగ్రామం నర్సంపేటకు బయలుదేరారు. ఈ క్రమంలోనే మచ్చాపురం అపెక్స్ కాలేజీ మూల మలుపు వద్ద ధాన్యం బాస్తాల లోడుతో వెళ్తున్న లారీలో నుంచి ఒకేసారి కొన్ని ధాన్యం బస్తాలు కారుపై పడ్డాయి. దీంతో కారు నడుపుతున్న కుమారుడి పక్కన కూర్చున్న నాగరాజు అక్కడికక్కడే మృతిచెందాడు. మృతుడి కుమారుడు శ్రీకాంత్, భార్య లలిత, కోడలు సింధు ముగ్గురికి తీవ్ర గాయాలై కారులో ఇరుక్కుపోయారు. స్థానికుల సహకారంతో వారు కారు నుండి బయటపడ్డారు. అనంతరం వారిని ఎంజీఎం ఆస్పత్రికి తరలించారు. కాగా నాగరాజు నర్సంపేటలో బిల్డర్‌గా పనిచేస్తున్నారని, కుమారుడు శ్రీకాంత్ నల్లగొండలోని బ్యాంకులో అసిస్టెంట్ మేనేజర్‌గా పనిచేస్తున్నారని, కోడలు సింధు గురిజాల ఏఈవోగా పని చేస్తుంది. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్‌హెచ్‌ఓ తెలిపారు.

## ఎమ్మెల్సీ కోదండరాంకు మంత్రి పదవి ఇవ్వాలి

- సీపీఎస్ ఉపాధ్యాయ, ఉద్యోగ సంఘం విజ్ఞప్తి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

గాడీ తప్పుతున్న విద్యావ్యవస్థను సరిదిద్దే జ్ఞానం కలిగిన ఎమ్మెల్సీ కోదండరాంకు విద్యాశాఖ మంత్రిగా నియమించాలని సీపీఎస్ ఉపాధ్యాయ, ఉద్యోగ సంఘం విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు దాముక కమలాకర్, ప్రధాన కార్యదర్శి చీటి భూపతి రావు, ఆ సంఘం నాయకులు టీ.వీ.ప్రసాద్, నాగేశ్వర్ రావు, వెంకట నారాయణరెడ్డి, రఘునందన్, హరికృష్ణరెడ్డి, రవీందర్ ఒక ప్రకటన విడుదల చేశారు. రాజకీయ పార్టీలు, ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలతో జేఏసీ ఏర్పాటు చేసి ప్రజలను ఏకతాటిపైకి తెచ్చి చిరకాల కోరిక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కోదండరాం శ్రమించారని వారు గుర్తుచేశారు. ఎమ్మెల్సీగా ఎంపికైన కోదండరాంకు శుభాకాంక్షలు, ఎంపిక చేసిన ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

## 'జాగరణ'లో స్టేజ్ కూలి ఒకరు మృతి.. 17 మందికి గాయాలు!

న్యూఢిల్లీ : దేశ రాజధాని ఢిల్లీలోని కల్కాజీ ఆలయంలో జరిగిన 'జాగరణ' కార్యక్రమంలో వేదిక కూలిపోవడంతో కలకలం చెలరేగింది. ఈ ఘటనలో ఒక మహిళ మృతి చెందగా, 17 మంది గాయపడ్డారు. నిర్వాహకులపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ ఘటన జరిగిన సమయంలో దాదాపు 1,600 మంది అక్కడ ఉన్నారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించేందుకు ఎలాంటి అనుమతి తీసుకోలేదని ఢిల్లీ పోలీసులు పేర్కొన్నారు. వారు తెలిపిన వివరాల ప్రకారం.. ఈ ఘటనలో ఒకరు మహిళ మృతి చెందింది. గాయపడిన 17 మంది ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ ఉదంతంలో 'జాగరణ' నిర్వాహకులపై పోలీసులు కేసులు నమోదు చేశారు. ఈ ఘటన అర్ధరాత్రి 1:20 గంటలకు జరిగినట్టు సమాచారం.



ఎమ్మెల్సీ ఎల్.రమణను ఆదివారం ముషీరాబాద్ బీఆర్ఎస్ నాయకులు ప్రవీణ్ రాజ్ మర్యాదపూర్వకంగా కలిశారు. నవతెలంగాణ-ముషీరాబాద్



స్కై ఫౌండేషన్ ఆధ్వర్యంలో అనాథలకు నిరాశ్రయులకు 2004 అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ప్రెసిడెంట్ సంజీవ్ కుమార్, వైస్ ప్రెసిడెంట్ పావని తదితరులు పాల్గొన్నారు. నవతెలంగాణ-ముషీరాబాద్

# ఆచరణకు అమలు కాని హామీలు ఇచ్చారు



- పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీలకు గుణపాఠం చెప్పాలి
- ఎమ్మెల్సీ ఎల్.రమణ, ఎమ్మెల్యేలు మాగంటి గోపీనాథ్, ముఠాగోపాల్,

**నవతెలంగాణ-ముషీరాబాద్**

గత అసెంబ్లీ ఎన్నికల్లో బూటకపు, ఆచరణకు అమలు కాని హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేశారు, కాంగ్రెస్, బీజేపీలకు తగిన గుణపాఠం చెప్పి రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ గెలుపుకోసం బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు కృషి చేయాలని ఎమ్మెల్సీ ఎల్.రమణ, ఎమ్మెల్యేలు ముఠాగోపాల్, మాగంటి గోపీనాథ్, పిలుపునిచ్చారు. ముషీరాబాద్ లోని కశిష్క్ ఫంక్షన్ హాల్ లో ముషీరాబాద్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ విస్తృత స్థాయి కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ ఎల్ రమణ, ఎమ్మెల్యేలు మాగంటి గోపీనాథ్, ముఠాగోపాల్, పార్టీ సికింద్రాబాద్ పార్లమెంట్ ఇన్‌చార్జి తలసాని సాయికిరణ్ యాదవ్, టిఆర్ఎస్ రాష్ట్ర యువజన నాయకులు ముఠా జై సింహ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్, బీజేపీ మోసపూరిత వాగ్దానాలను ప్రజలకు వివరించి రాబోయే పార్ల మెంట్ ఎన్నికల్లో సికింద్రాబాద్ పార్లమెంట్ స్థానాన్ని టిఆర్ఎస్ పార్టీ కైవసం చేసుకునే విధంగా ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఎన్నికల సమయంలో ఎవరు వచ్చి ఎన్ని హామీలు ఇచ్చినా వాటిని నమ్మవద్దని బిఆర్ఎస్ పార్టీ తోనే రాష్ట్ర అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుందని అన్నారు. గతంలో సీఎం కేసీఆర్ ప్రజా సంక్షేమం కోసం చేపట్టిన కార్యక్రమాలను గడపగడపకు వివరిస్తూ గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మోసపూరిత హామీలను వివరిస్తూ పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు. నియోజకవర్గంలో ఎమ్మెల్యే ముఠా గోపాల్ చేసిన అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ చైర్మన్ శ్రీధర్ రెడ్డి, రాష్ట్ర నాయకులు ఎడ్ల హరిబాబు యాదవ్, మాజీ చైర్మన్ మాచర్ల పద్మజ, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు బింగి నవీన్, గాంధీనగర్ మాజీ కార్పొరేటర్ ముఠా పద్మ నరేష్, ముషీ రాబాద్ నియోజకవర్గ డివిజన్ ప్రెసిడెంట్లు వై శ్రీనివాస్, రాకేష్ కుమార్, శ్రీధర్ రెడ్డి, వలాల శ్యామ్ యాదవ్, కార్యదర్శులు, దామోదర్ రెడ్డి, శ్రీకాంత్, సురేందర్, సీనియర్ నాయకులు, షరీఫుద్దీన్, ముక్తార్ హుస్సేన్, మొహమ్మద్ అలీ, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మున్నూరుకాపు బాలికల హాస్టల్ ఏర్పాటుకు కృషి చేయాలి

- వీహెచ్.హనుమంతరావు



**నవతెలంగాణ అంబర్‌పేట**

మున్నూరుకాపు బాలికల హాస్టల్ ఏర్పాటునకు కృషి చేయాలని సీనియర్ కాంగ్రెస్ నేత, రాజ్యసభ మాజీ సభ్యుడు వి.హనుమంతరావు సూచించారు. మున్నూరు కాపు విద్యార్థి వసతి గృహం ట్రస్టీర్లు ఆధ్వర్యంలో ఆదివారం కాచిగూడలోని మున్నూరుకాపు భవన్, మ్యాడం అంజయ్య హాల్లో ఎస్ఎస్సీ, ఇంటర్, డిగ్రీ, ప్రొఫెషనల్ కోర్సుల్లో ప్రతిభ కనబర్చిన 300 మంది ము న్నూరుకాపు విద్యార్థులకు ఆయన ప్రతిభా పురస్కారాలను, సర్టిఫికెట్, మెడల్స్‌ను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిభా పురస్కారాలు తీసుకున్న వారిలో మహిళలే అధికంగా ఉన్నారని, మహిళా విద్యను ప్రతి ఒక్కరూ ప్రోత్సహించాలన్నారు. మున్నూరుకావు బాలికలను ప్రోత్సహిస్తే భవిష్యత్తులో మరింత ఉన్నతంగా రాణిస్తారని, మహిళల కోసం ప్రత్యేకంగా మున్నూరుకాపు బాలికల హాస్టల్స్‌ను ఏర్పాటు చేయాలన్నారు. హాస్టల్ నిర్మాణం కోసం తెలం గాణలోనే కాకుండా ప్రపంచ దేశాల నుంచి నిధులు ఇవ్వడానికి మున్నూరుకాపు దాతలు సిద్ధంగా ఉన్నారని, వారికి నమ్మకం కలిగే విధంగా హాస్టల్ నిర్మాణం చేపడితే నిధులు ఇప్పిం చేందుకు తాను ముందుంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జూనియర్ సివిల్ జడ్జి శాకెల్లి శాలిని, మున్నూరుకాపు విద్యార్థి వసతి గృహం ట్రస్టీర్లు చైర్మన్ ప్రొఫెసర్ ఎం.ఆర్.వెంకట్రావు, ఆకుల వి.పాండురంగారావు, పిల్లి శ్రీనివాస్ రావు, మంద సూర్యప్రకాష్, నిమ్మ శంకర్, ఆకుల నాగేష్, యెలగందుల దేవేందర్, అమరం చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# వంజరి కులస్తుల సంక్షేమానికి కృషి



- వంజరి సేవా సంఘ్ జాతీయ సీనియర్ ఉపాధ్యక్షులు సాల్వేర్ కృష్ణ

**నవతెలంగాణ- అంబర్‌పేట**

మన చరిత్ర సంస్కృతి వార్తలు విశేషాలను సాహిత్య రూపంలో తీసుకువచ్చి ఎప్పటికప్పుడు కులస్తులకు అందజేస్తున్న వంజరి టుడే ప్రశంసనీయమైన పాత్ర పోషి స్తుందని అఖిలభారత వంజరి సేవా సంఘ్ జాతీయ సీనియర్ ఉపాధ్యక్షులు సాల్వేర్ కృష్ణ అన్నారు. ఆదివారం అం బర్‌పేట డివిజన్ పరిధిలోని న్యూ ప్రేమ్ నగర్ లో వంజరి సంఘం ప్రధాన కార్యదర్శి డోరి గంగరాజు ఆధ్వర్యంలో వంజరి టుడే డైరీ ఆవిష్కరణ కార్యక్రమంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సాల్వేర్ కృష్ణ, లవంగు ఆంజనేయులు హాజరై ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ కుల చరిత్ర అయిన సాహితీ సాం స్కృతిక రూపంలో వచ్చిన తర్వాతనే సమాజంలో ఆ కులం పట్ల అవగాహన ఆలోచన పెరుగుతుందన్నారు. వంజరి కులం కోసం వంజరి టుడే చేస్తున్న కృషిని ఆయన అభినందించారు.అంబర్‌పేట వంజరి సంఘం అధ్యక్షులు లవంగ ఆంజనేయులు మాట్లాడుతూ, వంజరి టుడే పత్రిక స్థాపించి వంజరి కులస్తుల సమాచారం సేకరించి కులస్తులకు ఎప్పటికప్పుడు అందజేస్తున్న కాలేరు రూపా సురేష్ దంపతులను ఆయన అభినందించారు. అంబర్‌పేట వంజరి సంఘం ప్రధాన కార్యదర్శి దొరే గంగరాజు మాట్లాడుతూ అంబర్‌పేట వంజర సంఘం క్రియాశీలకంగా ఎన్నో కార్యక్రమాలు చేప డుతుందని ఇటీవల క్యాలెండర్ ప్రచురించి ప్రతి ఇంటికి పంపిణీ చేశామని డైరీలను కూడా ప్రతి ఇంటికి పంపిణీ చేసే ఆలోచన తోఈ కార్యక్రమం ఏర్పాటు చేశామని అన్నారు. ఈ కార్యక్ర మంలో ఉప్పల్ వంజరి సంఘం అధ్యక్షులు కాలేరు నర్సింగ్ రావు మహిళా సంఘం నాయకురాలు దాలే బాల మణి, అం బర్‌పేట సంఘం కోశాధికారి వారే బాలు సంఘం నాయకులు జొన్నకు భూమయ్య, ఆముదశంకర్ కాలేరు అనిల్ ఏమికే రాజు, ఎదుగని అశోక్, జొన్నాకు మోహన్ రాజు, బి. ప్రకాష్, ఆముద నర్సింహా, పేటేరు సంగమేశ్వర్, సారంగు అశోక్, జొన్నక్ మధు, కే. మహేష్,కాలేరు రూప సురేష్ దంపతులు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా నిర్వహిస్తున్న రసాయన దుకాణంపై చర్యలు

- దుకాణం సీజ్, క్రిమినల్ కేసు నమోదు



**నవతెలంగాణ-సుల్తాన్‌బజార్**

అక్రమంగా నిర్వహిస్తున్న ఓ రసాయన దుకాణం పై అబిడ్స్ పోలీసులు, మున్సిపల్ అధికారులతో కలిసి చర్యలు చేపట్టారు. పోలీసులు రసాయన దుకాణం సీజ్ చేసి క్రిమి నల్ కేసు నమోదు చేశారు. అబిడ్స్ ఇన్ స్పెక్టర్ నరసింహా రాజు తెలిపిన వివరాల ప్రకారం.. అబిడ్స్ సమీపంలోని తిలక్ రోడ్ ప్రైమియర్ ట్రేడింగ్ కో., సైంటిఫిక్ సిండికేట్ సేల్స్ కెమికల్స్ (స్కూల్ అండ్ కాలేజ్ లేబొరేటరీ ఆర్టికల్స్) దుకాణాలు కొనసాగిస్తున్నారు. ఎలాంటి నిబంధనలు పాటించకుండా ప్రమాదకర రసాయనాలు విక్రయాలు కొనసాగిస్తున్నారని అందిన విశ్వాసనియ సమాచారంతో శనివారం అర్ధరాత్రి దాడులు నిర్వహించారు. యజమా నులు ఎటువంటి ముందుజాగ్రత్త చర్యలు లేకుండా భారీ మొత్తంలో రసాయన ద్రవాలు, ఘనపదార్థాలను ఒకే చోట విక్రయిస్తున్నారు. పైగా వారికి చెల్లుబాటు అయ్యే వాణి జ్యం, పేలుడు పదార్థాలు, జీఎస్టీ, ఫైర్ సేఫ్టీ లైసెన్సులు లేవు అన్నారు. ఇవి ప్రమాదకరం, మానవ ప్రాణాలకు ముప్పుగా పరిణమిస్తున్నందున జీహెచ్ఎంసీ సర్కిల్ 14 ఏఎంహెచ్ఓ శ్రీకాంత్ రెడ్డితో కలిసి సంయుక్త తనిఖీలు నిర్వహించాము. నిబంధనలకు విరుద్ధంగా కొనసాగిస్తున్న ఈ రెండు దుకాణాలను సీజ్ చేసి, క్రిమినల్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నాం తెలిపారు.



# రాష్ట్రంలో భూదాన్ యజ్ఞ బోర్డును పునరుద్ధరించండి

- అఖిల భారత సర్వ సేవ సంఘ్ మేనేజింగ్ ట్రస్టీ, తెలంగాణ ప్రభారీ షేక్ హుస్సేన్
- అఖిల భారత సర్వ సేవ సంఘ్ దక్షిణ భారత ఇన్‌ఛార్జిగా మోటూరి కృష్ణ ప్రసాద్ నియామకం



**నవతెలంగాణ-సుల్తాన్ బజార్**

గత బిఆర్ఎస్ ప్రభుత్వ ఉదాసీనతతో నిర్వీర్యమైన భూదాన్‌యజ్ఞ బోర్డును తెలంగాణ రాష్ట్రంలో తిరిగి పునరుద్ధరించాలని అఖిల భారత సర్వ సేవ సంఘ్ మేనేజింగ్ ట్రస్టీ, తెలంగాణ ప్రభారీ షేక్ హుస్సేన్ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డికు విజ్ఞప్తి చేసారు. గాంధీ భవన్ సర్వోదయ మండలి కార్యాల యంలో ఆదివారం తెలంగాణ సర్వోదయ మండలి రాష్ట్ర సర్వసభ్య సమావేశం మండలి రాష్ట్ర అధ్యక్షులు ఆర్.శంకర్ నాయక్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి షేక్ హుస్సేన్ ముఖ్యఅతిథిగా హాజరుకాగా, తెలంగాణ సర్వోదయ మండలి రాష్ట్ర ఉపాధ్యక్షులు మోటూరి కృష్ణ ప్రసాద్ తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు. ఈ సంద ర్భంగా షేక్ హుస్సేన్ మాట్లాడుతూ భీంరావు అంబేద్కర్ అందించిన భారత రాజ్యాంగాన్ని, అగ్నివీర్ వంటి తాత్కాలిక ఉద్యోగాలు ప్రవేశపెట్టి పటిష్టమైన రక్షణ వ్యవస్థను కేంద్ర ప్రభుత్వం ధ్వంసం చేస్తుందని మండిపడ్డారు. బీజేపీ నేతల సంకుచితమైన రాజకీయలతో దేశంలో మత విద్వేషాలు సృష్టిస్తూ భారతదేశ లౌకిక ప్రతిష్టను దెబ్బతీస్తున్నారని ఆరోపించారు. భారతదేశం నేడు ఎదుర్కొంటున్న అనేక తీవ్రమైన అంతర్గత సవాళ్ల వైపు దృష్టి సారించాలని, దేశ వ్యతరేక విధానాలకు పాల్పడు తున్న బీజేపీను గాంధీయవాదులు శాంతియుత ఉద్యమాల ద్వారా ఎదుర్కో వాలన్నారు. భూదానోద్యమ సమయంలో ఆచార్య వినోభా పేద భూమిలేని రైతుల కోసం సేకరించిన భూములు గత ప్రభుత్వాల నిర్లక్ష్యం వల్ల కోట్లాది రూపాయల విలువైన భూములు అన్యాక్రాంతమయినట్లు, గతంలో దళితులకు ఇచ్చిన భూదాన భూములను సైతం గత ప్రభుత్వం లాగేసుకొని కార్పొరేట్ సంస్థలకు అప్పగించాయని మండిపడ్డారు. భూదాన భూములను ప్రభుత్వ స్థలాలుగా పేర్కొంటూ రెవెన్యూ అధికారులు బోర్డ్ ఏర్పాటు చేయడం దుర్మార్గమన్నారు. రాష్ట్రంలో వెలది ఎకరాల భూదాన భూముల కబ్జాల పరంపర కొనసాగుతూనే ఉందని, నూతన కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే స్పందించి భూకబ్జాదారులపై కఠిన చెర్యలు తీసుకొని వాటిని తిరిగి స్వాధీనం చేసుకోవాలన్నారు. వెంటనే తెలంగాణ రాష్ట్రంలో భూదాన్‌యజ్ఞ బోర్డును ఏర్పాటు చేసి, మిగిలి ఉన్న భూదాన భూములను భూమిలేని పేదలకు పంచాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసారు. ప్రముఖ సంఘసేవకులు మోటూరి కృష్ణ ప్రసాద్ ను అఖిల భారత సర్వ సేవ సంఘ్ దక్షిణ భారత ఇంచార్జి గా నియమించినట్లు షేక్ హుస్సేన్ ప్రకటించారు. అఖిల భారత సర్వ సేవ సంఘ్ దక్షిణ భారత ఇంచార్జి గా నియమితులైన మోటూరి కృష్ణ ప్రసాద్ మాట్లా డుతూ అధికారుల అలసత్వం మూలంగానే భూదాన్ భూములు అన్యాక్రాంతమవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేసారు. గత ప్రభుత్వాల నిర్లక్ష్య వైఖరి వల్ల కోట్లు విలువ చేసే భూదాన భూములు కొన్ని అన్యాక్రాంతం కాగా, ఇంకా చాల ఖాళీగా ఉన్నాయని, ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి తక్షణమే స్పందించి భూదాన బోర్డు ఏర్పాటు చేసి భూదాన భూములు ప్రజలకు ఉపయోగపడేలా చర్యలు చేపట్టాలని కోరారు. తనపై నమ్మకం ఉంచి అఖిల భారత సర్వ సేవ సంఘ్ దక్షిణ భారత ఇంచార్జి గా నియమించినందుకు అఖిల భారత సర్వ సేవ సంఘ్ కేంద్ర కమిటీకి కృతజ్ఞతలు తెలుపుతూ దక్షిణ భారత దేశంలో సర్వ సేవ సంఘ్ అభ్యున్నతి కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని మోటూరి కృష్ణ ప్రసాద్ పేర్కొన్నారు. ఆర్. శంకర్ నాయక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో భూదాన భూములు కాపాడి పేదలకు పంపిణి చేయడం కోసం తెలంగాణ సర్వోదయ మండలి కృషి చేస్తుందని తెలిపారు.

# గోశాలకు లయన్స్ క్లబ్ పశుదాన పంపిణీ



**నవతెలంగాణ అంబర్‌పేట**

జంతు సంరక్షణ పక్షోత్సవాల సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ సమర్పన్ ఆధ్వ ర్యంలో ఆదివారం భూలక్ష్మీ మాత గోశాలకు పశు దానను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తెలం గాణ గోశాల ఫెడరేషన్ గౌరవ అధ్యక్షుడు మహేష్ అగర్వాల్ మాట్లాడుతూ అత్యధికంగా గోవుల వద్ద జరుతున్న ప్రాంతాల్లో భూకంపాలు వస్తున్నాయని, అందువల్ల గోవద శాలలను వెంటనే మూసివేసే దిశగా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. సంగారెడ్డి జిల్లా న్యాల్కల్, ముంగి తదితర ప్రాంతాల్లో గోవద విచ్చల విడిగా జరుగుతోందని, దీంతో ఆ ప్రాంతాల్లో భూ కంపాలు అధికంగా వస్తున్నాయన్నాయన్నారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రతినిధులు అధ్యక్షులు మహేందర్ గుప్తా, కార్యదర్శి నిర్మల్ కుమార్ జైన్, ప్రవీణ్ ఖండేల్వాల్, నీతా ఖండేల్ వాల్, ప్రేమచంద్ మునోద్, గోశాల ప్రతినిధి రవి పాల్గొన్నారు.

# 'పెండింగ్ బిల్లులను విడుదల చేయాలి'

- తెలంగాణ రాష్ట్ర సర్పంచుల సంఘం



**నవతెలంగాణ-హిమాయత్ నగర్**

వడ్డీల మీద వడ్డీలు పెరిగి సర్పంచుల ఆత్మస్థైర్యం కోల్పోయి ఆత్మహత్యలు చేసుకునే ప్రమాదం ఉందని, కావున పెండింగ్‌లో ఉన్న సర్పంచులకు చెల్లించే బిల్లులను ఫిబ్రవరి 2వ తేదీలోగా వెంటనే విడుదల చేయాలని, లేకపోతే స్పెషల్ ఆఫీసర్లను నియమించిన అడ్డుకుని, గ్రామ పంచాయతీలకు తాళాలు వేసి ఆమరణ నిరాహార దీక్షలు చేపడతామని రాష్ట్ర సర్పంచుల సంఘం హెచ్చరించింది.ఈ మేరకు ఆదివారం బషీర్ బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సంఘం రాష్ట్ర అధ్యక్షులు సుర్వి యాదయ్య గౌడ్, ప్రధాన కార్యదర్శి కొలను శ్రీనివాస్ రెడ్డి, సహాయ కార్యదర్శి బిట్టు శ్రీనివాస్ మాట్లాడుతూ గత కొన్ని నెలలుగా పెండింగ్ లో ఉన్న క్రీడా ప్రాంగణం, రైతు వేదికలు, స్మశాన వాటిక, నూతన గ్రామపంచాయతీ భవనాలు నిర్మించిన వాటికి నిధులు వెంటనే విడుదల చేయాలని కోరారు. కొన్ని నెలలుగా గ్రామపంచాయతీలో పెండింగ్‌లో ఉన్న ఎస్ఎఫ్‌సీ నిధు లను మంజూరు చేయాలని, గత ప్రభు త్వం మంజూరు చేసిన సీసీ రోడ్లు, గ్రామాలలో బీటీ రోడ్ లింకు రోడ్లు మంజూరైనట్లు తెలిపారు.ఆ పనులు పూర్తయ్యేలా చూడా లన్నారు. న్యాయమైన తమ డిమాండ్లపై సీఎం ఎ.రేవంత్ రెడ్డి వెంటనే స్పందించి సమస్యలను పరిష్క రించాలని వారు కోరారు.

# టీఎన్జీవోస్ హౌసింగ్ సొసైటీ కార్యదర్శిగా ముజీబ్ ఎన్నిక



**నవతెలంగాణ- సిటీబ్యూరో**

టీఎన్జీయూస్ యూనియన్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ సయ్యద్ మాజీదుల్లా హుస్సేనీ (ముజీబ్)ని తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ హౌసింగ్ బోర్డ్ సొసైటీ, గచ్చిబౌలి కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికైనట్లుగా సొసైటీ అధ్యక్షులు కనకమామిడి స్వామి గౌడ్ ఆదివారం జరిగిన బోర్డ్ సమావేశంలో తెలిపారు. డా.ముజీబ్ మాట్లా డుతూ తనపై ఉంచిన నమ్మకానికి రాబోయే రోజుల్లో సొసైటీని మరింత అభివృద్ధి చేయ డంలో కీలక పాత్ర వహిస్తానని, సొసైటీ అధ్యక్షులు, కేంద్ర సంఘ ప్రధాన కార్యదర్శి మారం జగదీశ్వర్ , హౌసింగ్ బోర్డు డైరెక్టర్లకు శిరస్సు వంచి ధన్యవాదాలు తెలిపారు.

# కులగణన చేయాలని నిర్ణయం హర్షణీయం



- బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఎంపీ ఆర్ కృష్ణయ్య

**నవతెలంగాణ-ముషీరాబాద్**

కులగణన చేయాలని, బీసీ గురుకులాలకు సొంత భవనాలు నిర్మించాలని, స్కాలర్షిప్లు పెం చాలని, ప్రతి పార్లమెంట్ నియోజకవర్గానికి బీసీ స్టడీ సర్కిల్ మం జూరు చేయాలని, స్కాలర్‌సిప్‌లు, ఫీజులు బకాయిలు చెల్లిం చాలని బకాయిలు లేకుండా గ్రీన్ ఛానల్‌లో పెట్టాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీసుకున్న నిర్ణయం పట్ల రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య, వివిధ బీసీసంఘాలు హర్షం వ్యక్తం చేశాయి. ఆదివారం బీసీ భవన్‌లో తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం కన్వీనర్ లాల్ కృష్ణ అధ్యక్షతన, రాష్ట్ర బీసీ సంఘం అధ్యక్షుడు రాజేందర్, తెలంగాణ ఐక్య వేదిక అధ్యక్షులు జి. అనంతయ్య 22 బీసీ సంఘాల ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ఆర్.కృష్ణయ్య హాజరై మాట్లాడుతూ జనగణనలో కులగణన చేయడానికి కేంద్రంపై ఒత్తిడి పెంచడానికి అన్ని రాజకీయ ప్రతిపక్ష పార్టీలు వచ్చే పార్లమెంటు సమావేశంలో ఐకమత్యంతో ఒక్కటే కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచాలన్నారు. ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ రైల్వే, ఎల్.ఐ.సి, బి.హెచ్.ఈ.ఎల్, బి.డి. ఎల్, బ్యాంకింగ్, రక్షణ సంస్థలు తదితర ప్రభుత్వ రంగ సంస్థలను ప్రయివేటుపరం చేయరాదని అన్ని ప్రతిపక్ష రాజకీయ పార్టీలు పార్లమెంటులో ఏకమై కేంద్ర ప్రభుత్వంపై వత్తిడి పెంచాలని కోరారు. పైరెండు ప్రధాన డిమాండ్ల సాధనకై పార్లమెంటులో ఉన్న 34 రాజకీయ పార్టీలు కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచడానికి జులై నెలలో జరిగే పార్లమెంటులో విస్తృతంగా చర్చించాలని, ప్రభుత్వం దిగి రాకపోతే పార్లమెంటు సమావేశాలు బహి ష్కరించాలని విజ్ఞప్తి చేశారు. లాల్‌కృష్ణ ప్రసాద్, భరత్ కుమార్, రాజేందర్, జి. గుజ్జ కృష్ణ యాదవ్, జి. అంజి, అనంతయ్య, శివ కుమార్, రాందేవ్ మోడి, రామాంజ నేయులు, శివ గోపి, పర్వతాలు, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

# 'ఎస్సీ, ఎస్టీ న్యాయవాదులకు అవకాశాలు కల్పించాలి

- సుప్రీంకోర్టు న్యాయవాది వడ్లమూరి కృష్ణ స్వరూప్



**నవతెలంగాణ-హిమాయత్ నగర్**

తెలంగాణ రాష్ట్ర హైకోర్టు నియామకాల్లో త్వరలో గవర్నమెంట్ ప్లీడర్, అసిస్టెంట్ గవర్న మెంట్ ప్లీడర్, ప్ర భుత్వ శాఖల స్టాండింగ్ కౌన్సిల్, స్పెషల్ పబ్లిక్ ప్రస్యూ టర్‌ల పదవుల భర్తీ చేపట్టబోయే నియామకాల్లో ఎస్సీ, ఎస్టీ న్యాయవాదులకు అవకాశాలు కల్పించాలని ఆల్ ఇండియా ఎస్సీ, ఎస్టీ అడ్వకేట్స్ ఫోరం చైర్మెన్, సుప్రీంకోర్టు న్యాయవాది వడ్లమూరి కృష్ణ స్వరూప్ ఆదివారం విడుదల చేసిన ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర సీఎం ఎ.రేవంత్ రెడ్డిని, హైకోర్టు అడ్వకేట్ జన రల్‌ను డిమాండ్ చేశారు. ఈసం దర్భంగా వారు మాట్లాడుతూ రూల్ ఆఫ్ రిజర్వేషన్‌ను అమలు చేయాలని, సోషల్ జస్టిస్ పాటించాలని, ఈ నియామకాల్లో అవి నీతికి సిఫార్సులకు తావు లేకుండా పారదర్శకత పాటించాలని కోరారు. గత సీఎం కేసీఆర్ పాలనలో పదవుల భర్తీలో ఎస్సీ, ఎస్టీ న్యాయవాదులకు అన్యాయం జరిగిందని గుర్తు చేశారు. నేడు కాంగ్రెస్, సీఎం ఎ.రేవంత్‌రెడ్డి పాలనలో అలాంటి అన్యాయం జరిగితే సహించబోమని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఫోరంతెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం.రవీందర్, ప్రధాన కార్యదర్శి పసుల రాజలింగం తదితరులు పాల్గొన్నారు.

# మల్లు రవికి ప్రత్యేక అభినందనలు

- గౌడ కల్లుగీత సంఘాల సమన్వయ కమిటీ చైర్మెన్ బాలగౌని బాల్ రాజ్ గౌడ్



**నవతెలంగాణ-ముషీరాబాద్**

ఢిల్లీ ప్రత్యేక ప్రతినిధిగా మాజీ ఎంపీ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మల్లు రవి నీ ఢిల్లీలో ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా వారిని కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. రాష్ట్ర కాంగ్రెస్ ప్రచార కమిటీ చైర్మన్ మాజీ ఎంపీ మధుయాష్కీ గౌడ్, గౌడ కల్లుగీత సంఘాల సమన్వయ కమిటీ చైర్మెన్ బాలగౌని బాల్ రాజ్‌గౌడ్, రాష్ట్ర కన్వీనర్ అయిలి వెం కన్న గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# పెరిక సమాజిక వర్గంలో రాజకీయ చైతన్యం రావాలి

- పెరిక సురేష్



**నవతెలంగాణ-అంబర్‌పేట**

పెరిక సామాజిక వర్గంలో రాజకీయ చైతన్యం రావాలని బీజేపీ ఓబీసీ మోర్చా నేషనల్ మెం బర్ పెరిక సురేష్ పిలుపునిచ్చారు.పెరిక సంఘం ఆత్మీయ సమ్మేళ నానికి ముఖ్య అతిథిగాహాజరై ప్రసంగించారు. ఈ సంద ర్భంగా పెరిక సురేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగిన పెరిక సమాజం విద్యా ఉద్యోగ, సామా జిక రంగాలతో పాటు రాజకీయ రంగంలో రాణించాల్సిన అవస రం ఉందని నొక్కి చెప్పారు. ఉమ్మడి నల్గొండ, ఆది లాబా ద్, వరంగల్ జిల్లాల్లో అత్యధిక జనాభా కలిగిన పెరి కలకు రాజకీయంగా నేడు సముచిత స్థానం దక్కాల్సిన అవసరం ఉందన్నారు. ఒక్క నల్గొండ పార్లమెంట్ నియో జకవర్గం లోనే లక్షాఇరవై వేలమంది పెరిక సామాజిక వర్గం ఉందని గుర్తు చేశారు. అత్యధిక జనాభా కలిగిన బీసీలకు అన్ని పార్టీలు మెజార్టీ పార్లమెంట్ స్థానాలు కేటా యించాలన్నారు. పార్టీల్లో టికెట్లు అడగడం కాదు అందిపుచ్చుకోవాలన్నారు. నేటి తరం రాజ కీయ నేతలకు పెరికం నేతలు అధ్యక్షుడు మద్ది లింగయ్య శ్రీరాంభద్రయ్య, జుట్టుకొండ సత్యనారా యణ లాంటి పెద్దలు సహకరించాలని కోరారు. ఈ పెరిక సంఘం ఆత్మీయ సమ్మేళనంలో పెరిక సంఘం నేతల దాసరి మల్లేష్ , లక్ష్మీ శేఖర్, వలిశెట్టి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## సిటీ కాలేజీ పూర్వ విద్యార్థుల సమ్మేళనం



నవతెలంగాణ-సిటీబ్యూరో
సిటీ కాలేజ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం నిర్వహించారు. 2010-13 బ్యాచ్‌కి చెందిన డిగ్రీ విద్యార్థులు ఈ సందర్భంగా తమ కళాశాలలో గడిపిన క్షణాలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు మహేష్ కుమార్, జి.శేఖర్, జి.శ్రీనివాస్, టి.మల్లేష్, జి.వెంకట్, ఎస్.వెంకటేష్, డి.రఘు, పి.రమేష్, కె.శ్రీను, ఆర్.రాకేష్, ఎం.నర్సింగ్, విష్ణు, డి.రవి పాల్గొన్నారు.

## 'క్రీడలతో మానసికోల్లాసం'



నవతెలంగాణ-మంచాల
క్రీడలు శారీరక, మానసిక ఉల్లాసానికి దోహదం చేస్తాయని ఆరుట్ల సర్పంచ్ కొంగర విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. ఆదివారం మండల పరిధిలోని ఆరుట్ల అనుబంధ గ్రామం బుగ్గ తండాలో జరిగిన క్రికెట్ క్రీడోత్సవాల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఆయన మాట్లాడుతూ.. మట్టిలో ఉన్న మాణిక్యాలను వెలికి తీసేందుకు గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ కావలి శ్రీనివాస్, గ్రామస్తులు గుడ్డి మల్లచంద్రయ్య, మార సురేష్, పున్న ము రాము, ఎండీ.జానీ పాషా, చిందం ఐలయ్య, క్రీడల నిర్వాహకులు కే.వెంకటేష్, ఎస్.వినోద్, ప్రవీణ్, మోహన్, శ్రీకాంత్, ఎస్.గణేష్ ఉదయ తదితరులు ఉన్నారు.

## క్రమ శిక్షణకు, నాణ్యమైన విద్యకు నిలయం సాగర్ గ్రామర్ స్కూల్

- ఉప్పల్ కార్పొరేటర్ మందుముల రజిత రెడ్డి



నవతెలంగాణ-ఉప్పల్
ఉప్పల్‌లో క్రమశిక్షణకు, నాణ్యమైన విద్యకు నిలయంగా సాగర్ గ్రామర్ స్కూల్ విద్యార్థుల, తల్లితండ్రుల మన్ననలను పొందుతుందని ఉప్పల్ కార్పొరేటర్ మందుముల రజిత రెడ్డి అన్నారు. శనివారం రాత్రి ఉప్పల్ భరత్ నగర్‌లోని సాగర్ గ్రామర్ స్కూల్ వార్షికోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కార్పొరేటర్ మందుముల రజిత పరమేశ్వర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వివిధ రంగాలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు రజిత పరమేశ్వర్ రెడ్డి బహుమతులను అందజేశారు. విద్యార్థులు విద్యతోపాటు సమాజ సేవ, క్రీడలు, ఇతర అన్ని రంగాలలో రాణించాలన్నారు. విద్యార్థి దశలోనే నాయకత్వం లక్షణాలను అలవర్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సాగర్ గ్రామర్ స్కూల్ కరెస్పాండెంట్ సాగర్ , ప్రిన్సిపాల్ స్వప్న పాల్గొన్నారు.

## కాలిన మృతదేహం లభ్యం..



నవతెలంగాణ-జవహర్‌నగర్
జనసంచారం లేని, నిర్మానుష్య ప్రాంతంలో గుర్తుతెలియని వ్యక్తిని కాల్చి చంపిన సంఘటన జవహర్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం జవహర్ నగర్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో వికలాంగుల కాలనీ సమీపంలో నిర్మానుష్య ప్రదేశంలో 80 శాతం కాలిన గాయాలతో మృతదేహం గుర్తించలేని స్థితిలో ఉన్న మృతదేహం లభ్యం అయినట్లు కుషాయి గూడ ఏసీపీ రవీందర్ తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం నిన్న రాత్రి సమయంలో ఘటన జరిగిందని, స్థానికులు100కు డయల్ చేయడంతో ఘటన స్థలికి చేరుకున్నట్లు తెలిపారు.ఆవ్యక్తి వయస్సు సుమారుగా 30 నుండి 35 సంవత్సరాలుగా ఉండవచ్చని పోలీసులు భావిస్తున్నారు. ఆ వ్యక్తిని బయట చంపేసి ఇక్కడికి తీసుకువచ్చి కాల్చిన ఆనవాళ్లు ఉన్నాయన్నారు. హత్య చేసి నీలి రంగు కవర్ లో మృతదేహాన్ని తీసుకువచ్చి, కాల్చినట్లుగా ప్రాథమికంగా గుర్తించారు. క్లూస్ టీమ్స్, డాగ్ స్క్వాడ్ సహాయంతో దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఇటీవల నమోదైన మిస్సింగ్ కేసులకు సంబంధించి పోలీసులు అన్ని కోణాలలో దర్యాప్తు ముమ్మరం చేశారు.10 ప్రత్యేక బృందాలు, సీసీ కెమెరాల ఆధారంగా దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## గంజాయి విక్రయదారుడు అరెస్ట్




నవతెలంగాణ-ఉప్పల్
ఉప్పల్ ఎక్సైజ్ పోలీస్‌స్టేషన్ పరిధిలో రంగారెడ్డి జిల్లా ఎన్‌ఫోర్స్‌మెంట్ ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్ ఏ.చంద్రయ్య తెలిపిన వివరాల ప్రకారం రామంతాపూర్ గాంధీనగర్ లో కిరాణా షాప్ నడుపుతున్న ఫిరోజ్ సేన (39) అనే వ్యక్తి ఒడిశా నుంచి గంజాయి చాక్లెట్లు కొనుగోలు చేసి ఉప్పల్ పారిశ్రామిక వాడ పరిసర ప్రాంతాల్లో విక్రయిస్తున్నాడు. పక్కా సమాచారం అందడంతో ఎక్సైజ్ అధికారులు షాప్‌తో పాటు ఇంట్లో తనిఖీలు చేయగా 35 కిలోల గంజాయి చాక్లెట్లు దొరికాయి. నిందితులు ఫిరోజ్ సేనను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు పోలీసులు తెలిపారు.

## సీఎంని కలిసిన ఐటిఐ ఒప్పంద ఉద్యోగుల రాష్ట్ర కమిటీ ప్రతినిధులు



నవతెలంగాణ-శామీర్‌పేట:
రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఆయన నివాసంలో ప్రభుత్వ ఐటిఐ ఒప్పంద ఉద్యోగులు తెలంగాణ రాష్ట్ర కమిటీ ప్రతినిధుల బృందం ఆదివారం కలిసి శాలువాతో సన్మానించారు. గత ప్రభుత్వ విధానం వల్ల తాము తీవ్రంగా నష్టపోయామని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రాథోడ్ సురేందర్ నాయక్ ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువచ్చారు. కాంట్రాక్టు ఉద్యోగులుగా ఉన్న తమను గత రాష్ట్ర పాలకులు క్రమబద్ధీకరించ కపోవడంతో తమ బ్రతుకులు రోడ్డున పడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఐటిఐ ఒప్పంద ఉద్యోగుల సమస్యలపై సీఎం రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించారని భవిష్యత్తులో ఐటిఐ ఒప్పంద ఉద్యోగులకు రాష్ట్ర ప్రభు త్వం అన్ని విధాల న్యాయం చేస్తుందని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఎన్నో ఏళ్లుగా ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ సంస్థల్లో చాలీచాలని వేతనాలకు సేవలు అందిస్తు న్నామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఐటిఐ ఒప్పంద ఉద్యోగులకు న్యాయం చేయాలని సీఎం రేవంత్ రెడ్డికు రాష్ట్ర అధ్యక్షుడు రాథోడ్ సురేందర్ నాయక్, ప్రతినిధులు వినతి పత్రం సమర్పించారు.


## హెచ్‌బికాలనీ మీర్‌పేట్ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా అంజయ్య

నవతెలంగాణ-కాప్రా
ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జీ మందముల పరమేశ్వర్‌రెడ్డి ఆదేశాలను సారం హెచ్‌బీకాలనీ సీనియర్ కాంగ్రెస్ నాయకులు జలగం వెంకటేష్ సమక్షంలో నియామకం జరిగింది. కమిటీల రూపంలో కాంగ్రెస్‌పార్టీకి వెన్నుదన్నుగా నిలువనుంది. హెచ్‌బికాలనీ డివిజన్ ప్రెసిడెంట్‌గా పోలేపాక అంజయ్య నియమించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్ ముదిరాజ్, యాకుబ్, మల్లేష్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# కౌన్ బనేగా మేయర్?

- రసవత్తరంగా పీర్జాదిగూడ కార్పొరేషన్ రాజకీయాలు
- నేడు కలెక్టరుకు అవిశ్వాసం నోటీసు?
- సంతకాలు చేసిన 19 మంది కార్పొరేటర్లు




నవతెలంగాణ-బోడుప్పల్:
మేడ్చల్ జిల్లా పీర్జాదిగూడ కార్పొరేషన్ రాజకీయాలు రసవత్తరంగా మారాయి. గత రెండు వారాల నుండి మేయర్ వర్గం, వ్యతిరేక వర్గాలుగా చీలిపోయిన కార్పొరేటర్లు మేయర్ జక్క వెంకట్ రెడ్డిపై అవిశ్వాస తీర్మానం పెట్టేం దుకు నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. అదే సమయంలో జిల్లా కలెక్టర్‌కు అవిశ్వాస నోటీసు ఇచ్చేందుకు గాను 19 మంది కార్పొరేటర్లు నోటీసుపై సంత కాలు చేశారనే వార్తలు చక్కర్లు కొడుతున్నాయి.

### మేయర్ రేసులో ..

ఒకవేళ ప్రస్తుత మేయర్ జక్క వెంకట్ రెడ్డిపై కార్పొరేటర్లు పెట్టిన అవిశ్వాస తీర్మానం నెగ్గితే నూతన మేయర్‌గా 12వ డివిజన్ కార్పొరేటర్ అమర్ సింగ్ అయ్యే అవకాశాలు ఉన్నాయని తెలుస్తుంది. అమర్ సింగ్ ఇప్పటికే తనకు మద్దతు తెలిపే కార్పొరేటర్లకు ఇచ్చిన కమిట్మెంట్ ను పూర్తి చేశారని తెలుస్తుంది.

### క్యాంప్‌లో మేయర్ వ్యతిరేక వర్గం కార్పొరేటర్లు

మేయర్ జక్క వెంకట్ రెడ్డి పై అవిశ్వాస తీర్మానం పెట్టేందుకు గాను నోటీసుపై సంతకాలు చేసిన కార్పొరేటర్లలో ఇప్పటికే 13 మంది క్యాంపులో ఉన్నట్లు సమాచారం.. ఇంకో నలుగురు కార్పొరేటర్లు రాత్రికి వారితో కలిసే అవకాశం ఉందని తెలుస్తుంది. మరో ఇద్దరు కార్పొరేటర్లు మాత్రం సంతకాలు పెట్టేశాం.. కానీ క్యాంప్‌కు రాలేమని స్పష్టత ఇచ్చినట్లు తెలుస్తోంది.

### మల్లారెడ్డి మౌన రాగం ఎందుకో?

సోషల్ మీడియాలో నిత్యం ట్రెండింగ్ లో ఉండే స్థానిక ఎమ్మెల్యే, మాజీ మంత్రి చామకూర మల్లారెడ్డి తన నియోజకవర్గంలోని సొంత పార్టీ మేయర్ విషయంలో జరుగుతున్న పరిణామాలపై మౌన రాగం వహిస్తుండడం పలు అనుమానాలకు తావిస్తుందని అంటున్నారు. రాజకీయ విశ్లేషకులు.. గతేడాది క్రితం వరకు ప్రస్తుత పీర్జాదిగూడ మేయర్ జక్క వెంకట్ రెడ్డికి, మాజీ మంత్రి మల్లారెడ్డికి పచ్చగడ్డి వేస్తే బగ్గుమనే పరిస్థితి ఉండేది. దీనికి కారణం మేయర్ వెంకట్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డికి అనుచరుడిగా ఉండడమే. ఈ క్రమంలోనే సుధీర్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్‌లో చేరిపోవడం ఎన్నికల ప్రచారంలో మేయర్ వెంకట్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డిల మధ్య కొంత వాగ్వాదం జరగడంతో ఇద్దరి మధ్య కొంత గ్యాప్ వచ్చింది. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన మేడ్చల్ లో మాత్రం మల్లారెడ్డి బీఆర్ఎస్ పార్టీ నుండి విజయం సాధించాడు. కానీ అతని కున్న వ్యాపారాలు, ఇతరత్రా అంశాలలో మల్లారెడ్డి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంపై అచితూచి మాట్లాడడం గతంలో మల్లారెడ్డి చేసిన అక్రమాలు బయటకు రాకుండా ఉండేందుకే నోరు మెదపడం లేదనే విమర్శలు వస్తున్నాయి.

### కౌన్ బనేగా మేయర్ !

పీర్జాదిగూడ కార్పొరేషన్ లో ఉన్న 26 మంది కార్పొరేటర్లు అందరూ బీఆర్ఎస్‌కి చెందిన వారే కావడంతో ఏలాంటి సమస్య ఉండదని భావించారు. కానీ మేయర్ వెంకట్ రెడ్డి తీరుపై గత కొన్ని రోజులుగా కార్పొరేటర్లు అసమ్మతి వెల్లడిస్తూ అనేకసార్లు మీడియాకు ఎక్కారు. అయితే రాష్ట్రంలో బీఆర్ఎస్ అధికారం కోల్పోవడంతో ముందు జాగ్రత్తగా కార్పొరేషన్ కు చెందిన కార్పొరేటర్లందరిని కుటుంబాలతో సహా మేయర్, మాజీ మంత్రి మల్లారెడ్డిల ఆధ్వర్యంలో జనవరి రెండవ వారంలో గోవా టూర్ తీసుకొని వెళ్ళారు. ఏమైందో ఎమో కానీ పరిస్థితి మళ్ళీ మొదటికి వచ్చింది.

## సీసీ కెమెరాలతో ప్రజల మరింత రక్షణ

- ప్రతి కాలనీలో తప్పనిసరిగా ఏర్పాటు చేసుకోవాలి
- టీపీసీసీ ఉపాధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్



నవతెలంగాణ-బోడుప్పల్:
కాలనీల్లో ఏర్పాటు చేసే సీసీ టీవీ కెమెరాల ద్వారా ప్రజలకు మరింత రక్షణ ఉంటుందని అందుకే ప్రతి ఒక్కరూ తమ తమ కాలనీల్లో సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని టీపీసీసీ ఉపాధ్యక్షుడు, మేడ్చల్ అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జీ తోటకూర వజ్రేష్ యాదవ్ అన్నారు. ఆదివారం సూరజ్‌నగర్ కాలనీలో ఏర్పాటు చేసిన సీసీటీవీ కెమెరాలను స్థానిక కార్పొ రేటర్ కొత్త దుర్గమ్మ, మేడిపల్లి సీఐ గోవింద్ రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ ప్రజలకు అవసరమైన పటిష్ఠమైన భద్రత కల్పించేందుకు పోలీసుల గస్తీతో పాటు మనందరి కర్తవ్యంగా సీసీ టీవీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవడం ద్వారా నిరంతర గస్తీ ఉంటుందని తద్వారా నేరాల నియంత్రణ జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మేడిపల్లి ఎస్ఐ తిరుపతి రెడ్డి, మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ బి బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్, కార్పొరేటర్ బింగి జంగయ్య యాదవ్, గుర్రాల వెంకటేష్ యాదవ్, లోకేష్, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## అన్ని దానాల కన్న రక్తదానం గొప్పది

- ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

నవతెలంగాణ- కాప్రా
అన్ని దానాల కన్న రక్తదానం గొప్పదని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. ప్రతి ఒక్కరూ రక్తదానం చేయాలన్నారు. కాప్రా డివిజన్‌లో క్షత్రియ సమాజ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరాన్ని సందర్శించి ప్రతి ఒక్కరూ ప్రతి 6 నెలలకు ఒక్కసారి రక్తదానం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, క్షత్రియ సమాజ్ నాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత దంత వైద్య క్యాంపు



నవతెలంగాణ- కాప్రా
హెచ్‌బి కాలనీ విజ్ఞాన్ గ్రామర్ హైస్కూల్ నందు పాఠశాల ప్రిన్సిపాల్ చింతల నిర్మల రెడ్డి ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం నిర్వహించే సామజిక సేవా కార్యక్రమాలలో భాగంగానే తేజ శ్రీ డెంటల్ హాస్పిటల్ బోడుప్పల్ వారి సౌజన్యంతో డాక్టర్ రేవతి ఉచిత దంత వైద్య క్యాంప్ నిర్వహించారు. ఈ క్యాంప్ లో పాఠశాల విద్యార్థులకు, స్థానిక ప్రజలకు పరీక్షలు నిర్వహించి 300 మందికి ఉచిత మందులు అందజేశారు.

## ఎల్లారెడ్డి గూడలో స్వచ్ఛభారత్



నవతెలంగాణ- కాప్రా
ఎల్లారెడ్డిగూడలో స్వచ్ఛభారత్ జీహెచ్ఎంసీ ఎస్ఎఫ్ఎ కోటేశ్వరి, జవాన్ కృష్ణ టీం ఆధ్వర్యంలో రోడ్డుపై అడ్డంగా ఉన్న రాళ్ళ, చెట్లు, చెత్తా చెదారంను తొలగించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కేసీసీసీ తుమ్మల మధుకర్ రెడ్డి, పత్తికుమార్, భాస్కర్ గౌడ్, మల్లారెడ్డి, ప్రభాకర్ రెడ్డి, మనోజ్‌లు తదితరులు పాల్గొన్నారు.

## క్యాలెండర్ ఆవిష్కరణ



నవతెలంగాణ- కాప్రా
ఎన్ఎఫ్‌సీ యాదవ్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన సంవత్సర క్యాలెండర్ ను చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం నాయకులు చక్రధర్ యాదవ్, ఎంబి కృష్ణ యాదవ్, ఎన్ఎఫ్‌సీ నాయకులు బాలమల్లేష్, రవీంద్ర యాదవ్, దామోదర యాదవ్, చంద్ర శేఖర్ యాదవ్, శ్రీశైలం, రాకేష్ ,ప్రసాద్, బాపు రాజు యాదవ్, రాజు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచంలో మూలాలు లేని సమాజం ఏది లేదు

జస్టిస్ బి.సుదర్శన్ రెడ్డి

నవతెలంగాణ-బంజారా హిల్స్
ప్రపంచంలో మూలాలు లేని సమాజం అంటూ ఏది లేదని సుప్రీంకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ సుదర్శన్ రెడ్డి తెలిపారు. రచయిత కల్లూరి భాస్కరం రచించిన 'ఇవీ మన మూలాలు' పుస్తకాన్ని సుప్రీం కోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ బీ. సుదర్శన్ రెడ్డి ఆదివారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో ఆవిష్కరించారు. తొలి ప్రతిని పత్రికా సంపాదకులు కె.రామచంద్రమూర్తికి అందచేశారు. సాహితీవేత్త, రిటైర్డ్ (ఐఎఎస్)అధికారి వాడ్రేవు చినవీరభద్రుడు పుస్తక సమీక్ష చేయగా, విద్యావేత్త,రచయిత బీపీ పడాల, పుస్తక పరిచయం చేశారు. జస్టిస్ సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ.. ఈ పుస్తకం ద్వారా రచయిత చేసిన సత్యాన్వేషణ అరుదైనదని ఇది చదివితే అన్ని గ్రంథాలు చదివిన అనుభూతిని కలిగిస్తుందన్నారు. ఈ పుస్తకంపై అధ్యయనం జరగాలని, పురావస్తు శాఖ, శాస్త్రవేత్తలతో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించి చర్చ గోష్ఠి నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కవయిత్రి, రచయిత్రి కుప్పిలి పద్మ, రచయిత, రాజకీయ విశ్లేషకులు శ్రీశైల్ రెడ్డి పంజుగుల, పలువురు సాహితీవేత్తలు, రచయితలు పాల్గొన్నారు.

## మూడు పువ్వులు ఆరు కాయలుగా కొనసాగుతున్న
# ఇటుక బట్టీల వ్యాపారం

- గ్రామపంచాయతీ, మున్సిపల్ ఆదాయానికి భారీగా గండి కొడుతున్న పట్టించుకోని అధికారులు





నవతెలంగాణ-మేడ్చల్
మేడ్చల్ మండలంలోని గౌడవెల్లి, సుతారి గూడ, కండ్లకోయ, గుండ్లపోచంపల్లి, రైలాపూర్, బండమాదారం, నూతన్‌కల్ తదితర గ్రామాల్లో ఇటుక బట్టీలు పుట్టగొడుగుల్లా వెలిశాయి. ఏటా రూ.కోట్లలో వ్యాపారం జరుగుతున్నా.. వీటి నిర్వాహకులు మున్సిపాలిటీ, గ్రామ పంచాయతీలకు ఎటువంటి పన్నులు చెల్లించడం లేదు. వ్యాపారంలో 2 శాతం పన్ను చెల్లించాలని నిబంధనలు ఉన్నా. సదరు వ్యాపారులు పట్టించుకోవడం లేదు. అధికారులు కూడా పట్టనట్లుగా వ్యవహరిస్తుండడం గమనార్హం. ఏడాదిలో ప్రతీ బట్టీలోనూ దాదాపు లక్ష నుంచి పది లక్షల వరకు ఇటుకలు కాల్చి ఒక్కొక్కటి రూ.10నుండి రూ.20ల చొప్పున మార్కెట్‌లో విక్రయిస్తూ కోట్లలో డబ్బులు సంపాదిస్తున్నారు.

ఇటుక బట్టీల వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా కొనసాగుతున్నప్పటికీ విక్రయ సమయంలో ఎలాంటి రశీదులు ఇవ్వడం లేదు. దీంతో వాణిజ్య పన్నుల శాఖకు చెల్లించాల్సిన రెండు శాతం పన్నులు చెల్లించడం లేదు. పంచాయతీరాజ్ యాక్టు ప్రకారం గ్రామంలో జరిగే విక్రయాల్లో 2శాతం పంచాయతీ ఖాతాల్లో ఖచ్చితంగా జమ చేయాల్సి ఉంటుంది. కానీ వ్యాపారికి నేరుగా కొనుగోలుదారులు డబ్బులు చెల్లించడంతో పంచాయతీ ఆదాయానికి గండీ పడుతుంది. ప్రతీ ఇటుక బట్టీతో వ్యాపారులు లాభాలు అర్జిస్తుంటే పంచాయతీలకు మాత్రం గ్రామ పంచాయతీలో ఆదాయానికి గండి పడు తుంది. బట్టీల నిర్వాహణకు పంచాయతీల అనుమతి తీసుకోవాలనే నిబంధనలు ఉన్న వాటినీ పట్టించుకోవడం లేదు.

### బట్టీలలో మగ్గుతున్న బాల్య జీవితం

ఇటుకబట్టీల్లో చిన్నారుల బాల్యం బుగ్గిపాలవుతోంది. పలక, బలపం చేతబట్టి అక్షరాలు దిద్దాల్సిన బాల్యం నల్లమట్టిని ఇటుకలుగా మార్చే పనిలో మగ్గిపోతోంది. పాఠశాలకు వెళ్లాల్సిన బాల, బాలికలు బట్టీల్లో బాలకార్మికులుగా అవతరిస్తున్నారు. అక్షరాలు దిద్దాల్సిన చిట్టిచేతులు తట్టా, పారపట్టి ఇటుకలు తయారు చేయాల్సిన దుస్థితి దాపురించింది. మట్టి పనుల్లో పండంటి బాల్యం నిత్యం చితికిపోతోంది. బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించేందుకు ప్రభు త్వం అనేక చట్టాలు చేసినప్పటికీ అవి సక్రమంగా అమలు కాకపోవడంతో 'ఎక్కడ వేసిన గొంగళి అక్కడే' అన్న చందంగా మారింది. ఎంతోమంది చిన్నారులు తమ భవిష్యత్‌కు బంగారు బాటలు వేసుకోవాల్సిన తరుణంలో వారి బాల్యాన్ని బుగ్గి పాలు చేసుకుంటూ బట్టీల్లో బాల కార్మికులు గానే మిగిలి పోతున్నారు. అయినప్పటికీ సంబంధిత అధికారుల్లో ఏమాత్రం కదలికలు లేకపోవడం గమనార్హం.

### అమలుకాని విద్యాహక్కు చట్టం

ఉచిత నిర్బంధ విద్యను అందించడం విద్యాహక్కు చట్టం ప్రధాన ఉద్దేశం..

ఒరిస్సా, మహారాష్ట్ర, చత్తీస్గఢ్, రాజస్థాన్ తదితర రాష్ట్రాల నుంచి ఇటుకలు చేసేందుకు దాదాపు 14 నుంచి 17 ఏండ్ల వయస్సు ఉన్న వారే ఎక్కువగా వస్తున్నారు. వీరిని సీజన్‌ల వారీగా ఏజెంట్ సహకారంతో ఇటుక బట్టీల యజమానులు పనుల్లో పెట్టుకుంటున్నారు. మండలంలోని ఇటుక బట్టీల వద్ద పనులకు 10, 12 సంవత్సరాల చిన్నారులను సైతం పనుల్లో పెట్టుకుంటున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇంత జరుగుతున్నా విద్యాహక్కు చట్టం అమలు కావడంలేదు. ఏండ్లు గడుస్తున్నాయి.. కోట్ల రూపాయల నిధులు కరుగుతున్నాయి. విద్యాభివృద్ధికి అంత చేస్తున్నాం.. ఇంత చేస్తున్నాం.. అని గొప్పలు చెప్పుకునే రాజకీయ పెద్దలు బడిబయట పిల్లలను బడిగడప తొక్కించలేకపోతున్నారు. బడిబయట పిల్లలు లేరని తప్పుడు లెక్కలు చూపడం.. ఎంఈఓలు లేక పూర్తిస్థాయి పర్యవేక్షణ కరువైందని సాకు చెబుతుండటం పరిపాటిగా మారింది. ఐదేండ్లు నిండి 14 ఏండ్లలోపు ఉన్న బాలబాలికలకు ఉచిత నిర్బంధ విద్యను అందించడం విద్యాహక్కు చట్టం ప్రధాన ఉద్దేశం. ఈ వయసు బాలబాలికలు ఎక్కడ, ఎలాంటి పరిస్థితుల్లో ఉన్నా వారికి ఉచితంగా దుస్తులు, భోజనం, పుస్తకాలు అందించాలి. వైద్యం,ఇతర సౌకర్యాలు కల్పించి వారికి విద్యాబుద్ధులు నేర్పించాలి. ఇందుకోసం ప్రభుత్వం ప్రత్యేక పథకాలను రూపొందించిన అవి అమలులో నిస్తేజంగా మారాయి. ప్రభుత్వ ధోరణి, అధికా రులు చిత్తశుద్ధిలేమి కారణంగా వందల సంఖ్యలో బాలబాలికలు పాఠశాలలకు దూరంగా ఉన్నారు.

## మున్నూరుకాపుల అభ్యున్నతికి కృషి చేయాలి

- మండల అధ్యక్షుడు మండల ఈశ్వరయ్య పటేల్



నవతెలంగాణ- మేడ్చల్
మేడ్చల్ మండలము, మున్సిపాలిటీలలో ఉన్న మున్నూరుకాపు కులస్థులు కులంలో వెనుకబడిన వారి అభ్యున్నతికి కృషి చేయాలని మండల మున్నూరు కాపు సంఘం మండల అధ్యక్షుడు మండల ఈశ్వరయ్య పటేల్ అన్నారు.ఆదివారం మేడ్చల్‌లో నిర్వహించిన కులసంఘ సమావేశంలో ఆయన మాట్లాడుతూ కులంలో వెనుకబడి ఉన్న వారి పిల్లలకు సంఘం తరుపున ఇప్పటికే నోటు పుస్తకాలు ప్రతి ఏటా అందజేసుస్తున్నామన్నారు. కుల సంఘ సభ్యులు ఐక్యంగా ఉండి ప్రభుత్వం నుండి రావాల్సిన హక్కులను సాధించుకోవాలన్నారు. మున్నూరుకాపు కార్పోరేషన్ ఏర్పాటు వరకు పోరాటం ఆగదని చెప్పారు. మేడ్చల్ ఎమ్మెల్యేతో మాట్లాడి మేడ్చల్‌లో కుల సంఘం భవనం కోసం స్థల కేటాయించేలా చూస్తామన్నారు. త్వరలోనే మండల సంఘం నూతన కార్యవర్గాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. సమావేశంలో నాయకులు మాజీ సర్పంచ్ ఆకుల సురేష్, నాయకులు రాంగోపాల్, కన్నా, నాగరాజు, మురళీధర్, దాత సురేష్, వీరేష్, అనిల్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.



కుత్బుల్లాపూర్ నియోజకవర్గ నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ 32 వ డివిజన్ కార్పొరేటర్ ఏనుగుల [illegible] ఆదివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు [illegible] ఆమె మాట్లాడుతూ...కాలనీ సమస్య[illegible]

## క్యాలెండర్ ఆవిష్కరించిన ఎంపీ రంజిత్ రెడ్డి, గాంధీ



**నవతెలంగాణ-కూకట్‌పల్లి**

కూకట్‌పల్లి డివిజన్ పాపిరెడ్డి నగర్ అభివృద్ధిని కాంక్షిస్తూ పాపిరెడ్డి నగర్ బీఆర్ఎస్ నాయకుడు చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి ఏర్పాటు చేసిన క్యాలెండర్‌ను, చేవెళ్ల పార్లమెంట్ సభ్యుడు గడ్డం రంజిత్ రెడ్డి, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరికేపుడి గాంధీ, కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణల చేతుల మీదుగా క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి కాలనీలో అభివృద్ధి కోసం ప్రతీ ఒక్కరూ పాటు పడాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాపిరెడ్డి నగర్ కాంటెస్టెడ్ అధ్యక్షుడు చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి, దేవేందర్ రెడ్డి, వావిళ్ళ బుగ్గయ్య, భాస్కర్ రెడ్డి, రాజనర్సింహ రెడ్డి, మాయ బాల నరసయ్య, ఎడ్ల సంపత్ రెడ్డి, అక్కి రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

## ఫిబ్రవరి 16న కార్మికుల సమ్మె గ్రామీణ భారత్ బంద్‌ను జయప్రదం చేయండి



**నవతెలంగాణ-కుత్బుల్లాపూర్**

కేంద్ర బీజేపీ కార్పొరేట్ మతతత్వ విధానాలకు నిరసనగా ఫిబ్రవరి 16న దేశవ్యాపిత కార్మికుల సమ్మె గ్రామీణ బంద్‌ను జయప్రదం చేయాలని సీఐటీయూ, ఏఐటీయూసీ, ఐఎఫ్‌టీయూ, ఐఎఫ్‌టీయూ సంఘాల ఆధ్వర్యంలో షాపూర్ నగర్ సీఐటీయూ కార్యాలయంలో కీలుకానీ లక్ష్మణ్ అధ్యక్షతన ఆదివారం ఉదయం 11 గంటలకు సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో సీఐటీయూ జిల్లా అధ్యక్షులు జి.అశోక్, ఏఐటీయూజీ జిల్లా కార్యదర్శి శ్రీనివాస్, ఐఎఫ్‌టీయూ రాష్ట్ర నాయకులు ప్రవీణ్, ఐఎఫ్‌టీయూ జిల్లా నాయకులు పాల్గొని మాట్లాడుతూ కేంద్ర బీజేపీ కార్పొరేట్ మతతత్వ విధానాలను ధిక్కరిస్తూ ప్రతిఘటనకు పూనుకోవాలన్నా రు. కేంద్ర ప్రభుత్వ వైఫల్యాలపై ఫిబ్రవరి 16న జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయడం కోసం అన్ని రంగాల కార్మికులను, వ్యవసాయ కార్మికులను సమ్మెలో భాగ స్వామ్యం చేయడం కోసం కార్మిక వాడలలో నివాస ప్రాంతాల్లో ప్రచారం నిర్వహించాలని తెలిపారు. బీజేపీ అధికారంలోకి వస్తే సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. నేడు ఉద్యోగ కల్పన పడిపోయింది. ప్రపంచంలోని 125 దేశాల్లో ఆకలిలో భారత్ 111వ స్థానంలో ఉంది. బీజేపీ నరేంద్ర మోడీ విధానాల వల్ల కార్పొరేట్ సంస్థల లాభాలు గరిష్ట స్థాయికి చేరాయి. 2023లో పాలకులు కార్పొరేట్లకు 2.14 లక్షల బ్యాంకు రుణాలను మాఫీ చేశారు. భారత రాజ్యాంగాన్ని అందులో పొందుపరిచిన లౌకికవాదాన్ని తారుమారు చేస్తూ హిందూ రాజ్య స్థాపన లక్ష్యంగా ఆర్ఎస్ఎస్ తన ఎజెండాను ముందుకు తీసుకెళ్తుంది. ప్రజలను దృష్టి నుంచి మరల్చడానికి ఆర్ఎస్ఎస్ నేతృత్వంలోని మతతత్వ శక్తులు ఇప్పుడు రామాలయ ప్రారంభోత్సవం అక్షింతల పంపిణీ కార్యక్రమాన్ని ముందుకు తెచ్చాయి. కార్యక్రమాన్ని ఒక మతం వారు జరుపుకునే కార్యక్రమంగా కాకుండా ఇతరుల మనోభావాలను దెబ్బతీస్తున్నది. 2024 పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజా వ్యతిరేక బీజేపీ ప్రభుత్వాన్ని ఓడించేందుకు శ్రామిక ప్రజలను సమాయత్తం చేయాలి. ఈ పరిస్థితుల్లో కేంద్ర బీజేపీ ప్రభుత్వ కార్మిక రైతాంగ ప్రజా వ్యతిరేక విధానాలు మతతత్వ తోరణలకు నిరసనగా ఫిబ్రవరి 16న జరుగుతున్న దేశవ్యాప్త కార్మికుల సమ్మె గ్రామీణ భారత్ బంద్‌లో రైతులు, వ్యవసాయ కార్మికులు, కార్మికులు లక్షలాదిగా పాల్గొని సమ్మెను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘాల నాయకులు దేవదానం, రాములు, లింగస్వామి, చంద్రశేఖర్, సుంకి రెడ్డి, కృష్ణా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తాం



- ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్

**నవతెలంగాణ-దుండిగల్**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో మరింత అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్యే కేపీ వివేకనంద్ అన్నారు. కొంపల్లి మున్సిపల్ కార్పొరేషన్ పరిధి జయభేరి ఎన్ క్లేవ్ నందు రూ. 75 లక్షల నిధులతో నూతనంగా చేపట్టనున్న భూగర్భ డ్రయినేజీ పనులకు ఎమ్మెల్యే కేపీ వివేకానంద్, కొంపల్లి మున్సిపల్ చైర్మన్ సన్న శ్రీశైలం యాదవ్‌తో కలిసి ఆది ఆదివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత రెండు పర్యాయాలు బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కోట్లాది రూపాయల నిధులతో నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేశామన్నారు. రానున్న రోజుల్లో కూడా నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసి రాష్ట్రంలోనే ఆదర్శవంతమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దుతామన్నారు. ఈ కార్యక్రమంలో కొంపల్లి బీఆర్ఎస్ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, సీనియర్ నాయకులు లక్ష్మణ్ గౌడ్, లక్ష్మణ్, రవీందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, నరసింహులు పాల్గొన్నారు.

**దుండిగల్:** కొంపల్లి మున్సిపాలిటీ పరిధి కొంపల్లి పాత గ్రామం - 1,2,3 వార్డుల్లో, జయభేరి పార్కు కాలనీ - 8వ వార్డులో ఆదివారం ఎమ్మెల్యే కేపీ.వివేకానంద కృతజ్ఞత యాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ. వివేకానంద మాట్లాడుతూ చరిత్రలో నిలిచిపోయే విధంగా నాకు ఇంతటి అఖండ విజయాన్ని అందించిన కుత్బుల్లాపూర్ ప్రజలకు ధన్యవాదాలు తెలియజేస్తున్నానని 85,576 ఓట్ల మెజార్టీతో గెలిపించిన కుత్బుల్లాపూర్ ప్రజల రుణం తీర్చుకోలేనిదన్నారు. ఈ కార్యక్రమంలో కొంపల్లి మున్సిపల్ చైర్మన్ సన్న శ్రీశైలం యాదవ్, వైస్ చైర్మన్ గంగయ్య నాయక్, బీఆర్ఎస్ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, కౌన్సిలర్లు, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



**కుత్బుల్లాపూర్:** 130 - సుభాష్ నగర్ డివిజన్ సుభాష్ నగర్‌లో కోరిన కోరికలు నెరవేరుస్తూ అందరినీ చల్లగా చూసే తల్లి శ్రీ పోచమ్మ తల్లికి ఇటీవల జరిగిన ఎన్నికల్లో ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్‌ను అఖండ మెజారిటీతో గెలిపించమని కోరుతూ బీఆర్ఎస్ నాయకులు అడప శేష అమ్మవారికి మొక్కలు మొక్కుకున్నారు. ఎన్నికల్లో ఎమ్మెల్యే 85,576 ఓట్ల మెజార్టీతో అఖండ విజయం సాధించినందుకు శ్రీ పోచమ్మ తల్లి దేవాలయంలో ఎమ్మెల్యేతో కలిసి 108 కొబ్బరికాయలు కొట్టి మొక్కులు సమర్పించుకున్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ రావుల శేషగిరి, సీనియర్ నాయకులు బలరాం రెడ్డి, బిజిలి సాంబయ్య, ఇస్మాయిల్, అనూక్, బస్వరాజు, కటింగ్ సీను, దుబాయ్ శ్రీను తదితరులు పాల్గొన్నారు.



కుత్బుల్లాపూర్‌లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద 129 - సూరారం డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్ ఆధ్వర్యంలో శ్రీ నల్లగుట్ట భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆలయ కమిటీ చైర్మెన్, గురు స్వామి దూదిమెట్ల సోమేష్ యాదవ్‌తో కలిసి పలువురు శివ స్వాములు, ఎమ్మెల్యే కేపీ.వివేకానందని ఆదివారం కలిశారు. నల్లగుట్ట శ్రీ భ్రమరాంబ మల్లికార్జున దేవస్థా నం నందు శివ స్వాములు, భక్తుల సౌకర్యార్థం మౌలిక వసతులైన అండర్ గ్రౌండ్ డ్రయినేజీ, బాత్ రూములను నిర్మించాలని వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కుత్బుల్లాపూర్‌లో ఇప్పటికే పలు దేవాలయాలలో మౌలిక వసతులతో అవసరమైన అన్ని సౌకర్యాలను కల్పించామని, రానున్న రోజుల్లో నల్లగుట్ట భ్రమరాంబ మల్లికార్జున దేవస్థానం అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయన్నారు.



### వేమన రెడ్డి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన సంవత్సర క్యాలెండర్...

కుత్బుల్లాపూర్‌లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద 129 - సూరారం కాలనీ డివిజన్ వేమన రెడ్డి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను హ్యాట్రిక్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ ఆదివారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమ ంలో సంక్షేమ సంఘం చైర్మెన్ వేమన రెడ్డి, అధ్యక్షులు సుధాకర్ రెడ్డి, సుబ్బయ్య, వీరేశలింగం, సంజీవరెడ్డి, సంక్షేమ సభ్యులు, కాలనీవాసులు పాల్గొన్నారు.



## వృద్ధాశ్రమానికి నిత్యావసర సరుకులు పంపిణీ




**నవతెలంగాణ-కేపీహెచ్‌బీ**

కూకట్‌పల్లి కేపీహెచ్‌బీ 9వ ఫేజ్‌లోని సహృదయ వృద్ధాశ్రమానికి గచ్చిబౌలిలోని సైబేజ్ సాఫ్ట్ వెర్ కంపెనీ తమ కార్పొరేట్ సామాజిక బాధ్యతలో భాగంగా సైబేజ్ ఆశ ప్రోగ్రాం ద్వారా 1 నెలకి కావాల్సిన నిత్యావసర సరుకులు అయిన బియ్యం, నూనె, కందిపప్పు, పెసరపప్పు, మినప్పప్పు, ఉప్మారవ్వ, ఇడ్లి రవ్వ, గోధుమ పిండి, చక్కెర, పల్లీలు, టీ పౌడర్, మిర్చి పౌడర్, కొబ్బరి నూనె, సేమియా, సబ్బులు, టూత్ పేస్టు, సర్ఫ్, షాంపూలు మొదలైన సరుకులు అందించారు. అని సైబేజ్ కంపెనీ సీనియర్ సి.ఎస్.ఆర్ ఎగ్జిక్యూటివ్ అనపురపు సురేష్ తెలిపారు. సహృదయ వృద్ధాశ్రమ నిర్వాహకురాలు హకిం మాట్లాడుతూ నిత్యావసర సరుకులు అడిగిన వెంటనే అందించిన సైబేజ్ కంపెనీ వారికి ధన్యవాదములు తెలిపారు. ఈ సందర్భంగా సైబేజ్ కంపెనీ సురేష్ మాట్లాడుతు సైబేజ్ కంపెనీ ఇలా అనాధ ఆశ్రమాలకు, వృద్ధాశ్రమాలకు చేయూత నియ్యడంలో ఎల్లప్పుడు ముందు ఉంటుందని తెలిపారు. భవిష్యత్‌లో కూడ వారికి కావాల్సిన మౌలిక సదుపాయాలను అందిస్తాం అన్నారు. సైబేజ్ కంపెనీ ఉద్యోగులు వృద్ధులతో మాట్లాడి వారి యోగ క్షేమాలు తెలుసుకున్నారు. వారితో వారంలో కొంత సమయాన్ని గడపడం ఆనందంగా ఉందని తెలిపారు. వారికి పండ్లని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సైబేజ్ కంపెనీ ఉద్యోగులు సింధు, గౌతమి, గోపీకృష్ణ, వెంకటేశ్, కార్తిక్, హరీష్, అనపురపు సురేష్, ఆశ్రమ నిర్వాహకులు పాల్గొన్నారు.

## నేడు పలు ప్రాంతాల్లో విద్యుత్ అంతరాయం

**నవతెలంగాణ-దుండిగల్**

బహదూర్ పల్లి సబ్‌స్టేషన్ లక్ష్మి నగర్ 11 కెవి ఫీడర్‌లో మరమ్మత్తుల విద్యుత్ వైర్లకు అడ్డంగా ఉన్న చెట్ల కొమ్మల తొలగింపు కారణంగా సోమవారం మధ్యాహ్నం 2-00గంటల నుంచి 4.00 గంటల వరకు లక్ష్మీనగర్ కాలనీ, విశ్వకర్మ కాలనీ, సూరారం గ్రామం అయ్యప్ప సొసైటీ, పరిసర ప్రాంతాలలో విద్యుత్ అంతరాయం ఉంటుందని ప్రజలు అంతరాయానికి సహకరించాలని బౌరంపేట్ విద్యుత్ శాఖ ఏఈ బి.సాయి కిరణ్ తెలిపారు.

## విద్యావేత్త నవులూరి సాంబశివరావు సంస్మరణ సభ




**నవతెలంగాణ-దుండిగల్**

జన విజ్ఞాన వేదిక మేడ్చల్ జిల్లా అధ్వర్యంలో మేధావి, విద్యావేత్త, ఉపాధ్యాయ సంఘం నాయకులు (ఎస్‌టీయూ) కామ్రేడ్ నవులూరి సాంబశివరావు సంస్మరణ సభ నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రగతి నగర్ లోని సుందరయ్య భవన్‌లో ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా సీపీఐ జాతీయ కార్యదర్శి కామ్రేడ్ డాక్టర్ నారాయణ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాంభశివరావు విద్యావేత్త, మేధావి, అని కొనియాడారు. ఆయన పుట్టుక నీది, చావు నీది బ్రతుకంతా ప్రజలది అనట్లు బ్రతికారని అన్నారు. అనంతరం సీపీఐ బాచుపల్లి మండల సమితి అధ్వర్యంలో కామ్రేడ్ డాక్టర్ నారాయణకు శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి పాలబిందెల శ్రీనివాస్, యాదయ్య , జన విజ్ఞాన వేదిక నాయకులు చారి, కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి బాలుపీరు, కుటుంబ సభ్యులు, ఉపాధ్యాయ సంఘం నాయకులు, అభిమానులు, సీపీఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మౌలిక వసతుల కల్పనకు పెద్ద పీట వేస్తాం



- ఎమ్మెల్యే అరెకేపూడి గాంధీ

**నవతెలంగాణ-కూకట్‌పల్లి**

తన దృష్టికి వచ్చిన ప్రతి సమస్యను పరిష్కరిస్తానని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకేపూడి గాంధీ తెలిపారు. ఆదివారం రోజున ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని విజయ నగర్ కాలనీలో గల పలు సమస్యలు, అభివృద్ధి పనుల పై కాలనీ వాసులు, ఆయన నివాసంలో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సంధర్భంగా గాంధీ మాట్లాడుతూ.. ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని విజయ నగర్ కాలనీలో నెలకొన్న పలు సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తామని తెలిపారు. త్వరలోనే రోడ్డు పనులు చేపడుతామని, తన దృష్టికి గాని, కార్పొరేటర్ దృష్టికి గాని తీసుకువచ్చిన ప్రతి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతామని గాంధీ తెలియచేసారు. అన్ని సమస్యలను దశల వారిగా పరిష్కరిస్తామని, చక్కటి ఆహ్లాదకరమైన వాతావరణం కల్పిస్తామని, అదేవిధంగా కాలనీలలో మౌలిక వసతుల కల్పనకు పెద్ద పీట వేస్తామని పేర్కొన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి శాయశక్తులా కృషి చేస్తానని, అన్నివేళల్లో ప్రజలకు అందుబాటులోకి ఉంటానని తెలిపారు. నియోజకవర్గాన్ని ఆదర్శవంతమైన తీర్చిదిద్దుతానని గాంధీ పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయండి



- కూకట్ పల్లి ఇన్‌చార్జి బండి రమేష్

**నవతెలంగాణ-బాలానగర్**

కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి బండి రమేష్ ఏ బ్లాక్ అధ్యక్షుడు నాగిరెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈమేరకు బాలానగర్ డివిజన్ పరిధిలోని కార్యకర్తలు ఎదుర్కొంటున్న సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ప్రతి కార్యకర్త చెప్పిన సమస్యకు సానుకూలంగా స్పందించి, సమస్యలు అధికారులతో చర్చించి పనులు జరిగే విధంగా చేస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. డివిజన్ పరిధిలోని కాలనీ, బస్తీలలో డ్రయినేజీ, రోడ్లు, వీధిదీపాలు వంటి సమస్యలను జీహెచ్ఎంసీ అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని కమిటీ ఆదేశాలు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజలు ఎవరూ ఇబ్బందులు పడకూడదన్నారు. నాయకలకు, కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ ఎప్పటికప్పుడు సమస్యల పరిష్కారం కోసం పనిచేయాలని బండి రమేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కమిటీ సభ్యులతో పాటు ప్రెసిడెంట్లు, డివిజన్ అధ్యక్షులు, మహిళా నాయకురాలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కౌకూర్‌లో ప్రమాదభరితంగా విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్



**నవతెలంగాణ-నేరేడ్‌మెట్**

అల్వాల్ సర్కిల్ పరిధిలోని కౌకూర్‌లో ప్రధాన రహదారిపై ఉన్న విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్లు ప్రమాదకరంగా మారాయి. ఎటువంటి రక్షణ వలయాలు లేకుండా ఏర్పాటు చేసిన ట్రాన్స్‌ఫార్మర్ ప్రమాదకరంగా పరిణమించాయి. చెయ్యి ఎత్తితే అందే ఎత్తులో వీటిని ఏర్పాటు చేయడంతో పాటు నేలకు తాకేలా విద్యుత్ తీగలు ఉన్నాయి. కనీసం దీని చుట్టూ కంచె కూడా ఏర్పాటు చేయ లేదు. భద్రత ఏర్పాట్లు లేకుండా ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేయడంతో స్థానికులు ఈ దారిలో నడవడానికే భయపడుతున్నారు. ముఖ్యంగా చిన్నారులు, లేదా మూగజీవులు అనుకోకుండా అటు వైపు వెళితే విద్యుత్ ఘాతం సంభవించే అవకాశం ఉందని స్థానికులు, పాదచారులు భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు. ఇదే సమస్యను పలు మార్లు ఎన్ని ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్ అధి కారులు, సిబ్బందికి చెప్పినా పట్టించుకోవడం లేదని కాలనీ వాసులు మండి పడుతున్నారు. ఎటువంటి ప్రమాదం సంభవించక ముందే అధికారులు మేల్కొని కనీసం ఇలాంటి ట్రాన్స్ ఫార్మర్ల చుట్టూ ప్రహరీ నిర్మాణం కానీ, ఫెన్సింగ్ కానీ చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

### స్పందించని అధికారులు

ఇదే విషయమై వివరణ కోసం ఏఈకి 'నవ తెలంగాణ' రిపోటర్ ఫోన్ చేసినా, ఆయన స్పందించ లేదు.

## క్రీడలతో మానసిక ఉల్లాసం




- ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

**నవతెలంగాణ-బాలానగర్**

విద్యార్థి దశ నుంచే చదువుతోపాటు క్రీడలకు సమాన ప్రాధాన్యత అందించాలని శాసనసభ్యులు మానవరం కృష్ణారావు అన్నారు. డివిజన్ పరిధిలోని బాడీ గ్యారేజ్ మైనార్టీ నాయకులు బాలానగర్‌కు చెందిన ఎండి. ఖాజా జిమ్ ఆధ్వర్యంలో మూసాపేట సర్కిల్ ఫతేనగర్ డివిజన్ ఇందిరా గాంధీపురం ప్రాంతానికి చెందిన అబ్దుల్ బిన్ సుల్తాన్ కోచ్ సహకారంతో వెయిట్ లిఫ్టింగ్ 59 కేజీల కేటగిరీ డెడ్‌లిఫ్ట్ బరువు 130లో రాష్ట్రస్థాయి ఓపెన్, వెయిట్ లిఫ్టింగ్ ఛాంపియన్షిప్ పోటీల్లో రెండవ స్థానంలో నిలిచారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కృష్ణారావు క్రీడాకారులకు పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు. క్రీడల ద్వారా మానసిక ఉల్లాసం, శారీరాక దారుఢ్యం లభిస్తుందని తెలిపారు. కోచ్‌లు ఇనాయత్, రెహమాన్‌లు క్రీడా పోటీల నిర్వహణకు సంపూర్ణ సహకారం అందించేందుకు క్రీడాకారులకు పోటీలో నిర్వహిస్తున్నామని తెలిపారు. జిమ్ నివహకులను, కోచ్‌లను అభినందించారు. రాష్ట్ర స్థాయి నుంచి జాతీయ, అంతర్జాతీయ డెడ్‌లిఫ్ట్ బరువు: 130 ఎదగాలని, పోటీల్లో పాల్గొనబోయే నియోజకవర్గ క్రీడాకారులకు సహాయక సహకారం అందిస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు క్రీడాకారులు పాల్గొన్నారు.

## చిత్తారమ్మ ఆలయంలో అన్నదాన కార్యక్రమం

- మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్
- ఆలయంలో అన్నదానం

**నవతెలంగాణ-జగద్గిరిగుట్ట**



శ్రీ శ్రీ చిత్తరమ్మ తల్లి దయతో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని మాజీ ఎమ్మెల్యే, బీజేపీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం డివిజన్ పరిధి లో శ్రీ చిత్తారమ్మ తల్లి జాతర ఉత్సవాలు పది రోజులపాటు నిర్వహించారు. చివరి రోజు సందర్భంగా ఆయన అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు శ్రీశైలం గౌడ్‌ను ఘనంగా సత్కరించారు. అనంతరం చిత్తారమ్మ ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఆలయ కమిటీ సభ్యులతో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మెన్ కూన అంతయ్య గౌడ్, ప్రధాన కార్యదర్శి రాచకొండ బాలరాజు, ఆలయ కమిటీ సలహాదారులు శంకర్ రెడ్డి, ఇంద్రసేనారెడ్డి, కూన శ్రీనివాస్ గౌడ్, కమిటీ సభ్యులు అమురి ఇంద్రసేన గుప్తా, సత్తయ్య, నర్సింహా బీజేపీ నాయకుడు సదానందం పాల్గొన్నారు.

## మెడికవర్ ఉచిత వైద్య శిబిరం

- తూము శ్రావణ్ కుమార్

**నవతెలంగాణ-కూకట్‌పల్లి**



మెడికవర్‌ఉచిత వైద్య శిబిరం, పేద ప్రజలకు ఉచిత వైద్యంతో పాటు మందులు అందించడం అభినందించ దగ్గ విషయం అని తూము శ్రావణ్ కుమార్ అన్నారు. మూసాపేట్ నవయువక యూత్ అసోసియేషన్ వద్ద తూము శ్రావణ్ కుమార్ యువసేన ఆధ్వర్యంలో, మెడికవర్ హాస్పిటల్ వారి సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని మూసాపేట్ మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్ కుమార్ సందర్శించి, వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజలకు వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతో, మెడికవర్ హాస్పిటల్ వారు వైద్య పరీక్షలతో పాటు ఉచితంగా మందులు పంపిణీ చేస్తున్నందుకు అభినందనలు తెలిపారు. డివిజన్‌లోని మిగతా ప్రాంతాల్లో కూడా ఇలాంటి వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని వారిని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు జిల్లా గోపాల్, శ్రీనివాస్, బాబు రావు, రాజు, రాము, వెంకటస్వామి, జైరాజ్, శ్యామల పాల్గొన్నారు.



బీఆర్ఎస్ నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశం ముషీరాబాద్‌లో ఎమ్మెల్యే ముఠాగోపాల్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశానికి జూబ్లీహిల్స్ నియోజకవర్గ శాసన సభ్యులు, బీఆర్ఎస్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు మాగంటి గోపీనాథ్, ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.
నవతెలంగాణ-జూబ్లీహిల్స్

## బోర్వెల్ ఏర్పాటుకు పూజలు

● కంటోన్మెంట్ బోర్డ్ మాజీ ఉపాధ్యక్షుడు మహేశ్వర్ రెడ్డి



నవతెలంగాణ-కంటోన్మెంట్

ఒకటే వార్డు పరిధిలోని పలు కాలనీలలో నీటి సమస్య పరిష్కరించేం దుకు ఆదివారం రాత్రి బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్‌రెడ్డి నూతన బోర్వెల్‌కు ఏర్పాటు చేసి అనం తరం పూ జలు నిర్వహించారు. కడక్పుర, నేతాజీ నగర్ బోయి నపల్లి ప్రాంతాలలో బోరు ద్వారా నీటి సరఫరా చేయనున్నట్లు సందర్భంగా మహేశ్వర్‌రెడ్డి తెలిపారు. ఎమ్మెల్యే లాస్య నందిత నిధులతో బోర్డు ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్ర మంలో ఇక్బాల్ సయ్యద్ అఫీ ముక్తార్, శంషుద్దీన్ అస్లాం చోటు రిజ్వాన్, ఆశు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ అపరిష్కృత సమస్యల పరిష్కారానికి కృషి



### ధర్మా టీచర్స్ యూనియన్

నవతెలంగాణ-బంజారాహిల్స్

రాష్ట్రంలో ఉన్న బీసీ, ఎస్సీ, ఎస్టీ, డి.ఎఫ్.సి(అగ్రకుల ప్రయాస్వామ్య వాదుల) పక్షాన విద్యా వ్యవస్థలో సమూల విప్లవత్మక మార్పులు ,అపరిష్కృ తంగా ఉన్న ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి భవిష్యత్తు పోరాటా లకు సిద్ధపడుతూ నూతన ఉపాధ్యాయ సంఘం ధర్మా టీచర్స్ యూనియన్‌ను (డీటీయూ)ఏర్పాటు చేస్తున్నట్లు యూనియన్ అధ్యక్షులు పాక లింగమల్లు యాదవ్ తెలియ జేశారు. ఈ సందర్భంగా ఆదివారం సోమా జిగూడ ప్రెస క్లబ్‌లో విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎన్నో ఏండ్లుగా వివక్షతకు గురికాబడుతున్న వెనుక బడిన, అణగారిన వర్గాలకు హక్కుల సమానత్వం కోసం రాజ్యాంగంతో బీసీ,ఎస్సీ,ఎస్టీల సమాజం విద్యావంతులుగా మారి ప్రధానంగా ఉద్యోగు లుగా, ఉపాధ్యాయులుగా సమాజ శ్రేయస్సుకు సమాజానికి సేవ చేస్తున్న తమకు అగ్ర కులాల చేతిలో బందీగా ఉన్న రాజకీయ అధికారంతో ఇంకా తీవ్ర అన్యాయం జరుగుతుందనీ వారు ఆవేదన వ్యక్తం చేశారు. హక్కుల సాధన కోసం ఉపాధ్యాయుల పక్షాన పోరాడడానికి ఒక సంఘం ఆవశ్యకతను గుర్తించి అందరం సమైక్యంగా ధర్మా టీచర్స్ యూనియన్ (డీటీయూ) ఏర్పరచుకున్నట్లు తెలిపారు. ఈ యూనియన్ ద్వారాప్రభుత్వ విద్యా వ్యవస్థలలో బాలికల సమ స్యలను,విద్యా వ్యవస్థ పటిష్టతను మెరుగుపర చుకొని, ఉపాధ్యాయుల వివిధ రకాల సమస్యలను పరిష్కరించు కోవడానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తులతో పాటు ,సూచనలు, హెచ్చ రికలు, పోరాటాలు చేయడం జరు గుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శిలు ఉపేందర్,రాజు,సుధాకర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు అశోక్,రమేష్, కోశాధికారి జనార్ధన్, రాష్ట్రకార్యదర్శులు హరికిషన్,సాంబయ్య,శంకర్, రవి చంద్రన్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నాగేశ్వరరావు, అంజన్ బాబు, నాగయ్య, సురేష్, సంజీవ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## విశ్వవిద్యాలయాలు బాగుంటే

# దేశం బాగున్నట్టే



● చదువుల కల పుస్తకావిష్కరణలలో వక్తలు

నవతెలంగాణ-ముషీరాబాద్

సుందరయ్య విజ్ఞాన కేంద్రం సుప్రసిద్ధ కవి, గాయకులు అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ బెల్లి యాదయ్య వ్యాసాల సంపుటి చదువుల కల పుస్తకాన్ని ఆదివారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో మహాత్మగాంధీ విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య సీ.హెచ్.గోపాల్ రెడ్డి,ఎమ్మెల్సీ ఏ. నర్సిరెడ్డి ఆవిష్కరించారు. తొలి కాపీని వాగేయకారుడు చింతల యాదగిరి, సామాజికవేత్త ఏ. రాజేందర్ బాబు హాజరయ్యారు. అనంతరం పుస్తకాన్ని ఆవిష్కరించిన ఆచార్య గోపాల్‌రెడ్డి మాట్లాడుతూ. విశ్వవిద్యాలయాలు బాగుంటే మన దేశం బాగున్నట్లే అని అన్నారు. సామాజిక స్పృహతో చదువుల పట్ల ఆసక్తితో ఎంతో గొప్పగా ఈ పుస్తకాన్ని చరించారని కొనియాడారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం ఉపకులపతి డాక్టర్ ఆచార్య డి.రవీందర్ మాట్లాడుతూ ఒక దేశాన్ని నాశనం చేయాలంటే అనుబాంబు అవసరం లేదని ఆ దేశంలోని విద్యను నాశనం చేస్తే ఆదేశం నాశనం అవుతుందని అలాంటి విద్య యొక్క ప్రాముఖ్యతను తెలుసుకొని ఎంతో గొప్పగా ఆ చదువుల పట్ల వ్యాసాన్ని రచించడం స్ఫూర్తిదాయకమన్నారు. పుస్తక రచయిత డాక్టర్ బెల్లి యాదయ్య మాట్లాడుతూ .చదువుల కల అందరి కల అని దాన్ని నెరవేర్చాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. రెండు ఏళ్ల పాటు కష్టపడి వైవిద్యబరితమైన అంశాలతో 50 వ్యాసాలను రచించడం జరిగిందన్నారు. ఇండియా సూపర్‌పవర్ నేషన్ కావాలంటే చదువు ఎంతో ముఖ్యమన్నారు. హైకోర్టు అడ్వకేట్ ఎం.విప్లవ్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఓయూ రిజిస్ట్రార్ ఆచార్య ఎం. యాదగిరి, ఎమ్మెల్యే వేముల వీరేశం, సినీదర్శకులు బాబీ, రాష్ట్ర వనరుల కేంద్రం సంచాలకులు డాక్టర్ బండి సాయన్న, హైకోర్టు అడ్వకేట్స్ రాష్ట్ర అధ్యక్షులు చల కాని వెంకట్యాదవ్, సీనియర్ ప్రొఫెసర్ ఆచార్య సూర్య ధనుం జయ్, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విశ్వవిద్యాలయం ఆంగ్ల శాఖ అధిపతి డాక్టర్ కె. రాణి రజిత మాధురి, డాక్టర్ కె.సురేందర్‌రెడ్డి, ఎం.వి.గోనారెడ్డి, సురేందర్‌రాజు యాదవ్, సీనియర్ జర్నలిస్టు క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

## విజయవంతంగా 'బీ.ఎల్.ఐ.ఏ' కార్యక్రమం



నవతెలంగాణ-సిటీబ్యూరో

బుద్ధాస్‌లైట్ ఇంటర్నేషనల్‌అసోసియేషన్(బీఎల్ఐఏ) హైదరా బాద్ చాప్టర్ సమావేశం ఆదివారం ఓల్డ్ నిరంబెట్టిలోనే అంబేద్కర్ భవన్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశం 50 మంది బ్లీయా సభ్యులతో ప్రొఫెసర్ శాయజీ రావు అధ్యక్షతన నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య తిథులుగా బ్లీయా హైదరాబాద్, చాప్టర్ వర్కింగ్ ప్రెసిడెంట్- బిక్షుని ఉపేక్షలు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు బీఎల్ఐఏ వ్యవస్థాపకులు మాస్టర్ సింగ్‌యున్ దమ్మసేన గురించి వివరించారు. ఆయన తుది శ్వాస విడిచిన రోజు ఫిబ్రవరి 24 వారి జ్ఞాపకార్థం అన్నదానం చేయాలని కోరారు. ఈ కార్యక్రమాన్ని హైదరాబాద్ ప్రాంతంలో విస్తృతంగా తీసుకెళ్లాలని, మానవ సేవ చేయడమే తమ లక్ష్యమని చెప్పారు. పేద ప్రజల, అనాథల కోసం ఇది పని చేస్తుందని తెలియజేశారు. దమ్మ సాహిత్యాన్ని భవిత ఉపాధికా ఉపాసకులకు సాను భూతిపరుల వద్దకు చేర్చాలని కోరారు.ఈ సమావేశంలో బ్లీయా డైరెక్టర్లు రావుల అంజయ్య, శీలం అనిత రెడ్డి, నిమ్మ నారాయణ, కోకల సంజీవ్, సభ్యులు రాజేశ్వర రావు నల్ల సూర్యప్రకాష్. నల్లబాబు, భవాని, వాణి, బత్తుల నాంపల్లి, క్రాంతి కిరణ్, ట్రెజరర్ కిషోర్ కుమార్ పాల్గొన్నారు.



## భారత్‌జోడో యాత్రకు మద్దతుగా వాక్



నవతెలంగాణ-బంజారాహిల్స్

కాంగ్రెస్ అగ్ర నాయకులు రాహుల్ గాంధీ నిర్వహిస్తున్న భారత్ జోడో న్యాయాయాత్రకు మద్దతుగా వాక్‌ను నిర్వహిస్తున్నట్లు కాంగ్రెస్ ఫర్ సికింద్రాబాద్ వలంటీర్ హర్షవర్ధన్ ఆదివారం తెలిపారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను వలంటీర్లు రంగారెడ్డి, వినయ్ కృష్ణ, రాజశేఖతో కలిసి ఆదివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో విష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సోమవారం జూబ్లీహిల్స్ చెక్ పోస్ట్ నుంచి సోమాజిగూడా రాజీవ్ గాంధీ విగ్రహం వరకు వాక్‌ను నిర్వ హించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ నాయ కురాలు, కార్పొరేటర్ విజయరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభిస్తా రన్నా రు. సుమారు 500 మంది కాంగ్రెస్ అభిమానులు ఈ వాక్‌లో పాల్గొంటారని, దేశానికి కాంగ్రెస్ పార్టీ చేసిన సేవలు, దేశానికి కాంగ్రెస్ ఆవశ్యకతపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ వాక్ కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజశేఖర్, అజయ్, సౌజన్య, రాధిక తదితరులు పాల్గొన్నారు.

## ప్రేరణ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం







నవతెలంగాణ-సిటీబ్యూరో

మేడ్చల్ ప్రాంతంలో ఉచిత వైద్య శిబిరాన్ని ప్రేరణ ఫౌండేషన్ అధ్వర్యంలో సీఎస్ఆర్‌హెల్త్‌కేర్ వారి సహకారంతో నిర్వహిస్తున్నట్లు తెలి పారు. ఈ కార్యక్రమంవారి సహకారంతో 17 రకాల పరీక్షలు నిర్వహిం చారు. ఈ సందర్భంగా ప్రేరణ ఫౌండేషన్ చైర్మన్ శరత్ సుదర్శి మాట్లా డు తూ సామాన్య ప్రజలు ఆర్థిక పరిస్థితుల రీత్యా ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేస్తు న్నారని, చివరకు అనారోగ్యం వచ్చిన తర్వాత ఆస్పత్రుల చుట్టూ తిర ుగుతున్నారు. అలా కాకుండా ముందే ఎప్పటికప్పుడు కొన్ని పరీక్షలు చేయించుకుంటే రాబోయే సమస్యలను ముందుగానే తెలుసుకోవచ్చు. దీర్ఘకాలిక అనారోగ్యాలకు దూరంగా వుండవచ్చు. ఆ ఉద్దేశంతోనే ప్రేరణ ఫౌండేషన్ ఇలాంటి హెల్త్ క్యాంప్‌లు నిర్వహిస్తుందన్నారు. ప్రజలందరూ ఇలాంటివి ఉపయో గించుకోవాలని కోరారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో చుట్టుపక్కల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని వైద్య పరీక్షలు చేయించుకున్నారు. భవిష్యత్ లో రెండు తెలుగు రాష్ట్రాల్లో ఇటువంటి వైద్య శిబిరాలు మరెన్నో నిర్వహించ బోతున్నామన్నారు.ఇంకా ప్రేరణా ఫౌండేషన్ ఆధ్వర్యంలో మద్యపానం వల్ల వచ్చే సమస్యలపై కూడా అవగాహనా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీఎస్ఆర్ హెల్త్ కేర్ సభ్యులు అరుణ, శ్రీకాంత్, విజయ్, శరత్, హుస్సేన్, ప్రేమ్, స్వప్న, ఫౌండేషన్ సభ్యులు ప్రవీణ్, రాజేశ్వర్, ప్రభాకర్ రెడ్డి, పాల్గొన్నారు.

## అలుపెరగని పరుగుల వీరుడు స్వామికి సన్మాన సత్కారం



నవతెలంగాణ-ఓయూ

ఓయూలో ఫిట్ ఇండియా ఫౌండేషన్ రాష్ట్ర కన్వీనర్, బీఎస్ఎన్ఎల్ జూనియర్ టెలికాం ఆఫీసర్ సీహెచ్ స్వామిని బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్ ఆదివారం ఘనంగా సన్మానించారు. (వర్షకాలం, వేసవికాలం, చలికాలం) అనే సంబంధం లేకుండా ఎక్కడికి వెళ్లినా అక్కడ పరుగు చెయ్యడమే లక్ష్యంగా చేస్తున్న ఆయన స్వామి ప్రతి రోజు 5 కిలోమీటర్లు పరుగు చేస్తూ ఆదివారం 1000 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా ఓయూ స్పోర్ట్స్ స్టూడెంట్ ఫెడరేషన్, ఫిట్ ఇండియా ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ ఐపీఎస్ ఆఫీసర్ బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మరియు ఆసియా క్రీడల మెడలిస్ట్ నందిని అగసారా స్పోర్ట్స్ స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు రాజేష్ వర్కింగ్ ప్రసిడెంట్ నాగరాజు గౌడ్ వర్కింగ్ ప్రసి డెంట్ వినోద్ అధ్యక్షుడు మహేందర్ ప్రధాన కార్యదర్శి మట్టపల్లి సతీష్ గౌడ్ ఓయూ ఎంపీడీ చదువుతున్న విద్యార్థులు పాల్గొన్నారు.

## సికింద్రాబాద్ ఆల్ఫా హోటల్‌కు బాంబు బెదిరింపు



నవతెలంగాణ-బేగంపేట్

సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ దగ్గర ఉన్న ఆల్ఫా హెూటల్‌కు ఆదివారం బాంబు పెట్టామని ఓ ఆగంత కుడు 100ఫోన్ చేసి చెప్పాడు. దీంతో అప్రమ త్తమైన పోలీసులు. ఆల్ఫా హెూటల్ను మూసివేశారు. ఘటనా స్థలానికి చేరుకున్న బాంబు స్క్వాడ్ ఆల్ఫా హెూటల్లో తనిఖీలు చేపట్టారు. తనిఖీల అనంతరం హెూటల్లో ఎలాంటి బాంబు లేదని పోలీసులు తేల్చిచెప్పినట్లు తెలిపారు.

## సమస్యలు పరిష్కరించాలని వినతిపత్రం



నవతెలంగాణ-ఓయూ

మల్లాపూర్ కు చెందిన పలు కార్మిక సంఘ నాయకులు ఆదివారం గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతే శ్రీలతశోభన్‌రెడ్డి , బీ ఆర్ ఎస్ కార్మిక విభాగ అధ్యక్షుడు మోతె శోభన్‌రెడ్డిను తార్నాక లోని డిప్యూటీ మేయర్ క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సంద ర్భంగా తమ పలు డిప్యూటీ మేయర్ దృష్టికి తీసుకొచ్చారు. కార్మి కులకు ఆరోగ్యం పట్ల ప్రభుత్వం నుంచి మెడికల్ ఇన్సూరెన్స్ కల్పించాలని కోరారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ తమ సమస్యల ను ప్రభు త్వ దృష్టికి తీసుకెళ్తానని అలాగే వారి జీవన ఉపాధి, ఆరోగ్యం పట్ల తగిన చర్యలు తీసుకునే విధంగా చూస్తానని హామీ ఇచ్చారు.

## నేటి నుంచి కాంపిటేటివ్ ఇంగ్లీష్ గ్రామర్ శిక్షణ

నవతెలంగాణ-ఓయూ

నేటి నుండి కాంపిటేటివ్ ఇంగ్లీష్ గ్రామర్ క్లాసులు ప్రారంభం కానున్నట్లు డైరెక్టర్, సివిల్ సర్వీస్ అకాడమీ ఓయూ ప్రొ.కొండానాగేశ్వర్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓయూలో చదువుతున్న విద్యార్థులకు రానున్న వివిధ నోటిఫికేషన్లుకు ఉపయోగపడే విధంగా ఇంగ్లీష్ గ్రామర్ ఉచిత శిక్షణను నిర్వహిస్తున్నట్లు సివిల్ అకాడమీ డైరెక్టర్ తెలియజేశారు. ఆసక్తిగల అభ్యర్థులు తమ వివరాలను నేటి సాయంత్రం 6.30 క్లాస్‌లకు హాజరవ్వడంతోపాటు, వారి అప్లికేషన్‌ను సమర్పించాలని కోరారు.

## నేడు కాంగ్రెస్ బూత్ కమిటీ సమావేశం

అదం సంతోష్ కుమార్

నవతెలంగాణ-ఓయూ

సికింద్రాబాద్ నియోజకవర్గ పరిధిలోని నామాలగుండు బిఎస్‌ఆర్ గార్డెన్‌లో ఆదం సంతోష్‌కుమార్ ఆధ్వర్యంలో ఉదయం 10 గంటలకు బూత్ కమిటీ సమావేశం ఏర్పాటు చేసినట్లు కాంగ్రెస్ నాయకులు తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, డీసీసీ ప్రెసిడెంట్ అనిల్ కుమార్ యాదవ్ తదితరులు పాల్గొంటారని చెప్పారు.

## ఎంపీగా అవకాశం ఇవ్వండి

### కేటీఆర్‌కు వినతిని సమర్పించిన మేతే శోభన్‌రెడ్డి



నవతెలంగాణ-ఓయూ

మలిదశ ఉద్యమకారుడు, బీఆర్ఎస్ కార్మిక విభాగ అధ్యక్షుడు మోతె శోభన్‌రెడ్డి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావుని బీఆర్ఎస్ భవన్‌లో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ ఆవిర్భావం నుండి పార్టీలో కొనసాగుతున్నానని, గతం లో నేను అనేకసార్లు సికింద్రబాద్ శాసనసభ, పార్లమెంటు పార్టీ టిక్కె ట్టు ఆశించానని, మొదటి నుండి ఉద్యమంలో కీలకపాత్ర పోషించానని ఆయ న ఈ సందర్భంగా తెలిపారు. పార్టీ నాకు అప్పజేప్పిన ప్రతి కార్యక్రమాలు విజ యవంతం నిర్వహించానని, గతంలో ట్రేడ్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడిగా, పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా, కరీంనగర్ జిల్లా ఎన్నికల ఇన్‌చార్జిగా, హైదరాబాద్ కో-కన్వీనర్‌గా పనిచేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా నా భ్యర్థిత్వాన్ని పరిశీలించి నాకు సికింద్రబాద్ లోక్‌సభ టిక్కెట్టు కేటాయించాలని ఈ సందర్భంగా ఆయన కోరుతున్నట్లు తెలిపారు.

## 'అపోలో ఆస్పత్రి' చేస్తున్న ఆదర్శప్రాయమైన సేవలకు గుర్తింపు



నవతెలంగాణ- జూబ్లీహిల్స్

రాజీవ్ ఆరోగ్యశ్రీ, ఆయుష్మాన్ భారత్ ప్రధాన్ మంత్రి జన్ ఆరోగ్య యో జన (ఏబీ పీఎం-జేఏవై) కింద, అపోలో ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ చేస్తున్న ఆదర్శప్రాయమైన సేవలకు గుర్తింపు లభించింది. అపోలో సేవలను గుర్తిస్తూ హైదరాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ అనుదీప్ దుర్గి శెట్టి, అపోలో ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్, రీసెర్చ్ సీవోవో అపర్ణా రెడ్డికి ప్రశంసా పత్రాన్ని అందజేశారు. అపోలో ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ రెండు దశాబ్దాలుగా, తెలంగాణ రాష్ట్రంలో రాజీవ్ ఆరోగ్యశ్రీ, ఆయు ష్మాన్ భారత్ ప్రధాన మంత్రి జన్‌ఆరోగ్య యోజన కింద అనేక మంది రోగు లకు చికిత్స అందించింది. ఈ కార్యక్రమంలో ఆరోగ్యశ్రీ జాయింట్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ వెంకట దీపక్ చోడిపల్లి, జిల్లా రెవెన్యూ అధికారి వెంకటా చారి, ఆరోగ్యశ్రీ జిల్లా మేనేజర్ మహబూబ్ పాషా, జాయింట్ కలెక్టర్ మధుసూధన్, ఏఐఎంఎస్ఆర్ సీనియర్ మెడికల్ అడ్మినిస్ట్రేటర్ డాక్టర్ రాజేష్, అడ్మిన్ ఆఫీసర్ సునీల్ తదితరులు పాల్గొన్నారు.

## కేతావత్ సోమ్లాల్ నాయక్‌కి పద్మశ్రీ ప్రకటించడం హర్షనీయం



గిరిజన శక్తి రాష్ట్ర అధ్యక్షులు శరత్ నాయక్

నవతెలంగాణ-ఓయూ

కేంద్ర ప్రభుత్వం ఇటీవలే ప్రకటించిన పద్మ అవార్డులలో బంజారా రచయిత కేతవత్ సోమ్లాల్ నాయక్‌కి పద్మశ్రీ ప్రకటించడానికి గిరిజన శక్తి రాష్ట్ర కమిటీ సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సోమాల్ నాయక్ ఆదివారం స్వగృహంలో ఆయనకు సన్మానం చేసి ఆయన ప్రయాణాన్ని అడిగి తెలుసుకున్నారు. కేంద్ర ప్రభుత్వం బంజారా భాషను ఎనిమిదవ షెడ్యూల్లో చేర్చాలని కేంద్ర ప్రభుత్వాన్ని గిరిజన శక్తి రాష్ట్ర అధ్యక్షులు శరత్ నాయక్ కోరారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ సుబ్బు నాయక్, వైస్ ప్రెసిడెంట్ డా.రాజారాం నాయక్, రాష్ట్ర చీఫ్ కోఆర్డినేటర్ రమేష్ రాథోడ్, ఓయూ అధ్యక్షులు హనుమంతు నాయక్, జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శి తిరుపతి నాయక్, కళ్యాణ్ నాయక్, మహేష్ పాల్గొన్నారు.

## పల్లవి మోడల్ స్కూల్లో ఆరోగ్య శిబిరం విజయవంతం



నవతెలంగాణ-బేగంపేట్

పల్లవి గ్రూప్ ఆఫ్ ఇనిస్టిట్యూషన్స్ చైర్మెన్, ఢిల్లీ పబ్లిక్ స్కూల్స్ ప్రొ వైస్ చైర్మెన్ మల్కా కొమరయ్య నేతృత్వంలో పల్లవి ఫౌండేషన్ వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తారు. అందులో భాగంగానే నోవాకేర్ ఆస్పత్రి సహ కారంతో 2024, జనవరి 28న బోయినపల్లిలోని పల్లవి మోడల్ స్కూల్లో హెల్త్ క్యాంపెయిన్ నిర్వహించారు. అవసరమైన వారికి రవాణా సౌకర్యం కల్పించారు. ఈ శిబిరానికి 250 మందికి పైగా హాజరై సద్వినియోగం చేసుకున్నట్లు తెలిపారు. వివిధ స్పెషలైజేషన్లతో కూడిన ప్రత్యేక వైద్యుల బృందం ప్రజలకు సేవలందిస్తూ, సరైన రోగ నిర్ధారణలో వారికి సహాయం చేసిందని, ఇందులో నోవాకేర్ హాస్పిటల్ సీఈఓ డాక్టర్ ప్రమోద్ గుప్తా (ఎండీ ఫిజీషియన్), డాక్టర్ హాసిని చిట్టప రెడ్డి (గైనకాలజిస్ట్), డాక్టర్ తేజ స్విని (జనరల్ ఫిజీషియన్) పాల్గొని పేషెంట్లకు పూర్తి సహాయసహకారాలు అందించారాన్నారు.పల్లవి ఫౌం డేషన్, పల్లవి స్కూల్స్ మేనేజ్మెంట్, నోవాకేర్ హాస్పిటల్స్ ఇలాంటి మంచి కార్యక్రమాలు చేపడుతున్నందుకు అక్కడి వచ్చిన పేషెంట్లు అభినందించారు.భవిష్యత్తులో ఇలాంటి శిబిరాలనుమరింత తరచుగా నిర్వహించాలని అభ్యర్థించారు.

## ప్రజా సేవకు అవకాశం ఇవ్వండి

కొండ శంకర్



నవతెలంగాణ-బంజారాహిల్స్

రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో పెద్దపెల్లి ఎంపీ టికెట్ కేటాయించాలని మంథని మండల ప్రజా పరిషత్ అధ్యక్షుడు కొండశంకర్ తెలంగాణ ఐటి, పరిశ్రమల, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు వినతి పత్రం సమర్పించారు. ఆదివారం హైదరాబాదు లోని మంత్రి నివా సంలో ఐటీ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబును ఎంపీపీ కొండ శంకర్ మర్యాద పూర్వకంగా కలిసి వినతి పత్రం సమర్పించారు. రాజకీయరంగంలో వివిధ స్థాయిలో గత 31 సంవత్సరాలుగా సేవ చేస్తున్నానని, ప్రస్తుతం మంథని మండల ప్రజాపరిషత్ అధ్యక్షుడిగా ప్రజాసేవలో ఉన్నానని, అర్హతల ఆధారంగా పెద్దపల్లి లోకసభ ఎస్సీ రిజర్వుడు స్థానం కేటాయించాలని వినతిపత్రంలో కోరారు.

## 'ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి'

నవతెలంగాణ-దోమ



వాహనదారులు, యువకులు ట్రాఫిక్ నిబంధన లను తప్పనిసరిగా పాటించాలని ఏఎస్ఐ సూర్యనారాయణ సూచించారు. ఆదివారం మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో దోమ ఎస్ఐ రవిగౌడ్ ఆదేశాల మేరకు యువకులకు వా హనాదారులకు ట్రాఫిక్ పై అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ టూ విల్లర్ వాహ నదారులు హెల్మెట్, ఫోర్ విల్లర్ వాహనదారులు సీటు బెల్ట్ తప్పనిసరిగా ఉపయోగించాలని నిర్ణీత వేగంతో వాహనాలను నడపాలని సూచించారు. మైనర్లు వాహనాలను నడపారాదని సూచించారు. నంబర్ ప్లేట్స్ లేని వాహనాలను రోడ్లపై తిప్పితే సీజ్ చేస్తామని, మద్యం తాగి వాహనాలను నడిపితే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, తదితరులున్నారు.

## క్రీడా పోటీలను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-పెద్దేముల్

మండల స్థాయి క్రీడా పోటీలను ప్రతి విద్యార్థి సద్వి నియోగం చేసుకోవాలని మండల జడ్పీటీసీ ధారాసింగ్ వెల్లడించారు. ఆదివారం పెద్దేముల్ జిల్లా పరిషత్ పాఠశాల మైదానంలో నిర్వహించే మండల స్థాయి క్రీడా పోటీల ఏర్పాట్లను జడ్పీటీసీ ధారాసింగ్, ఫిజికల్ డైరెక్టర్ రాధాకృష్ణ, కో ఆప్షన్ సభ్యులు నసీర్, కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పెండ్యాల ప్రవీణ్ కుమార్ గుప్తా, నేతలు కోహిర్ రవిశంకర్, కరోబార్ నర్సిరెడ్డి ఏర్పాట్లను పరిశీలించారు. మండల స్థాయి క్రీడా పోటీలను ప్రారంభించడానికి సోమవారం ఉదయం 10 గంటలకు స్థానిక ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి. జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి, జిల్లా విద్యాధికారి రేణుక ముఖ్య అతి థులుగా పాల్గొని, క్రీడా పోటీలను ప్రారంభిస్తారని జడ్పీ టీసీ ధారాసింగ్ వెల్లడించారు. మండల స్థాయి క్రీడల్లో పాల్గొన్న విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేయాలని రాధాకృష్ణ సూచించారు. ఆయన మాట్లాడుతూ... విద్యార్థులలో దాగిఉన్న నైపుణ్యాన్ని వెలి కి తీసేందుకు ఉపాధ్యాయులు తమ వంతు కృషి చేయా లని విజ్ఞప్తి చేశారు.

# '10 కిలోల గంజాయి పట్టివేత'

- పట్టుబడ్డ గంజాయి విలువ సుమారు రూ.2 లక్షల 60 వేలు
- ఒడిశా రాష్ట్రానికి చెందిన పూర్ణచందర్ సేథీపై కేసు నమోదు

నవతెలంగాణ-హిమాయత్‌నగర్-సుల్తాన్ బజార్



నల్లని ఫాలిథిన్ కవర్లలో 2 కిలోల చొప్పున 5 ప్యాకెట్లలో మొత్తం 10 కిలోల గంజాయి పట్టుబడ్డ సంఘటన నాంపల్లి ప్రొహిబిషన్, ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది.ఈ మేరకు ఆదివారం ప్రొహిబిషన్, ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ సుధాకర్ వర్మ తెలిపిన పూర్తి వివరాలు ప్రకారం..శనివారం ప్రొహిబిషన్, ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ వి.బి. కమలహాసన్ రెడ్డి (ఐపీఎస్) ఆదేశాల మేరకు ఎన్ డీపీఎస్ పదార్థాలపై నిర్వహించిన స్పెషల్ డ్రైవ్ లో భాగంగా డిప్యూటీ కమిషనర్ కె.ఎ.బి శాస్త్రీ సూచనల ప్రకారం ఏసీ ఎన్ ఫోర్స్ మెంట్ అనిల్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో నమ్మదగిన సమాచారం మేరకు అజీజియా హెూటల్, ఏసీ మత్సకుషన్ రెస్టారెంట్, నాంపల్లి రైల్వే క్వార్టర్స్ కు సమీపంలో దాడుల నిర్వహించడం జరిగిందని, ఈ దాడిలో నిందితుడు పూర్ణచందర్ సేథీ, తండ్రి కాంగ్రీస్ సేథీ, వయస్సు 24, రాజ్ పూర్ గ్రామం, గంజాం జిల్లా, ఒడిశా రాష్ట్రానికి చెందిన వ్యక్తిగా గుర్తించినట్లు ఆయన తెలిపారు. ఇతన్ని తనిఖీ చేయగా నల్లని పాలిథిన్ కవర్లలో 2 కిలోల చొప్పున 5 ప్యాకెట్లలో మొత్తం 10 కిలోల గంజాయి, ఒక మొబైల్ ఫోన్ స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ మేరకు పూర్ణచందర్ సేథీపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. ఈ కేసులో మరో వ్యక్తి అరుణ్ సేథీ పరారీలో ఉన్నాడని, త్వరలో అతన్ని పట్టుకుని రిమాండ్ కు తరలిస్తామన్నారు.ఈ దాడిలో సీజ్ చేసిన గంజాయి సుమారు రూ.2 లక్షల 60 వేల విలువ ఉంటుందని ఇన్స్పెక్టర్ సుధాకర్ వర్మ తెలిపారు.ఈ దాడిలో ప్రొహిబిషన్, ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఇన్‌స్పెక్టర్ పి.నరేందర్, సిబ్బంది పాల్గొన్నారు.

# కురులతో ఇనుమడించే అందం



### కేశ సంరక్షణపై యువత దష్టిని కేంద్రీకరించాలి
### బాలీవుడ్ హెయిర్ స్టైలిస్ట్ హబీబ్ అహ్మద్

నవతెలంగాణ-సిటీబ్యూరో

కురులతో వ్యక్తుల అందం ఇనుమడిస్తుందని బాలీవుడ్ హెయిర్ స్టైలిస్ట్ హబీబ్ అహ్మద్ తెలిపారు. యువతీ, యువకులు కేశ సంరక్షణపై దష్టిని కేంద్రీకరించాలి సూచించారు. ఆదివారం కొండాపూర్ రాఘవేంద్ర కాలనీలో హాబీబ్ హెయిర్ అండ్ బ్యూటీ సెలూన్‌ను టాలీవుడ్ నటి వెద్వికా సోనీ, హబిబ్ అహ్మద్, అమన్ అహ్మద్, శ్రుతి లడ్డాతో కలిసి ప్రారంభించిన అనంతరం కేశ సంరక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. పౌష్టిక ఆహారం, సరైన నిద్ర, విశ్రాంత జీవనం, మానసిక ఆనందం, శారీరక వ్యాయామం, యోగా, ధ్యానం వంటివి కురులపై ప్రభావాన్ని చూపుతాయని పేర్కొన్నారు. తద్వారా నడి వయస్సులో కేశాలు పటిష్టంగా ఉంటాయని తెలిపారు. తాము కురుల సంరక్షణకు నాణ్యమైన సేవలను అందిస్తున్నామని పేర్కొన్నారు. వర్ధమాన కథానాయిక వేద్వికా సోని మాట్లాడుతూ సినీ ప్రపంచంలో ఉన్న అమ్మాయిలు శరీరాకృతి, శిరోజాల సంరక్షణ విషయంలో రాజీపడరు అన్నారు. ఈ సందర్భంగా అందం కోసం అందుబాటులోకి వచ్చిన ఆధునిక సౌకర్యాలను ఆమె అడిగి తెలుసుకుంటూ.. ఫొటోలకు పోజులిస్తూ సందడి చేశారు. హబీబ్స్ హెయిర్ అండ్ బ్యూటీ వ్యవస్థాపకులు అమన్ హబీబ్ మాట్లాడుతూ బ్యూటీకి హైదరాబాద్ కేరాఫ్ అడ్రస్‌గా మారిందన్నారు. నగరానికి రావడం చాలా సంతోషంగా ఉందనీ, గతంలో కంటే ఇప్పుడు చాలా మార్పులు వచ్చాయని పేర్కొన్నారు.

# స్వాతంత్ర భారతికి నృత్య హారతి



నవతెలంగాణ-కల్చరల్

గణ తంత్ర దినోత్సవం సందర్భంగా శ్రీ త్యాగరాయ గానసభ ప్రధాన వేదిక పై బంగారు తెలంగాణ ఫోక్ ఆర్ట్స్ అకాడమీ నిర్వహణలో స్వాతంత్ర భారతికి నృత్య హారతి పేరిట జై జవాన్ జై కిసాన్ శీర్షికతో నృత్య ప్రదర్శన కన్నుల పండువగా జరిగింది.

నృత్య గురువులు శ్రీ మంజరి, కవిత సుప్రియ శిష్య బృందం శాస్త్రీయ నృత్యాలు సిద్దు మోజేస్ దేశ భక్తి గీతాలు ఆకట్టుకున్నాయి. విక్కీ మాస్టర్ కళా కరులను సత్కరించారు.

# సాహిత్యం లక్ష్యం సామాజిక శ్రేయస్సు కావాలి

నవతెలంగాణ-కల్చరల్



కవిత్వమైనా కథ ఐనా నాటక మైనా ఏ సాహిత్య ప్రక్రియ లక్ష్యం సామాజిక శ్రేయస్సు కావాలని ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ వోలేటి పార్వతీశం అన్నారు. వెంకట దాసు కవిత్వం సమస్తం సమాజిక అంశాలు సృజననేనని అయన పేర్కొన్నారు. శ్రీ త్యాగరాయ గానసభలోని కళా దీక్షితులు కళా వేదిక పై కమలాకర భారతి ట్రస్ట్ కమలాకర లలిత కళాభారతి నిర్వహణలో 75 వ రిపబ్లిక్ దినోత్సవం వేడుకలలో కవి సమ్మేళనం జరిగింది. పెద్దూరి వెంకట దాసు నిర్వహణ లో జల్ది విద్యాధర రావు, పొత్తూరి సుబ్బారావు, వెంకట స్వామి, అలివెని కడియాల ప్రభాకర్ రావు తదితరులు స్వీయ కవితలు చదివారు. అనంతరం జరిగిన సభా కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న వోలేటి పార్వతీశం శాలువా జ్ఞాపిక తో వెంకట దాసు ను సత్కరించి మాట్లాడారు. వెంకట దాసు కవిత్వంలో స్వచ్ఛత స్పందన ఆకట్టుకుంటాయన్నారు. ఆయన సభా నిర్వహకునిగా దక్షత వున్నవారని ప్రశంసించారు. వేదికపై ప్రముఖ రచయిత్రి డాక్టర్ కృష్ణ కుమారి, సాహితీ కిరణం సంపాదకుడు పొత్తూరి సుబ్బారావు గాయకుడు త్రినాథ రావు తదితరులు పాల్గొని వెంకట దాసు పోలీస్ శాఖలో అధికారిగా పని చేసిన సమయం లో సేవా తత్పరత ను సాహితీ కృషిని కొనియాడారు. కార్యదర్శి భారతీ కమలాకర్ నివేదిక సమర్పించారు. అధ్యక్షురాలు కృష్ణవేణి స్వాగతం పలికారు.

# సంస్కృతి, కుటుంబ విలువలను కాపాడాలంటే మహిళాలతోనే సాధ్యం

### మేజర్ రాఖీ చౌహాన్

నవతెలంగాణ -నాగోల్



భారతీయ సంస్కృతి, కుటుంబ విలువలను కాపాడాలంటే మహిళల చైతన్యం వల్లే సాధ్యమవుతుందని మేజర్ రాఖీ చౌహాన్ అన్నారు. ఆదివారం నాగోలు డివిజన్‌లోని శుభం కన్వెన్షన్‌లో మహిళా శక్తి సమ్మేళన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మేజర్ రాఖీ చౌహాన్ మాట్లాడుతూ మహిళలు తమకు తాముగా వారి శక్తిని గుర్తించి శారీరకంగా, మానసికంగా ,దృఢంగా తయారు కావాలని సూచించారు. మహిళల భాగస్వామ్యం పెరిగినప్పుడే దేశ సమగ్రాభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. నేడు వివిధ రంగాలలో మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలను చర్చించి పరిష్కార మార్గాలను ఆలోచించాలని, అలాగే మహిళల్లో నాయకత్వ లక్షణాలను పెంపొందించాలనే సదుద్దేశంతోనే ఈ మహిళా శక్తి సమ్మేళన కార్యక్రమాన్ని చేపట్టినట్లు వారు పేర్కొన్నారు. నేటి తల్లులు (అమ్మలు) తమ ఆడపిల్లలను ధైర్య సహాసాలకు ప్రతీక గా పెంచాలని హితవుపలికారు. మహిళలు కొన్ని రంగాలకే పరిమితం కాకుండా అన్ని రంగాలలో ముందుకు వెళుతూ రాణించాల న్నారు. ఈ సమ్మేళన కార్యక్రమానికి విద్య, వైద్యం ,సామాజిక ,ధార్మిక, సేవ, ఉద్యోగం ,వ్యాపారం, వ్యవసాయ, పారిశ్రామిక ,క్రీడా, రాజకీయ ,పత్రిక రంగాలలో పనిచేస్తున్న మహిళలు పాల్గొని తమ తమ సందేశాలను వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గాంధీ ఆసుపత్రి జనరల్ మెడిసిన్ డాక్టర్ అనురాధ ,డాక్టర్స్ శేష లక్ష్మి, ముదిగొండ సుష్మ ,ప్రశాంతి ల తో పాటు పలువురు మహిళా వక్తలు , మహిళలు పాల్గొన్నారు.

## ఇండస్ట్రియల్ ట్రిప్పుతో విద్యార్థులకు ఎంతో ఉపయోగం

నవతెలంగాణ-చైతన్యపురి



విద్యార్థులకు ఇండస్ట్రియల్ ట్రిప్పు వల్ల ఎంతో ఉపయోగం ఉంటుందని శ్రీరామ్ కళాశాల చైర్మెన్ దాచేపల్లి రమేష్ అన్నారు. ఇండస్ట్రియల్ ట్రిపులో భాగంగా విద్యార్థులను అనంతగిరి హిల్స్ , తదితర ప్రాంతాలకు తీసుకెళ్లారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ తమ కళాశాలలో పుస్తకాలు చదివి తెలుసుకునే కన్నా, ప్రత్యక్షంగా తయారయ్యే విధానాన్ని విద్యార్థులకు తెలియజేసి చూపించడం కోసం ఇండస్ట్రియల్ ట్రిప్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్ర మంలో ప్రిన్సిపాల్ నాగమణి, సిబ్బంది నాగ లత ,రామ శేషు, నాగమణి, రామసుధ ,రామేశ్వర్ రెడ్డి, రవీంద్రన్, వెంకన్న, శ్వేతా గుప్తా, నవనీత తదితరులు ఉన్నారు.

## 29న బయో మెడికల్ ఇక్విప్మెంట్ రిపేర్ కోర్సులు ప్రారంభం..

నవతెలంగాణ - ధూల్‌పేట్

రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థ సెట్విన్ మోతిగల్లి శిక్షణ కేంద్రంలో 29న బయో మెడికల్ ఇక్విప్మెంట్ రిపేర్ అండ్ మెయింటెనెన్స్‌కు సంబంధించిన కోర్సులను ప్రారంభించబోతున్నామనీ సెట్విన్ డైరెక్టర్ కె వేణు గోపాల్ రావు తెలిపారు. బయో మెడికల్ ఇక్విప్మెంట్ రిపేర్ అండ్ మెయింటెనెన్స్, ఫైర్ అలారం రిపేర్, కోర్సులను ప్రారంభించబోతున్నామన్నారు. ఈ కోర్సులను మూడు నెలల కాలవ్యవధిలో పూర్తి చేయబడతాయనీ వివరించారు.

---

**IN THE COURT OF THE HON'BLE IX ADDL.DISTRICT CIVIL JUDGE, RANGA REDDY DISTRICT: AT: L.B.NAGAR**
**I.A.No. 406 of 2022**
**IN**
**O.S.No. 1212 of 2022**

Between:
Rukmini Bai and others ...Petitioners/Plaintiffs
And
Ram Bai and others ...Respondents/Defendants

**NOTICE/SUMMONS**

To,
16. Meena Bai D/o Late. Mohan Singh,Aged about: 35 years, Occ: Housewife,R/o H.No.9-5-109/A, Ramdev Guda,IbrahimBag, Golconda, Hyderabad-500008.
Sir,
Please take notice that the above OS is filed for SUIT FOR PARTITION & SEPARATE POSSESSION by the plaintiffs for the property situated at Mirzaguda & Janwada village, Shankarpally Mandal, Ranga Reddy District and the above suit stands posted to 12-02-2024, at 10-30 am for appearance. If you do not appear either in person or through your counsel on the said date, the OS/IA will be heard and determined in your absence.
**(BY ORDER OF THE COURT)**
**S. MALLA REDDY**
**ADVOCATE FOR PLAINTIFFS**
Phone: 9394766532
(COUNSEL FOR THE PLAINTIFFS)

---

**IN THE COURT OF THE HON'BLE V SENIOR CIVIL JDUGE, CITY CIVIL COURTS, AT: HYDERABAD**
**E.P. No. 116 OF 2023**
**IN**
**O.S. No. 1060 OF 2016**

Between:
Sri. B. Suresh Babur. ..Decree Holder/Plaintiff
AND
Smt.Chirravuri Subramanya Radha purnima (died) per Lrs & another ..Judgment Debtors

To,
Judgment-Debtor No-2. i.e., Sri. Ch. Veeresh S/o. Late K.V.K.B. Sastry, Aged about: 35 years, R/o. G-3, Sharadha Apartments, Plot No-50 & 51, Near Pace School Lane, Ayodha Nagar, Opp; HDFC Life, A.S. Rao Nagar, ECIL Post, Secunderabad-62.
Please take notice that the Decree-Holder herein has filed the above E.P. No. 116/2023, to order the Salary Disbursing officer/Chief Accounts Officer, O/o. Defence Laboratories School, Kanchan bagh, DRDL Township, Near to Post Office and Midhani Bus Depot, Kanchanbagh, Hyderabad, for remittance of the Monetary Service Retirements benefits of Jdr No-1 (Late Chirravuri Subramanaya Radha Purnima) which is under attachment by virtue of order passed in I.A. No. 970/2016, dated: 03.02.2017 in O.S. No. 1060/2016. The above Said case is posted to 22.02.2024 at 10.30 am in the above Court. The same is posted to 22.02.2024 for your appearance before the said court at 10.30 A.M. if you failed to appear on 22.02.2024 either in person or through your Counsel before the said Hon'ble Court, the matter will be decided in your absence.
**// By Order Of the Court //**
**MOOLA MURALI MOHAN, Advocate**
Flat No-3, Dharani Sai Shelters, Padmarao Nagar, Secunderabad-500 025.
PH:9848238766

---

**IN THE COURT OF THE HON'BLE II ADDL. DISTRICT JUDGE R.R.DISTRICT AT: L.B.NAGAR**
**O.S.NO. 17 of 2019.**

**Between:**
P.Madhava Reddy & Another ...Plaintiffs
AND
K.Krishna Sharma & others ...Defendants

To
**D7)** K.Chiranjeevi Rao, S/o K.Kutumba Rao, R/o.Quarter No.564 Nallakunta, Hyderabad.
Please take notice that the Plaintiff herein filed the above suit against you for partition and separate possession. The above case is posted to **06-03-2024** for your appearance. Therefore your hereby informed to appear before the Hon'ble II Addl District Judge, R.R. District, **on 06-03-2024 at 10.30 A.M**, either in person or through an Advocate, otherwise, the matter will be decided in your absence as exparte.

**SUITSCHEDULE PROPERTY**
All that land admeasuring Ac.1-14 guntas equivalent to 6534 Sq. Yards. In Survey No.163/1. Part situated at Mailardevpally Village, Rajendranagar Mandal, Ranga Reddy District and bounded by:
**NORTH:** Land in Sy No.163 part.
**SOUTH:** Land in Sy No.166 (Maqta Land)
**EAST:** Neighbour's Land
**WEST:** Survey No.161
**(BY ORDER OF THE COURTY)**
**G.SUDHAKAR REDDY, Advocate**
Plot No.131, Sairam Nagar Colony, Champapet, Hyderabad-79 Counsel for the Plaintiff
Cell:9848470673

---

**IN THE COURT OF HON'BLE II ADDL JUNIOR CIVIL JUDGE:. AT: Malkajgiri**
**O.S.No. 973 OF 2023**

Between:-
1. Janmula Chandra Kala W/o Late Shankar Rao,Aged about: 66 years; Occ: Housewife;
2. Janmula Naveen Kumar S/o Late Shankar Rao,Aged about: 43 years; Occ: Pvt. Employee;
3. Janmula Srikanth S/o Late Shankar Rao,Aged about: 41 years; Occ: Pvt. Employee;
4. Janmula Raj Kumar S/o Late Shankar RaoAged about: 39 years; Occ: Pvt. Employee;

All the Residents of H.No. 17-149, Venkatewshwara Nagar,Near Shantinekethan School, Medchal-Malkajgiri,Telangana -500047. ...Plaintiff
AND
All concerned ... Defendants
DEFENDANT No.2
Please take Notice that the above O.S.No. 973 of 2023 is posted for your appearance in the above Suit on 12-02-2024. If you fail to attend before the Hon'ble Court in the above suit on 12-02-2024 at 10:30 A.M. the matter will be decided Exparte.

**SCHEDULE A OF PROPERTY**
All that the plot house bearing No. 23 (Western Portion) in Sy.No. 844/20, an extent of 83.77 Sq. Yards., situated at Venkateshwara Nagar, Malkajgiri, under Malkajgiri Municipality, and Medchal Malkajgiri Dist,North : 20' feet Road; South : Plot No.22
East : Eastern Portion of Plot No.23; West : 30'feet Road

**SCHEDULE B OF PROPERTY**
All that the Plot. No. 18, in survey no. 15, admeasuring 200 Sq. Yards, equivalent to 167.2Sq. Mtrs., situated at Pocharam Village and Grampanchayat, Ghatkesar Mandal R.R. Dist., andbounded by:-North : Plot No.19 South : Plot No. 17.East : Plot No. 24 West : 30' Wide Road.
**By order of the Hon'ble Junior Civil**
**J. STANLEY**
**B.Com, L.L.B**
**Advocate**
H.No. 18-385/8, Mallikarjunagar, Medchal Malkajgiri District 500047.
Ph: 9849317641

---

**IN THE COURT OF THE HON'BLE CHAIRMAN MACT CUM III ADDL CHIEF JUDGE: CITY CIVIL COURT AT: HYDERABAD**
**M.V.OP. NO. 730 OF 2020**

Between:
S.Karthik. ...Petitioner
And
N.Srinivas Reddy and Others. ....Respondents

To,
1. COCO (DHFL) General Insurance Company limited.,Rep by its Branch Manager.,OfficeDoor No.3-6-108,4 th Floor,Sanathana Eternal ,Opp:Tanishq Show Room ,HimayathNagar Main Road,Hyderabad
. . ....Respondent 3
Please take Notice that the above named Petitioner filed above O P against you and other for Compensation, Praying that the Hon'ble court for grant of compensation in favor of the petitioner. The Hon'ble Court posted the above case on 01-02-2024.at 10.30 am for your appearance either in person or through an advocate, failing which the case will be heard and decided on merits in your absence.
**(BY ORDER OF COURT)**
**M/s. A.Madhava Reddy, Advocate**
R/o.H.No.16-2-740/75/16,Gaddi Annaram,Dilsukh Nagar,Hyderabad.

---

**IN THE COURT OF THE HON'BLE VII ADDITIONAL JUNIOR CIVIL JUDGE, RANGA REDDY DISTRICT AT HAYATHNAGAR**
**O.S. NO.43 OF 2023**

Between:
Smt. D. Ramadevi & another ...Plaintiffs
And
Sri S. Sudhakar Reddy & others ...Defendants

**SUMMONS**

To:
**D-1. Sri** S. Sudhakar Reddy S/o: Late Kesava Reddy Aged about 75 Years, Occ; Business R/o: H.No. 16-1-28/36, Jayanagar Saidabad, Hyderabad-500059.
**D-2.** Sri Ramakrishna Vithoba Gude S/o: Late Vithoba Gude Aged about 87 Years, oce: Business R/o: H.No. 3-4-218/1, Kachiguda, Hyderabad-500027.
**D-4.** Smt. Sambaraju Vijaya Lakshmi W/o. Sambaraju Baba Venkata Gopala Krishna Rao Aged 55 years Oce: House Wife, R/o H.No. 8-3-315/C/1, Near Maheshwari apartments, Maruthi Nagar, Yousufguda, Hyd-500045
**D-5.** Smt. Beravolu Vijaya Reddy w/o Dr. G. Anantha Reddy Aged about 66 years, Oce: House Wife, R/o Quarter No. 76, LIC Colony, Opp: Indira Park, Hyd-500029
**D-7** Sri Goli Aravinda Nath, S/o. Dr. Goli Venkata Ramayya Aged about 62 years, Oce: Computer Professional, R/o 2-2-108/1, Saraswathi Nagar, P&T Colony, Hyderabad-500060
**D-8.** Sri Satti Raju Soma Sekhar S/o. S. Hanumanth Rao Aged about 55 years, Oec: Service, R/o 2-2-1137/7, New Nallakunta, Hyderabad-500044
**D-12.** Bandaru Vineel Bhargav S/o. B. Rajashekar Aged about 27 years, Oce: Private Service, R/o H.No. 4SRT Municipal Colony, Malakpet, Hyderabad-500036.
**D-13.** Smt. M. Suvarna Bai W/o. M.N. Murthy Aged about 53 years, Occ: House Wife,R/o H.No. 9-73, Lalitha Nagar Colony, Dilsukhnagar, Hyderabad-500060.
**D-17.** Sri Pathuri Srinivasa Rao S/o. P. Singaiah Aged about 56 years, Occ: Business,R/o H.No. C-169 'B' Block, Andhra colony. Malakpet, Hyderabad-500036.
Take notice that the above named Plaintiffs have filed the above suit for Declaration and perpetual injunction against all of you along with others in respect of the suit schedule properties and the same is posted to 16-02-2024 for your appearance either in person or through your pleader/advocate. Hence you are hereby directed to be present on 16-02-2024 at 10.30 am before the Hon'ble Court failing which the matter will be decided in your absence.
**//BY ORDERS OF THE HONOURABLE COURT//**
Sd/-
**S.Shekhar Reddy, D. Udayasree Advocates**
3-9-419/1, Saraswathinagar Colony,Old Check Post, L.B. Nagar, Hyderabad-74
Mobile Nos. 7989026886 & 9848092440
Counsel for the Plaintiff.

---

**PUBLIC NOTICE**
**IN THE COURT OF THE PRL. JUNIOR CIVIL JUDGE: AT BHONGIR**
**O.S.No. 163 OF 2016**

Between:
Canara Bank Bhongir Rep. by Its Manager ....Plaintiff
And
Loudi Shashikiran ....Defendant

To,
LOUDI SHASHIKIRAN, S/o.SATYANARAYANA, R/o.H-No.29-1272, VINAYAK NAGAR,MALKAJGIRI, HYDERABAD. (DEFENDANT)
Take Notice that the Plaintiff filed the above suit against you for Recovery of a sum of Rs.2,88,777/- with Future Interest and costs. As per the orders of the court, summons were sent to you several times, But summons were returned unserved.
That the case is posted at 10:30 A.M. before the court for your Appearance on 06-02-2024.
If you do not appear on the above Date, the matter will be decided Ex-parte.
//BY ORDER OF THE COURT//
**AKKINEPALLY SAMPATH KUMAR**
ADVOCATE NOTARY
H-No.3-1-51,Islampura, Bhongir Town and Mandal, Yadadri Bhongir Dist.
COUNSEL TO APGV BANK
PHONE: 242124
CELL NO.9849209858
Dt:28-01-2024
Bhongir.

---

**IN THE COURT OF THE HON'BLE XI ADDL CHIEF JUDGE, CITY CIVIL COURT, AT: HYDERABAD.**
**MV OP.NO. 2213 of 2022**

Between: -
Nanayawath Babu and others ... Petitioner
Versus
GM Metal Industries And others ... Respondents

To
R-2:- NRY TRANSPORT
EME Records, Hyd city-500 021

**NOTICE**

Whereas above petitioner's has instituted a Claim petition against you for compensation, you are hereby summoned to appear in this Court in person or Advocate on 13/2/2024 at 10.30 am o'clock in the fore noon, to answer the claim; and you are directed to produce on that day all the documents upon which you intend to rely in support of your defense.
Take notice that, in default of your appearance on the day before mentioned, the above said OP No.2213 of 2022 will be heard and determined in your absence.
**(BY ORDER OF THE COURT)**
**E.KISHORE KUMAR**
**Advocate**
H No # 17-1-383/A/3, Flat No 503, Samyuktha Sun Rise Vista Apartment,Sagar Road, Vinay Nagar Colony, Saidabad Hyderabad-500 059
Mobile Phone No. 98489 33639

---

**IN THE COURT OF THE HON'BLE PRINCIPAL SENIOR CIVIL JUDGE RANGA REDDY DISTRICT AT: L.B.NAGAR**
**O.S.NO. 652 OF 2023**

BETWEEN:
Damidi Bikshapathi & others ...Plaintiffs
AND
1. The Tahsildar Saroornagar Mandal, Ranga Reddy District
2. All concerned ...DEFENDANTS

To
All concerned (Defendant No.2)

**NOTICE**

Please take notice that the above named plaintiffs have filed above suit for declaration to declare the plaintiffs as Legal Heirs and successors to succeed his estate of Late Damidi Sumathi who died on 12.07.2018 in respect of the suit schedule property i.e All that part and parcel of Flat Nos.301 &302 in 3 rd Floor of "Sai Teja Homes each Flat having plinth area of 1207 Sq.ft total plinth area of 2414Sq.ft (including common areas) two parkings each adm.80 Sft total parking area adm.160 Sq.sft together with undivided share of land adm.34 Sq.yards for each flat, total undivided share of 68 Sq.yards out of 355 Sq.yards on plot No.31, in Sy.No.8,situated at Margadarshi colony, Saroornagar village and Mandal, R.R.District andbounded by : Boundaries for Entire Land North : Road 40ft wide, South : Road,East : Plot No.32, West : Plot No.28 and Boundaries for Flat No.301 and North: Flat No.302, South: Open to Sky, East : Corridor and Stair Case, West : Open to Sky and Boundaries For Flat No.302 bounded by : North : Open to Sky, South : Flat No.301, East : Corridor, West : Open to Sky and the matter is posted for any claims or objections from any concerned. Hence, if any persons is/are having any claims or objections they may be appear before this Hon'ble court on 12.02.2024 at 10.30AM, either in person are through on advocate duly instructed by you, with all relevantdocuments, failing which the matter will be decided on merits in ex-parte.
**// By Order of the court //**
**Suresh Kumar Pulijala**
**Advocate**
# Flat No. 202, Yadadri Apartment P.BAL REDDY Panajala Anil Kumar Colony Saroornagar, Ranga Reddy District, Telangana State
Cell No. 98480 63242

నవతెలంగాణ
సమస్త తెలుగు దినపత్రిక
ఎల్బీనగర్ - మహేశ్వరం - చార్మినార్
సోమవారం | జనవరి 29, 2024 | www.navatelangana.com

## శాంతి భద్రతలపై అవగాహనా కార్యక్రమం



నవతెలంగాణ - హస్తినాపురం

హస్తినాపురం డివిజన్‌కు చెందిన బీఆర్ఎస్ నాయకులు సంగిపేట్ నరేష్, సంచి విష్ణు ఆధ్వర్యంలో వాంబే కాలనీలో ఆదివారం శాంతి భద్రతల నేపథ్యంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మీర్‌పేట్ సీఐ కాశి విశ్వనాథ్ హాజరై మాట్లాడారు. కాలనీలలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయడం వలన అసాంఘిక కార్యకలాపాలను అరికట్టవచ్చని అన్నారు. సమస్యల పట్ల ఎప్పటికప్పుడు కంట్రోల్ రూంకు సమాచారం చేరవేయాలని సూచించారు.

## చైనా మాంజాతో చిన్నారికి గాయం



నవతెలంగాణ - హయత్ నగర్

నగరంలో చైనా మాంజాతో ఆర్మీ అధికారి మరణం మరవక ముందే ఓ చిన్నారి ఆదివారం గాయపడింది. ఎల్బీనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో రెండు సంవత్సరాల చిన్నారి కుటుంబ సభ్యులతో కలిసి ద్విచక్ర వాహనంపై వెళ్తుంది. మన్సూరాబాద్ పోచమ్మ గుడి వద్ద చైనా మాంజా చిన్నారి మెడకు చుట్టుకోవడంతో తీవ్రంగా గాయమైంది. వెంటనే చికిత్స నిమిత్తం ఓ ప్రయివేటు ఆస్పత్రికి తీసుకెళ్లారు. ఈ కేసు విషయమై ఎల్బీనగర్ పోలీసులను వివరణ కోరగా సంక్రాంతి పండుగ సందర్భంగా చైనా మాంజా నిల్వ ఉంచిన ముగ్గురిపై కేసులు నమోదు చేసినట్టు తెలిపారు.

## ఫిబ్రవరి 16న జరిగే సమ్మెను జయప్రదం చేయాలి

- సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రమోహన్

నవతెలంగాణ - ఎల్బీనగర్

ఫిబ్రవరి 16న జరిగే సమ్మెను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రమోహన్ కార్మికులకు పిలుపునిచ్చారు. జీహెచ్ఎంసీ ఎంప్లాయిస్ యూనియన్ రంగారెడ్డి జిల్లా కమిటీ సమావేశం ఆదివారం చైతన్యపురిలోని సీఐటీయూ కార్యాలయంలో ఆలేటి ఎల్లయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి చంద్రమోహన్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఫిబ్రవరి 16 కార్మికుల సమ్మె గ్రామీణ భారత్ బంద్ లో జీహెచ్ఎంసీలో పనిచేస్తున్న కార్మికులందరూ పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ప్రజా, కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని మండిపడ్డారు. జీహెచ్ఎంసీలో ఔట్సోర్సింగ్ కాంట్రాక్టు పద్ధతి రద్దు చేసి, పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. ఫిబ్రవరి 7 నుంచి 14 వరకు సర్కిల్ జోనల్ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమంలో పాల్గొని సమ్మె ను విజయవంతం చేయాలని కోరారు. పీఎఫ్, ఈఎస్ఐ ఖచ్చితంగా అమలు చేయాలన్నారు. కనీస వేతనం రూ.26000 కేటగిరి వారీగా వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. 6 గ్యారెంటీలలో మున్సిపల్ కార్మికులకు తొలి ప్రాధాన్యత ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. వయసు మీరి చనిపోయిన కార్మికుల కుటుంబాలలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని అన్నారు. బయోమెట్రిక్ హాజరులో జరుగుతున్న అవకతవకలను అరికట్టాలని డిమాండ్ చేశారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతన ఇవ్వాలని డిమాండ్ చేశారు. పారిశుధ్య సేవలో ప్రైవేటు చర్యలను ఉపసంహరించుకోవాలన్నారు. ర్యాంకి తదితర ప్రైవేట్ ఇంజనీరింగ్ కంపెనీలతో చేసుకున్న ఒప్పందాలను రద్దు చేయాలని కోరారు. గత ఒప్పందాల ప్రకారం జీహెచ్ఎంసీ కార్మికులకు ఇంటి స్థలం 120 గజాలు కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ ఎంప్లాయిస్ యూనియన్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు ఆలేటి ఎల్లయ్య జిల్లా కార్యదర్శి పి. శ్రీనివాస్, సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు మల్లెపాక వీరయ్య, జీహెచ్ఎంసీ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు జంగయ్య, జయమ్మ పద్మ యాదమ్మ చంద్రకళ, సౌందర్య, అడివమ్మా, అంజమ్మ లలిత ,అనురాధ, మంజుల తదితరులు పాల్గొన్నారు.



## 'దశల వారీగా కాలనీలను అభివృద్ధి చేస్తా'



నవతెలంగాణ-తుర్కయంజాల్

తుర్కయంజాల్ మున్సిపాలిటీ ఉమారఖాన్ గూడలోని కాలనీలను దశల వారీగా అభివృద్ధి చేస్తానని కౌన్సిలర్ కరాడి శ్రీలత అనిల్ కుమార్ అన్నారు. ఉమారఖాన్‌గూడలోని అంతర్గత మురుగు కాలువ నిర్మాణ పనులను ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ పార్టీలకతీతంగా ప్రతి కాలనీని అభివృద్ధి చేసేందుకు తన వంతు సహాయ, సహకారాలు అందిస్తానని హామీఇచ్చారు. అందుకు కాలనీవాసులు కూడా సహకరించాలని కోరారు. భవిష్యత్‌లో మరిన్ని అభివృద్ధి పనులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, మున్సిపల్ చైర్మన్ మల్ రెడ్డి అనురాధ రామ్ రెడ్డి, ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డిల సహకారాలతో వార్డును అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో నల్ల బాల్ రెడ్డి, తుల సుధాకర్ గౌడ్, నల్ల మల్లారెడ్డి, తూల వెంకటేష్ గౌడ్, సానం వెంకటేష్ గౌడ్, బండారు దానయ్య, ఓనమాల లక్మారెడ్డి, తూల బాలు గౌడ్, గడ్డం వినయ్, నల్ల ధనుష్ రెడ్డి, కాలనీవాసులు, మున్సిపల్ సిబ్బంది పంది మురళి, గడ్డం శేఖర్, యాదగిరి, బాలయ్య, జయమ్మ, కలమ్మ మంజుల, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## బంగారు భవితకు.. అత్యుత్తమ బోధన..

నిష్ణాతులైన అధ్యాపకులచే విద్యా బోధన

అపోలో మెడికల్ అకాడమీలో చేరితే దాదాపు డాక్టర్ పట్టా గ్యారెంటీ



నవతెలంగాణ - చైతన్యపురి

డాక్టర్ వృత్తి అంటేనే ఎంతో పవిత్రమైన వృత్తి. ఆ పవిత్రమైన పుణ్య కార్యానికి తన వంతుగా ఏదో చేయాలని తపనతో పోసిరెడ్డి శ్రీనివాసరెడ్డి 2019లో చైతన్యపురిలో అపోలో మెడికల్ అకాడమీ స్థాపించి..ఈ ఐదేండ్లలో ఎంతోమంది డాక్టర్లను తయారు చేశారు. స్థాపించిన అనతి కాలంలోనే ఎంతోమంది విద్యార్థులను డాక్టర్లుగా తీర్చిదిద్దే బాధ్యతను చేపట్టింది. ప్రతి విద్యార్థి పట్ల చదువుపై శ్రద్ధ కనబరచడంతో అత్యుత్తమ ఫలితాలు రాబడుతున్నారు. ప్రతి సంవత్సరం దాదాపు 600 నుండి 1000 మంది విద్యార్థులు చేరితే 70 శాతం వరకు విద్యార్థులు డాక్టర్ పట్టాను పొందుతున్నారు. ఎయిమ్స్, జిప్మర్, నీట్ లాంటి ప్రవేశ పరీక్షల్లో అత్యుత్తమ ర్యాంకులు రాబట్టడంతో ఒకసారిగా అపోలో మెడికల్ అకాడమీ రాష్ట్రస్థాయిలో బాగా పేరుగాంచింది. గ్రామీణ ప్రాంత విద్యార్థులు ఎలాంటి ఒత్తిడికి గురికాకుండా విద్యను అందించడంతో వారి సంఖ్య కూడా గణనీయంగా పెరిగింది. దానికి తోడు పేద విద్యార్థులకు పదిహేను శాతం రాయితో విద్యను అందించడంతో అకాడమీలో కోచింగ్ తీసుకునేందుకు ఆసక్తి కనబరుస్తున్నారు. విద్యార్థిని, విద్యార్థులకు విడివిడిగా హాస్టల్ క్యాంపస్లు ఉండడంతో చాలామంది స్వేచ్ఛగా చదువుపై దృష్టి సారిస్తున్నారు. ప్రతిష్టాత్మక ఎయిమ్స్‌లో అత్యధిక విద్యార్థులు సీట్స్ సాధించడం జరిగింది. ఢిల్లీ, రిషికేష్, అమరావతి, బీబీనగర్ లాంటి హాస్పిటల్ లో కూడా విద్యార్థులు చేరడం జరిగింది. అత్యుత్తమ అధ్యాపకుల బోధన వలనే మంచి ఫలితాలు రావడం, తరగతి గదిలో అధ్యాపకులు బోధించే విషయాలు పూర్తిగా విద్యార్థులకు అవగాహన వచ్చేలా శిక్షణ ఇవ్వడం అకాడమీ ప్రత్యేకత. చదువులో వెనుకబడిన విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపిస్తూ వారి సందేహాలను నివృత్తి చేస్తారు. తక్కువ ఖర్చుతోనే అత్యుత్తమ విద్యను అందజేస్తున్నారు.

### నాణ్యమైన విద్యనందించడంలో రాజీపడం



విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంలో రాజీపడే ప్రసక్తే లేదు. నాణ్యమైన విద్య తోపాటు రుచికరమైన ఆహారం కూడా అందజేస్తున్నాం. విద్యార్థుల ఉజ్వల భవిష్యత్‌ను దృష్టిలో పెట్టుకొని ర్యాంకు సాధించడం కోసం తీర్చిదిద్దేందుకు అకాడమీ ఎంతో కృషి చేస్తుంది. ప్రతి సంవత్సరం మే, జూన్ మాసాలలో అడ్మిషన్ల ప్రక్రియ ప్రారంభం అవుతుంది. పేద విద్యార్థులకు 15 శాతం రాయితీ ఇస్తున్నాం. గత సంవత్సరం నీట్‌లో 720 మార్కుల గాను 685 మార్కులు వచ్చాయి. అకాడమీని అత్యుత్తమంగా తీర్చిదిద్దేందుకు ఎమ్మెల్సీ, ప్రొఫెసర్ కోదండరాం సార్ సూచనలు కూడా తీసుకుంటాం. గత నెలలో అకాడమీకి ప్రొఫెసర్ కోదండరాం వచ్చి, విద్యార్థులకు ర్యాంకులు సాధించడంలో కష్టపడే తత్వం, అనుసరించాల్సిన వ్యూహాలపై వారి అమూల్యమైన సందేశాన్ని అందజేశారు. ఇంకా సమాజ సేవ కోసం ప్రధాన రహదారులపై బార్కేడ్లు ఏర్పాటు చేసి, ప్రమాద నివారణకు తమ వంతు కృషి చేస్తున్నాం. జీహెచ్ఎంసీ పరిధిలో ప్రధాన రహదారులపై పర్యావరణ పరిరక్షణలో భాగంగా పెద్ద కుండీలు ఏర్పాటు చేసి, చెట్లను సంరక్షిస్తున్నాం.

- అకాడమీ చైర్మన్ పోసిరెడ్డి శ్రీనివాసరెడ్డి







## నేడు జిల్లెలగూడలో నియోజకవర్గ కృతజ్ఞత సభ



నవతెలంగాణ - చైతన్యపురి

మహేశ్వరం నియోజకవర్గ ఎమ్మెల్యే పటోళ్ల సబితా ఇంద్రారెడ్డి ఆధ్వర్యంలో సోమవారం నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ కృతజ్ఞత సభను జిల్లెలగూడలోని ఎస్‌వైఆర్ గార్డెన్‌లో నిర్వహించనున్నట్టు నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి మురుకుంట్ల అరవింద్ శర్మ తెలిపారు. ఆర్కేపురంలోని పార్టీ కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. భారీ మెజార్టీతో గెలిపించిన నియోజకవర్గ ప్రజలకు కృతజ్ఞతలతో ఉదయం 10 గంటలకు సమావేశాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, వివిధ చైర్మన్ లు, డైరెక్టర్‌లు కార్యకర్తలు, ఉద్యమ నాయకులు, అభిమానులు పాల్గొనాలని పిలుపునిచ్చారు.

## పార్కుల అభివృద్ధికి కృషి చేస్తాం : సుధీర్ రెడ్డి



నవతెలంగాణ - హస్తినాపురం

ఎల్బీనగర్ నియోజకవర్గంలో పార్కుల అభివృద్ధికి కృషి చేస్తాం అని ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి అన్నారు. హస్తినాపురం డివిజన్ పరిధి లోని హుడా భారతి నగర్ కాలనీలో ఉన్న పార్కును ఆదివారం స్థానిక బీఆర్ఎస్ నాయకులతో కలిసి ఎమ్మెల్యే సందర్శించారు. ఈ సందర్భంగా కాలనీలో ఉన్న పార్కుల్లో వ్యర్థాలు వేయడం, దీన స్థితిలో ఉన్న ప్రహారి గోడను ఆధునీకరించాలని స్థానికులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. స్పందించిన ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్కులను అత్యాధునిక హంగులతో తీర్చిదిద్ది, రాబోయే రోజుల్లో పచ్చదనం ఉట్టిపడేలా చేస్తామని హామీఇచ్చారు. వాకర్స్ కోసం అద్భుతమైన వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేస్తామని, ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా పోలీస్ పెట్రోలింగ్ కూడా ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకుంటామని అన్నారు. ఎమ్మెల్యే వెంట బీఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు ఆందోజ్ సత్యం చారి, సీనియర్ నాయకులు పద్మాశ్రీనివాస్ నాయక్, నాగి రెడ్డి, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## ఐక్యమత్యంగా ఉన్నప్పుడే సమస్యలు పరిష్కారం

- విశ్వ బ్రాహ్మణ సంఘం జాతీయ అధ్యక్షులు రాంగాచారి



నవతెలంగాణ-బడంగ్ పేట్

విశ్వ బ్రాహ్మనులు ఐక్య మత్యంగా ఉన్నప్పుడే తమ హక్కులు, సమస్యలను పరిష్కరించుకోవచ్చు అని విశ్వ బ్రాహ్మణ సంఘం జాతీయ అధ్యక్షులు పులిగీల రాంగాచారి అన్నారు. మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న నాదర్ గుల్ గ్రామంలోని తోట జన్న రెడ్డి గార్డెన్‌లో విశ్వ బ్రాహ్మణ ఆత్మీయ సమ్మేళనాన్ని ఆదివారం వ్యవస్థాపకులు వెములకొండ జంగాచారి, గాన్నోజు రాజుచారి, పులియోజు వెంకటచారి వారి బృందం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2020లో రూ.లక్షతో ఏర్పడిన ఈ సంఘం ఈరోజు కోటి రూపాయలు జమకావడం ఎంతో హర్షనీయమన్నారు. సంఘం సభ్యులు చనిపోతే వారి పిల్లలకు సంఘం ద్వారా రూ.4.00.000 చెక్ అందజేయడం జరిగిందన్నారు. ఇక ముందు సంఘంలో సభ్యులైన వారు ఇంటి పెద్ద చనిపోయినా వితంతు పింఛన్ ఇచ్చే విధంగా ప్రణాళిక చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు వేములవాడ మధన్ మోహన్ చారి, రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు లచునూర్ సర్పంచ్ పులిగిళ్ళ శ్రీనివాస్ చారి, మీర్‌పేట్ కార్పొరేటర్ పసునూరి భిక్షపతి చారి, మహేశ్వరం మను మయ సంఘం అధ్యక్షుడు రయపల్లి కృష్ణమచారి, సంఘం నాయకులు ప్రశాంత్, నరేష్, సురేష్, బ్రంహచారి, నాయనా చారి సోమచారి, శ్రీహరి, శీనివాస్ చారి, రాము చారి, మహేష్ చారి తదితరులు పాల్గొన్నారు.



హైదరాబాద్, కర్మన్ ఘాట్‌లోని శ్రీలక్ష్మి కన్వెన్షన్ హాల్లో బ్రహ్మర్షి రాజేశ్వర శర్మ ఆధ్వర్యంలో ఆదివారం లోక కల్యాణార్థం, ప్రపంచ శాంతి కోసం కాశీ విశ్వనాథ స్వామి వారి దివ్య సన్నిధి కాశీ క్షేత్రం నుండి తీయబడిన ప్రత్యేక వన మూలికల చేత ప్రత్యేక యజ్ఞము నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ పూర్వ చైర్మన్, ఐవీఎఫ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు, ఐవీఎఫ్ నేషనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పల శ్రీనివాస్ గుప్త, లక్ష్మీ కన్వెన్షన్ యాజమాన్యం శ్రీను, సురేష్, బాలరాజు, సూరిశెట్టి శ్రీనివాస్ గుప్త, సూరిశెట్టి సురేష్ గుప్త, సూరిశెట్టి బాలరాజు గుప్త, ఆర్యవైశ్య నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

నవతెలంగాణ- నాగోల్

## టార్గెట్ సబితమ్మ..?




- మేయర్ కుర్చీ కోసం.. బీజేపీ, కాంగ్రెస్ దోస్తీ..?
- సిద్ధాంతాలు పక్కనపెట్టి పదవి కోసం విరుద్ధ మైత్రి..
- అంతా తానై చక్రం తిప్పుతున్న కాంగ్రెస్ నేత..?
- మీర్ పేట్ మేయర్ డిప్యూటీ మేయర్ పై అవిశ్వాసానికి రెడీ..
- నేడో రేపో కలెక్టర్ కు నోటీస్ ఇవ్వనున్న కార్పొరేటర్లు..

నవతెలంగాణ - మీర్ పేట్

దేశంలో రెండు జాతీయ పార్టీలైన కాంగ్రెస్, బీజేపీలు సిద్ధాంతాల పరంగా శత్రువులుగా నడుస్తున్నాయి.. కానీ దానికి విరుద్ధంగా మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లో మేయర్ కుర్చీ కోసం మిత్రులుగా మారుతున్నాయి. మున్సిపల్ చట్టం ప్రకారం పాలకవర్గంలో మేయర్, డిప్యూటీ మేయర్ పై అవిశ్వాసం పెట్టాలంటే నాలుగు సంవత్సరాలు పూర్తి అవ్వాలి. మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పాలకవర్గం ఏర్పాటు చేసి నాలుగు సంవత్సరాల పదవీ కాలం పూర్తైంది. దీంతో మేయర్ భర్తపై అసంతృప్తితో ఉన్న బీఆర్ఎస్ కార్పొరేటర్ల సహకారంతో బీజేపీ, కాంగ్రెస్ పార్టీల కార్పొరేటర్లు మేయర్, డిప్యూటీ మేయర్ పై అవిశ్వాసానికి సిద్ధమయ్యారు. బీజేపీ - మేయర్, కాంగ్రెస్- డిప్యూటీ మేయర్ పదవి ఒప్పందంతో అవిశ్వాసం నోటీస్ కలెక్టర్‌కు ఇవ్వనున్నట్లు సమాచారం. ఇప్పటికే మూడోవంతు కార్పొరేటర్లు సంతకాలు సైతం పెట్టారని కార్పొరేటర్లు చెప్తున్నారు.

బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు కేవలం మేయర్, డిప్యూటీ మేయర్ కుర్చీపై ఆశతో ఒకటి అవుతున్నాయి అనుకుంటే పొరపాటే..ప్రస్తుత ఎమ్మెల్యే, మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డికి సుదీర్ఘ కాలంగా రాజకీయ ప్రత్యర్థిగా ఓ నాయకుడు పోటీ చేసిన ప్రతిసారి ఓటమి పాలవుతున్నారు. ఎలాగైనా సబితా ఇంద్రారెడ్డిని రాజకీయంగా దెబ్బకొట్టాలనే ఉద్దేశంతో మేయర్, డిప్యూటీ మేయర్‌పై అవిశ్వాసం పెట్టించి, నియోజకవర్గ పరిధిలో బీఆర్ఎస్ పార్టీని, రాష్ట్రంలో సబితమ్మ ఉనికిని బలహీనపర్చాలని నియోజకవర్గ కాంగ్రెస్ ముఖ్య నాయకుడు పక్క ప్లాన్ ప్రకారం అవిశ్వాసం పథకం పన్నినట్లు మహేశ్వరం నియోజకవర్గ రాజకీయ వర్గాల్లో గుసగుసలు వినిపిస్తున్నాయి. బీఆర్ఎస్ కార్పొరేటర్లు కొంత మంది మేయర్ భర్త తీరుపై, డిప్యూటీ మేయర్ పై అసంతృప్తిగా చాలా రోజులుగా ఉన్నారు. దీన్ని ఆసరాగా తీసుకుని అంతా తానై చక్రం తిప్పుతూ, కార్పొరేటర్లకు ఫండింగ్ సైతం ఆ నాయకుడే చేస్తున్నారని కార్పొరేటర్లు బహిరంగంగానే చెపుతున్నారు.

**మేయర్ అయ్యేంతవరకే బీజేపీ.. తర్వాత..?**

మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పాలకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు బలం లేకపోయినా తమ వశం చేసుకోవడానికి తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్లు 7, బీజేపీ కార్పొరేటర్లు 14, బీఆర్ఎస్ కార్పొరేటర్లు 25 మంది ఉన్నారు. అవిశ్వాసం నోటీస్ ఇవ్వాలంటే 31మంది కార్పొరేటర్లు సంతకాలు చేయాలి. కానీ ఈ పార్టీకి సరైన మెజారిటీ లేదు. అందుకని బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు దోస్తీ కట్టి బీజేపీ మేయర్, కాంగ్రెస్ డిప్యూటీ మేయర్ పదవి అని ఒప్పందం చేసుకొని బీఆర్ఎస్ పార్టీలోని అసమ్మతి కార్పొరేటర్లతో అవిశ్వాసం పెడుతున్నట్లు సమాచారం. అయితే అవిశ్వాసం నెగ్గిన తర్వాత బీజేపీ మేయర్ పదవి పొందిన కొద్దిరోజులకే అభివృద్ధి పేరుతో మేయర్‌ను అధికార కాంగ్రెస్ పార్టీలోకి తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు అంతర్లీనంగా ఆలోచనలు చేసినట్లు తెలుస్తోంది.

మరి బీజేపీ పార్టీ కాంగ్రెస్ పార్టీతో చేతులు కలిపి అవిశ్వాసంలో పాల్గొని ముందుకు వెళ్తారా..? వెళితే అవిశ్వాసం నెగ్గుతుందా..? బీజేపీ మేయర్ నెగ్గితే..బీజేపీలోనే ఉంటారా..? అభివృద్ధి పేరుతో అధికార పార్టీ కాంగ్రెస్ లో చేరుతారా..? వేచి చూడాలి మరి..

## కూలీల అడ్డాల వద్ద కనీస వసతులు కల్పించాలి




- భవన నిర్మాణ కార్మిక సంఘం డిమాండ్

నవతెలంగాణ -నాగోల్

సరూర్‌నగర్ సర్కిల్ ప్రాంతంలోని కూలీల (కార్మికుల) అడ్డాల వద్ద కనీస వసతులు కల్పించాలని భవన నిర్మాణ కార్మిక సంఘం సీఐటీయూ రంగారెడ్డి జిల్లా కోశాధికారి గోకమల్ల చైతన్య, సరూర్‌నగర్ సర్కిల్ కన్వీనర్ మల్లెపాక వీరయ్యలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సరూర్‌నగర్ సర్కిల్‌లోని న్యూ నాగోల్ భవన నిర్మాణ కార్మిక సంఘం, సీఐటీయూ ఆధ్వర్యంలో ఆదివారం నూతన సంవత్సర డైరీ, క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన వారు మాట్లాడుతూ..అడ్డాల వద్ద కనీస వసతులు లేకపోవడంతో కూలీలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. భవన నిర్మాణ కార్మికుల్లో 60 ఏండ్లు నిండిన వారికి పెన్షన్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. బోర్డులో ఉన్న కార్మికులకు పెండ్లి కానుకగా, ప్రసవ సమయంలో ఇస్తున్న రూ.30 వేలకు గాను రూ.1,50,000 వరకు పెంచాలని, సాధారణంగా మరణించిన వారికి రూ.ఐదు లక్షలు, ప్రమాదవశాత్తు మరణించిన వారికి రూ.15 లక్షలు ఇవ్వాలని కోరారు.

నూతన సంవత్సర డైరీలో కార్మికులకు సంబంధించిన అన్ని పథకాలను పొందుపరచడం జరిగిందన్నారు. ప్రతి కార్మికుడు వాటిని అవగాహన చేసుకుని, సద్వినియోగపరుచుకోవాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన కార్మిక వ్యతిరేక చట్టాలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఫిబ్రవరి 16న నిర్వహించనున్న దేశవ్యాప్త సమ్మెలో కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం సీఐటీయూ న్యూ నాగోల్ కమిటీ నాయకులు డి.రవి, ఎండి.లతీఫ్, టీ. బాలస్వామి, ఎల్ శంకర్, కే చంద్రయ్య, వి సైదులు, సిహెచ్ బాలు, ఎస్ ఎల్లయ్య ,ప్రభాకర్ ,శేఖర్ ,బాలస్వామి, జంగయ్య, పర్వతాలు, జగన్, వెంకట్, రాములు తదితరులు పాల్గొన్నారు.

# న్యాయమూర్తులను తొలగించే అభిశంసన తీర్మానాన్ని ముందు ఏ సభలో ప్రవేశ పెట్టాలి?



డాక్టర్ అలీ సార్
భారత రాజ్యాంగ నిపుణులు
9494228002

1. అయోధ్యలోని వివాదాస్పద భూమి రాంలల్లా విరాజ్మాన్‌కే చెందుతుందని ఎంతమందితో కూడిన సుప్రీంకోర్టు ధర్మాసనం తీర్పునిచ్చింది.
   1. 6 2. 10 3. 4 4. 5
2. పిల్ అనే భావన భారతదేశంలో ప్రాచుర్యాన్ని కల్పించిన సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తులు?
   1. పి యస్ భగవతి 2. వైవి చంద్రచుడ్ 3. వి.ఆర్. కృష్ణ అయ్యర్ 4. పై అందరూ
3. 49వ భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి ఎవరు?
   1. ఎన్ వి రమణ 2. డి.వై. చంద్రచుడ్ 3. యూ యూ లలిత్ 4. వై వి చంద్రచుడ్
4. సుప్రీంకోర్టులో న్యాయమూర్తులుగా పనిచేయని మహిళలు?
   1. భానుమతి 2. రూమపాల్ 3. హిమకోహ్లీ 4. రమాదేవి
5. ప్రాథమిక హక్కుల పరిరక్షణ కోసం న్యాయస్థానాలకు న్యాయ సమీక్ష అధికారం కల్పించాలని పేర్కొన్నవారు?
   1. కె యం మున్షి 2. అంబేద్కర్ 3. కె టీ షా 4. బాబు రాజేంద్రప్రసాద్
6. అమెరికా సుప్రీంకోర్టు ఏ కేస్ లో మొదటిసారిగా "న్యాయసమీక్ష" అనే భావనకు పునాదులు వేసింది.
   1. సజ్జన్ సింగ్ Vs రాజస్థాన్ 2. మార్బురి Vs మడిసిన్ 3. కామన్ కాస్ కేస్ 4. ఏదీకాదు
7. శాసన శాఖ శాసనాలు, కార్యనిర్వాహక శాఖ యొక్క పరిపాలన చర్యలు రాజ్యాంగ విరుద్ధంగా ఉంటే దానిని ఈక్రింది విధంగా పేర్కొంటారు?
   1. అమికస్ క్యూరి 2. అల్ట్రా వైర్స్ 3. ఇంట్రా వైర్స్ 4. ఎక్స్ట్రా వైర్స్
8. క్రింది ఏ రాజ్యాంగ సవరణ చట్టం ద్వారా మొదటిసారిగా న్యాయస్థానాలకు న్యాయ సమీక్ష అధికారం తొలగించబడింది.
   1. 25వ రాజ్యాంగ సవరణ 2. 43వ రాజ్యాంగ సవరణ 3. 42వ రాజ్యాంగ సవరణ 4. 44వ రాజ్యాంగ సవరణ
9. భారతదేశంలో న్యాయవ్యవస్థ పితామహుడిగా ఎవరిని అంటారు?
   1. కారన్ వాలిస్ 2. విలియం బెంటింగ్ 3. లార్డ్ మెకాలే 4. లార్డ్ మిటో
10. రెగ్యులేటింగ్ చట్టం ప్రకారం ఏర్పడిన తొలి సుప్రీం కోర్టులో న్యాయమూర్తులు.
    ఎ. హెచ్ జె కానియా బి. ఛాంబర్లీన్ సి. లేమియోస్టార్ డి. హైడ్
    1. ఎ, డి, సి 2. బి, సి, డి 3. ఎ, బి, సి 4. ఎ, బి, సి, డి
11. ఫెడరల్ కోర్టు తొలి ప్రధాన న్యాయమూర్తి.
    1. సర్ ఎలిజ ఇంఫె 2. మౌరిస్ గ్వయర్ 3. పాట్రిక్ స్పెన్స్ 4. హెచ్ జె కానియా
12. ఫెడరల్ కోర్టు స్థానంలో ప్రస్తుత సుప్రీం కోర్టు ఏ సంవత్సరంలో ఏర్పాటు అయ్యింది?
    1. 1947 2. 1935 3. 1950 4. 1952
13. న్యాయవాదిగా పనిచేసి నేరుగా సుప్రీంకోర్టుకు న్యాయమూర్తి అయిన రెండవ తెలుగు వారు?
    1. లావు నాగేశ్వరరావు 2. ఎన్ వి రమణ 3. కొక సుబ్బారావు 4. పీ యెస్ నరసింహ
14. 127వ నిబంధన ప్రకారం తాత్కాలిక న్యాయమూర్తులు గరిష్టంగా ఎంతకాలం పదవిలో వుంటారు?
    1. 3 సంవత్సరాలు 2. 1 సంవత్సరం 3. 4 సంవత్సరాలు 4. 2 సంవత్సరాలు
15. న్యాయమూర్తులను తొలగించే తీర్మానాన్ని లోక్‌సభలో ప్రవేశపెట్టాలంటే ఎంత మంది సభ్యుల మద్దతు ఉండాలి.
    1. 10 2. 50 3. 100 4. 25



16. న్యాయమూర్తుల తొలగింపు తీర్మానాన్ని సభ అధ్యక్షులు ఆమోదించి విచారణ కమిటీకి ఆదేశిస్తారు. ఈ కమిటీలో ఎంతమంది ఉంటారు?
    1. 5 2. 3 3. 4 4. 6
17. క్రింది వాటిలో సరైనది/ సరైనవి గుర్తించండి.
    1. సుప్రీంకోర్టు రాజ్యాంగానికి సంరక్షణ కర్తగా పనిచేస్తుంది.
    2. ప్రజలు కానీ ప్రభుత్వం కానీ పౌరుల ప్రాథమిక హక్కులకు భంగం కలిగిస్తే సుప్రీంకోర్టు సంరక్షిస్తుంది.
    3. ఎ మరియు బి 4. పై ఏదీకాదు
18. సుప్రీంకోర్టు అధికార పరిధి విస్తరింపజేసే అధికారం..
    1. రాష్ట్రపతి 2. రాజ్యసభ 3. పార్లమెంట్ 4. కొలీజియం
19. కోర్టు తనకు తాను స్వతహాగా కేసులను విచారించడాన్ని ఏమని అంటారు.
    1. అమికస్ క్యూరి 2. కోర్టు ఆఫ్ రికార్డ్ 3. పిల్ 4. సుమోటో కేస్
20. అంతర్జాతీయ న్యాయస్థానం ప్రధాన కార్యాలయం ఎక్కడ కలదు.
    1. జెనివా 2. వాషింగ్టన్ 3. రోమ్ 4. దిహేగ్
21. కేరళ రాష్ట్ర మంత్రిగా పనిచేసి సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా నియామకం అయిన ఏకైక వ్యక్తి ఎవరు?
    1. సుభాష్ రెడ్డి 2. వి. ఆర్. కృష్ణ అయ్యర్ 3. కె.జి. బాలకృష్ణన్ 4. భగవతి
22. సుప్రీంకోర్టుకు తపాలా శాఖ ప్రత్యేక పిన్‌కోడ్ ను ఏ సంవత్సరం కేటాయించింది?
    1. 2013 2. 2015 3. 2005 4. 2021
23. ఇటీవల కాలంలో సుప్రీంకోర్టుకు న్యాయమూర్తిగా నియామకం అయిన జె కె మహేశ్వరి ఏ రాష్ట్ర హైకోర్టుకు ప్రధాన న్యాయమూర్తిగా పనిచేశారు?
    1. ఆంధ్రప్రదేశ్ 2. తెలంగాణ 3. గుజరాత్ 4. కర్ణాటక
24. ఇటీవల కాలంలో సుప్రీంకోర్టుకు న్యాయమూర్తిగా నియామకం అయిన హిమకోహ్లీ ఏ రాష్ట్ర హైకోర్టుకు ప్రధాన న్యాయమూర్తిగా పనిచేశారు.
    1. సిక్కిం 2. తెలంగాణ 3. గుజరాత్ 4. కర్ణాటక
25. ఇటీవల కాలంలో సుప్రీంకోర్టుకు నియామకం అయిన తొమ్మిది మంది న్యాయమూర్తులలో ఎంతమందికి 2027లో ప్రధాన న్యాయమూర్తి అయ్యే అవకాశం కలదు.
    1. 1 2. 2 3. 3 4. 4
26. సుప్రీంకోర్టులో ఇప్పటివరకు ప్రధాన న్యాయ మూర్తులుగా పనిచేసిన తెలుగువారు?
    1. 1 2. 3 3. 4 4. 2
27. డివై చంద్రచూడ్ సుప్రీంకోర్టుకు ఎన్నవ ప్రధాన న్యాయమూర్తి?
    1. 50 2. 49 3. 48 4. 47
28. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా పనిచేసి పదవి విరమణ తరువాత రాష్ట్రపతిగా పోటీచేసి ఓడిపోయిన వారు?
    1. కోక సుబ్బారావు 2. హిదయతుల్లా 3. గజేంద్ర గడ్కర్ 4. ఎస్ఎమ్ సిక్రీ
29. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి అయిన రెండవ తెలుగువారు ఎవరు?
    1. లావు నాగేశ్వరరావు 2. కొక సుబ్బారావు 3. సుభాష్ రెడ్డి 4. యస్ వి రమణ
30. క్రింది వాటిలో సరైన వాటిని గుర్తించండి.
    1. రాజ్యాంగ సవరణలను విచారించే అధికారం హైకోర్టుకు లేదు
    2. రాజ్యాంగ సవరణలకు విచారించే అధికారం సుప్రీంకోర్టుకు కలదు
    3. 1 మరియు 2 4. ఏదీ కాదు
31. హైకోర్టు ఇచ్చిన తీర్పులపై సుప్రీంకోర్టు అప్పీళ్ళను విచారించే అధికారం కలదు. అయితే హైకోర్టు అనుమతి అవసరం ఒకవేళ హైకోర్టు అనుమతి నిరాకరిస్తే ఏ నిబంధన ప్రకారం ప్రత్యేక అనుమతి వివాదాల రూపంలో అప్పీళ్ళను స్వీకరిస్తుంది.
    1. 131 2. 142 3. 136 4. 222
32. భారత రాజ్యాంగంలో 132వ నిబంధన దేనిని తెలియజేస్తుంది.
    1. రాజ్యాంగ పరమైన వివాదాలు 2. క్రిమినల్ వివాదాలు 3. సివిల్ వివాదాలు 4. పైవన్నీ
33. ఇప్పటి వరకు అభిశంసన తీర్మానం ద్వారా ఎంతమంది న్యాయమూర్తులు తొలగించబడ్డారు?
    1. 2 2.1 3. 3 4. తొలగించబడలేదు
34. న్యాయమూర్తుల తొలగింపు తీర్మానాన్ని రాజ్యసభలో ప్రవేశ పెట్టాలంటే ఎంతమంది సభ్యుల మద్దతు ఉండాలి.
    1. 50 2. 100 3. 10 4. 20
35. 121వ రాజ్యాంగ సవరణ బిల్లుపై రాష్ట్రపతి ఆమోద ముద్ర వేశారు?
    1. 31.12.2014 2. 13.4.2015 3. 8.12.2014 4. 10.13.2014
36. న్యాయమూర్తుల నియామకం విషయంలో ప్రధాన న్యాయమూర్తి సలహాను రాష్ట్రపతి పాటించవలసిన అవసరం లేదని సుప్రీంకోర్టు ఏ కేసులో తీర్పునిచ్చింది?
    1. మొదటి జడ్జెస్ కేసు 2. రెండవ జడ్జెస్ కేసు 3. మూడవ జడ్జెస్ కేసు 4. ఏదీకాదు
37. జాతీయ న్యాయ నియామకాల కమిషన్‌లో ఎంత మంది ఉండేవారు?
    1. 4 2. 6 3. 8 4. 10
38. జాతీయ న్యాయ నియామకాల కమిషన్ ఎప్పటి నుండి అమల్లోకి వచ్చింది.
    1. 13.4.2015 2. 8.12.2014 3.10.13.2014 4. 31.12.2015
39. న్యాయమూర్తుల సంఖ్యను చివరిసారిగా 31 నుండి 34 కు ఏ సంవత్సరంలో పెంచారు?
    1. 2021 2. 2019 3. 2009 4. 2018
40. న్యాయవాదిగా పనిచేసి నేరుగా సుప్రీంకోర్టు న్యాయమూర్తి ఐన తొలివారు?
    1. కులదీప్‌సింగ్ 2. సంతోష్ హెగ్డే 3. యస్ యమ్ సిక్రీ 4. ఎవరు కాదు
41. ఫెడరల్ కోర్టుకు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తిగా పనిచేసినవారు?
    1. యస్ వరదాచారి 2. మౌరిస్ గ్వయర్ 3. లేమియోస్టార్ 4. పై ఎవరూ కాదు
42. ఫెడరల్ కోర్టు ఏ సంవత్సరం నుండి అమల్లోకి వచ్చింది?
    1. 1726 2. 1935 3. 1937 4. 1950
43. ఫెడరల్ కోర్టు చివరి ప్రధాన న్యాయమూర్తి ఎవరు?
    1. పాట్రిక్ స్పెన్స్ 2. వరదాచారి అయ్యర్ 3. మౌరిస్ గ్వయర్ 4. హెచ్ జె కానియా
44. జాతీయ న్యాయ నియామకాల కమిషన్‌కు ఛైర్మన్‌గా వ్యవహరించింది ఎవరు?
    1. న్యాయశాఖ మంత్రి 2. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి 3. రాష్ట్రపతి 4. ప్రధానమంత్రి
45. 2002లో రాజ్యాంగ పునఃసమీక్ష కమిషన్ న్యాయ మూర్తుల పదవి విరమణ వయసు ఎంతకు పెంచాలని సిఫార్సు చేసింది.
    1. 68 2. 70 3. 66 4. 67
46. క్రింది వాటిలో సరైంది గుర్తించండి.
    1. ప్రధాన మరియు ఇతర న్యాయమూర్తుల నెలసరి వేతనం 280000
    2. పదవీకాలంలో వీరి జీతభత్యాలు తగ్గించరాదు
    3. 1 మరియు 2 4. ఏదీకాదు
47. అంతర్జాతీయ న్యాయస్థానం న్యాయమూర్తుల పదవీకాలం?
    1. 9 సంవత్సరాలు 2. 10 సంవత్సరాలు 3. 5 సంవత్సరాలు 4. 6 సంవత్సరాలు
48. క్రింది వాటిలో న్యాయ సమీక్షకు అవకాశం లేని అంశాలను గుర్తించండి.
    1. కేంద్రమంత్రి మండలి రాష్ట్రపతికి సలహాలు ఇవ్వడం
    2. రెండవ షెడ్యూల్‌లో పేర్కొన్న జీతభత్యాలు
    3. పార్లమెంట్ కార్యక్రమాలు 4. పైవన్నీ
49. న్యాయమూర్తులను తొలగించే అభిశంసన తీర్మానాన్ని ముందు ఏ సభలో ప్రవేశ పెట్టాలి?
    1. లోక్‌సభ 2. రాజ్యసభ 3. లోక్‌సభ లేదా రాజ్యసభ 4. పై ఏదీకాదు
50. ప్రస్తుత ప్రధాన న్యాయమూర్తి డివై చంద్రచూడ్ గారి నాన్నగారు అయిన వైవి చంద్రచూడ్ సుప్రీంకోర్టుకు ఎన్నవ ప్రధాన న్యాయమూర్తి?
    1. 13వ 2. 14వ 3. 15వ 4. 16వ

**సమాధానాలు**

| | | | | |
|---|---|---|---|---|
| 1.4 | 2.4 | 3.3 | 4.4 | 5.1 |
| 6.2 | 7.3 | 8.3 | 9.1 | 10.2 |
| 11.2 | 12.3 | 13.4 | 14.4 | 15.3 |
| 16.2 | 17.3 | 18.3 | 19.4 | 20.4 |
| 21.2 | 22.1 | 23.1 | 24.2 | 25.3 |
| 26.4 | 27.1 | 28.1 | 29.4 | 30.3 |
| 31.3 | 32.1 | 33.4 | 34.1 | 35.1 |
| 36.1 | 37.2 | 38.1 | 39.2 | 40.3 |
| 41.1 | 42.3 | 43.4 | 44.2 | 45.1 |
| 46.2 | 47.1 | 48.4 | 49.3 | 50.4 |

# పదోన్నతులకు టెట్ అర్హతపై ప్రభుత్వం పునరాలోచించాలి



జుర్రు నారాయణ యాదవ్
9494019270

"ఎంకి పెళ్లి సుబ్బి చావుకొచ్చినట్లుంది" విద్యా హక్కు చట్టం ఉపాధ్యాయ పదోన్నతులకు టెట్ తప్పనిసరి చేయటం.విద్యా హక్కు చట్టం, జాతీయ ఉపాధ్యాయ విద్యా మండలి (ఎన్ సి టి ఈ)నిబంధనల ప్రకారం ఉపాధ్యాయులు పదోన్నతి పొందాలంటే టెట్‌లో ఉత్తీర్ణత తప్పనిసరి. ఈ విషయంపై టెట్లో అర్హత సాధించిన కొంతమంది ఉపాధ్యాయులు కోర్టును ఆశ్రయించడంతో పదోన్నతుల ప్రక్రియ ఆగిపోయింది. ప్రస్తుతం పదోన్నతి పొందాలంటే టెట్ ఉత్తీర్ణత సాధించాలని విద్యాశాఖ నిర్ణయించడంతో వేలాది మంది ఉపాధ్యాయుల్లో ఆందోళన నెలకొంది. ఎప్పుడో 20, 25 సంవత్సరాల క్రితం పాఠశాల ఉపాధ్యాయులుగా నియమించబడ్డ వారు స్కూల్ అసిస్టెంట్లుగా పదోన్నతి పొందాలంటే ఈ వయసులో టెట్ రాసి ఉత్తీర్ణత సాధించడం సాధ్యమౌతుందా?

**ప్రభుత్వ పాఠశాలలపై తీవ్ర ప్రభావం**

ఉపాధ్యాయులు పదోన్నతి పొందాలంటే టెట్‌లో తప్పనిసరిగా ఉత్తీర్ణత సాధించాలనే విద్యా శాఖ నిర్ణయం ప్రభుత్వ పాఠశాలలపై తీవ్ర ప్రభావం చూపుతుంది. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటికే సుమారు 19వేల ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. కేవలం 2012 డి ఎస్ సి,2017 టిఆర్‌టి ద్వారా నియామకమైన సుమారు 20వేల మంది ఉపాధ్యాయులకు మాత్రమే టెట్ అర్హత ఉంది. ఇప్పటికే సుమారు పది వేల మంది ఉపాధ్యాయులు టెట్ పాసై ఉండవచ్చు. మొత్తంగా 30 వేల మంది ఉపాధ్యాయులు మాత్రమే టెట్‌లో అర్హత కలిగి ఉన్నారు. సుమారు ఒక లక్ష మంది ఉపాధ్యాయులు టెట్ పరీక్ష రాయలేదు.టెట్ అర్హత నేపథ్యంలో పదోన్నతుల ప్రక్రియ వాయిదా వేయడం వల్ల ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత తీవ్రమౌతుంది. దాని వల్ల ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థులు నష్టపోతారు. అలా అని టెట్ అర్హత గల వారితోనే పదోన్నతుల ప్రక్రియ నిర్వహిస్తే సీనియర్ ఉపాధ్యాయులు తీవ్రంగా నష్టపోయి, సుదీర్ఘ కాలంగా ఎదురుచూస్తూ పదోన్నతులు లేకుండానే రిటైర్డ్ అవుతారు.

**విద్యాశాఖ తాత్సర్యం**

ప్రధానోపాధ్యాయుల, ఇతర శాఖలలో పదోన్నతుల కోసం జీఓటి, ఈఓటి లాంటి శాఖాపరమైన పరీక్షలు ప్రతి సంవత్సరం నిర్వహిస్తారు.అదే మాదిరి విద్యాహక్కు చట్టం అమలులోకి వచ్చినప్పటి(2010) నుంచే ఉపాధ్యాయ పదోన్నతులకు కూడా టెట్ తప్పనీసరి చేస్తూ అమలు చేసి ఉంటే ప్రారంభంలోనే ఉపాధ్యాయులు దానిపై దృష్టి పెట్టి పరీక్షలు రాసి పాస్ అయ్యి ఉండేవారు. 2010లోనే ఎన్ సి టి ఇ ఈ నిబంధనలు అమలులోకి తెచ్చింది. 2012,2017 ఉపాధ్యాయ నియామకాల్లో ఈ నిబంధనలు అమలు చేసిన విద్యాశాఖ పదోన్నతిలో కూడా ఎందుకు అమలు చేయలేదు?. విద్యాహక్కు చట్టం ప్రకారం పదోన్నతిలో టెట్ తప్పనిసరి కావడంతో 2015 లోపు ఉత్తీర్ణులు కావాలని కేంద్రం గడువు ఇచ్చింది. అయినా ఆ దిశగా విద్యాశాఖ చర్యలు ఎందుకు తీసుకోలేదు?. కేంద్రం మరొక మారు ఐదు సంవత్సరాల గడువు పెంచుతూ 2019 వరకు ఉత్తీర్ణులు కావాలని ఉత్తర్వులు జారీ చేసింది. అయిన అప్పుడెందుకు విద్యా శాఖ అమలు చేయలేదు?.

ఎన్ సి టి ఇ గెజిట్ నోటిఫికేషన్ 23-8-2010 పేరా 4 ప్రకారం అప్పటికే ఇన్ సర్వీస్‌లో ఉన్న ఉపాధ్యాయులకు రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక అనుమతితో మినహాయింపు ఇవ్వవచ్చుGO MS no 36 dt 23-12-2015 ప్రకారం ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ నుంచి మినహాయింపు ఇవ్వబడింది.కానీ ఇప్పుడు టెట్ ఉంటేనే పదోన్నతులకు అర్హులు అని నిర్ణయించడం ఎంతవరకు సమంజసం. గత తొమ్మిది సంవత్సరాలుగా పదోన్నతులు లేక నిరాశతో ఉన్న ఉపాధ్యాయులకు పదోన్నతుల ప్రక్రియ ప్రారంభమైన ఈ సందర్భంగా టెట్ తప్పనిసరి అని నిర్ణయిస్తే వెంటనే వారు ఎలా అర్హత సాధిస్తారు?.ఈ చర్య వల్ల సుమారు దశాబ్ద కాలంగా పదోన్నతులకోసం ఎదురు చూస్తున్న వేలాది మంది ఉపాధ్యాయుల ఆశల్లో నీళ్ల చల్లినట్లు కాదా? 44 సంవత్సరాలు దాటిన వారికి టెట్ రాసే అర్హత లేదు. కాబట్టి



**20,25 సంవత్సరాల సర్వీస్ ఉన్న సీనియర్ ఉపాధ్యాయులు ఇప్పుడు తమ సబ్జెక్ట్ కాకుండా ఇతర సబ్జెక్ట్‌ను ఎలా ప్రిపేర్ కాగలరు. టెట్ అర్హత లేకుండా పదోన్నతి ఇవ్వని పక్షంలో ఇన్ సర్వీసులో ఉన్న ఉపాధ్యాయులకు పదోన్నతి కోసం ప్రత్యేక టెట్ నిర్వహించాలి. సాధారణంగా నిర్వహించే టెట్‌లా కాకుండా ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు వారు బోధించబోయే సబ్జెక్టునీ, బోధన అనుభవాన్ని, బోధన మెలకువలను పరీక్షించే విధంగా సులభతరంగా ఉండేటట్లు ప్రత్యేక టెట్ నిర్వహించాలి**

సుమారు 20,25 సంవత్సరాలు ఉపాధ్యాయ వృత్తిలో ఉన్న ఉపాధ్యాయులకు వారి బోధన అనుభవాన్ని దృష్టిలో ఉంచుకొని,ఈ వయసులో వారికి ఉన్న బరువు, బాధ్యతలను దృష్టిలో ఉంచుకొని 45 సంవత్సరాలు దాటిన ఉపాధ్యాయులకు పదోన్నతిలో టెట్ పరీక్ష నుంచి మినహాయింపు ఇవ్వాలి.

**ప్రత్యేక టెట్ అవసరం**

ప్రస్తుతం బిఈడి అభ్యర్థులు వ్రాస్తున్న టెట్‌లో ఉపాధ్యాయులు అర్హత సాధించడం కొంత కష్టం. ఎందుకంటే ఉపాధ్యాయులు పదోన్నతి పొందే సబ్జెక్టులో తప్పనిసరిగా డిగ్రీ లేదా తత్సంబంధ అర్హత సాధించి ఉంటారు. కొందరైతే పీజీ అర్హత సాధించి ఉంటారు. టెట్‌లో ఆ సబ్జెక్టులో ఎంత కఠినమైన ప్రశ్నలు అడిగిన సమాధానాలు వ్రాయగలరు. కాబట్టి సులభంగానే టెట్ పాస్ కాగలరు. కానీ బీఈడీ అభ్యర్థులు వ్రాస్తున్న టెట్‌లో అడుగుతున్న ప్రశ్నలు విచిత్రంగా ఉన్నాయి.

సాంఘిక శాస్త్ర పదోన్నతి కోసం అర్హత ఉన్న ఉపాధ్యాయులకు టెట్‌లో తెలుగు పరిజ్ఞానాన్ని పరీక్షించే ప్రశ్నలు ఉంటాయి. జీవశాస్త్ర పదోన్నతి కోసం అర్హత ఉన్న ఉపాధ్యాయులు టెట్లో గణిత సంబంధ ప్రశ్నలకు జవాబులు రాయాల్సి ఉంటుంది.గణిత శాస్త్ర పదోన్నతి కోసం అర్హత ఉన్న ఉపాధ్యాయుడు టెట్లో జీవ శాస్త్ర సంబంధ ప్రశ్నలకు జవాబులు రాయాల్సి ఉంటుంది. 20,25 సంవత్సరాల సర్వీస్ ఉన్న సీనియర్ ఉపాధ్యాయులు ఇప్పుడు తమ సబ్జెక్ట్ కాకుండా ఇతర సబ్జెక్ట్‌ను ఎలా ప్రిపేర్ కాగలరు.టెట్ అర్హత లేకుండా పదోన్నతి ఇవ్వని పక్షంలో ఇన్ సర్వీసులో ఉన్న ఉపాధ్యాయులకు పదోన్నతి కోసం ప్రత్యేక టెట్ నిర్వహించాలి. సాధారణంగా నిర్వహించే టెట్‌లా కాకుండా ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు వారు బోధించబోయే సబ్జెక్టునీ, బోధన అనుభవాన్ని, బోధన మెలకువలను పరీక్షించే విధంగా సులభతరంగా ఉండేటట్లు ప్రత్యేక టెట్ నిర్వహించాలి. ఇంకా అవసరమైతే జీ ఓ టి,ఈ ఓ టి మాదిరి చూసి రాసే పద్ధతిలో టెట్ నిర్వహించాలి.

**పదోన్నతుల ప్రక్రియ కొనసాగించాలి**

పదోన్నతులకు టెట్ తప్పనిసరి అని ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని పునర్ సమీక్షించాలి. కోర్టు తీర్పుల వలన మధ్యలో నిలిచిపోయిన పదోన్నతుల ప్రక్రియను కోర్టు ప్రత్యేక అనుమతితో నిర్వహించుటకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. కోర్టు అనుమతి ఇవ్వని పక్షంలో కనీసం పదోన్నతులు పొందిన తరువాత మూడు సంవత్సరాల లోపు టెట్ పాస్ కావాలనే షరతుపై పదోన్నతుల ప్రక్రియ కొనసాగించాలి.ఇప్పటికే రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య తీవ్ర రూపంలో ఉన్నందున పదోన్నతుల తర్వాతనే కొత్త డీఎస్సీ నిర్వహిస్తే మెగా డీఎస్సీకి సాధ్యం అవుతుంది. కాబట్టి 2010 కన్న ముందు ఉపాధ్యాయులుగా నియామకం అయిన వారికి టెట్ నిబంధన లేనందున ఉపాధ్యాయల పదోన్నతుల్లో కూడా టెట్ నిబంధన వర్తింపకుండా చట్టంలో ఉన్న మినహాయింపులను ఉపయోగించుకొని రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక అభ్యర్థనతో ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు పదోన్నతిలో టెట్ అర్హత మినహాయింపుకు అనుమతి తీసుకోవాలి.లేదా టెట్ రాయడానికి అర్హత కూడా 44 సంవత్స రాలే కాబట్టి ప్రభుత్వం ఇన్ సర్వీస్‌లో ఉండి 45 సం"రాలు దాటిన ఉపాధ్యాయులకు టెట్ నుంచి మినహాయింపు ఇవ్వాలి. లేదా పదోన్నతుల ప్రక్రియను కొనసాగిస్తూ 3 సంవత్సరాల్లో అర్హత సాధించాలనే నిబంధన మేరకు పదోన్నతులు చేపట్టాలి. ప్రభుత్వం ఏదో ఒక పరిష్కారం ద్వారా ఇటు ఉపాధ్యాయులకు, అటు నిరుద్యోగులకు న్యాయం చేయాలి.

**వేదిక**

# 'గ్రామీణ విద్యార్థులకు అందని ద్రాక్షగా ఐఐటీలు'



పాకాల శంకర్ గౌడ్
9848377734

ప్రపంచస్థాయి ఇంజనీరింగ్ సాంకేతిక విద్యకు చిరునామాగా భారతీయ ఐఐటీలు బాసిల్లుతున్నాయి. భవిష్యత్తు తరాలకు కావాల్సిన ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించడంలో భారతీయ ఐఐటీల పాత్ర ప్రముఖమైనది. ప్రపంచ ప్రఖ్యాత సంస్థలకి సీఈఓలని దేశానికి రాజకీయ నాయకులను, శాస్త్రవేత్తలను, ఇంజనీర్లను, అధికారులను అందించిన ఘనత ఐఐటీలకే దక్కుతుంది.1940 సంవత్సరంలో నలిని రంజన్ సర్కార్ అధ్యక్షతన 22 మంది నిపుణులతో కూడిన కమిటీ భారత దేశవ్యాప్తంగా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన ఇంజనీరింగ్ విద్యను విద్యార్థులకు అందించే విద్యాలయాలు ఏర్పాటు చేయాలని ప్రతిపాదించింది. స్వాతంత్ర్యనంతరం 1950 మే 15 న దేశంలో మొట్టమొదటి ఐఐటి హిజ్లి డిటెన్షన్ క్యాంప్ ఖరగ్పూర్, పశ్చిమ బెంగాల్‌లో ఏర్పాటు చేశారు. దీనిని భారతదేశ మొట్టమొదటి విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ 18 ఆగస్టు 1951లో ప్రారంభించారు.

నలిని రంజన్ సర్కార్ ప్రతిపాదన మేరకు దేశవ్యాప్తంగా నాలుగు ఐఐటీలను బాంబే, మద్రాస్, కాన్పూర్, ఢిల్లీలలో ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. 15 సెప్టెంబర్ 1956లో భారతదేశపు మొట్టమొదటి ప్రధానమంత్రి జవహర్లాల్ నెహ్రూ జాతి భవిష్యత్తు అవసరాల దృష్ట్యా ప్రపంచస్థాయి విద్యాలయాలు దేశంలో ఏర్పాటు చేయాలని పార్లమెంటులో చర్చించి చట్టం చేశారు. మన ఐఐటీలలో చదివి ప్రపంచ స్థాయిలో పేరు ప్రఖ్యాతులు సంపాదించిన వారిలో సుందర్ పిచాయ్, ఎన్ఆర్ నారాయణమూర్తి, సచిన్ బన్సాల్, పరాగ్ అగర్వాల్ అరవింద్ కృష్ణ రాజా సుబ్రహ్మణ్యం వంటి ప్రముఖులు, రాజకీయ నాయకుల్లో అజిత్ సింగ్ మనోహర్ పరికర్, జయరాం రమేష్ అలోక్ అగర్వాల్ జయంత్ సిన్హా అరవింద్ క్రేజీవాల్‌లు ఉన్నారు. ప్రస్తుతం భారతదేశంలో 23 ఐఐటీలు ఉన్నాయి. కేంద్ర ప్రభుత్వ సాంకేతిక విద్యాశాఖ పరిధిలో ఐఐటీ కౌన్సిల్ సారథ్యంలో ఇవి పనిచేస్తాయి. గత ఆర్థిక సంవత్సరంలో కేంద్ర ప్రభుత్వ బడ్జెట్లో రూ. 9661.50 కోట్లను ఐఐటీల కోసం కేటాయించారు. రాబోయే ఆర్థిక సంవత్సరంలో ఐఐటీలకు కేంద్ర బడ్జెట్లో అధికంగా నిధులు కేటాయించి పరిశోధన రంగాన్ని మరింతగా ప్రోత్సహించాల్సిన అవసరం ఉంది.

ఈ ఐఐటీలలో కేవలం 17385 మంది విద్యార్థులు మాత్రమే విద్యను అభ్యసించే అవకాశం ఉంది. ప్రతిష్టాత్మకమైన ఈ ఐఐటీలలో చేరడానికి విద్యార్థులు ఐఐటి జేఈఈ మెయిన్స్ అడ్వాన్స్ పరీక్షల్లో ఉత్తీర్ణతతో పాటు ఉన్నత మార్కులు సాధించాల్సి ఉంటుంది. భారతదేశంలో అత్యధిక మంది విద్యార్థులు ఈ పరీక్షలకు హాజరవుతారు. గత సంవత్సరం 11,13,325ల విద్యార్థులు ఈ పరీక్షకు హాజరయ్యారు. దీన్నిబట్టి ఐఐటీలో సీట్ కోసం విద్యార్థుల మధ్య పోటీ ఏ స్థాయిలో ఉంటుందో అవగతమవుతుంది.దేశవ్యాప్తంగా నిర్వహించే పోటీ పరీక్షల్లో అత్యంత కఠినమైన పోటీపరీక్షగా జేఈఈ అడ్వాన్స్ మెయిన్స్‌ను చెప్పుకోవచ్చు. ప్రపంచంలోనే అత్యంత కఠినమైన పరీక్షల్లో జేఈఈ అడ్వాన్స్ పోటీ పరీక్ష రెండవ స్థానంలో ఉండడం విశేషం. గత దశాబ్ద కాలంలో కేవలం 7 ఐఐటీలను మాత్రమే కేంద్ర ప్రభుత్వం నూతనంగా ఏర్పాటు చేయడం గమనార్హం. జూన్ 2023లో భారత ప్రభుత్వము, టాంజానియా ప్రభుత్వం కలిసి భారతదేశం వెలుపల మొట్టమొదటి ఐఐటిని ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. ఇది ఐఐటి మద్రాస్‌కు సాటిలైట్ క్యాంపస్‌గా ఉండనుంది. ప్రపంచంలోనే అత్యధిక జనాభా కలిగి దేశంలో భారతదేశం గుర్తింపు పొందింది. అత్యధిక జనాభాకు సరిపడా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని, నూతన ఆవిష్కరణలను అందించాల్సిన బాధ్యత ఐఐటీలపై ఉంది. పెరిగిన జనాభాకు అనుగుణంగా ఐఐటీలను పెంచాల్సిన ఆవశ్యకత కేంద్ర ప్రభుత్వంపై ఉంది. భారతదేశంలో అత్యంత నాణ్యమైన ఇంజనీరింగ్ విద్యను అందించడంలో ఐఐటీలు ప్రతిసారి ముందుంటున్నాయి. 2023 ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకింగ్‌లో అత్యున్నత ఇంజనీరింగ్ విద్యను అందించే కళాశాలల్లో మొదటి పది స్థానాల్లో 8 ఐఐటీలకే దక్కాయి. మొదటి మూడు ర్యాంకుల్లో ఐఐటి మద్రాస్, ఐఐటి బాంబే, ఐఐటి ఢిల్లీ ఉన్నాయి. ఐఐటి కాన్పూర్‌లో చదివిన విద్యార్థికి సంవత్సరానికి రూ. 4 కోట్ల జీతం వచ్చిందంటే ఐఐటి విద్యార్థులపై కార్పొరేట్ కంపెనీలకు ఉన్న ఆసక్తిని మనం అర్థం చేసుకోవచ్చు. ఐఐటీలలో చదివే విద్యార్థుల సరాసరి జీతం సంవత్సరానికి 30 నుండి 40 లక్షల వరకు ఉంటుంది. అందుకే ఐఐటీలకి అంత క్రేజీ.

గత కొన్ని సంవత్సరాలలో ఐఐటీల్లో చేరే విద్యార్థుల పరిశీలిస్తే 95శాతం మంది విద్యార్థులు కోచింగ్ తీసుకున్న వారు మాత్రమే ఐఐటీలలో చేరారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో చదువుకుంటున్న బడుగు బలహీన వర్గాల విద్యార్థులకి దేశంలోని అత్యంత నాణ్యమైన ఇంజనీరింగ్ విద్య అందని ద్రాక్షగా ఉంది. ఉన్నత వర్గాల పిల్లలకు మాత్రమే ఐఐటి విద్య అందుతుందనే విమర్శ కూడా ఉంది. కోచింగ్ సెంటర్లలో లక్షలు వెచ్చిస్తే గాని విద్యార్థులు ఐఐటీలలో చేరే అవకాశం లేదు. దేశవ్యాప్తంగా వేల సంఖ్యల్లో ఐఐటీ కోచింగ్ సెంటర్ వెలవడం వాటిలో విద్యార్థుల కోచింగ్ కోసం తల్లిదండ్రులు లక్షల్లో ఖర్చు చేయడం జరుగుతుంది. విద్యార్థుల పై మానసిక ఒత్తిడి కూడా అధికంగా ఉంటుంది. 'పేద విద్యార్థులకు ఐఐటీలలో చేరడం ఒక కలగానే మిగిలి పోతుంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చొరవ తీసుకొని ప్రభుత్వ ఆధీనంలోనే విద్యార్థులకు ఐఐటి జేఈఈ కోచింగ్ సెంటర్లు ఏర్పాటు చేసి అత్యున్నత ప్రతిభగలిగిన విద్యార్థులకు అవకాశాలు కల్పించేలా చేయడం ఆవశ్యకం. గ్రామీణ ప్రాంత విద్యార్థులు లబ్ధిపొందే అవకాశముంది. సామాన్యులకు కూడా ఐఐటీలలో సీటు పొందే అవకాశముంది.

**గత కొన్ని సంవత్సరాలలో ఐఐటీల్లో చేరే విద్యార్థుల పరిశీలిస్తే 95శాతం మంది విద్యార్థులు కోచింగ్ తీసుకున్న వారు మాత్రమే ఐఐటీలలో చేరారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో చదువు కుంటున్న బడుగు బలహీన వర్గాల విద్యార్థులకి దేశంలోని అత్యంత నాణ్యమైన ఇంజనీరింగ్ విద్య అందని ద్రాక్షగా ఉంది. ఉన్నత వర్గాల పిల్లలకు మాత్రమే ఐఐటి విద్య అందుతుందనే విమర్శ కూడా ఉంది.**

1953 నుండి ఇప్పటివరకు భారతదేశంలోని ఐఐటీలలో చదివిన వారు దాదాపుగా 25 వేల మంది అమెరికాలో స్థిరపడ్డారని సమాచారం. ఉన్నత విద్య, ఉద్యోగ అవకాశాల కోసం మీద వలస జరుగుతుంది. భవిష్యత్ భారత్ ప్రపంచంలోనే అత్యున్నత ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అంది పుచ్చుకోవాలంటే ఈ మేధో వలసల్ని నివారించాల్సి ఉంది. నేషనల్ బ్యూరో ఆఫ్ ఎకనామిక్ రీసెర్చ్ -2023 ప్రకారం మొదటి 100 మంది టాప్ యాంకర్లలో 62 శాతం, 1000 యాంకర్లలోపు 36శాతం మంది వేరే దేశాలకు వలస వెళుతున్నారు. భారతదేశంలో పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా నూతన ఐఐటిలను ఏర్పాటు చేయాలి. మేధో వలసలను నివారించడానికి కేంద్ర ప్రభుత్వం అత్యున్నత స్థాయి కమిటీ ఐఐటి కౌన్సిల్, యుజిసి ఛైర్మన్, ఐఎస్ఐఆర్ ఛైర్మన్ ప్రముఖ పారిశ్రామికవేత్తలు, విద్యావేత్తలతో ఏర్పాటు చేసి చర్యలు తీసుకోవాలి.



# భారత్‌కు స్పిన్ స్ట్రోక్

తొలి టెస్టులో టీమ్ ఇండియా ఓటమి

సొంతగడ్డపై తిరుగులేని రికార్డు. అమ్ములపొదిలో ముగ్గురు ప్రపంచ శ్రేణి స్పిన్నర్లు, ఇద్దరు వరల్డ్ క్లాస్ పేసర్లు. తొలి ఇన్నింగ్స్ ఆధిక్యం 190 పరుగులు. ఈ దశ నుంచి టీమ్ ఇండియా స్వదేశీ టెస్టులో ఓటమి చవిచూస్తుందని ఎవరూ ఊహించరు. కానీ బజ్‌బాల్ ఇంగ్లాండ్ ఆ పని చేసి చూపించింది. ఓ వైపు గబ్బా కోటలో ఆతిథ్య ఆసీస్‌పై కరీబియన్లు సంచలన విజయం సాధించగా.. ఉప్పల్ కోటలో భారత్‌కు అటువంటి ఓటమే రుచి చూపించింది ఇంగ్లాండ్!. ఒలీ పోప్ (196) సంచలన ఇన్నింగ్స్, అరంగ్రేట స్పిన్నర్ టామ్ హార్లీ (7/62) ఏడు వికెట్ల మాయజాలంతో తొలి టెస్టులో భారత్‌పై ఇంగ్లాండ్‌పై 28 పరుగుల తేడాతో ఉత్కంఠ విజయం సాధించింది. ఐదు మ్యాచుల టెస్టు సిరీస్‌లో 1-0 ఆధిక్యంలోకి దూసుకెళ్లింది.

ఉప్పల్ కోట బద్దలైంది. టీమ్ ఇండియాకు కంచుకోటగా ఉన్న హైదరాబాద్‌లో తొలిసారి ఆతిథ్య జట్టుకు పరాజయం ఎదురైంది. 231 పరుగుల ఛేదనలో రోహిత్‌సేన చేతులెత్తేసింది. ధనాధన్ వ్యూహంతో బరిలోకి దిగిన భారత్.. పరుగులు సాధించినా క్రమం తప్పకుండా వికెట్లు కోల్పోయింది. ఇంగ్లాండ్ స్పిన్నర్ టామ్ హార్లీ భారత్‌కు హార్ట్ స్ట్రోక్ ఇచ్చాడు. రవీంద్ర జడేజా రనౌట్, శ్రేయస్ అయ్యర్ వికెట్‌తో భారత్ మ్యాచ్‌పై పట్టు కోల్పోగా.. తెలుగు తేజం కెఎస్ భరత్ నిష్క్రమణతో ఓటమికి మానసికంగా సిద్ధమైంది. గత సిరీస్ తరహాలోనే తొలి టెస్టులో విజయంతో భారత పర్యటనను ఇంగ్లాండ్ ఘనంగా ఆరంభించింది. భారత్, ఇంగ్లాండ్ రెండో టెస్టు ఫిబ్రవరి 2 నుంచి విశాఖపట్నంలో జరుగనుంది.

- ఉప్పల్‌లో తిప్పేసిన టామ్ హార్లీ
- 28 పరుగుల తేడాతో ఇంగ్లాండ్ గెలుపు

231 ఛేదనలో రోహిత్‌సేన చతికిల

నవతెలంగాణ-హైదరాబాద్





భారత్, ఇంగ్లాండ్ తొలి టెస్టులో ఆతిథ్య టీమ్ ఇండియా అనూహ్య ఓటమి చవిచూసింది. నాలుగు రోజుల్లోనే ముగిసిన టెస్టులో ఏకంగా మూడు రోజుల పాటు ఆధిపత్యం ప్రదర్శించిన భారత్.. **231** పరుగుల ఛేదనలో చతికిల పడింది. ఊరించే ఛేదనను వేగంగా ముగించాలనే తొందరపాటు రోహిత్‌సేనను కోలుకోలేని దెబ్బ తీసింది. **69.2** ఓవర్లలో **202** పరుగులకే భారత్ కుప్పకూలింది. ఇంగ్లాండ్ అరంగ్రేట స్పిన్నర్ టామ్ హార్లీ (**7/62**) ఏడు వికెట్ల మాయజాలంతో భారత్‌కు షాక్ ఇచ్చాడు. కెప్టెన్ రోహిత్ శర్మ (**39, 58** బంతుల్లో **7** ఫోర్లు), కె.ఎస్ భరత్ (**28, 59** బంతుల్లో **3** ఫోర్లు), రవిచంద్రన్ అశ్విన్ (**28, 84** బంతుల్లో **2** ఫోర్లు), కెఎల్ రాహుల్ (**22, 48** బంతుల్లో **3** ఫోర్లు) రాణించినా.. జట్టును గెలుపు గీత వరకూ తీసుకెళ్లటంలో విఫలమయ్యారు. భరత్, అశ్విన్ ఎనిమిదో వికెట్‌కు **57** పరుగులు.. సిరాజ్, బుమ్రా పదో వికెట్‌కు 25 పరుగులు జోడించి భారత్‌కు గెలుపుపై ఆశలు రేకెత్తించారు. అంతకుముందు తొలి సెషన్లో ఒలీ పోప్ (**196, 278** బంతుల్లో **21** ఫోర్లు) అసమాన శతక ఇన్నింగ్స్‌తో అదరగొట్టాడు. బెన్ ఫోక్స్ (**34**), టామ్ హార్లీ (**34**), రెహాన్ అహ్మద్ (**28**) సైతం రాణించటంతో రెండో ఇన్నింగ్స్‌లో ఇంగ్లాండ్ **420** పరుగుల భారీ స్కోరు సాధించింది. **163** పరుగులకే ఐదు వికెట్లు కోల్పోయిన ఇంగ్లాండ్.. ఒలీ పోప్ హీరోయిక్స్‌తో చివరి ఐదు వికెట్లకు **257** పరుగులు జతచేసింది. ఇంగ్లాండ్‌కు విజయాన్నందించిన ఒలీ పోప్ 'మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డు అందుకున్నాడు.

### భారత్‌కు 'హార్లీ' బ్రేక్!

లక్ష్యం **231** పరుగులు. సొంత గడ్డపై స్పిన్‌ను అలవోకగా ఆడే బ్యాటింగ్ లైనప్‌తో కూడిన భారత్‌కు ఇదేమీ పెద్ద కష్టం కాదనిపించింది. ఓపెనర్లు రోహిత్ శర్మ (**39**), యశస్వి జైస్వాల్ (**15**) అందుకు తగినట్టుగానే దూకుడుగా ఆడారు. తొలి వికెట్‌కు **11.4** ఓవర్లలోనే **42** పరుగులు జోడించారు. సాఫీగా సాగుతున్న భారత ఛేదనకు హార్లీ బ్రేక్ వేశాడు. భారత టాప్-3 బ్యాటర్లను అవుట్ చేసి ఇంగ్లాండ్‌ను రేసులోకి తెచ్చాడు. ఇన్నింగ్స్ **12**వ ఓవర్లో హార్లీ భారత్‌ను గట్టి దెబ్బకొట్టాడు. ఒకే ఓవర్లో రెండు వికెట్లు పడగొట్టాడు. యశస్వి జైస్వాల్ షార్ట్ లెగ్‌లో, శుభ్‌మన్ గిల్ (**0**) సిల్లీ పాయింట్‌లో ఒలీ పోప్‌కు దొరికిపోయారు. దీంతో **42/0** నుంచి భారత్ **42/2**కు పడిపోయింది. ఏడు బౌండరీలు బాది జోరుమీదున్న కెప్టెన్ రోహిత్ శర్మ సైతం వికెట్ నిలుపుకోలేదు. హార్లీ బంతిని అంచనా వేయటంలో విఫలమైన హిట్‌మ్యాన్ ఎల్బీగా మూడో వికెట్ రూపంలో నిష్క్రమించాడు. అప్పటికి భారత్ స్కోరు **63/3**. అక్షర్ పటేల్ (**17**)ను బ్యాటింగ్ ఆర్డర్‌లో ప్రమోట్ చేసిన భారత్ టీ విరామానికి మరో వికెట్ పడకుండా జాగ్రత్త వహించింది. కెఎల్ రాహుల్, అక్షర్‌లు ఒత్తిడిని ఎదుర్కొని నిలబడ్డారు. టీ విరామ సమయానికి భారత్ **95/3**తో నిలిచింది.

### ఆశలు రేపి.. వదిలేశారు

విజయానికి మరో **136** పరుగులు అవసరం. చేతిలో ఏడు వికెట్లు. స్పిన్‌ను సమర్థవంతంగా ఆడగల బ్యాటర్లు రాహుల్, అయ్యర్, జడేజా ఉండటంతో గెలుపుపై భారత్ దీమాగా కనిపించింది. కానీ చివరి సెషన్ ఆరంభంలోనే ఇంగ్లాండ్ అదిరే బ్రేక్ సాధించింది. **24** పరుగుల వ్యవధిలో నాలుగు కీలక వికెట్లు కూల్చిన ఇంగ్లాండ్.. ఆతిథ్య జట్టుపై ఒత్తిడి పెంచింది. కెఎల్ రాహుల్ (**22**), అక్షర్ పటేల్ (**17**), శ్రేయస్ అయ్యర్ (**13**) సహా రవీంద్ర జడేజా (**2**) పెవిలియన్‌కు క్యూ కట్టారు. దీంతో భారత్ **119/7**తో ఓటమి కోరల్లో చిక్కుకుంది. ఇక్కడి నుంచి అశ్విన్ (**28**), భరత్ (**28**) మ్యాజిక్ మొదలైంది. జోరుమీదున్న ఇంగ్లాండ్ స్పిన్నర్లను స్వేచ్ఛగా ఆడిన ఈ జోడీ.. ఎనిమిదో వికెట్‌కు కీలక భాగస్వామ్యం నమోదు చేసింది. **130** బంతుల్లో **57** పరుగులు జోడించిన అశ్విన్, భరత్‌లు భారత్‌ను రేసులోకి తెచ్చారు. మరో **55** పరుగులు అవసరమైన దశలో.. ఇద్దరు బ్యాటర్లు క్రీజులో కుదురుకున్నారు. మ్యాచ్ ఐదో రోజుకు చేరుతుందనే అనిపించింది. కానీ టామ్ హార్లీ సూపర్ మాయ చేశాడు. భరత్ డిఫెన్స్‌ను ఛేదించి వికెట్లను గిరాటేశాడు. దీంతో భారత్ మళ్లీ కష్టాల్లో కూరుకుంది.

అశ్విన్ బాధ్యతారహిత దూకుడుతో ఇంగ్లాండ్‌కు మ్యాచ్‌ను అప్పగించేశాడు. క్రీజు వదిలేసి హిట్టింగ్‌కు వచ్చని అశ్విన్ మళ్లీ వెనక్కి వెళ్లలేదు.

ఇంగ్లాండ్ విజయానికి మరో వికెట్ దూరంలో నిలువటంతో అంపైర్లు ఆటను మరో అర గంట పొడగించారు. ఇక్కడ బుమ్రా, సిరాజ్ జోడీ దంచికొట్టింది. వడివడిగా పరుగులు చేస్తూ ఇంగ్లాండ్‌ను ఒత్తిడికి గురి చేసింది. **37** బంతుల్లోనే ఈ జోడి **25** పరుగులు జోడించింది. లక్ష్యం **30** పరుగుల దిగువకు వచ్చింది. దీంతో మ్యాచ్‌పై ఉత్కంఠ తారాస్థాయికి చేరుకుంది. ఇక నాల్గో రోజు ఆట చివరి ఓవర్లో మహ్మద్ సిరాజ్ (**12**) హిట్టింగ్‌కు వచ్చి ఆశలు ఆవిరి చేశాడు. బుమ్రా (**6** నాటౌట్) అజేయంగా నిలిచాడు. **69.2** ఓవర్లలో భారత్ **202** పరుగులకు కుప్పకూలగా.. ఇంగ్లాండ్ 28 పరుగుల తేడాతో గెలుపొందింది.

### ఒలీ పోప్ 196

ఓవర్‌నైట్ స్కోరు **316/6**తో నాల్గో రోజు బ్యాటింగ్‌కు వచ్చిన ఇంగ్లాండ్ విలువైన పరుగులు జోడించింది. చివరి నాలుగు వికెట్లకు ఏకంగా **104** పరుగులు జత చేసింది. టెయిలెండర్లలో కలిసి ఒలీ పోప్ (**196**) అద్భుతమే చేశాడు. రెండు కీలక భాగస్వామ్యాలు నమోదు చేసి ఇంగ్లాండ్ విజయం కోసం పోరాడే పరిస్థితులు కల్పించాడు. రెహాన్ అహ్మద్ (**28, 53** బంతుల్లో **3** ఫోర్లు), టామ్ హార్లీ (**34, 52** బంతుల్లో **4** ఫోర్లు) విలువైన ఇన్నింగ్స్‌లు ఆడారు. రెహాన్‌తో కలిసి ఏడో వికెట్‌కు **64** పరుగులు, హార్లీతో కలిసి **8**వ వికెట్‌కు **80** పరుగులు జత చేశాడు పోప్. ఉదయం సెషన్ ఆరంభంలోనే **17** ఫోర్లతో **212** బంతుల్లో **150** పరుగుల మార్క్ చేరుకున్నాడు. ఉదయం సెషన్లో భారత స్పిన్, పేస్ దాటికి ఎదురొడ్డి రెహాన్, హార్లీ అదరగొట్టారు. బౌండరీలు బాదుతూ పోప్‌కు అండగా నిలిచారు. ఈ ఇద్దరి నిష్క్రమణతో ఇంగ్లాండ్ కథ ముగిసింది. రికార్డు ద్వి శతకం ముంగిట పోప్.. బుమ్రా బంతికి వికెట్ కోల్పోయాడు. మార్క్‌వుడ్ (**0**) నిరాశపరచగా.. లీచ్ (**0**) నాటౌట్‌గా మిగిలాడు. ఉదయం సెషన్లో భారత్ **25.1** ఓవర్లలో **4** వికెట్లు పడగొట్టగా.. ఇంగ్లాండ్ **104** పరుగులు చేసింది. కెరీర్‌లో అత్యుత్తమ ఇన్నింగ్స్ ఆడిన పోప్.. డబుల్ సెంచరీ ఘనతకు నాలుగు దూరంలో నిలిచిపోయాడు. పోప్ అసమాన భారీ శతకంతో తొలి ఇన్నింగ్స్‌లో **190** పరుగుల లోటు అధిగమించి.. భారత్‌కు ఇంగ్లాండ్ **231** పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించింది.

### స్కోరు వివరాలు

**ఇంగ్లాండ్ తొలి ఇన్నింగ్స్ : 246/10**
**భారత్ తొలి ఇన్నింగ్స్ : 436/10**
**ఇంగ్లాండ్ రెండో ఇన్నింగ్స్ :** క్రాలీ (సి) రోహిత్ (బి) అశ్విన్ **31**, డకెట్ (బి) బుమ్రా **47**, ఒలీ పోప్ (ఎల్బీ) బుమ్రా **196**, జో రూట్ (ఎల్బీ) బుమ్రా **2**, బెయిర్‌స్టో (బి) జడేజా **10**, స్టోక్స్ (బి) అశ్విన్ **6**, ఫోక్స్ (బి) అక్షర్ **34**, రెహాన్ (సి) భరత్ (బి) బుమ్రా **28**, హార్లీ (బి) అశ్విన్ **34**, మార్క్‌వుడ్ (సి) భరత్ (బి) జడేజా **0**, లీచ్ నాటౌట్ **0**, ఎక్స్‌ట్రాలు : **32**, **మొత్తం:** **(102.1 ఓవర్లలో ఆలౌట్) 420.**
**వికెట్ల పతనం : 1-45, 2-113, 3-117, 4-140, 5-163, 6-275, 7-339, 8-419, 9-420, 10-420.**
**బౌలింగ్ :** బుమ్రా **16.1-4-41-4**, అశ్విన్ **29-4-126-3**, అక్షర్ **16-2-74-1**, జడేజా **34-1-131-2**, సిరాజ్ **7-1-22-0.**
**భారత్ రెండో ఇన్నింగ్స్ :** రోహిత్ (ఎల్బీ) హార్లీ **39**, జైస్వాల్ (సి) పోప్ (బి) హార్లీ **15**, గిల్ (సి) పోప్ (బి) హార్లీ **0**, రాహుల్ (ఎల్బీ) రూట్ **22**, అక్షర్ (సి,బి) హార్లీ **17**, శ్రేయస్ (సి) రూట్ (బి) లీచ్ **13**, జడేజా రనౌట్ **2**, భరత్ (సి) హార్లీ 28, అశ్విన్ (స్టంప్డ్) ఫోక్స్ (బి) హార్లీ **28**, బుమ్రా నాటౌట్ **6**, సిరాజ్ (స్టంప్డ్) ఫోక్స్ (బి) హార్లీ **12**, ఎక్స్‌ట్రాలు : **20**, **మొత్తం : (69.2 ఓవర్లలో ఆలౌట్) 202.**
**వికెట్ల పతనం : 1-42, 2-42, 3-63, 4-95, 5-107, 6-119, 7-119, 8-176, 9-177, 10-202.**
**బౌలింగ్ :** జో రూట్ **19-3-41-1**, మార్క్‌వుడ్ **8-1-15-0**, టామ్ హార్లీ **26.2-5-62-7**, జాక్ లీచ్ **10-1-33-1**, రెహాన్ అహ్మద్ **6-0-33-0**.

## చాంపియన్ సినర్

- ఫైనల్లో మెద్వదేవ్‌కు నిరాశ
- ఆస్ట్రేలియన్ ఓపెన్ గ్రాండ్‌స్లామ్



**మెల్‌బోర్న్ :** ఆస్ట్రేలియన్ ఓపెన్‌కు కొత్త చాంపియన్ వచ్చాడు. ఆదివారం జరిగిన ఫైనల్లో ఐదు సెట్ల పోరాటంలో పైచేయి సాధించిన జానిక్ సినర్.. మెన్స్ సింగిల్స్ విజేతగా నిలిచాడు. మూడో సీడ్ రష్యా ఆటగాడు డానిల్ మెద్వదేవ్‌కు ముచ్చటగా మూడోసారి మెల్‌బోర్న్ ఫైనల్లో నిరాశే ఎదురైంది. టైటిల్ పోరులో 6-3, 6-3తో వరుసగా తొలి రెండు సెట్లు నెగ్గిన మెద్వదేవ్ టైటిల్‌కు సెట్ దూరంలో నిలిచాడు. చావోరేవో తేల్చుకోల్సిన తరుణంలో చెలరేగిన సినర్ వరుసగా చివరి మూడు సెట్లను 6-4, 6-4, 6-3తో సొంతం చేసుకున్నాడు. ఇటలీ స్టార్ సినర్‌కు ఇదే తొలి గ్రాండ్‌స్లామ్ టైటిల్. సినర్ 14 ఏస్‌లు, నాలుగు బ్రేక్ పాయింట్లతో మెరువగా.. మెద్వదేవ్ 4 నాలుగు బ్రేక్ పాయింట్లు, 11 ఏస్‌లు కొట్టాడు. పాయింట్ల పరంగా 142-141తో సినర్ పైచేయి సాధించాడు.

## గబ్బాలో కరీబియన్ల కేక

### ఆసీస్‌పై విండీస్ అదిరే విజయం



**బ్రిస్బేన్ :** ఆసీస్ కంచుకోట గబ్బాను కరీబియన్లు వశమైంది!. వర్థమాన యువ క్రికెటర్లతో కూడిన వెస్టిండీస్ ప్రపంచ చాంపియన్ ఆస్ట్రేలియాపై 8 పరుగుల తేడాతో అద్భుత విజయం సాధించింది. రెండు మ్యాచుల టెస్టు సిరీస్‌ను 1-1తో సమం చేసింది. 216 పరుగుల ఛేదనలో ఆస్ట్రేలియా 207 పరుగులకే కుప్పకూలింది. కరీబియన్ యువ పేసర్ షామర్ జోసెఫ్ (7/68) నిప్పులు చెరిగే ప్రదర్శనతో కంగారూలు తోక ముడిచారు. ఓపెనర్ స్టీవ్ స్మిత్ (91 నాటౌట్, 146 బంతుల్లో 9 ఫోర్లు, 1 సిక్స్), కామెరూన్ గ్రీన్ (42, 73 బంతుల్లో 4 ఫోర్లు) పోరాడినా.. ఆతిథ్య జట్టుకు ఓటమి తప్పలేదు. తొలి ఇన్నింగ్స్‌లో వెస్టిండీస్ 311 పరుగులు చేయగా.. ఆసీస్ 298/9 పరుగులే చేసింది. 22 పరుగుల వెనుకంజలో నిలిచినా ఆసీస్ కెప్టెన్ పాట్ కమిన్స్ ఇన్నింగ్స్‌ను డిక్లరేషన్ ఇచ్చాడు. రెండో ఇన్నింగ్స్‌లో విండీస్ 193 పరుగులు చేసింది. కరీబియన్లను తక్కువ అంచనా వేసిన ఆసీస్ గబ్బా టెస్టు ఓటమితో భారీ మూల్యం చెల్లించుకుంది. కరీబియన్ పేసర్ షామర్ జోసెఫ్ 'మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్', ప్లేయర్ ఆఫ్ ది సిరీస్ అవార్డులను దక్కించుకున్నాడు.

## మాస్టర్స్ గేమ్స్ జెర్సీ ఆవిష్కరణ



**హైదరాబాద్ :** 6వ జాతీయ మాస్టర్స్ గేమ్స్ ఫిబ్రవరి 8 నుంచి 14 వరకు గోవాలో జరుగనున్నాయి. తెలంగాణ నుంచి 246 మంది మాస్టర్ అథ్లెట్లు ఈ టోర్నీలో పోటీపడనున్నారు. అథ్లెటిక్స్, ఆర్చరీ, హాకి, స్విమ్మింగ్, బ్యాడ్మింటన్, టేబుల్ టెన్నిస్, వెయిట్‌లిఫ్టింగ్ క్రీడల్లో తెలంగాణ మాస్టర్ అథ్లెట్లు బరిలోకి దిగుతున్నారు. ఈ పోటీల్లో పాల్గొనే తెలంగాణ అథ్లెట్ల జెర్సీని ఆదివారం బెల్ హాకి స్టేడియంలో జరిగిన ఓ కార్యక్రమంలో ఆల్ ఇండియా మాస్టర్స్ గేమ్స్ వైస్ చైర్మన్ జగజీవన్ రెడ్డి ఆవిష్కరించారు.

---

# నవచిత్రం

## హిమాలయాల్లో నయా షెడ్యూల్



శ్రీనువైట్ల, గోపీచంద్


దర్శకుడు శ్రీను వైట్ల ప్రస్తుతం హీరో గోపీచంద్‌తో ఓ హై-వోల్టేజ్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌ను రూపొందిస్తున్నారు. ఈ సినిమా చిత్రీకరణ శరవేగంగా జరుగుతోంది. ఇప్పటివరకు ఇటలీలో ఒక షెడ్యూల్, గోవాలో మరొక షెడ్యూల్ పూర్తి చేశారు. లేటెస్ట్‌గా ఆదివారం గోపీచంద్, ఇతర ప్రముఖ తారాగణంతో హిమాలయాలలోని కొన్ని అద్భుతమైన ప్రదేశాలలో కీలకమైన, లెంగ్తీ షూటింగ్ షెడ్యూల్‌ను ప్రారంభించారు. ప్రముఖ డిస్ట్రిబ్యూటర్, ఎగ్జిబిటర్ వేణు దోనేపూడి ఈ ప్రాజెక్ట్‌తో చిత్ర నిర్మాణంలోకి అడుగు పెడుతున్నారు. చిత్రాలయం స్టూడియోస్ బ్యానర్‌పై అత్యున్నత సాంకేతిక ప్రమాణాలతో భారీ స్థాయిలో ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. తన యాక్టర్స్‌కు డిఫరెంట్ మేకోవర్లు ఇవ్వడంలో పేరుపొందిన శ్రీను వైట్ల గోపీచంద్‌ని ఈ సినిమాలో సరికొత్తగా చూపించబోతున్నారు. ఇందులో యాక్షన్‌తో పాటు శ్రీనువైట్ల మార్క్ ఎంటర్‌టైన్‌మెంట్ ఉంటుంది. శ్రీనువైట్ల తెరకెక్కించిన పలు బ్లాక్‌బస్టర్స్‌తో అనుబంధం ఉన్న రచయిత గోపీ మోహన్ స్క్రీన్‌ప్లే అందిస్తున్నారు. ఈ చిత్రానికి సినిమాటోగ్రఫీ: కేవీ గుహన్, సంగీతం: చైతన్ భరద్వాజ్.

## ప్రేక్షకుల్ని థ్రిల్ చేసే బహుముఖం

నటుడు హర్షివ్ కార్తీక్ ప్రధాన పాత్ర పోషించడంతో పాటు రచన, నిర్మాణం, దర్శకత్వం వహిస్తున్న చిత్రానికి 'బహుముఖం' అనే టైటిల్ పెట్టారు. గుడ్, బ్యాడ్ అండ్ యాక్టర్ అనేది ట్యాగ్‌లైన్.
ఈ సస్పెన్స్ డ్రామా థ్రిల్లర్ అట్లాంటా, మాకాన్, కాంటన్, జార్జియా, యుఎస్‌ఏ పరిసర ప్రాంతాలలో చిత్రీకరించబడింది. ఫస్ట్‌లుక్ పోస్టర్‌లో హర్షివ్ కార్తీక్ కాంప్లెక్స్ క్యారెక్టర్ కనిపిస్తోంది. స్వర్ణిమా సింగ్, మరియా మార్టినోవా కథానాయికలు. క్రిస్టల్ మౌంటైన్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై రూపొందిన ఈ చిత్రానికి అరవింద్ రెడ్డి సహ నిర్మాత. ల్యూక్ ఫ్లెచర్ సినిమాటోగ్రాఫర్ కాగా, శ్రీచరణ్ పాకాల బ్యాక్ గ్రౌండ్ స్కోర్ సమకూర్చారు. హర్షివ్ కార్తీక్ డైలాగ్స్ అందించారు.



హర్షివ్ కార్తీక్



లక్ష్

## యుద్ధం చేసే రాముడు రావాలి

'వలయం, గ్యాంగ్‌స్టర్ గంగరాజు' వంటి సినిమాలతో మాస్ హీరోగా లక్ష్ చదలవాడ అందరినీ ఆకట్టుకున్నారు. లేటెస్ట్‌గా మరో మాస్ యాక్షన్ ఎంటర్టైనర్ 'ధీర'తో ఆడియెన్స్ ముందుకు రాబోతున్నారు. ఈ మూవీని చదలవాడ బ్రదర్స్ సమర్పణలో శ్రీ తిరుమల తిరుపతి వెంకటేశ్వర బ్యానర్ పై పద్మావతి చదలవాడ నిర్మిస్తున్నారు. విక్రాంత్ శ్రీనివాస్ దర్శకత్వం వహిస్తున్నారు. రీసెంట్‌గా మేకర్స్ రిలీజ్ చేసిన ట్రైలర్‌కి విశేష స్పందన లభిస్తోంది. ఈ ట్రైలర్‌లోని విజువల్స్, డైలాగ్స్, హీరోకి ఇచ్చిన ఎలివేషన్స్, లవ్, యాక్షన్ ఇలా అన్ని అంశాలు హైలెట్ అవుతున్నాయి.
'ఈ మనిషి బ్రెయిన్ ఉంది చూడు అది వెరీ డేంజరస్'.. అనే డైలాగ్స్‌తో ట్రైలర్ స్టార్ట్ అవుతుంది. 'రాజ్ గురుని మన అటాక్ నుంచి కాపాడాలంటే.. రథం నడిపే కృష్ణుడితో పాటు.. యుద్ధం చేసే రాముడు రావాలి.. ఎవడైనా ఉంటాడా?' అనే డైలాగ్‌తో హీరో ఇంట్రడక్షన్ ఇవ్వడం అదిరిపోయింది. హీరోని చూపించిన తీరు ఆకట్టుకుంటుంది. 'నేను యుద్ధం చేయడం ఏంట్రా.. యుద్ధమే మిమ్మల్ని వెంటాడుతూ వేటాడుతూ వస్తోంది.. రూ. 25 లక్షలతో మొదలైన నా జర్నీ రూ.2500 కోట్లకు చేరింది..' అంటూ చివరి డైలాగ్‌తో సినిమా మీద అంచనాలు పెంచేశారు. అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకున్న ఈ చిత్రం ఫిబ్రవరి 2న గ్రాండ్‌గా విడుదల కానుంది.

## అఘోరాగా విశ్వక్‌సేన్



విశ్వక్‌సేన్

విద్యాధర్ కాగిత దర్శకత్వంలో హీరో విశ్వక్ సేన్ నటిస్తున్న చిత్రం 'గామి'. కార్తీక్ కల్ట్ క్రియేషన్స్‌పై కార్తీక్ శబరీష్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ అడ్వెంచర్ డ్రామాని వి సెల్యులాయిడ్ సమర్పిస్తోంది. ఈ చిత్రానికి క్రౌడ్ ఫండ్ చేశారు.
తాజాగా మేకర్స్ హైదరాబాద్ కామిక్ కాన్‌లో ఈ చిత్ర ఫస్ట్ లుక్ పోస్టర్‌ను లాంచ్ చేసి, సినిమా ప్రమోషన్‌లను ప్రారంభించారు. అఘోరా గెటప్‌లో ఉన్న విశ్వక్ సేన్ ఆశ్చర్యపరిచారు. చుట్టూ చాలా మంది అఘోరాలు అతనిని తాకడానికి ప్రయత్నిస్తారు. డార్క్ మిస్టీరియస్ ఫీలింగ్‌ని కలిగిస్తోంది. ఆడియన్స్‌లో చాలా క్యూరియాసిటీని క్రియేట్ చేసింది.
'ఈ చిత్రంలో విశ్వక్ సేన్ 'శంకర్' అనే అఘోరాగా కనిపించనున్నారు. తనకి చాలా రేర్ కండీషన్ ఉంటుంది. అతను ఏ మానవ స్పర్శను అనుభవించలేడు' అని మేకర్స్ అనౌన్స్ చేశారు. అలాగే ఈ చిత్రానికి పెట్టిన ట్యాగ్‌లైన్ ఆ పాత్ర భావోద్వేగ సంఘర్షణ తాలూకా లోతును తెలిజేస్తుంది. దర్శకుడు విద్యాధర్ మాట్లాడుతూ, 'ఈ చిత్రంలో అఘోరా సెటప్‌తో పాటు, రెండు విభిన్నమైన సెటప్‌లు ఉన్నాయి. భిన్నమైన ఇతర పాత్రలూ ఉన్నాయి. ప్రమోషన్స్‌లో వాటి గురించి రివీల్ చేస్తాం' అని అన్నారు. ఈ చిత్రంలో 'కలర్ ఫోటో' ఫేమ్ చాందిని చౌదరి కథానాయికగా నటిస్తుండగా, ఎంజి అభినయ, హారిక, మహ్మద్ సమద్ ముఖ్య తారాగణం. త్వరలోనే విడుదల తేదీని అనౌన్స్ చేయనున్న ఈ చిత్రానికి స్క్రీన్ ప్లే - విద్యాధర్ కాగిత, ప్రత్యూష్ వత్యం, ప్రొడక్షన్ డిజైన్ - ప్రవల్య దుడ్డుపూడి, ఎడిటర్ - రాఘవేంద్ర తిరున్, సంగీతం - నరేష్ కుమారన్, డీవోపీ - విశ్వనాథ్ రెడ్డి, యాక్షన్ కొరియోగ్రాఫర్ - వింగ్ చున్ అంజి, పాటలు - నరేష్ కుమారన్, స్వీకర్ అగస్తి, సాహిత్యం - సనాపతి భరద్వాజ పాత్రుడు, శ్రీ మణి.

## ఉత్సవం సూపర్ హిట్ ఖాయం : బ్రహ్మానందం



దిలీప్ ప్రకాష్, రెజీనా కసాండ్రా ప్రధాన పాత్రలు పోషిస్తున్న చిత్రం 'ఉత్సవం'. అర్జున్ సాయి దర్శకుడు హార్న్‌బిల్ పిక్చర్స్‌పై సురేష్ పాటిల్ నిర్మిస్తున్నారు. ఆదివారం ఈ చిత్ర టీజర్‌ని లాంచ్ చేశారు. బ్రహ్మానందం, నిర్మాత ఏఎం రత్నం ముఖ్య అతిథులుగా హాజరైన ఈ టీజర్ లాంచ్ వేడుక గ్రాండ్‌గా జరిగింది.
బ్రహ్మానందం మాట్లాడుతూ, 'నటులు, నట జీవితం అంటే నాకు ఒక ఎమోషనల్ ఎటాచ్‌మెంట్. ఆర్ట్ ఈజ్ లాంగ్.. లైఫ్ ఈజ్ షార్ట్. చివరి వరకూ మిగిలిపోయేది కళ మాత్రమే. కళా కారులందరినీ ఒక్క చోటికి చేర్చి వీరిపై ఒక సినిమా చేయాలని ఆలోచన చేసిన దర్శకుడు అర్జున్ సాయికి మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను. ఇలాంటి సినిమాలు ఎన్నుకోవాలంటే ధైర్యంతో పాటు సినిమాటిక్‌గా చెప్పే నేర్పు కావాలి. దర్శకుడు చాలా అద్భుతంగా ఈ చిత్రాన్ని తీర్చిదిద్దాడు. అందరూ అద్భుతమైన నటన ప్రదర్శించారు. నిజంగా ఈ సినిమా 'ఉత్సవం'లా ఉంటుంది. ఖచ్చితంగా సినిమా సూపర్ డూపర్ హిట్ అవుతుంది' అని అన్నారు. 'కలర్‌ఫుల్, ఎమోషనల్ జర్నీ, కంటెంట్ బేస్డ్ సినిమాతో పరిచయం కావడం గర్వంగా, గౌరవంగా ఉంది' అని హీరో దిలీప్ చెప్పారు.
సినిమాకి మూలమే నాటకరంగం. ఈ టీజర్‌లోని మొదటి డైలాగే చాలా ఆకట్టుకునేలా ఉంది. ఇంతమంది లెజెండరీ నటులతో ఈ చిత్రాన్ని రూపొందించడం చాలా విశేషం' అని నిర్మాత ఏఎం రత్నం తెలిపారు.
దర్శకుడు అర్జున్ సాయి మాట్లాడుతూ, 'దర్శకుడిగా ఇది నా తొలి చిత్రం. టీజర్ లాంచ్ చేసిన బ్రహ్మానందం, నిర్మాత ఏఎం రత్నంకి కృతజ్ఞతలు' అని చెప్పారు. ఎల్. బీ శ్రీరామ్ మాట్లాడుతూ, 'నాటకానికి సంబంధించి ఎన్నో మంచి చిత్రాలు వచ్చాయి. ఇప్పుడు ఈ సినిమా వస్తోంది. సినిమా చాలా బావుంటుంది. నాటకం అమ్మలాంటిది. నాటకం నుంచి పుట్టిన అనేక రూపాలే నేటి కళారూపాలు. తల్లిని గౌరవించినపుడే మనకి కూడా 'ఉత్సవం' అని అన్నారు.
'ఇదొక హార్ట్ టచ్చింగ్ సబ్జెక్ట్. ఇందులో చాలా పాటలు ఉన్నాయి. నేను చేసిన సినిమాల్లో ఉత్సవం కూడా మంచి ఆల్బమ్ అవుతుందని నమ్ముతున్నాను' అని చెప్పారు.

## కిస్మత్ రిలీజ్‌కి రెడీ



నరేష్ అగస్త్య, అభినవ్ గోమఠం, విశ్వ దేవ్ ప్రధాన పాత్రలు పోషిస్తున్న బడ్డీ కామెడీ ఎంటర్‌టైనర్ 'కిస్మత్'. కామ్రేడ్ ఫిల్మ్ ఫ్యాక్టరీ, అధీరా ప్రొడక్షన్స్ సంయుక్త నిర్మాణంలో శ్రీనాథ్ బాదినేని దర్శకత్వంలో రూపొందిన ఈ చిత్రంలో అవసరాల శ్రీనివాస్ కీలక పాత్రలో పోషిస్తున్నారు. రాజు నిర్మిస్తున్న ఈ చిత్రానికి సిహెచ్ భానుప్రసాద్ రెడ్డి సహ నిర్మాత. ఈ చిత్రం ఫిబ్రవరి 2న ప్రపంచవ్యాప్తంగా థియేటర్స్‌లో విడుదల కానుంది. ఈ నేపథ్యంలో చిత్ర యూనిట్ గ్రాండ్ ప్రీరిలీజ్ ఈవెంట్‌ని నిర్వహించింది.
డైరెక్టర్ శ్రీనాథ్ మాట్లాడుతూ, 'కరోనా లాక్‌డౌన్ సమయంలో నిర్మాత రాజు పరిచయమయ్యారు. దాదాపు ఆరు నెలలు పాటు వర్క్ చేశాక కథ అద్భుతంగా వచ్చింది. ఈ చిత్రం ప్రేక్షకులందరినీ ఎంటర్‌టైన్‌చేస్తుంది' అని అన్నారు. 'శ్రీనాథ్ నాకు చాలా నచ్చిన డైరెక్టర్. చాలా క్లారిటీతో ఉంటారు. ఈ సినిమాలో భాగం కావడం గౌరవంగా భావిస్తున్నాను. నిర్మాత రాజు చాలా కూల్‌గా, కాన్ఫిడెంట్‌గా ఉంటారు. ఈ సినిమా పెద్ద సక్సెస్ కావాలని కోరుకుంటున్నాను' అని శ్రీనివాస్ అవసరాల చెప్పారు. సంగీత దర్శకుడు మార్క్ కే రాబిన్ మాట్లాడుతూ,'చాలా మంచి కంటెంట్ ఉన్న సినిమా ఇది. మా కిస్మత్‌ని ప్రేక్షకులు మారుస్తారనే నమ్మకం ఉంది' అని అన్నారు.

Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State, Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar TELTEL/2014/59462.